సంపుటము IX
నెం. 2

28 డిసెంబరు, 1993
మంగళవారము,
(శక సం. 1915,
పుష్యం - 7)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక


| | | పేజి. నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | 121 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు. | 121-164 |
| 3. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానాలు. | 165-172 |
| 4. | సభా కార్యక్రమము. | 173-196 |
| 5. | సభా సమక్షంలో ఉంచిన పత్రాలు. | 197 |
| 6. | సభా సమక్షంలో పెట్టిన పత్రం - సభాకార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు. | .. 197-198 |
| 7. | సభా కార్యక్రమము. | 198 |
| 8. | హోంశాఖామంత్రి ప్రకటన - అనంతపూర్‌లో ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. మద్యం అక్రమ నిల్వల గురించి. | .. 198-203 |
| 9. | సభా కార్యక్రమము. | 203-206 |


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయమును, హైదరాబాదునందు ముద్రించబడినది.
1993.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండవ సమావేశము : ఏడవ రోజు)

మంగళవారము, 28 డిసెంబరు, 1993

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- చిన్న విషయం. బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం పంచాయతీరాజ్ ఎలక్షన్స్‌కు సంబంధించిన బిల్లు ఉండాలని ఉంది. మాకు సర్క్యులేట్ చేసిన దానిలో లేదు.

మిస్టర్ స్పీకర్:- ఇంట్రొడక్షన్ కొరకే అది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఏదయినా గతంలో ఇచ్చారు. పెడుతున్నారో లేదో అనుమానం. చాలా సందర్భాలలో మా ఫ్రెండ్స్ బయట చెబుతూ వచ్చారు.

పంచాయతీరాజ్‌శాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- అందులో సందేహం లేదు. నేను ఎస్యూరెన్స్ ఇస్తున్నాను. రేపు ప్రవేశపెట్టబోతున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- సర్, రేపు ఇంట్రొడ్యూస్ చేస్తామంటున్నారు డిస్కషన్ ఎప్పుడు? రేపు సభ వాయిదా వేసుకుని వెడుతున్నారు. దీనిని బట్టి ప్రభుత్వానికి ఈ బిల్లును చర్చించి, పాస్ చేసే ఉద్దేశం లేదనిపిస్తున్నది. ఓన్లీ ఇంట్రొడక్షనా?

మిస్టర్ స్పీకర్:- ఇటీజ్ అండర్‌స్టుడ్.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో కాలుష్యం

51-

*9065-శ్రీ డి. కిరణ్ కుమార్ (అచ్చంపేట):- పర్యావరణ, కాలుష్యనియంత్రణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

*An asterisk before the name indicates confirmation by the Member.



J.No. 323-1

(అ) హైదరాబాద్, వైజాగ్, కాకినాడ వంటి ప్రధాన నగరాలు మరియు ఇతర పారిశ్రామిక పట్టణాలు కాలుష్యపు గుప్పిటలో చిక్కుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, కాలుష్యపు దుష్ప్రభావాల నుండి ఈ నగరాలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి?

పర్యావరణ, కాలుష్యనియంత్రణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖామంత్రి (శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి):– (అ) అవునండీ. హైదరాబాదు, విశాఖపట్నం నగరాలు కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే, కాకినాడలో కాలుష్య సమస్య అంతగా లేదు.

(ఆ) కాలుష్య నివారణ చట్టాలను అమలుపరచడానికి చర్యలు తీసుకోవడమవుతుంది.

శ్రీ డి. కిరణ్‌కుమార్:– హైదరాబాదు, విశాఖపట్నంలలో ఎటువంటి సమస్య లున్నాయి? కాలుష్య నివారణను ఎదుర్కోడానికి ప్రభుత్వం ఏ విధంగా ప్రయత్నం చేస్తున్నది? ఈ వాహనాల వల్ల కూడా కాలుష్యం విపరీతంగా ఉంది. వాహనాలను సక్రమంగా చెకప్ చేయడం లేదు. పెట్రోలు వాహనాలకు ఉన్నట్లు, డీజిల్‌కు లేనట్లు సర్టిఫికేట్లు ఇస్తున్నారు. ఇది వాస్తవమా? ఎందుకు? వివరించాలి.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:– విశాఖపట్నం, హైదరాబాదులలో పెద్దయెత్తున కాలుష్యం ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి రెండు సంవత్సరాల క్రితమే ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని నియమించింది. ఈ రెండు పట్టణాలలోను చాలా జాగ్రత్తగా వాటర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్, 84, ఎయిర్ పొల్యూషన్ యాక్ట్, 81, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 86 లను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అమలు చేసే ప్రయత్నాలను చేస్తున్నది. ఆటోమొబైల్ వల్ల వాహనాల వల్ల కాలుష్యం పెద్ద సమస్యగా తయారయింది ప్రత్యేకంగా హైదరాబాదు పట్టణంలో 60 నుంచి 70 శాతం వరకూ వాహనాల వల్ల వచ్చే కాలుష్యమే ఎక్కువగా ఉంది. హైదరాబాదులోని హుస్సేన్‌సాగర్‌లో వచ్చే ఎఫ్లుయెంట్సును తొలగించడానికి కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. వీటితో పాటు విశాఖపట్నానికి సంబంధించి ఎక్స్‌పర్ట్స్ కమిటీ నివేదిక వచ్చింది. దాని మీద ఆలోచిస్తున్నాము. హైదరాబాదుకు సంబంధించిన కాలుష్యానికి సంబంధించిన సమస్య ఎక్కువగా ఉంది. దీనికి చెందిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు త్వరలోనే ప్రభుత్వానికి వస్తుందని ఆశిస్తున్నాము. ప్రత్యేకంగా హైదరాబాదు చుట్టూ ఉండే ఇండస్ట్రీస్ నుంచి వచ్చే కాలుష్యం–చిన్న చిన్న ఇండస్ట్రీస్ కెమికల్స్, డ్రగ్స్‌కు సంబంధించిన పరిశ్రమలు ఉండడం వల్ల, ఇవి స్మాల్ స్కేల్‌లో ఉంటాయి కనుక ఎకనామికల్‌గా ఉంటుందనే భావనతో కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టుకునేందుకు ప్రభుత్వం ఎంకరేజ్ చేస్తున్నది. దేశంలోనే మొట్ట మొదటిసారిగా జీడిమెట్లలో దీనిని స్థాపించాము. అక్టోబర్ మాసం చివరలో బొల్లారంలో రెండవ కామన్ ఎఫ్లుయె[illegible]ట్‌మెంట్ ప్లాంట్‌ను నేను ప్రారంభించాను. పటాన్‌చెరులో కూడా త్వరలోనే ఏర్పా[illegible]కు చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- కాలుష్య నియంత్రణ గురించి జనరల్ సబ్జెక్టు మీద వచ్చింది. ప్రతి శాసన సభ సమావేశంలో కూడా ఏదో ఒక రూపంగా ఈ ప్రశ్న వస్తూనే ఉంది. కమిటీలు వేస్తాము, చర్యలు తీసుకుంటాము అంటూనే ఉన్నారు. ఇంతకంటే కంట్రోల్ చెయ్యవలసినది మరొకటి లేదు. ప్రతి ఒక్కరూ కూడా కాలుష్య నియంత్రణను పాటించాలి. ప్రభుత్వం కూడా లీగల్‌గా స్ట్రింగ్జెంట్ యాక్షన్ తీసుకోవాలి. ఫ్యాక్టరీలకు పర్మిషన్ ఇచ్చే ముందే ఎందుకు ఇన్‌సిస్టు చెయ్యకూడదు? ఆ విధంగా చెయ్యడం లేదు. ఆరు నెలల తరువాత పెట్టుకోవచ్చని అనడం వల్ల, వారు పెట్టకపోవడం, తరువాత కోర్టుకు వెళ్ళడం జరుగుతోంది. ఏదయినా పరిశ్రమ పెట్టే ముందే ఎందుకు ఇన్‌సిస్టు చెయ్యడం లేదు?

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- ఈ పొల్యూషన్ సమస్య మీద గత ముఖ్య మంత్రిగారు ఒక్క నెలలోనే దీని అంతు చూస్తామని పబ్లిక్ స్టేట్‌మెంట్స్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇది చాలా దారుణంగా ఉంది. సిమెంటు ఫ్యాక్టరీల వల్ల, పేపర్ ఇండస్ట్రీస్ వల్ల తదితర ఫ్యాక్టరీల వల్ల వచ్చే కాలుష్యం వల్ల చాలా ఇబ్బందులున్నాయి. ప్రజలను ఆరోగ్యవంతులుగా ఎటూ చెయ్యలేము, ఆరోగ్యంగా ఉన్న వారికి అనారోగ్యం పాలు చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీల పొల్యూషన్‌ను అరికట్టడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కంట్రోల్ చేసే స్థాయిలో లేదు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క ఆఫీసు ఉంటుందే తప్ప కంట్రోల్ చేసే స్థాయిలో బోర్డు లేదు. 1993 డిసెంబరు నాటికి కేంద్రప్రభుత్వం ఈ ఫ్యాక్టరీల నార్మ్స ప్రకారం ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టకపోతే క్లోజ్ చెయ్యాలనేది ఉందా? దాని ప్రకారంగా ఎన్ని ఫ్యాక్టరీలకు నోటీస్ ఇచ్చారు?

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- మొదటగా సభ్యులు ఎర్రన్నాయుడుగారు అడిగిన దానికి - క్రొత్తగా స్థాపించబోయే ప్రతి పరిశ్రమకు తప్పకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేటును తీసుకోవలసిన అవసరం ఉంది. అది లేకుండా ఇండస్ట్రీ పెట్టరాదు. బ్యాంకులు, మిగతా సంస్థలు కూడా ఫైనాన్స్ ఇచ్చే ప్రసక్తి లేకుండా చెయ్యాలనే ఆలోచన ఉంది. ఈ విధంగా చేస్తున్నాము. నో అబ్జెక్షన్ సర్టిఫికేటు అన్నది పార్టు ఆఫ్ ది స్కీమ్‌గా ఉండాలి. తరువాతి ప్రశ్నకు - సిమెంట్ ఫ్యాక్టరీలు, పేపర్ మిల్స్ వల్ల కాలుష్య సమస్యలున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కేంద్రప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్స వారు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలసి ఇచ్చారు. 31.12.93 నాటికి కాలుష్య నివారణ యంత్రాలను ఏర్పాటు చెయ్యని పరిశ్రమలను తప్పకుండా మూసివేయాలని చెప్పారు. జనవరి మొదటివారంలో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్స్ వారు మరొకసారి పరిశీలించి చూస్తారు. కొన్ని ఇండస్ట్రీస్ కొంత గడువు అడిగాయి. అయితే వాస్తవంగా వాటి ఏర్పాటుకు కృషి చేస్తున్నారా లేదు అన్నది జనవరి మొదటి వారంలో జరగబోయే సమావేశంలో తెలుస్తుంది. ఆ మేరకు అప్పుడు చర్యలు తీసుకుంటారు.

## 40 MIS-UTILISATION OF FUNDS ALLOTTED TO MARINE COMPLEX AT VIZAG BY FOREST DEPARTMENT

52-

*8796-Q-Sarvasri A. Narendra (Himayatnagar), Ch. Vidyasagar Rao (Metpalli), Baddam Bal Reddy (Karvan):- Will the Minister for Forest be pleased to state:

(a) whether it is a fact that funds allotted by the Union Government to the Forest Department for land marine complex at Vizag eight years back have been mis-utilised and allowed to go waste;

(b) if so, the reasons therefor; and

(c) What is the present stage of the said complex?

Minister for Forests (Dr. P. Jaganmohan Rao):- (a) For the Marine Land Complex at Vizag the total funds released by the Central Government and State Government during the period 1985-86 to 1992-93 are Rs. 84.291 lakhs. Out of this, funds to the extent of Rs. 33.284 lakhs were spent on the Scheme for certain works. Some technical difficulties arose in completing the Project. So, an amount of Rs. 51.007 lakhs remained unspent. Out of this, an amount of Rs. 46.319 lakhs was allotted to State Silviculturist, Tirupathi by the then Prl. Chief Conservator of Forests, to meet the expenditure on development works of Biotrim Forest Research Centre, Tirupathi and for the development of Sri Venkateswara Zoological Park, Tirupathi. The Balance amount of Rs. 4.688 lakhs is available with the forest Department. Thus, the amounts were not mis-utilised but utilised for the developmental works of the Forest Department.

(c) The first breeding enclosure for the Dolphins was completed. The construction of holding pools for the Dolphins was completed. The construction of compound wall was also completed. Steps are being initiated to commission the first breeding enclosure for Dolphins by pumping filtered germ-free

sea water from the coast. Highly specialised expertise is invalved in providing sea water intake, and filteration and recycling of sea water. Efforts are underway to entrust these works to competent and suitable, national or international group/company.

శ్రీ ఎ. నరేంద్ర:– మంత్రిగారు చాలా పెద్ద సమాధానం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత కేటాయించింది, కేంద్ర ప్రభుత్వం ఎంత కేటాయించింది అన్నది చెప్ప లేదు. ప్రశ్నలో స్పష్టంగా ఉంది. 8 సంవత్సరాల క్రితం కేంద్రప్రభుత్వం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయినాయా అని అడిగాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులెన్ని? సాంకేతికపరమైన లోపాల వల్ల జరగలేదని సమాధానంలో అన్నారు; చివరి ప్రశ్నకు తరువాత డెవలప్ అయినట్లు చెప్పారు. సాంకేతికపరమైన ఇబ్బందులేమిటి? వైజాగ్ వద్ద నిర్మాణం చెయ్యవలసిన కాంప్లెక్స్‌కు ఎందుకు తిరుపతి జంతు ప్రదర్శన శాలకు మార్చారు? ఇందుకు ఎవరు కారణం? ఈ ప్రభుత్వమా? గత ప్రభుత్వమా? వివరాలు కావాలి.

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:– ఇంతరవరకూ రిలీజ్ అయిన మొత్తాలు రు. 84.291 లక్షలు. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చింది రు. 35.715 లక్షలు, స్టేట్ గవర్నమెంట్ ఇచ్చింది రు. 59.35 లక్షలు. అక్కడ గల ఫండ్స్‌ను ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి తిరుపతిలోని రాష్ట్ర అటవీ శాస్త్రవేత్తకు డైవర్ట్ చేశారు. ఈ విధంగా ఇక మీదట ఫండ్స్ డైవర్ట్ చేయ్యరాదని భావించి ప్రభుత్వం అందుకు అవసరమైన, తగిన చర్యలను తీసుకుంటున్నది.

శ్రీ ఎ. నరేంద్ర:– డైవర్ట్ చేశామన్నారు. వైజాగ్‌లో నిర్మించేందుకుగాను పెట్టిన డబ్బు తిరుపతికి డైవర్ట్ చెయ్యడం విషయంలో ఎవరు నిర్ణయం తీసుకున్నారు?

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:– ఈ ఫండ్స్ వైల్డ్ లైఫ్ ఫండ్స్. మొదట 1978వ సంవత్సరంలో ఒక సబ్‌కమిటీ ఏర్పాటు కావడం, రు. 300 లక్షలతో ఒక ప్రాజెక్టు తయారు చెయ్యడం జరిగింది. ఫండ్స్ ఎలాట్‌మెంట్స్‌ను మనవిచేస్తాను. ఈ ప్రాజెక్టుకు 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 50 శాతం కేంద్రప్రభుత్వం నిదులు ఇవ్వవలసి ఉంది. ఈ స్కీము ప్రకారంగా ప్రపోజల్స్ వచ్చిన తరువాత 1985–86 సంవత్సరం నుంచి సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ రిలీజ్ చెయ్యడం మొదలు పెట్టింది. దానికి స్టేట్‌గవర్నమెంట్ మ్యాచింగ్ గ్రాంటు ఉంది. 1985–86లో రు. 2 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది. 1986–87లో రు. 5 లక్షలు సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తే రాష్ట్రప్రభుత్వం రు. 2 లక్షలు ఇచ్చింది. 1987–88లో రు. 4.5 లక్షలు సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం రు. 9.25 లక్షలు ఇచ్చింది. 1988–89లో రు. 4.75 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే రు. 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. 1989–90 లో రు. 10 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే, రు. 16.6 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.

1991-92లో రు. 5 లక్షలు కేంద్ర ప్రభుత్వం, రు. 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. వాస్తవంగా ఈ పథకాన్ని చిత్తశుద్ధితో చెయ్యాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. హై ఎక్స్‌పర్ట్స్‌యిజ్ ఇన్‌వాల్వ్ అయింది. సాంకేతిక కారణాల వల్ల డిలే అయింది. 1986-87 నుంచే ఆర్ అండ్ బిలో డిపాజిట్స్ పెట్టాము. దాని వల్ల ఆ విధంగ వృధాగా ఆగిపోయింది.

శ్రీ ఎ. నరేంద్ర:- గవర్నమెంట్ చిత్తశుద్ధితో ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికి 8 సంవత్సరాలయింది.

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:- టెక్నికల్ పాయింట్ వల్ల డిలే అయింది.

శ్రీ ఎ. నరేంద్ర:- ఏమిటవి? అవేమిటో తెలియాలి కదా? 8 సంవత్సరాలు అయింది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:- ఆర్ అండ్ బి వారు అవకాశం లేదని చెయ్యలేదన్న తరువాత గ్లోబల్ టెండర్స్‌కు ఆర్డర్ చేస్తున్నాము. కనుక చర్య తీసుకుని త్వరలోనే పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర:- అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:- రాసి పంపండి. నేను సమాధానం తెప్పిస్తాను. ఇంత సమయం దీనికే తీసుకుంటే ఎట్లా?

శ్రీ ఎ. నరేంద్ర:- ఫార్మాలిటీ కోసం పెట్టుకున్నారా? సమాధానం రాకపోయినా అంతేనా?

మిస్టర్ స్పీకర్:- మీరు కోరుకునే సమాధానం రావాలని లేదు ఎక్కడా.

శ్రీ ఎ. నరేంద్ర:- అడిగిన ప్రశ్నకు రాలేదు. సాంకేతికపరమైన ఇబ్బందులు 8 సంవత్సరాలుగా ఏమున్నాయి? ఆ ఇబ్బందులేమిటి? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డాక్టర్ పి. జగన్మోహన్‌రావు:- మెరైన్ ల్యాండ్ కాంప్లెక్స్‌గా డెవలప్ చేసి, నేచురల్ పార్క్‌గా డెవలప్ చేయాలని ఉంది. సముద్ర జలాలను క్రిములు లేకుండా ఫిల్టర్ చేసి, రీస్కిల్లింగ్ చేయడానికి గాను కావలసిన టెక్నాలజీ మన వద్ద లేదు. ఒక టెండర్ వస్తే, రిజెక్ట్ చేశాము. ఇంటర్నేషనల్ ఏజెన్సీకి ఎలాట్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ ఏజెన్సీకి అప్పగించి, సీ వాటర్‌ను పంపింగ్ చేసే పద్ధతి కనుగొని, ఆ విధంగా చేస్తాము.

## చిన్నతరహా నీటిపారుదల సంవత్సరముగా 1993–94

53–

*8258–సర్వశ్రీ ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), కె. రామచంద్రరావు (కొల్లాపూర్), కె. సాయిరెడ్డి (హుజూరాబాద్), జె. రత్నాకరరావు, (బుగ్గారం), పి. నాగేశ్వరరావు (ఖమ్మం), సి. వితల్‌రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్), ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), డి. చినమల్లయ్య (ఇందుర్తి), సి. నర్సిరెడ్డి (మక్తాల్), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), ఎం. ఓంకార్ (నర్సంపేట), జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట), ఎం. బి. చౌహాన్ (దేవరకొండ), కె. బిక్షం (బూర్గంపాడు) :– చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1993–94 సంవత్సరాన్ని, చిన్నతరహా నీటిపారుదల సంవత్సరముగా ప్రభుత్వము ప్రకటించిన విషయము, ప్రస్తుత సంవత్సరములో ఎక్కువ నిధులను కేటాయించిన విషయము వాస్తవమేనా, అయినచో, అందునిమిత్తం కేటాయించిన నిధుల మొత్తమెంత;

(ఆ) చిన్నతరహా నీటిపారుదల పథకాలకు, ఎత్తిపోతల నీటిపారుదల పథకాలకు మరియు భూగర్భజలాల స్థాయిని పెంచుట మున్నగు వాటికి జిల్లాలవారీగా కేటాయించిన మొత్తాల వివరాలను సభాసమక్షంలో యుంచెదరా?

(అ) అవునండి. ప్రభుత్వం చిన్నతరహా సాగునీటి సంవత్సరంగా ప్రకటించిన 1993–94 సంవత్సరానికి 100 కోట్ల రూపాయలు కేటాయించింది. చిన్నతరహా సాగునీటి పనుల కోసం ఒక్కొక్క శాఖకు కేటాయించిన మొత్తం వివరాలకు ఇందుకు జతపరచిన 1వ అనుబంధంలో తెలియజేయడమయింది.

(ఆ) చిన్నతరహా సాగునీటి పథకాలకు, ఎత్తిపోతల సాగునీటి పథకాలకు భూగర్భ జలమట్టాన్ని పెంపొందించే పథకాలకు, చిన్నతరహా సాగునీటి పనులకు సంబంధించి జిల్లా వారీగా కేటాయించిన మొత్తాల వివరాలను వరుసగా ఇందుకు జతపరచిన 2వ అనుబంధం, 3వ అనుబంధం, 4వ అనుబంధం, 5వ అనుబంధంలో తెలియజేసి, ఆ వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

## 1వ అనుబంధం

రూపాయలలో

| | | |
|---|---|---|
| 1. | సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖ: | 79.41 కోట్లు |
| 2. | పంచాయతీరాజ్ శాఖ (పంచాయతీరాజ్ చెరువులను పునరుద్ధరించి, మరమ్మత్తులను చేపట్టడం) | 13.59 కోట్లు |
| 3. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడు | 5.00 కోట్లు |
| 4. | భూగర్భ జలశాఖ: | 2.00 కోట్లు |
| | మొత్తం: | 100.00 కోట్లు |

చిన్నతరహా సాగునీటి క్రింద కేటాయించిన రూ. 79.41 కోట్ల మొత్తం వివరాలు:

| | | |
|---|---|---|
| 1. | సి.ఇ.ఆర్.పి. (చిన్నతరహా సాగునీరు) | 10.00 కోట్లు |
| 2. | 4702 మామూలు ప్రణాళికా పనులు: | 43.91 కోట్లు |
| 3. | 4702 నెదర్లాండ్ సహాయంగల ప్రాజెక్టు పథకం: | 6.25 కోట్లు |
| 4. | 2702 పరిశీలన: | 1.25 కోట్లు |
| 5. | సిబ్బంది, దామాషా ఛార్జీలు: | 18.00 కోట్లు |
| | మొత్తం: | 79.41 కోట్లు |

## 2వ అనుబంధం

చిన్నతరహా సాగునీటి పథకాల కోసం జిల్లా వారీగా కేటాయించిన మొత్తాల వివరాలు.

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య | జిల్లా పేరు | సాధారణ ప్రణాళిక | గిరిజన ఉప ప్రణాళిక | ప్రత్యేకాంశ ప్రణాళిక | 75 శాతం కంటే ఎక్కువ వినియోగంతో డార్క్ అండ్ గ్రే ఏరియాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1. | అదిలాబాదు | 157 | 77 | 97 | – | 331 |
| 2. | అనంతపూర్ | 306 | – | 14 | – | 320 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|
| 3. | చిత్తూరు | 134 | – | 100 | 6 | 240 |
| 4. | కడప | 110 | – | 80 | 50 | 240 |
| 5. | తూర్పుగోదావరి | 64 | 10 | 16 | – | 90 |
| 6. | గుంటూరు | 88 | – | 12 | – | 100 |
| 7. | కృష్ణా | 25 | – | 5 | – | 30 |
| 8. | ఖమ్మం | 74 | 75 | 41 | – | 190 |
| 9. | కరీంనగర్ | 124 | – | 50 | 16 | 190 |
| 10. | కర్నూలు | 261 | – | 49 | – | 310 |
| 11. | మహబూబ్‌నగర్ | 260 | – | 50 | – | 310 |
| 12. | మెదక్ | 225 | – | 20 | 25 | 270 |
| 13. | నల్గొండ | 121 | – | 64 | 85 | 270 |
| 14. | నెల్లూరు | 43 | – | 37 | – | 80 |
| 15. | నిజామాబాదు | 71 | – | 15 | 104 | 190 |
| 16. | ప్రకాశం | 200 | – | 40 | – | 240 |
| 17. | రంగారెడ్డి | 280 | – | 25 | 5 | 310 |
| 18. | శ్రీకాకుళం | 48 | 35 | 7 | – | 90 |
| 19. | విశాఖపట్టణం | 169 | 20 | 11 | – | 200 |
| 20. | విజయనగరం | 113 | 29 | 8 | – | 150 |
| 21. | వరంగల్ | 22 | 65 | 51 | 72 | 210 |
| 22. | పశ్చిమగోదావరి | 12 | 10 | 8 | – | 30 |
| | మొత్తం: | 2907 | 321 | 800 | 363 | 4391 |

| | |
|---|---|
| సాధారణ ప్రణాళిక : | 2907 లక్షలు |
| గిరిజన ఉప ప్రణాళిక | 321 లక్షలు |
| ప్రత్యేకాంశ ప్రణాళిక | 800 లక్షలు |
| 75 శాతం కంటే ఎక్కువ వినియోగం వున్న డార్క్ అండ్ గ్రే ఏరియాలు | 363 లక్షలు |
| మొత్తం: రూ. | 4391 లక్షలు |

J.No. 323-2

## 3వ అనుబంధం

కార్యాచరణ ప్రణాళికలో చేర్చిన చెక్ డ్యాంలను, ఊట చెరువులను చూపే వివరణ

(రూ॥ లక్షలలో)

| వరుస సంఖ్య | జిల్లా పేరు | భూగర్భ జలాల పెంపొందించడానికి కార్యాచరణ ప్రణాళికలో చేర్చి, గుర్తించిన చెక్ డ్యాములు/ఊట చెరువులు | | పరిపాలక మంజూరు | | సాంకేతిక మంజూరు | | కాంట్రాక్టుకు ఇచ్చినవి | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | అంచనా వ్యయం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| 1. | అదిలాబాదు | 13 | 23.00 | 15 | 23.00 | 6 | 4.00 | 5 | 2.00 |
| 2. | అనంతపూర్ | 240 | 352.73 | 205 | 231.68 | 202 | 277.00 | 174 | 186.27 |
| 3. | చిత్తూరు | 83 | 31.83 | 49 | 18.78 | 33 | 18.78 | 16 | 9.83 |
| 4. | కడప | 169 | 182.76 | 17 | 15.07 | 17 | 15.07 | 16 | 14.07 |
| 5. | తూర్పు గోదావరి | — | — | — | — | — | — | — | — |
| 6. | గుంటూరు | — | — | — | — | — | — | — | — |
| 7. | కరీంనగర్ | 15 | 43.00 | 15 | 43.00 | 5 | 8.00 | — | — |
| 8. | ఖమ్మం | — | — | — | — | — | — | — | — |
| 9. | కృష్ణా | 1 | 7.00 | 1 | 7.00 | — | — | — | — |
| 10. | కర్నూలు | 67 | 83.60 | 38 | 29.07 | 38 | 29.07 | 20 | 12.25 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 11. | మహబూబ్‌నగర్ | 273 | 327·00 | 273 | 327·00 | 201 | 237·49 | 185 | 221·77 |
| 12. | మెదక్ | 76 | 117·55 | 34 | 64·38 | 31 | 59·38 | 14 | 16·90 |
| 13. | నల్గొండ | 166 | 223·00 | 166 | 223·00 | 84 | 107·00 | 70 | 87·00 |
| 14. | నెల్లూరు | 26 | 86·89 | 26 | 86·89 | 5 | 21·75 | 1 | 3·00 |
| 15. | నిజామాబాద్ | 2 | 6·00 | 1 | 3·46 | 1 | 3·46 | — | — |
| 16. | ప్రకాశం | 14 | 53·00 | 4 | 23·55 | 2 | 8·76 | 1 | 1·86 |
| 17. | రంగారెడ్డి | 137 | 183·14 | 137 | 183·14 | 55 | 64·42 | 31 | 36·72 |
| 18. | శ్రీకాకుళం | 34 | 30·81 | 34 | 30·81 | 5 | 3·67 | 6 | 5·45 |
| 19. | విశాఖపట్నం | 1 | 2·98 | 1 | 2·98 | 1 | 2·98 | 1 | 2·96 |
| 20. | విజయనగరం | 1 | 1·50 | 1 | 1·50 | 1 | 1·50 | 1 | 1·50 |
| 21. | వరంగల్ | 19 | 88·30 | 19 | 88·30 | — | — | — | — |
| 22. | పశ్చిమ గోదావరి | — | — | — | — | — | — | — | — |
| | మొత్తం: | 1337 | 1844·09 | 1034 | 1402·61 | 687 | 862·33 | 541 | 601·60 |

## 4వ అనుబంధం

1992-93లో సన్నకారు, పేదరైతులకు సహాయాన్ని అందింపే పథకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ వారి ఎత్తిపోతల సాగునీరు, భూగర్భ జల పథకాలకు నిధులను కేటాయింపడం :

| వరుస సంఖ్య | జిల్లా పేరు | సూచిక | సూచిన ప్రకారం ప్రకారం కేటాయింపు | కొనసాగుతున్న పథకాలకు భూగర్భజలం | కొనసాగుతున్న పథకాలకు ఎత్తిపోతల సాగునీరు | కొనసాగుతున్న పథకాలకు మొత్తం | కొత్త పథకాలకు (భూగర్భ జలం, ఎత్తిపోతల సాగునీటి పథకాలు) |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 1. | శ్రీకాకుళం | 2.11 | 75.73 | 7.72 | – | 7.72 | 68.01 |
| 2. | విజయనగరం | 2.31 | 82.91 | – | 10.92 | 10.92 | 71.99 |
| 3. | విశాఖపట్నం | 3.18 | 114.13 | 5.51 | 13.85 | 19.36 | 94.77 |
| 4. | తూర్పు గోదావరి | 2.41 | 86.49 | 30.46 | – | 30.46 | 56.03 |
| 5. | పశ్చిమగోదావరి | 1.37 | 49.17 | 54.58 | 16.26 | 70.84 | – |
| 6. | కృష్ణా | 2.74 | 98.34 | 27.95 | 20.16 | 48.11 | 50.23 |
| 7. | గుంటూరు | 4.86 | 174.43 | 8.84 | – | 8.84 | 165.59 |
| 8. | ప్రకాశం | 7.62 | 273.48 | 45.99 | 6.50 | 52.49 | 220.99 |
| 9. | నెల్లూరు | 3.06 | 109.82 | 28.07 | – | 28.07 | 81.75 |
| | కోస్తా ఆంధ్ర: | 29.66 | 1064.50 | 209.12 | 67.69 | 276.81 | 809.36 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
|---|---|---|---|---|---|---|---|
| 10. | కర్నూలు | 9.60 | 344.54 | 7.80 | 15.70 | 23.50 | 321.04 |
| 11. | అనంతపూర్ | 9.23 | 331.26 | 62.37 | 16.65 | 79.02 | 252.24 |
| 12. | కడప | 5.26 | 188.78 | 85.57 | — | 85.57 | 103.21 |
| 13. | చిత్తూరు | 6.15 | 220.72 | 20.96 | — | 20.96 | 199.76 |
| | రాయలసీమ | 30.24 | 1085.30 | 176.70 | 32.35 | 209.05 | 876.25 |
| 14. | రంగారెడ్డి | 3.05 | 109.46 | 10.34 | — | 10.35 | 99.12 |
| 15. | నిజామాబాద్ | 1.80 | 64.60 | 24.60 | 35.38 | 59.98 | 4.62 |
| 16. | మెదక్ | 3.24 | 116.28 | 9.09 | 46.80 | 55.89 | 60.39 |
| 17. | మహబూబ్‌నగర్ | 9.49 | 340.60 | 15.79 | 13.50 | 29.29 | 311.31 |
| 18. | నల్గొండ | 6.63 | 237.95 | 21.44 | 146.57 | 168.01 | 69.94 |
| 19. | వరంగల్ | 4.59 | 164.74 | 35.96 | 57.61 | 93.57 | 71.17 |
| 20. | ఖమ్మం | 3.93 | 141.05 | 18.20 | 60.85 | 79.05 | 62.00 |
| 21. | కరీంనగర్ | 2.79 | 100.14 | 41.09 | 39.11 | 80.20 | 19.94 |
| 22. | అదిలాబాద్ | 4.58 | 164.38 | 22.38 | 90.51 | 112.89 | 51.49 |
| | తెలంగాణా: | 40.10 | 1439.20 | 198.89 | 490.33 | 689.22 | 749.98 |
| | నెరశి మొత్తం: | 100.00 | 3589.00 | 584.71 | 590.37 | 1175.08 | 2435.59 |

*సూచిక ప్రకారం కేటాయింపు, మిగిలిపోయినవి, కొనసాగుతున్న పథకాల ఖర్చుకంటే తక్కువగా ఉన్నందున, కొనసాగుతున్న పథకాలకు సంబంధించి మొత్తం పైకాన్ని కేటాయించడమవుతున్నది. ఈ పైకాన్ని సమగ్ర పొదుపు మొత్తాలతో సర్దుబాటు చేయడమవుతుంది.

## 5వ అనుబంధం

**భూగర్భజల శాఖ:**

1993-94 చిన్నతరహా సాగునీటి సంవత్సరం నిమిత్తం భూగర్భజల శాఖకు 2 కోట్ల రూపాయలను కేటాయించడమయింది. ఏకీకృత భూగర్భ జలం, భూభౌతిక శాస్త్ర సర్వేల ద్వారాను ప్రస్తుతమున్న డ్రిల్లింగు యంత్రాలను మార్పిడిచేసినట్టి అన్వేషణాత్మక, ఉత్పత్తి డ్రిల్లింగు కార్యక్రమం ద్వారాను కూడా వివిధ రకాల బావులను నిర్మించే నిమిత్తం స్థలాలను ఎంపిక చేసేందుకై భూగర్భజల శాఖ వారు పరిశీలనలను చేపడుతున్నారు. బావుల స్థలాల ఎంపికను ముమ్మరం చేయడానికి, డ్రిల్లింగు యంత్రాల నిర్వహణ కార్య కలాపాలు, విడిభాగాలను, వమురును సేకరించడానికి కూడా శాఖను పటిష్టపరచడమవు తున్నది. అక్విఫర్ పారామీటరు, స్టోరేజ్ ఫ్యాక్టర్లను నిర్ణయించడానికి శాఖ మైక్రో స్థాయి అధ్యయనాలను చేపడుతున్నది. 1993-94 నిమిత్తం క్రొత్త పధకాలకు తోడు ప్రణాళిక క్రింద 14 పధకాలను ప్రతిపాదించడమయింది.

1993-94 సంవత్సరంలో 16,250 బావుల స్థలాలను, 400 బోరు/గొట్టపు బావులను ప్రణాళికా లక్ష్యాలుగా ప్రతిపాదించడం జరిగింది. ఊట చెరువుల సర్వేలను డిమాండునుబట్టి నిర్వహించడమవుతుంది. సదరు లక్ష్యాలకుగాను రాష్ట్రంలో ఇంతవరకు 10,163 బావుల స్థలాలను, ఊట చెరువులను నిర్మించడానికై 171 స్థలాలను పరిశీలించ మైంది. 1993 జూన్ వరకు వివిధ ప్రదేశాలలో 19815 బోరు/గొట్టపు బావులను త్రవ్వడమయింది.

శ్రీ బి. ముకుందరెడ్డి:- మంత్రిగారు చెప్పినట్లు ఈ సంవత్సరం రు. 100 కోట్లు కేటాయించారు. చిన్న తరహా సాగునీటి సంవత్సరంగా ప్రకటించడం వాస్తవం. కమాండ్ ఏరియా ప్రాంతాలలో ఈ సంవత్సరం ఈ రు. 100 కోట్లు నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను, మైనర్ ఇరిగేషన్ స్కీములను చేపట్టలేదు. కనుక అవసరమైన చోట, ఫీజిబిలిటీ ఉన్న చోట కమాండ్ ఏరియాలో ప్రభుత్వం పరిశీలన చేస్తుందా? యాక్షన్ ప్లాన్‌ను రెండు సంవత్సరాలకు తయారు చేశారు. కొన్ని చోట్ల అవసరమైన చిన్న చిన్న పధకాలను చేర్చలేదు కనుక ప్రభుత్వం పునఃపరిశీలించి, యాక్షన్ ప్లాన్‌లో చేరుస్తారా?

50 డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ యాక్షన్ ప్లాన్‌లో 5 గ్రేడ్ లైన్స్ విషయం పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌తో చర్చించి డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కు ఇచ్చాము. ఆ 5 గ్రేడ్ లైన్స్‌ను పురస్కరించుకుని ఫండ్స్ అవైలబిలిటీని బట్టి యాక్షన్ ప్లాన్ తయారు చేశాము. తరువాత ముఖ్యమైనవి ఏవయినా స్టేట్ బేస్‌గా వుంటే తప్పకుండా వాటిని పరిశీలన చేస్తాము.

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా ప్రకటించడం, రు. 100 కోట్లు కేటాయించడం చాలా సంతోషం. ఇప్పుడు భూగర్భ జలాల

మట్టాన్ని తగ్గించి గ్రౌండ్ వాటర్ స్థాయిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవం. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి సలహా ప్రకారం శంకరరావుగారు చాలా కృషి చేస్తున్నారు. కరువు ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో ఎస్.టి.లకు. సి.ఐ.వెల్స్ యివ్వడం లేదు. ఎస్.టి.సి.ఐ. వెల్స్‌కు నిధులు కేటాయించడం లేదు. ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎస్.టి.లకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నాను. రెండవది నా నియోజకవర్గంలో వంగర ప్రాంతంలో ఒక క్రొత్త చెరువు రు. 15 లక్షల తోటి రామచంద్రారెడ్డిగారు మంత్రిగా వున్నప్పుడు మంజూరు చేశారు. కానీ ఇప్పటివరకు దాని ఎస్టిమేషన్ కాలేదు. టెండర్ పిలవలేదు. వెంటనే దీనిని యాక్షన్ ప్లాన్‌లో చేర్చి టెండర్స్ పిలుస్తారా, లేదా? మూడవది మెట్ట ప్రాంతాలలో చెక్ డ్యామ్స్‌కు ఎక్కువ నిధులు కేటాయించాలి. ఇప్పుడు తీసుకున్న కార్యక్రమం చాలా చిన్న కార్యక్రమం. రు. 100 కోట్లతో కార్యక్రమం తీసుకున్న తరువాత కూడా, మూడు, నాలుగు సంవత్సరాల క్రితం ఎస్టిమేషన్ అయినా కూడా యాక్షన్ ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ కాకపోవడం అన్యాయం. ఇది మంత్రిగారు పరిశీలించి హామీ యివ్వాలని కోరుతున్నాను.

డాక్టర్ పి. శంకరరావు:- ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన దాని ప్రకారం గవర్నమెంట్ గ్రైడ్ లైన్స్ మేరకు కేటాయించిన పర్సంటేజీని సక్రమంగా వినియోగించడానికి చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా ఈ సంవత్సరం ఎస్.టి.లకు, టి.ఎస్.పి. క్రింద రు. 320 లక్షలు కేటాయించాము. ఎస్.జి.పి. క్రింద రు. 800 లక్షలు కేటా యించాము. గౌరవ సభ్యులు చెప్పిన దానిని తప్పక పరిశీలిస్తాము.

శ్రీ కె. సాయిరెడ్డి:- ఎస్.సి.లకు ఫండ్స్ వున్నాయి. ఎస్.టి.లకు సపరేట్ కోటా పెట్టాలి.

డాక్టర్ పి. శంకరరావు:- వారు చెప్పినట్లు ఎస్.టి.ల గురించి తప్పకుండా పరి శీలిస్తాము. తరువాత వంగర విషయం చెప్పారు. దానిని ఈ సంవత్సరం యాక్షన్ ప్లాన్‌లో టేకప్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- ఎ.పి.ఎస్.ఐ.డి.సి.లకు ఎక్కువ నిధులు కేటాయిస్తే, ఎస్.టి. లకు, ఎస్.సి.లకు లాభం వుంటుందని వారు అంటున్నారు.

డాక్టర్ పి. శంకరరావు:- అర్థబ్యాంకు, అగ్రికల్చరల్ ఫండ్స్ ద్వారా ఈ సంవత్సరం సుమారు రు. 36 కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నాము. దీనిలో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, బోర్‌వెల్స్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని చేపడుతున్నాము. ఈ సంవత్సరం 73 క్రొత్త ఎలయిడ్ స్కీమ్స్ ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ద్వారా చేపడుతున్నాము. అదే విధంగా 1,087 న్యూ బోర్‌వెల్ స్కీమ్స్‌ను కూడా చేపడుతున్నాము.

శ్రీ కె. సాయిరెడ్డి:- జిల్లా వైజ్ ఫిగర్స్ కావాలి. కర్నూలునగర్‌కు ఎంత ఇచ్చారు?

మిస్టర్ స్పీకర్:- ఫిగర్స్ తెప్పించి పంపించండి.

డాక్టర్ పి. శంకరరావు:- పంపిస్తాము.

శ్రీ జె. రత్నాకరరావు:- అధ్యక్షా, ఈ సంవత్సరం రు. 100 కోట్లు కేటాయించిన మాట వాస్తవమే. అయినప్పటికీ కూడా మా దగ్గర యాక్షన్ ప్లాన్‌లో గత సంవత్సరం ఆన్ గోయింగ్ వర్క్స్ మీద పెట్టారు కానీ క్రొత్తగా ఏమీ తీసుకోలేదు. మమ్ములను సంప్రదించ లేదు. కొన్ని ముఖ్యమైన చెక్‌డ్యామ్స్ వున్నాయి. అవి ఈ సంవత్సరం యాక్షన్ ప్లాన్‌లో లేవు. చేర్చడానికి వీలులేదని అంటారు. కనీసం ట్రైబల్ ఏరియాలో అయినా కొన్ని చెక్ డ్యామ్సుకు పర్మిషన్ ఇస్తారా? మా దగ్గర దేగులపల్లి విలేజ్‌లో 10 సంవత్సరాల నాటి స్కీమ్‌కు ఇప్పటివరకు టెండర్స్ కాల్‌ఫర్ చేయలేదు. స్కీమ్ మాత్రం శాంక్షన్ అయింది. ఎస్.సి. కాంపొనెంట్ క్రింద శాంక్షన్ అయిన డబ్బు వున్నా ఆరు మాసాల నుంచి టెండర్స్ పిలవలేదు.

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, ఇప్పుడు గ్రౌండ్ వాటర్ లేబుల్ పడిపోయిన విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచించి ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో పెద్ద ఎత్తున చెక్ డ్యామ్స్, పర్కులేషన్ ట్యాంక్స్‌కు ప్రయారిటీ ఇస్తున్నాము. ఈ సంవత్సరం సుమారుగా 1150 పర్కులేషన్ ట్యాంక్స్, చెక్ డ్యామ్స్‌ను తీసుకుంటున్నాము దీనిలో భాగంగానే కరీంనగర్ జిల్లాను కూడా తీసుకుంటున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము చాలా సంతోషించాము. మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో ఉపయోగపడి కొద్దిగా అయినా సరే గ్రామసీమలలో వున్న భూములకు వ్యవసాయానికి నీరు ఇస్తారని ఆశతో వున్నాము. ఇప్పటికి మైనర్ ఇరిగేషన్ యాక్షన్ ప్లాన్ ఇయర్‌లో తొమ్మిది నెలలు అయిపోయి ఇంక మూడు నెలలు మాత్రం మిగిలి వున్నది. నార్మల్ ప్లాన్‌లో వున్నది కూడా కలుపుకుని రు. 100 కోట్లు అని పబ్లిసిటీ చేసుకుంటే సరిపోదు. సబ్ ప్లాన్‌లో ఐ.టి.డి.ఎ. ఫండ్స్ వుంటాయి. మా జిల్లాల్లో కూడా 2, 3 మండలాలు వున్నాయి. అందుకని ఫండ్స్ వస్తూ వుంటాయి. అవన్నీ కలుపుకుని ఇచ్చారు. రు. 41 లక్షలు తప్ప అందులో అదనంగా లేదు. నేను కోరేది ముఖ్యమంత్రిగారు కూడా సభలో వుంటే బాగుండేది. ఇదంతా ఒక బిగ్ ఎఫైర్‌గా చూపెడుతున్నారు. ముఖ్య మంత్రిగారు చెబుతున్న అయిదు ప్రిన్సిపుల్స్‌నుబట్టి లోకల్ ఎం.ఎల్.ఎ.లను కన్సల్ట్ చేయమన్నామని చెప్పారు. మమ్ములను ఇంతవరకు ఎవరు కన్సల్ట్ చేయలేదు. సభలో నేను రికార్డు పూర్వకంగా చెబుతున్నాను. ఎవరు ఎవరితో కన్సల్ట్ చేశారో మాకు తెలియదు. అనెగ్జర్ మూడు, నాలుగులో ఖమ్మం జిల్లా నిల్, వెస్ట్ గోదావరి నిల్, ఈస్ట్ గోదావరి నిల్, కృష్ణా జిల్లా నిల్. ఇంతవరకు యాక్షన్ ప్లాన్‌లో తొమ్మిది నిల్‌పోతే వున్నదేమిటి? మాతో మాట్లాడలేదు సరిగదా, మా జిల్లాకు సంబంధించి ఇందులో ఏమీ లేకుండా నేను క్వశ్చన్ వేసి కూడా నాకు ఏమి సమాధానం వచ్చినట్లు. నా నియోజక వర్గానికి సంబంధించి దయతో జనార్ధనరెడ్డిగారు రు. 50 లక్షలు ఇచ్చారు. ఇప్పుడు రు. 25 లక్షలు హౌస్‌సెకు పోయింది. ఇక మిగిలిన దానిలో రు. 2 1/2 లక్షలు లిఫ్ట్

ఇరిగేషన్ స్కీమ్స్‌కు ఇచ్చాను. ప్రభుత్వం దానికి కూడా కనికరించడం లేదు. ఇంతమంచి కల్పనని మేము చేసిన దగ్గర నుంచి ఎస్.సి., బి.సి.లకు ఏదో చెబుతూ వుంటామని దాని కోసం లిఫ్టు ఇరిగేషనకు రు. 2 1/2 లక్షలు నియోజకవర్గం డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నుంచి ఇస్తే ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. మంత్రిగారు ఇక్కడ చెప్పే సమాధానానికి సంబంధం లేదు. ఖమ్మం జిల్లాకు ఇందులో ఏమి ఇచ్చారో చెప్పమనండి. నియోజకవర్గం డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నుంచి రు. 2 1/2 లక్షలు ఇస్తే మరి మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తున్నారో లేదో చెప్పమనండి.

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో 142 వర్క్సు మైనర్ ఇరిగేషన్ యాక్షన్ ప్లాన్‌లో టేకప్ చేశాము. అదే విధంగా ఇప్పటివరకు రు. 85 లక్షలు ఖర్చు పెట్టారు. ఇగ్నోర్ డివిజన్ వర్క్సు సుమారు 103 కారీఫార్వర్డ్ చేశారు. దానికి రు. 134 లక్షల 49 వేలు ఖర్చు అవుతుంది. జనవరి 15వ తేదీ వరకు యాక్షన్ ప్లాన్‌లో వున్నవన్నీ గ్రౌండ్ అవుతాయి. పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌తో చర్చించి యాక్షన్ ప్లాన్ తయారు చేయమని జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్లకు చెప్పాము. సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాము. ఆ విషయంలో కలెక్టర్ సలహా తీసుకుంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నియోజకవర్గం డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నుంచి ఇచ్చిన డబ్బుకు అయినా స్పందిస్తారా?

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్స్ 9.00 విషయంలో కాకుండా, వారు ఏదైనా బెస్ట్ స్కీమ్స్ గురించి చెప్పితే, ఈ మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో తక్కువ ఖర్చుతో, తక్కువ కాలంలో ఎక్కువ మందికి ఉపయోగపడే స్కీమ్‌ల గురించి తప్పకుండా పరిశీలన చేస్తాం.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- మా జిల్లాలో 83 లిఫ్టు ఇరిగేషన్ స్కీంలకు 33 కోట్ల రూపాయలు కావాలి. ఆ 83 స్కీంల గురించి ఆల్‌రెడీ సర్వే అయిపోయింది, ఫీజిబిలిటీ క్లియరెన్స్ వచ్చేసింది. కాని ఈ మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో వాటి గురించి ఒక్క రూపాయి అయినా పురమాయించకుండా, ఉండడం చాలా విచిత్రకరంగా ఉంది. దాని గురించి మీరు ఏమి చెప్పుతారు? అంచనాలు అన్నీ కాగితాల మీదనే ఉన్నాయి కాని ఒక్క రూపాయి అయినా వినియోగించలేదు. జిల్లా మొత్తం పేరు లేకుండా ఉన్నది. నా నియోజకవర్గంలో 9 ఉన్నాయి. లెక్కలు అయిపోయాయి, సర్వే అయిపోయింది, క్లియరెన్స్ వచ్చేసిందండి, నొక రూపాయి ఖర్చు చేయలేదండి. ఎందుకండీ ఈ పక్షపాతం. చెప్పమనండి.

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, ఖమ్మం జిల్లాకు సంబంధించి, అగ్రికల్చరల్ ఫండ్స్, లిఫ్టు ఇరిగేషన్ల కొరకు ఏ.పి.ఐ.డి.సి.కి సుమారు 141 లక్షల రూ. లు ఖర్చు పెడుతున్నాం. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ ఇయర్ క్రింద.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- లిఫ్టు ఇరిగేషన్ గురించి చెప్పడం లేదు.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు గత అసెంబ్లీ సమావేశాల్లో కూడ 100 కోట్ల రూపాయల గురించే చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడు మొత్తం 385 డార్క్ గ్రామాలున్నాయి. ఎప్పుడు కరువుకు గురయ్యే కడప జిల్లాలో 50, నల్గొండ జిల్లాలో 15, నిజామాబాద్ జిల్లాలో 104, విజయనగరం జిల్లాలో 72 గ్రామాలు డార్క్ ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి. కాబట్టి భూగర్భ జలాలను పెంచడానికి, ఈ డార్క్‌ను వైట్‌గా చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటున్నదా? రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో ఇచ్చిన 79 కోట్ల రూ.లు సరిపోదు. దానిని వివిధ డిపార్టుమెంట్ల వాళ్లకు పంచేశారు, లెక్కలు ఇచ్చేసారు. కాబట్టి ప్రభుత్వం దయచేసి ఇంకా 100 కోట్ల రూ.లు అయినా కేటాయించి, భూగర్భ జలాలను పెంచడానికి, చెక్‌డ్యామ్‌లను ఊట చెరువులుగా మార్చడానికి అదనంగా బడ్జెట్ కేటాయిస్తారా?

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, డార్క్ ఏరియాల్లో ఉండే ప్రజలను అంధకారంలో నుండి బయటకు తీయడానికి, ప్రభుత్వం ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్‌లో 10 శాతం బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో ఈవేళ మొత్తం 138 డార్క్ గ్రామాలున్నాయి. వీటికి ప్రభుత్వ ఆర్థిక సంస్థలు కాని, డి.ఆర్.డి.ఏ. కాని లోన్స్ ఇవ్వనందు వల్ల ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని, వాటికి టాప్ ప్రయార్టీ ఇస్తున్నదని నేను మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- మైనర్ ఇరిగేషన్ ఇయర్ గురించి, దానికి కేటాయించిన 100 కోట్ల రూ.ల గురించి మా నాయకులు నాగేశ్వరరావుగారు చెప్పారు. మీరు చేసింది చాలా బాగానే ఉందని మీరు చెప్పుకొంటున్నారు. ఏమైనప్పటికీ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కొరకు మీరు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కరీంనగర్ జిల్లాలోని నా నియోజకవర్గం అయిన ఇందుర్తి మెట్టప్రాంతం. అక్కడ ఒక్క చెక్‌డ్యామ్‌ను కట్టిన పాపాన పోలేదు. అటువంటి ప్రాంతాల్లో లిఫ్టు ఇరిగేషన్ స్కీంలను గాని, చెక్‌డ్యామ్‌లను నిర్మించేందుకు కాని, కనీసం వాటిని ఇన్వెస్టిగేషన్ చేసేందుకైనా, ఏ.పి.ఐ.డి.సి. వారికి పర్మిషన్ లేకుండా చేశారు. కాబట్టి అటువంటి ప్రాంతాల్లో ఇన్వెస్టిగేషన్ చేయించి, పూర్తి చేయించమని కోరుతున్నాను. అదేకాకుండా అధ్యక్షా, ఇదివరకు మా దగ్గర సింగరాయ ప్రాజెక్టు కట్టారు. ప్రాజెక్టు నిర్మాణం కొరకు 2 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు. ఈ ప్రాజెక్టు వల్ల ముంపుకు గురయ్యే గ్రామాలకు కాలువలు త్రవ్వలేదు. ప్రాజెక్టు కట్టి కాలువలు త్రవ్వకపోతే ఏమి లాభం? గౌరవనీయులు ప్రధానమంత్రిగారు ఈ ప్రాంతానికి వరద కాలువలు తీసుకొనివచ్చి, ఈ మెట్ట ప్రాంతాన్ని బాగు చేద్దామని శంకుస్థాపన చేశారు. కాని శంకుస్థాపన రాయి మాత్రమే మిగిలింది. మీరు న్యాయం చేయండి.

మిస్టర్ స్పీకర్:- పర్కులేషన్ ట్యాంక్‌లకు, లిఫ్టు ఇరిగేషన్ స్కీంలకు, చెక్‌డ్యాంలకు ఎక్కువ మొత్తం ఏమైనా కేటాయిస్తారా అన్నది ముఖ్యం.

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, పర్కులేషన్ ట్యాంక్‌లకు, చెక్‌డామ్‌లకు [illegible] టాప్ ప్రయారిటీ ఇస్తున్నాం. తమరు కూడా ఈ మధ్య చూసి ఉంటార

ప్రెస్‌లో కూడ వచ్చింది· తరువాత అమెరికన్ ఏజెన్సీ వారు ప్రిడిక్టు చేసిన దాంట్లో ఏ విధంగా మన రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్ టేబుల్‌ను పెంచాలనే విషయాన్ని తీవ్రంగా పరిశీలన చేస్తున్నాం· దానితోపాటు డార్క్ ఏరియాలల్లో ఉన్న గ్రామాలకు కూడ లాస్-ప్రయార్టీ ఇచ్చి చర్యలు తీసుకొంటున్నాం· Construction of percolation tanks and check dams is the only solution. గౌరవసభ్యులు చెప్పిన దానిని మేము తప్పకుండా పరిశీలన చేస్తాం·

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానానికి సంబంధించి నావి మూడు ఉప-ప్రశ్నలు·

మొదటి ఉప-ప్రశ్న—జిల్లాల వారీగా కేటాయించిన డబ్బును నార్మల్ ప్లాన్, టి·ఎస్·పి·, ఎస్·పి·, ఎస్·సి·పి· క్రింద, అధేవిధంగా డార్క్ ఏరియాలకు కేటాయించింది క్యాటగిరీవైజ్‌గా అనెగ్జర్-2లో ఇచ్చారు· ఏ బేసిస్ మీద ఇచ్చారు? జిల్లాల వారీగానా? జనాభా ప్రాతిపదికప్పైనా? అవసరాల ప్రాతిపదికప్పైనా? క్రైటీరియా ఏమిటి? కారణం ఒకటే— అన్ని జిల్లాలకు ఒకే రకంగా లేదు· జనాభా రీత్యా అవసరాల రీత్యా లేదు· చాలా అన్యాయం జరిగింది·

రెండవ ఉప-ప్రశ్న : చెక్‌డ్యామ్‌లు, పర్‌క్యులేషన్ ట్యాంక్స్ ఐడెంటిఫై చేసిన వాటిని, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేసిన వాటిని, టెక్నికల్ శాంక్షన్ చేసిన వాటిని, అవార్డ్ ఆఫ్ కాంట్రాక్టు ఏ స్టేజీలో ఉందో తెలుపుతూ వివరాలు ఇచ్చారు· అయితే అందులో ఈస్ట్ గోదావరి, గుంటూరు, ఖమ్మం జిల్లాల గురించి అసలు వివరాలే లేవు· వరంగల్ జిల్లాలో 19 మాత్రం గుర్తించారు· కాని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్, అవార్డ్ ఆఫ్ కాంట్రాక్టు వివరాలేవి అందులో లేవు· అసలు అవి ఉంటాయా? ఉండవా? వాటి గతి ఏమిటి?

మూడవ ఉప-ప్రశ్న—స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు అలోకేషన్ ఆఫ్ ఫండ్స్ విషయంలో కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు సంబంధించి వివరాలను విడమరిచి ఇచ్చారు· అయితే ఏ ప్రాతిపదికన చేశారు? సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రాతిపదికన చేశారా? లేకపోతే, జెంటిల్‌మేన్ ఒప్పందం ప్రకారం చేశారా? లేక అవసరాల ప్రాతిపదికన చేశారా? ఎటు చూచినా ఏ కొలబద్దో నాకు అర్థం కావడం లేదు· దయచేసి సెలవిస్తారా?

డాక్టర్ పి· శంకరరావు:— అధ్యక్షా, స్టాండర్డ్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ మెథడ్ ప్రకారం ఈ మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో ఫండ్స్ అలోకేట్ చేశాం· మొదటిది—మోర్ ఇరిగేటెడ్ ఏరియా లెస్ అలోకేషన్ నెంబర్ టు, లెస్ ఇరిగేటెడ్ ఏరియా మోర్ అలోకేషన్, నెంబర్ త్రీ — ఎస్·సి· అండ్ ఎస్·టి· పాపులేషన్· వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మేము ఫండ్స్ అలోకేట్ చేశాం· తరువాత పర్‌క్యులేషన్ మరియు చెక్‌డ్యామ్‌లు ఏవయితే సర్వే చేయబడ్డాయో, వాటిని మేము తప్పకుండా ఈ మైనర్ ఇరిగేషన్ ఇయర్‌లో తీసుకొంటాము·

శ్రీ ఎ. మాధవరెడ్డి (బోన్గిర్):– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం ఎలా ఉందంటే, మసిపూసి మారేడు కాయ చేసినట్లుగా ఉంది. ఈ మధ్య మంత్రిగారు చాలా బాధతో, ఆవేదనతో ఒక స్టేట్మెంట్ చేశారు. ఏమిటంటే, చెరువులు అయితే చూశారు కాని, చెరువులు కనపడటం లేదు, చెరువు కట్టలు కనపడం లేదు, కాలువలు త్రవ్వారు కాని కాలువలు కనపడటం లేదు, కాలువ కట్టలు కనపడటం లేదు అంటూ మంత్రిగారు చెప్పారు. అందుకే నేను చెప్పుతున్నాను – మనం డబ్బులు ఖర్చు పెట్టడమే కాదు, వాటిని సద్వినియోగం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని. మీరు ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారమే చూసినట్లయితే, ఈ రోజు మా రాష్ట్రంలో ఎన్ని చెరువులు, కాలువలు మాయమయ్యాయి, వాటిని మాయం చేసిన వారి మీద ఏమైనా చర్య తీసుకొంటున్నారా?

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, దీనికి సంబంధం లేని ప్రశ్న అడిగితే ఎలా చెబుతాను? ప్రత్యేక ప్రశ్నగా అడగమనండి, సమాధానం చెబుతాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చెరువులు, చెరువుల కట్టలు కనబడటం లేదన్నారు. ఇది మరి మంత్రిగారి అసమర్థతా లేక ఈ ప్రభుత్వ అసమర్థతా? మంత్రిగారు చెప్పారు ఎంతో ఆవేదనగాను, బాధగానూ. ఇంత ఖర్చు అయినా దుర్వినియోగం అవుతోందని. చెరువుల కట్టలు, కాల్వల కట్టలు కనబడటం లేదన్నారు. మరి వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు? అలా ఎన్ని మాయమైనాయో చెప్పమనండి.

డాక్టర్ పి. శంకరరావు:– దీని విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నాం.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ఈ మైనర్ ఇరిగేషను విషయంలో ఏదో ఒకటి చేయాలనే తపన మంత్రిగారికి ఉందనడంలో నాకు అభ్యంతరం ఏమీ లేదు. ఈ సందర్భంలో మమ్మల్ని సమావేశపరచి కూడా చెప్పారు. మా ఉద్దేశాలు రాసి యిమ్మంటే, రాసి యిచ్చాం. కాని జిల్లాలలో మాత్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను మీరు ఎందుకు పిలవలేదు? కీలకమైన విషయాలు యాక్షను ప్లానులో ఎందుకు చేర్చలేదు? రెండవది, గత శాసనసభలో ప్రశ్నగా వచ్చింది, నిజాం కాలం నుంచి ఆందోళన చేస్తున్న చింతల చెరువు అనే దానికి చిన్న అభ్యంతరం వస్తే వాయిదా పడితే మీరు చూసి ఒక సమావేశం ఏర్పాటు చేసి ఇంజనీర్లను కూడా అడిగి, అవకాశం వుందని మీరు కూడా అంగీకరించి యాక్షన్ ప్లానులో పెట్టమని అన్నారు. కాని యింతవరకు యాక్షను ప్లానులో పెట్టలేదు. చింతలచెరువు, చంద్రుకొండ మండలం, కొత్తగూడెం డివిజను. దాని మీద చర్య తీసుకుంటారా? మేము లెటర్ కూడా పెట్టాం.

డాక్టర్ పి. శంకరరావు:– మేము శాసనసభలో హామీ యిచ్చిన ప్రకారం యాక్షను ప్లానులో తీసుకోవడానికి చర్య తీసుకుంటున్నాం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు చీకటిలో వున్న ప్రదేశాలను వెలుగులోకి తేవడానికి రూ. 100 కోట్లు పెడుతున్న మాట వాస్తవమే. వారిని మీ ద్వారా అభినందిస్తున్నాను.

చివరకు వారు కృత్రిమ వర్షాలు కూడా కురిపించే ప్రయత్నం చేశారు. వారి తోటి సహచరులే వ్యతిరేకంగా ముఖ్యమంత్రిగారితో ఏదో చెప్పి విఘ్నం కలిగిస్తున్నారు గాని వారు మాత్రం ముందుకు పోతున్నారు. ఈ 100 కోట్ల రూపాయాలలో ఎస్టాబ్లిష్మెంటు ఛార్జెస్‌గాని, ఆన్‌గోయింగ్ స్కీమ్స్ గాని పోతే, తర్వాత చర్యలు తీసుకోవడానికి ఈ రాష్ట్రంలో డబ్బులు లేవు. ఈ వంద కోట్లు కాక రాష్ట్ర ప్రభుత్వం మైనర్ ఇరిగేషనుకు యింకో 100 కోట్ల రూపాయలు యివ్వవలసిన అవసరం వుంది. ఈ 100 కోట్లు కాక కొత్త స్కీమ్స్ ప్రారంభించడానికి, మైనర్ యిరిగేషను, లిఫ్టు యిరిగేషను, ఊట చెరువులు ప్రారంభించడానికి యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ (ఇ.ఇ.సి.) నుంచి సహాయం తీసుకోవడానికి అవకాశం వుంది. మిగతా ప్రపంచ బ్యాంకు నుంచి, జిల్లాల వారీగా మైనర్ యిరిగేషను శాఖలను ఏర్పాటు చేయడానికి ఎన్ని కోట్ల రూపాయలు యింకా సాధించబోతున్నారు? రెండవది, వేరే సబ్జెక్టు కాకపోయినా అడుగుతున్నాను, కరీంనగరు జిల్లాలో శ్రీ పి.వి. నరసింహారావుగారు శంకుస్థాపన రాయి వేసిన శ్రీరాంసాగరు హై లెవల్ కెనాల్ ఎల్యైన్‌మెంటు మార్పు చేయడానికి గతంలో చేసిన ప్రతిపాదనగురించి, బ్యాలన్సు రిజర్వాయరు తయారీలో దాని గురించి భిన్నంగా ప్రతిపాదించిన దాని గురించి, శాసనసభలో అన్ని పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దానిని గురించి చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?.

డాక్టర్ పి. శంకరరావు:– గౌరవసభ్యులు ఏదో ఆరోపణ చేస్తూ అన్నారు. ముఖ్యమంత్రిగారితో సహా క్యాబినెట్ మంత్రులందరూ కూడా ఈ మైనర్ ఇరిగేషను సంవత్సరాన్ని చాలా విజయవంతం చేసి రైతులకు అందించాలని చిత్తశుద్ధితో అందరూ సహకరిస్తున్నారు. 'నీడ్ బేసిడ్ అండ్ డిజర్వింగ్ ఫార్మర్సు'. ఎవరైతే ఇరిగేషను సౌకర్యాలు లేకుండా ఉన్నారో ఆ ప్రాంతాలకు ఈ సంవత్సరం ఉద్దేశించబడింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా మన రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా ప్రత్యేకంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. వంద కోట్ల రూపాయలతో ఈ సంవత్సరంలో వివిధ ఎక్స్‌టర్నల్ ఎయిడ్స్ ద్వారా చర్యలు తీసుకుంటున్నాం. ఇ.ఇ.సి. ఫేజ్–2 ప్రోగ్రాం క్రింద ఈ సంవత్సరం సుమారు రూ. 203 కోట్లు ప్రపోజల్సు పంపడం జరిగింది. దానిలో 73,163 ఎకరాల ఆయకట్టు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అదేవిధంగా ప్రపంచ బ్యాంకు సహాయ పథకం ద్వారా సుమారు రూ. 368 కోట్లతో 84,960 ఎకరాలు మైనర్ ఇరిగేషన్ సంవత్సరంలో తీసుకుంటున్నాం. మైనర్ ఇరిగేషను సోర్సెస్ గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం. గౌరవసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించాలని కోరుతున్నాను. గతంలో ఎన్నడూ కూడా మైనర్ ఇరిగేషనుకు యింత పెద్ద ఎత్తున నిధుల విడుదల కాలేదు. సన్న, చిన్న కారు రైతుల కొరకు ఏ ప్రభుత్వం యిన్ని చర్యలు తీసుకోలేదు.

శ్రీ డి. శివరామరాజు:– చిన్న తరహా నీటిపారుదల సంవత్సరం అని దీనికి పేరు. మూడవ అనుబంధంలో, భూగర్భ జలాలను పంపించడానికి గుర్తించిన చెక్‌డ్యాములు, పెర్కొలేషను ట్యాంకులను చూపించారు. వీటిలో పశ్చిమగోదావరి జిల్లాకు ఏమీ లేవు. అక్కడ

అప్ ల్యాండు ఏమీ లేదా? ప్రత్యేక సంవత్సరంగా ప్రకటించి, పెద్ద ప్రాజెక్టుగా చేపట్టి కొన్ని జిల్లాలను ఈ విధంగా అసలు పట్టించుకోకుండా ఉపన్యాసాలిస్తే ఎలా? అక్కడ అప్ ల్యాండ్స్ లేదా? దేశంలో ఏ పార్టీ చేయని విధంగా షేము చేశామంటారెందుకు?

డాక్టర్ పి. శంకరరావు:- మైనర్ ఇరిగేషను సంవత్సరంలో బడ్జెట్టే కాకుండా ఎ.పి.ఐ.డి.సి. ద్వారా, పంచాయత్‌రాజ్ ద్వారా, అగ్రికల్చరల్ ఫండ్స్ ద్వారా, ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్స్ ద్వారా, ఎస్.సి. కార్పొరేషను ద్వారా, డి.ఆర్.డి.ఏ. ద్వారా మొత్తం రూ. 308 కోట్లు ఖర్చు చేయడానికి, రాష్ట్ర బడ్జెటులో ఫిట్ కాని కేసులలో ఎక్స్‌టర్నల్ సోర్సెస్ ద్వారాను, అప్ ల్యాండు ఏరియాలతోబాటు, తెలంగాణా, రాయలసీమ జిల్లాలు, కోస్తాజిల్లాలలో ఐడెంటిఫై చేసి ఖర్చు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

మిస్టర్ స్పీకర్:- మీరు ఎంత ఎక్కువ చెప్పినా ఇంకా ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. ఏది అడిగినా అదే చెప్పండి మీరు.

Sri K. Vidyadhara Rao:- These hundred crores is nothing but a jugglery of figures. An imaginative programme - creation of Mr. P.V. Rao and for which the Minister is suffering to answer the question.

During the 5th Five Year Plan an allocation of Rs.238.00 crores were made towards this. This year you are allocating only 100 crores. What is the value of the works grounded by you. How much aid you are getting under European Economic Community scheme towards this end? అధ్యక్షా, 100 కోట్లు అని చెబుతున్నారు పశ్చిమగోదావరి జిల్లాలో గ్రౌండ్ వాటర్‌కు 54 లక్షలు కేటాయించినట్లు ఇందులో ఉంది. మంత్రిగారికి ఒక ఎక్స్‌ప్లనేటరీ బోర్ వేయమంటే డబ్బులేదని ఆగిపోయిన విషయం తెలియదా? 54 లక్షలు కేటాయించామన్నా గానీ ఒక హరిజనుడికి బోర్ వేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఇది కాకుండా అధ్యక్షా, 5వ పంచవర్ష ప్రణాళికలో మొత్తం 235 కోట్ల రూపాయలు మైనర్ ఇరిగేషన్ మీద కేటాయిస్తే, ఈ సంవత్సరం 100 కోట్లు అని చెబుతున్నారు, అది కూడా అన్ని డిపార్ట్‌మెంట్స్ మీద ఫండ్స్ తీసుకొని ఇమాజినరీ ఫిగర్స్ చెబుతున్నారు. క్యుములేటివ్‌గా మైనర్ ఇరిగేషన్ హెడ్‌క్రింద గ్రౌండ్ చేసిన వర్క్స్ వ్యాల్యూ ఎంత? మైనర్ ఇరిగేషన్‌లో ఇతర దేశాల సహకారంతో చేపట్టిన వర్క్స్, యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ ఎయిడ్స్ క్రింద చేపట్టిన వర్క్స్ ఎంత? ఈ 100 కోట్లు కేటాయించిన వర్క్స్ నిలుపుదల చేసిన మాట వాస్తవమా? 5 సంవత్సరాల క్రితం ప్రారంభించి.....

మిస్టర్ స్పీకర్:- ముందు సప్లిమెంటరీకి రండి

శ్రీ కె. విద్యాధరరావు:– మీ కానిస్టిట్యుయెన్సీలో లేవా? నా కానిస్టిట్యుయెన్సీలో కూడా వున్నాయి. యూరోపియన్ ఎకనామిక్ కమిటీ ఎయిడ్ క్రింద 57 ట్యాంక్స్ టేకప్ చేస్తే నిధులు కేటాయించని కారణంగా ఎక్కడివి అక్కడే 50 శాతం, 70 శాతం, 80 శాతం పనులు పూర్తిచేసి ఇరిగేషన్‌కి రియలైజేషన్ కాకుండా నిలుపుదల చేసిన మాట వాస్తవమా?

డాక్టర్ పి. శంకరరావు:– కొన్నిచోట్ల ఎస్కలేషన్ వలన కొంత ఆలస్యం జరిగింది.

Sri K. Vidyadhara Rao:- UNder European Economic Community Aid.....

డాక్టర్ పి. శంకరరావు:– ఫేజ్ I లో కొన్ని చోట్ల ఎస్కలేషన్ వలన ఖర్చు పెరిగిన మాట వాస్తవమే. ఈ విషయంలో ఎక్కువ ఫండ్స్ గురించి రాశాము. వచ్చే మార్చి లోపున వీటిన్ని తగుచర్యలు తీసుకొని పూర్తిచేస్తాము.

Sri K. Vidyadhara Rao:- Have they alloted 100 crores from the E.E.C. Aid Programme. మైనర్ ఇరిగేషన్‌కు 100 కోట్లు ఇచ్చామన్నారు. 5 సంవత్సరాల క్రితం చేపట్టిన మైనర్ ఇరిగేషన్ వర్క్స్ ఇ.సి.ఇ. క్రింద 50, 70, 80 శాతం కంప్లీట్ అయి మూలపడి వున్నాయి. వాటికి డబ్బు కేటాయించని మాట వాస్తవమా?

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, ఎస్కలేషన్ పెరిగినందువలన అదనపు నిధులకై కేంద్రప్రభుత్వానికి రాయడం జరిగింది. దీని విషయంలో చర్యలు తీసుకుంటాము. అదే విధంగా జిల్లాలవారీగా ఫండ్స్ ఎలోకేట్ చేశాము. ఈ మైనర్ ఇరిగేషన్ సంవత్సరంలో 4276 వర్క్స్ తీసుకున్నాము.

Sri K. Vidyadhara Rao:- Mr. Speaker Sir, you have to come to my rescue. It is not just passing over the question.

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు విద్యాధరరావుగారి జిల్లాలో ఈ సంవత్సరం 22 వర్క్స్ తీసుకున్నాము. వీటికి 45 లక్షల 51 వేలు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు ఈ వర్క్స్‌కు 8 లక్షల 29 వేలు ఖర్చుపెట్టడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:– నో క్వశ్చన్ అయిపోయింది. ఇంపార్టెంట్ ప్రశ్న కాబట్టి ఇంత సమయం ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఒక్క నిముషం వినండి. చిన్న క్లారిఫికేషన్. శాసనసభలో బడ్జెట్ పాస్ చేసుకున్నాము. ఏదయితే మైనర్ ఇరిగేషన్ సంవత్సరం క్రింద 100 కోట్లు కేటాయించారో అది మనం బడ్జెట్‌లో మైనర్ ఇరిగేషన్ క్రింద పాస్ చేసుకొన్న మొత్తం ఒకటేనా లేక వేరు వేరా? ఎందుకంటే ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ వర్క్స్ టేకప్ చేయలేదు. బడ్జెట్‌లో కేటాయించిన ఆ డబ్బునే పూలప్ చేసి మైనర్ ఇరిగేషన్ ఇయర్ అని అంటున్నారు. ఇది వాస్తవమా? కాదా అని అడుగుతున్నాను.

Mr. Speaker:- You also hear me. You should not.....

శ్రీ కె. విద్యాధరరావు:- లెజిస్లేటర్ ఎర్రన్నాయుడు వేసింది చాలా ఇంపార్టెంట్ ప్రశ్న, regarding the Sanctity of the House. 100 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు అన్నారు. బడ్జెట్‌లో లేదు. బడ్జెట్‌లో శాంక్షన్ ఎలాట్‌మెంట్ కాలేదు. తరువాత చెబుతాము అంటున్నారు. మైనర్ ఇరిగేషన్ క్రింద 5 సంవత్సరాల క్రితం వేపట్టిన వర్క్సుకు నిధులు కేటాయించని మాట వాస్తవమేనా?

డాక్టర్ పి. శంకరరావు:- అది వాస్తవం కాదు. ఆన్ గోయింగ్ వర్క్సుకు ప్రయారిటీ ఇచ్చాము. ఎఫ్.డి.ఆర్‌కు ఇచ్చాము. శ్రీకాకుళం జిల్లాలో ఎఫ్.డి.ఆర్. వర్క్స క్రింద.....

మిస్టర్ స్పీకర్:- ఇంతకుముందు కేటాయించిందేనా లేక ఇందులో రెండు భాగాలున్నాయా అని అడుగుతున్నారు. చెప్పండి.

డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ యియర్ క్రింద కేటాయించిన ఫండ్స్‌ను 5 క్యాటగిరీలుగా డివైడ్ చేయడం జరిగింది. ఒకటి 1. FDR's which have not taken so far, 2. Repairing of channels, 3. Ongoing works, 4. Percolation and Check-dams and 5. Priority Minor Irrigation.

Mr. Speaker:- Yes, I have followed. 8661. Primary Education....

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల):- అధ్యక్షా, ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరం అన్నారు. చెప్పడానికి బాగానేవుంది గానీ 5 సంవత్సరాల క్రితం విశాఖ పట్టణం జిల్లాలోని నా నియోజకవర్గం మాడుగులలో వున్న యన్.టి.ఆర్ ప్రాజెక్టు, గొర్రిగడ్డ ప్రాజెక్టులకు ఒక్క పైసా కూడా ఇవ్వకుండా ఈ 5 సంవత్సరాల నుండి ఆపివేసిన కారణంగా పనులన్నీ నిలిచిపోయాయి. దీనిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను ఇంతే కాకుండా కోనం, రైవాడ ప్రాజెక్టుల సిబ్బందికి 6 నెలల నుండి జీతాలు లేవు. ఈ 100 కోట్ల గురించి మీకు తెలుసు. ముఖ్యమంత్రి యిచ్చారు, వారు ఇచ్చారు

అంటున్నారు గానీ ఎస్·ఆర్·ఇ·పి· ఆర్·ఎల్·ఇ·పి· గ్రామీణ అభ్యుదయ పథకం మొదలయిన పథకాలన్నీ రద్దుచేసి దీనిని పెట్టారు· దయచేసి సమాధానం చెప్పాలని కోరుతున్నాను·

డాక్టర్ పి· శంకరరావు:- వారు చెప్పిన విషయాలను తప్పకుండా పరిశీలిస్తాను·

شری محمد امان اللہ خان۔ جناب اسپیکر صاحب ایک سوال کیلئے آپ ۲۸ منٹ دے رہے ہیں۔

مسٹر اسپیکر۔ آپ پوچھنا چاہتے ہیں تو سوال پوچھئے۔

شری محمد امان اللہ خان۔ آپ سے پوچھنا چاہتا ہوں۔

مسٹر اسپیکر۔ آپ ضرور پوچھئے۔

شری محمد امان اللہ خان۔ آپ ایک ہی سپلیمنٹری دینا چاہتے ہیں۔ ایک سپلیمنٹری میں میں کیا پوچھ سکتا ہوں۔

مسٹر اسپیکر۔ ایک سوال تو پوچھئے۔

شری محمد امان اللہ خان۔ آپ کیا کر رہے ہیں وہ بھی میں سمجھ رہا ہوں۔

مسٹر اسپیکر۔ آپ گڑبڑ کرنا چاہتے ہیں۔ آپ دوسرا سوال بھی پوچھ سکتے ہیں۔

شری محمد امان اللہ خان۔ میں آپ کی توسط سے منسٹر صاحب سے جواب طلب کر رہا ہوں۔ آپ مسخرہ پن کرنا ٹھیک نہیں ہے۔ میں آپ کے ذریعہ سے منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں۔ آپ کی جتنی سروس ہے میری بھی اتنی ہی سروس ہے۔ اس سوال کے جواب میں منسٹر صاحب نے خود ہی قبول کیا ہے کہ ۲۸ اسکولس کے تعلق سے اعتراف کیا ہے۔ یہ جتنے بھی مدارس ہیں ان میں کوئی ٹیچرس نہیں ہیں۔ آپ کہہ رہے ہیں کہ بچوں کی تعداد نہیں ہونے کی وجہ سے اسکولس ختم ہو رہے ہیں۔

اولڈ سٹی میں ۵۰ فیصد لوگ رہتے ہیں یہاں پر تلگو اور اردو میڈیم کے اسکولس ہیں۔ خود میں حلقہ چندرائن گٹہ میں ایک اسکول ۳۰ لاکھ روپئے خرچ کرکے قلی قطب شاہ والے بنائے ہیں۔ وہ بالکل خالی پڑا ہوا ہے۔ وہاں کمروں کو قفل کرکے رکھ دیا گیا ہے۔ جتنے بھی اردو مدارس ہیں وہاں پر لڑکیوں کیلئے بیت الخلاء نہیں ہے وہاں پر ٹیچرس اور لڑکیاں اسکولس کے قریب جو گھر ہیں وہاں پر حاجت کیلئے جا رہے ہیں۔

مسٹر اسپیکر۔ آپ بیٹھئے۔ سمجھ میں آیا۔ آپ نے جو مسخرہ پن کہے ہیں وہ ریکارڈ میں نہیں جائیگا۔ دوسرا یہ کہ آپ نے جو عمر کے ٹاک کیا ہے آپ کے سوال سے اندازہ ہوتا ہے۔

شری محمد امان اللہ خان۔ یہاں سوال بلڈنگ کا نہیں ہے۔ کتنے اسکول کے بلڈنگ خالی پڑے ہے۔ قلی قطب شاہ والے ۳۰ لاکھ روپئے کی لاگت سے ایک اسکول بارکس میں بنائے ہیں۔ وہاں پر بچوں کیلئے فرنیچرس نہیں ہے وہاں کی لیڈی ٹیچرس اور بچیوں کیلئے بیت الخلاء نہیں ہے مغل پورہ میں جو اسکول کی بلڈنگ ہے اس میں ڈی ای او کا آفس رکھا گیا ہے سلطان شاہی میں ایک اسکول ہندی میڈیم ہے وہ صرف تیسری کلاس تک ہی ہے۔ پانچ سال سے اس اسکول کی نمائندگی کر رہا ہوں۔

مسٹر اسپیکر۔ آپ کا جواب آجائیگا۔ یہ طریقہ ٹھیک نہیں ہے۔ آپ نے جو سوال پوچھا ہے منسٹر صاحب اسکا جواب دینگے۔

شری پی وی رنگا راؤ۔ یہ تقریر تھی سوال نہیں تھا۔ پھر اسکا جواب دونگا۔

مسٹر اسپیکر۔ آپ [illegible]

شری پی وی رنگا راؤ - اولڈ سٹی میں ۲۷ اسکولس کام نہیں کر رہے ہیں۔ ۴۰ اسکولس میں سے ۲۷ اسکولس کام نہیں کر رہے ہیں۔ سیتا رام میں ۷ پرائمری اسکولس، مغلپورہ میں ۵ اسکولس، شاہ علی بنڈہ میں ۵ اسکولس دارالشفاء میں ۳ اسکولس چارمینار میں ایک اپر پرائمری اور ایک پرائمری اسکول اور سیتا رام میں ۲ اسکولس کام نہیں کر رہے ہیں۔ تین اسکولس کے لئے بلڈنگ ہے لیکن وہاں پر بچے نہیں ہیں۔ ہمارے امان اللہ خان صاحب ایک تجربہ کار آدمی ہے۔ اسکولس کیلئے ۱:۱۰ تعداد کی ضرورت ہوتی جتنے بھی اسکولس سٹی میں ہیں انکی حالت گرنے کی قریب ہے۔ ۱۶۳ اسکولس میں سے اردو میڈیم کے ۳۸ اسکولس ہیں۔ ۱۳ اسکولس اولڈ سٹی میں ہیں۔ جن کی حالت بالکل خراب ہے۔ دو اسکولس خالی ہیں۔ ۱۱ اسکولس اچھے کام کر رہے ہیں۔ ان اسکولس کیلئے ۲ کروڑ ۷۶ لاکھ ۳۶ ہزار روپیئے کا اسٹیمیٹ بنائے ہیں۔ اگر حکومت کے پاس اور پیسہ رہیگا تو ضرور ان اسکولس کی حالت کو اچھا کرنے کی کوشش کرینگے۔ اگر آپ کو مزید کوئی شکایت ہے تو ہمیں لیٹر لکھئے اسکو حل کرنے کی کوشش کرینگے۔

## CLOSURE OF SCHOOLS IN OLD CITY

54-

*8661-Q-Sri Mohd. Amanullah Khan (Chandrayana Gutta):- Will the Minister for Primary and Secondary Education be pleased to state:

(a) whether it is a fact that 38 Primary, Upper Primary and High Schools of Urdu and Telugu Medium in the old city area are not functioning and some of them are shifted to some other schools;

(b) whether it is also a fact that teachers working in these schools have no work and many went on deputations to some other schools; and

(c) if so, the action taken by the Government to see that these schools function properly?

Minister for Primary & Secondary Education (Dr. P.V. Ranga Rao):- (a) Yes, Sir, no school has been shifted from old city to any other place. The schools have been closed due to —

(i) lack of viable strength ;

(ii) the School buildings were in dilapidated condition;

(iii) alternative accommodation was not available as all the schools were running in private buildings; and

(iv) the required minimum strength of 1:10 for Minorities

8093-A-(a) Sir, the head sluices for Kanupur Canal and Main Canal and Branch Channels with distributory net work, have been nearly completed, except for Road Bridge across Tikkavarappadu Branch Channel, which was taken up for construction by Roads & Buildings Department. The construction of the culvert at KM 9,625 of Tikkavarappadu Branch Channel by the Railway Authorities is nearing completion. Excavation of Guruvindapudi Branch Channel is held up for want of permission from Forest Department. The concerned departments are being pursued with a view to complete the above said works at the earliest.

(b) There is no proposal to modernise the Canal.

## IRRIGATION WORKS IN NIZAMABAD DISTRICT

96-

7516-Q-Sarvasri K. Ramakanth, M. Venkateswara Rao, N. Anjaneyulu and K. Gangadhar:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) the number of Irrigation works taken up under E.E.C. programme in Nizamabad District; and

(b) the amounts released for the said works?

-A-(a) Sir, 4 Irrigation works were taken up.

(b) The amounts so far released and expenditure incurred from 1986 to 1993 are as follows:-

EXPENDITURE AS ON 1993

| | Rs. in Lakhs |
|---|---|
| 1. Construction of Laxmisagar Project, Laxmipur Village, Varni Mandal. | 61.837 |
| 2. Construction of Kupkanti Project, Kupkal Village Bheemagal Mandal. | 69.683 |
| 3. Reservior across Rathod Vagu, Laxmapur, Choutapalli Village, Bheemgal Mandal. | 59.819 |
| 4. Formation of new tank across Loddivagu, Utnoor Village, Gandhari Mandal. | 35.867 |
| Total: | 227.206 |

## BRIDGE-CUM-BARRAGE ON GUNDLAMADUGU CANAL

97-

7646-Q-Sri B. Gopalakrishna Reddy:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether there is any proposal to construct a Bridge-cum-Barrage on Gundlamadugu Canal near Chittathur in Thottamcheru Mandal of Srikalahasti Constituency; and

(b) if so, the time by which it is likely to be started?

-A-(a) No, Sir.

(b) Does not arise.

### BRIDGE-CUM-BARRAGE ON GUNDLAMADUGU CANAL

97-

7646-Q-Sri B. Gopalakrishna Reddy:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether there is any proposal to construct a Bridge cum-Barrage on Gundlamadugu Canal near Chittathur in Thottamcheru Mandal of Srikalahasti Constituency; and

(b) if so, the time by which it is likely to be started?

A-(a) No, Sir.

(b) Does not arise.

### సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఉదయమే మొత్తం ప్రొసీడింగ్స్ అన్నీ వాయిదావేసి అడ్జర్నమెంటు మోషను తీసుకోవాలని సభ్యులందరం మీ దృష్టికి తీసుకొని వచ్చాము. డంకెల్ ప్రపోజలు గురించి పార్లమెంటులో డిస్కషను జరిగిన సంగతి మీకు తెలుసు. డంకెల్ ప్రపోజలును కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న సంగతి మీకు తెలుసు. ఆ డంకెల్ ప్రపోజలువల్ల ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో మొత్తం రైతాంగం, మెడికల్ వ్యవస్థ అన్నీ సర్వనాశనం అయ్యే పరిస్థితి ఉంది. మొత్తం మన భారతదేశం అమెరికాకు దాసోహం అయిపోయే దౌర్భాగ్యపు పరిస్థితి ఏర్పడింది. ఇదివరలో వ్యవసాయ శాఖామంత్రిగా ఉన్న శ్రీ జానారెడ్డిగారు ఒక తీర్మానమును ప్రతిపాదించారు. డంకెల్ ప్రపోజలును వ్యతిరేకిస్తూ ఆనాడు మన రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించడం జరిగింది. ఈనాడు దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగింది.

Chairman:- Let us discuss the matter with the Speaker. He has to take the final decision in the matter.

Sri Ch. Vidyasagar Rao:- It is a serious matter. Let there be an early decision. What happened to Dunkel proposal, for which we have given a resolution. It is a serious matter ఈ సభలో ఏకగ్రీవంగా డంకెల్ ప్రతిపాదనలు విషయంలో రైతులకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని దానికి వ్యతిరేకంగా తీర్మానం పాసు చేయడం జరిగింది.

Chairman:- I have already said, I will pass it on to Hon'ble Speaker, for his decision.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అన్ని ఎడ్జర్న్మెంటు మోషన్సు డిస్మిస్ అవుతూ ఉంటాయి. డంకెల్, గాట్ మొదలైన వాటి విషయంలో ఈనాడు రైతులు ప్రతి మూల మూల గ్రామాలలోను రైతుల బాధపడుతున్నారు. విత్తనాలు, ఆరోగ్యం విషయంలో ఆందోళన పడుతున్నారు. మనం ఈ సభలో యిదివరలో తీర్మానం పాసు చేసిన దాని సంగతి ఏమిటి? దానికి భిన్నంగా ఈనాడు పార్లమెంటులో చర్చ జరుగుతున్నది. ఏప్రియల్ వరకు చాన్సు ఉంది. శాసనసభలో చేసిన తీర్మానం పట్ల ఏమి అయింది. ఆందోళన చేయడమో-

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు స్పెసిఫిక్‌గా రూలింగు యివ్వండి. I would request that a specific ruling is given and a Discussion is allowed.

Chairman:- ..... Definitely....

శ్రీమతి డి. నాగావళి (టెక్కలి):- యిది మేజరు ఇరిగేషను సబ్జక్టు. ముఖ్యమంత్రిగారిది. వంశధార మొదటి ఫేజ్‌లో ఈ సంవత్సరము లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వార 1,24,250 యకరాలకు నీరు యిస్తామని హామీ యిచ్చినారు. కాని 1,20,000 యకరాల వరకే నీరు యివ్వగలిగినారు. బడ్జెట్ ఎలోకేషను మూడు కోట్ల రూపాయలు ఎలోకేట్ చేసినారు. ఈ సొమ్ము కూడా పూర్తిగా ఖర్చు పెట్టలేదు. యింకా యివ్వవలసిన 4,2450 యకరాలకు నీరు యివ్వాలి. దీని గురించి రైతులు ఆందోళన చేస్తున్నారు. ఎలోకేషను చేసినప్పుడు 94 జూను నాటికి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి చేయడం జరుగతుందని చెప్పడం జరిగింది. మిగిలిన యకరాలకు ఎప్పటిలోగా నీళ్లు యిస్తారో తెలియని పరిస్థితి ఈనాడు అక్కడ ఉంది. యన్‌ఇగారు నీళ్లు యిచ్చేసామని ప్రెస్ స్టేటుమెంట యిచ్చినారు. యిది కాక యింకా 20 వేల యకరాలకు నీరు యిస్తామని చెప్పారు. కాని యింతవరకు నీళ్లు యివ్వలేదు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ పిల్ల కాలువలు గురించి 5 కోటి రూపాయలు అవసరం ఉంటుంది. ఈ సంవత్సరము ఎలొకేట్ చేసిన మూడు కోటి రూపాయలలో లాండు ఎక్విజిషను క్రింద 64 లక్షల రూపాయలు, డ్రైన్ వాటి గురిం 35 లక్షల రూపాయలు, యన్‌యన్‌పి క్రింద 10 లక్షల రూపాయలు, మెయిన్ కెనాల్‌కి 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 105 కిలోమీటర్లలలో 98 కిలోమీటర్లు మాత్రమే పూర్తి అయినది. మిగతా కిలోమీటర్లు పూర్తి చేయవలసిన అవసరం ఉంది. దీ విషయంలో స్పష్టమైన హామీ యివ్వాలి. రైతుల యొక్క ఆందోళన అర్థము చేసుకోవాల కోరుతున్నాను. నేను తమ ద్వారా వారికి ఒక రిప్రజెంటేషను పంపుతున్నాను. దీ విషయంలో సభలో హామీ యివ్వాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా యిది ఫారెస్ట్ మినిష్టరుగారికి సంబంధించినది ఫారెస్ట్ మినిష్టరుగారు యిక్కడనే ఉన్నారు. యిది ఒక పెద్ద కుంభకోణానికి సంబంధించి

వ్యవహారంలాగ ఉంది. ఫారెస్టు పెంచాలి. పర్యావరణ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని మంత్రులు చెబుతున్నారు. ఒక ప్రక్కన ప్రతి ఏడాది ఒక లక్ష 50 క్యూబిక్ 30 టన్స్ కలప వస్తూ ఉంటుంది. ఫారెస్టును రెగ్యులేట్ చేయడానికి 23 పర్సెంటు మినహాయించాలని గవర్నమెంటు జి.ఓ.లు తీసుకుని వచ్చింది. క్రొత్తగా కలప డిపోలు, సా మిల్సు పెట్టుకోవాలంటే ఫారెస్టు డిపార్టుమెంటు లైసెన్సులు యివ్వాలి. 5 కిలో మీటర్ల దూరములో అని లైసెన్సులు యివ్వండి. శ్రీ ఎన్.టి. రామారావుగారి పీరియడులో జి.ఓ. తీసుకుని వచ్చారు దురదృష్టవశాత్తూ దానిని ఇంప్లిమెంటు చేయడానికి ప్రిన్సిపల్ సెక్రటరీగారి ఆగస్టులో ఆర్డర్సు వేస్తే మంత్రిగారు నెల రోజులు పాటు అమలు కాకుండా నిలుపుదల చేయాలని ఆర్డర్సు యిచ్చినారని పత్రికలలో వార్తలు వచ్చినవి. అట్లాగ అయినట్లయితే సా మిల్స్, కలప డిపోలు పుట్టగొడుగులు లాగ పుట్టుకొస్తాయి. యిక ఫారెస్టు ఉండదు. వారి టైములో ఫారెస్టు ఉండని పరిస్థితి వస్తుంది. జగన్‌మోహన్‌రావుగారు నాకు చాలా క్లోజ్ ఫ్రెండు. ఎవరైనా రాంగ్ సలహాలు యిస్తే – జి.ఓ. నెల రోజులు ఆపుచేసుకోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఎవరి కోసము – ఎవరిని ఉద్ధరించడం కోసము – స్మగ్లింగు చేయడం కోసము యిటువంటి జి.ఓ.లు యిచ్చినారా? దయచేసి చెప్పమని కోరుతున్నాను. Through you I am giving a suggestion to Hon'ble Minister not to give such type of letters.

డాక్టరు పి. జగన్‌మోహన్‌రావు (బొబ్బిలి):– అధ్యక్షా, నాకు అవకాశం మాట్లాడడానికి యివ్వండి. యివి రికార్డ్సులోనికి పోవాలి. మొదట సభ్యులు నాగేశ్వరరావుగారిని అభినందించాలి. వారికి పర్యావరణం మీద చాలా ఇంటరెస్టు కలిగింది. సభ్యులు ఆ విధముగా తెలియచేసినందులకు చాలా సంతోషము. 23 శాతం మినిమం అన్నారు. 33 శాతము ఉండాలని మినిమం ఉండాలని చెప్పడం జరిగింది పర్యావరణం గురించి. ఈ విషయం గురించి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు దీని గురించి 353 కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంకులోను వారు సాధించడం జరిగింది. ఈ విషయంలో అనేక విధాలుగా శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఒకటిన్నర లక్షల క్యూబిక్ క్వింటాల్స్ కలప సా మిల్సుకు లభిస్తుంది. అవి అడవులు ద్వారా తప్పితే వేరే విధంగా ఏమీ లభించదు. తమ యొక్క అభిప్రాయం కాదనడం లేదు. ఒక నెల రోజులు మాత్రమే జి.ఓ. సస్పెండు చేశారు. అది కూడా అయిదు కిలోమీటర్ల దూరము లోపు ఉన్నవి క్లోజ్ అవుతాయి కాబట్టి సా మిల్స్ వారు రిప్రజెంటేషను యివ్వడం జరిగింది. సభ్యులకు తెలుసు – ఖమ్మం జిల్లాలో 40, 50 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి సామిల్స్ కంటిన్యూ అవుతున్నాయి. అవి ఈ జి.ఓ.లో అక్కడ మూసేసి యింకొక స్థానానికి బదిలీ కావాలి. యింకొక చోట పెట్టుకోవడానికి అవకాశం యిస్తున్నాము – లైసెన్సు ఫీజు కడితే. చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాము. గత మూడు నెలలుగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాము. సా మిల్ ఓనర్సు వచ్చి నన్ను కలిసి వారు చెప్పినది ఏమిటంటే – 15 నుంచి 20 వరకు బీద కుటుంబాలకు చెందిన వారు కట్టర్సు ఒక్కొక్క సా మిల్‌లో పని చేస్తూ ఉంటారు. వడ్రంగులు అనేకమంది బ్రతుకుతూ ఉంటారు. ఒక్కసారి క్లోజ్ చేస్తే వారి దినభత్యం క్లోజ్ అవుతుంది. చెప్పినది ఏమిటంటే – 500 నుంచి 1000 రూపాయలు వరకు

లైసెన్సు ఫీ కట్టడానికి అభ్యంతరం లేదు. యిది మునిసిపల్ ఏరియాలో ఉండేవాటికి వర్తింపచేటట్లు చూడండి. 5 కిలోమీటర్ల దూరము లోపల కూడా వర్తింపచేటట్లు ఉండాలని. కొత్త ఏక్టులో మునిసిపల్ విషయంలో వర్తిస్తుంది. 1000 రూపాయలు లైసెన్సు ఫీ కట్టాలి. 10,000 రూపాయలు డిపాజిట్ కట్టాలి. అది ఒకటి. రిజర్వు ఫారెస్ట్ బోర్డర్లు యింకా ముందుకు రావడం వలన యిదివరకు 10 కిలోమీటర్లు ఉన్నటువంటిది 5 కిలో మీటర్ల పరిధిలోనికి వస్తుంది. దాని గురించి ఆలోచించాలి. యింకో దగ్గర పెట్టుకోవడానికి సమయం కావాలని అభ్యర్థించడం జరిగింది. 10 వేల రూపాయలు డిపాజిట్ గురించి దానిని రివ్యూ చేయాలని, తగ్గించాలని చెబుతూ వచ్చారు. ఒక నెల రోజులు పొడిగింపు సస్పెండు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. టైము బౌండు ప్రకారం దానిని మరల రివ్యూ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. వారి సమస్యలు పరిష్కరించడం కోసం అట్లాగ యిచ్చాము. తమరు ప్రస్తావించింది – అందులో చూసి ఉంటారు. అధికారులు తాలూకు అని ప్రస్తావించారు. నాకు కూడా వారు చెప్పినది ఏమిటంటే – సా మిల్స్ వారిని హరాష్మెంట్‌కు గురిచేస్తున్నారని చెప్పడం జరిగింది. యింకో విషయం చెప్పారు. అనేక మంది సా మిల్ ఓనర్సు వారికి ఓనర్‌షిప్ వంశపారంపర్యంగా వృత్తిగా వారికి వచ్చినటువంటిదని, వారిలో చాలామంది చదువుకున్న వారు లేరని, కావలసినటువంటి ఎక్కౌంటింగు సిస్టము తెలియక వారికి యిబ్బంది ఉన్నదని నేను ఎక్కడకు వెళ్లినా సుమారు 100 మంది వరకు సా మిల్స్ వారు కలసి గత మూడు నెలలుగా రిప్రజెంటేషను యివ్వడం జరుగుతున్నది. తప్పకుండా యివన్నీ పరిశీలన చేస్తాము. నాగేశ్వరరావుగారు మంచి సలహా ఇచ్చారు. స్మగ్లింగ్ చేయకూడదని గట్టి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. సభ్యులను మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాను. తప్పకుండా పట్టుబడినవారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటాము. చిత్తశుద్ధితో చట్టాన్ని అమలు చేస్తున్నాము. ఇప్పటికయినా మాతో సహకరించి వారి పేర్లు చెబితే శిక్షించడానికి సిద్ధంగా వున్నాము. స్మగ్లింగ్ చేసేవారిని ......

శ్రీ. వి. నాగేశ్వరరావు:– మంత్రిగారు చాలా వివరణాత్మకమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. కార్మికుల పదవులు పోవాలనేది మా ఉద్దేశము కాదు. నెల రోజులు ఫ్లడ్ గేట్స్ తెరచి, కొత్తగా వచ్చే వారికి లైసెన్స్‌లు ఇచ్చే పరిస్థితి వస్తే, పర్యావరణ సంరక్షణ పథకాలు దెబ్బతింటాయనేదే మా భయాందోళన. స్మగ్లింగ్ ఎక్కడ జరిగినా అదుపు ఆజ్ఞల్లో పెట్టాలనేదే మా ఉద్దేశము. అడవులను అభివృద్ధి పరచాలి. అందుకు అందరం అంగీకరిస్తాము కార్మికులు ఉపాధి కోల్పోతారనే పేరుతో, సా మిల్లు యాజమాన్యానికి మరిన్ని లైసెన్సులు ఇచ్చే అవకాశాన్ని కల్పించకూడదని, స్మగ్లింగను అరికట్టి, అడవి సంపదను కాపాడి, పర్యావరణ సంరక్షణ పథకాలను చిత్తశుద్ధితో అమలు జరపాలని కోరుతున్నాను.

శ్రీ కుంజా బొజ్జి:– అధ్యక్షా, భద్రాచలం పట్టణానికి వాటర్ ట్యాంక్స్ గురించి పట్టణ ప్రజలంతా కలసి ఆగస్టు 1వ తేదీన ముఖ్యమంత్రిగారికి 5 వేల కార్డులు సమర్పించారు. ఆగష్టు 13వ తేదీన నేను లెటరు కూడా ఇవ్వడం జరిగింది. 40 వేల మంది ప్రజానీకము మంచి నీటి కోసము లెటర్స్ పంపారు. భద్రాచలం పట్టణానికి రోజుకు 10 వేల మంది భక్తులు వస్తుంటారు. త్రాగు నీటి విషయంలో గురించి ఎన్నో సార్లు మంత్రిగారిని

కలిసి చెప్పాను. కాగితము ఇచ్చాను. ఆ సంబంధించిన ఫయిల్ ఎక్కడుందో మొన్న నవంబరులో వెతికితే పి.వి.ఎస్.రెడ్డిగారి ఆఫీసులో వున్నట్లు తెలిసింది. చీఫ్ సెక్రటరీగారితో మాట్లాడాను. పట్టణ ప్రజలు మంచి నీరు దొరక్క అనేక అవస్థలు పడుతున్నారు. పట్టణ ప్రజలకు కనీసం త్రాగేటందుకు నీరు అందించే విషయంలో ఈ ప్రభుత్వానికి శ్రద్ధ లేనట్లు కనిపిస్తున్నది. శీతాకాలపు సమావేశాలు రేపటితో ముగుస్తున్నవి. ఆ ఫయిల్ ఎక్కడుందో తెలుసుకొని, తగు చర్యలు తక్షణమే తీసుకోకపోతే నేను దీక్షకు కూర్చోవడం ఖాయం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఆయన చాలా ఆవేదనతో చెబుతున్నారు. భద్రాచలము గొప్ప పుణ్యక్షేత్రము మన్నటువంటి పట్టణము. గత నాలుగు సంవత్సరాల నుండి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము ప్రభుత్వము వాగ్దానాలు చేస్తున్నది. ప్రకటనలు చేస్తున్నది. గోదావరి నది ప్రక్కనే పారుతున్నది. అయితే అక్కడ త్రాగు నీటి కొరత దుర్భరంగా వుంది. ప్రజలకు త్రాగునీరులేక చచ్చిపోతున్నారు. రామాలయము దగ్గరే నీరు లేకపోతే.....

హోంశాఖామంత్రి (శ్రీ ఏ. ధర్మారావు):- నేను నోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ వి. జయపాల్ (పర్కాల్):- అధ్యక్షా, ఇది ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించిన ఉద్యోగాల ఖాళీలకు సంబంధించిన విషయం. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో 1-1-93 నాటికి 8,871 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ సందర్భంగా అనేక ఉద్యోగ సంస్థలు ఆ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఎన్నో ప్రకటనలు చేసినా, ఈ రోజు వరకు ఆ ఖాళీలు అట్లాగే వున్నాయి. ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ కమిటీలు కూడా అనేకసార్లు హెచ్చరించడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారిని కోరేది ఏమిటంటే, ఖాళీలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగులకు నమ్మకం కల్పించాలని సభా ముఖంగా కోరుతున్నాను.

శ్రీ బి. ఆరోగ్యం (ఘనాపూర్):- అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి.ల ఉద్యోగాల విషయంలో గత సంవత్సరములో ఇక్కడ నుంచి నియమించబడిన కమిటీలో మెంబరుగా వున్నాను. వివిధ జిల్లాలు కమిటీ పర్యవేక్షించినప్పుడు, ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వు చేయబడిన ఖాళీలను కమిటీ పాయింటవుట్ చేసి, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పదే పదే ఆదేశించినప్పటికీ, పోస్టులను భర్తీ చేయకుండా ఇంకనూ జాప్యము చేస్తూనే వున్నారు. వెంటనే భర్తీ చేయాలని ఆదేశాలున్నప్పటికీ ఖాతరు చేయటం లేదు. వెంటనే భర్తీ చేస్తే, నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యము కలుగుతుంది. వెంటనే ఖాళీలను భర్తీ చేయిస్తానని మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు దేవాదాయ శాఖామంత్రిగారు ఇద్దరూ సభలో లేరు. అయితే మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ఇంచార్జి మినిష్టరు కుడిపూడి ప్రభాకరరావుగారు వున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గత

మూడు సంవత్సరాలుగా తీవ్రమైన కరువు తాండవిస్తున్నది. మొన్న అక్టోబరు మాసములో కొంత వర్షము పడడంవల్ల, కొంతవరకు బావుల ద్వారా వ్యవసాయదారులు వ్యవసాయం చేస్తున్నారు. మా జిల్లాలో 30 వేల హెక్టార్ల వరి సాగుబడిలో వుంది. సగము ట్యాంకుల ద్వారా వ్యవసాయం చేయగా, మిగతా ఏరియా బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నారు. జిల్లాలో 7,850 వ్యవసాయ బావులు నుండి ఎలెక్ట్రిక్ పంప్‌సెట్స్‌తో వ్యవసాయం సాగుతున్నది. గత రెండు సంవత్సరాలుగా కరువు వల్ల 63 బావులు ఎండిపోయాయి. మొన్న అక్టోబరులో పడిన వర్షాలవల్ల వ్యవసాయదారులు గ్రౌండ్ వాటర్‌తో వ్యవసాయం చేస్తున్నారు. రైతులు విద్యుచ్ఛక్తి బకాయిలు కట్టలేదని ఎలెక్ట్రిక్ ఫ్యూజులను లాక్కొని పోతున్నారు. రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రబీ పంట చేతికి వచ్చిన తరువాత బకాయిలను వసూలు చేస్తే బాగుంటుంది. మహబూబ్‌నగర్ జిల్లా రైతుల ఇక్కట్లను రైతు బాంధవుడు ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకొని, రబీ పంట వచ్చిన తరువాత రైతుల నుండి బకాయిలను వసూలు చేయవలసిందిగా కోరుతున్నాను. బకాయిలు కట్టకపోయినా ఎలెక్ట్రిక్ మోటార్లకు విద్యుత్ కనెక్షన్స్ వెంటనే ఇవ్వవలసిందిగా కూడా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, 7 వేలకు పైగా ఎస్.టి.ఎస్.సి.లకు సంబంధించిన రిజర్వుడు పోస్టులు ఖాళీలుగా వున్నాయి. రూలాఫ్ రిజర్వేషన్ సక్రమంగా పాటించడం లేదనేది స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది సీరియస్ ఇష్యూ. రూలాఫ్ రిజర్వేషన్ ఎవరయితే పాటించరో, హరిజన, గిరిజనులకు అన్యాయం చేస్తే, శిక్షపడే చట్టము వుంది. రూలాఫ్ రిజర్వేషన్ పాటించకుండా వున్నట్లు ఎస్.టి., ఎస్.సి. వెల్‌ఫేర్ కమిటీలు తమ రిపోర్టులో తెలియజేయడం, చాలా పోస్టులు భర్తీ కాకుండా వున్నాయని చెప్పడం జరిగింది. రూలాఫ్ రిజర్వేషన్‌పై ప్రభుత్వము శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వము నుండి ఇందుకు సంబంధించి జవాబు లేదు.

ఛైర్మన్ - సంబంధించిన మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):- నేను నోట్ చేసుకొన్నాను. అందరు చెప్పినవి, సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

شری ابراہیم بن عبداللہ مسقطی :- کیا چیرمن صاحب ہر پارٹی کو دو دو مرتبہ بات کرنیکا موقع دے رہے ہیں ؟

مسٹر چیرمن :- ایک منٹ کے اندر ان کا سوال ہوجائیگا ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :- آپ کیا ہر پارٹی کے دو دو ممبرس کو وقت دینگے تو ہاؤز کا وقت ختم ہوجائیگا ۔

శ్రీ పి. రాంబాబు (రేపల్లె):- అధ్యక్షా, ఇది మన మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారి సతీమణి మరణించిన తరువాత - అంటే క్షమించాలి - ప్రథమ స్త్రీమణి శ్రీమతి నందమూరి బసవతారకంగారు మరణించిన తరువాత ఒక ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఏర్పాటు చేసిన ట్రస్టు వారు ఒక కేన్సర్ హాస్పిటల్ నిర్మాణం

చేపట్టాలనే ఉద్దేశముతో, 1989వ సంవత్సరములో, ఆ ట్రస్ట్ మేనేజ్‌మెంట్ ట్రస్ట్ కె. శివ ప్రసాదరావుగారు ఒక అప్లికేషన్‌ను ప్రభుత్వానికి పెట్టుకున్నారు, దానికి ఒక తొమ్మిది ఎకరాల స్థలాన్ని జూబిలీ హిల్స్‌లో కేటాయించవలసిందిగా. అప్పటి రామారావుగారి ప్రభుత్వం దానిని పరిశీలన చేసి ఎ. 7-35 గుంటలు స్కైట్‌ను బంజారాహిల్స్‌లో సర్వే నెం. 346/1 లో కేటాయించి లీజ్‌కు ఇవ్వడం జరిగింది. దానిలో కండిషన్ ప్రకారం ఇది కెటాయించిన తరువాత ట్రస్ట్ బోర్డు వారు దానిని పొసెషన్ తీసుకున్న తరువాత రెండు సంవత్సరాల లోపల అక్కడ నిర్మాణం చేపట్టవలసిన కండిషన్ పెట్టడం జరిగింది. కాని మరి ఎందువల్లనో, కారణాలు అయితే మనకు తెలియవు కాని, అధ్యక్షా, ఈ మధ్య కాలంలో వచ్చినటువంటి మార్పులవల్లనో లేక ***

(Interruptions from Telugu Desam Party and other Opposition benches)

శ్రీ ఎ. రాంబాబు:- వినాలి అధ్యక్షా, నేను వాస్తవాన్ని చెపుతున్నాను. ఎందువల్ల అయినా కాని కేన్సర్ హాస్పిటల్ నిర్మాణాన్ని ఇంతవరకు చేపట్టి ఉండలేదు. నేను వాస్తవాన్ని చెపుతున్నానండి. ఇందులో ఏదీ అబద్ధం లేదు. అన్ని వచ్చి వాస్తవమైన విషయాలే ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను.

(ఇంటరప్షన్స్)

రామారావుగారు అధికారములో ఉన్నప్పుడు అక్కినేని నాగేశ్వరరావుగారికి, కృష్ణగారికి ఇలాగే స్కైట్స్ కేటాయించి కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయలేదని చెప్పేసి వారు దానిని టేక్ చేసు కున్నటువంటి దృష్టాంతాలు తెలుగుదేశం ప్రభుత్వములో ఉన్నాయి. కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయలేదు. రెండు సంవత్సరాల లోపు దాని నిర్మాణం చేపట్టి ఉండలేదు. దానికి కారణం ఏమిటో, వారికే తెలియాలి. ఇలాంటి సందర్భములో, ప్రభుత్వం వారికి కేటాయించినటువంటి ఎ. 7-35 గుంటలు వెనక్కి తీసుకోవలసిన.....

(ఇంటరప్షన్స్)

ఎందుకు అలా అరుస్తారు, గొడవ చేస్తారు? మీరు స్థలాలు నాగేశ్వరరావుగారికి, సినీ నటుడు కృష్ణగారికి కేటాయించి మీ ప్రభుత్వములో ఉన్నప్పుడు ఆ భూములను వెనక్కి లాక్కున్నటువంటి సంఘటనలు ఆ ప్రభుత్వములో వారు ఏర్పాటు చేయడం జరిగింది.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- వాటీజ్ దిస్.....

***Expunged as ordered by the Chair.

ఛైర్మన్:- రాంబాబు, టేక్ యువర్ సీట్ I will expunge that *** It is expunged from the records.

(Interruptions)

Chairman:- It will not go to the records.

(Interruptions)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మొత్తం ఎక్స్‌పంజ్ చేయండి.

Sri Ch. Vidyasagar Rao:- Already a Question has come. The land question has come.

ఛైర్మన్:- నర్సిరెడ్డిగారు జీరో అవర్ కంటిన్యూ చేయండి. It will not go to the records.

(Interruptions)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- వ్యక్తిగతమైన ఆరోపణలు చేశారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇది టూమచ్ సార్. టూమచ్ కామెంట్స్ చేశారు. Unwarranted comment on the Opposition Leader. ఏమి మాట్లాడుతున్నారు- *** బయట ఎట్లా అయినా చేసుకుంటున్నారు. బయట వారు చేస్తున్నారు, వీరు చేస్తున్నారు. బయట ప్రజలు చూస్తున్నారు. కాని ఇది తీవ్రమైనదని నిరసన తెలియ జేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ఎక్స్‌పంజ్ చేసినంత మాత్రాన ఆగిపోయేది ఏమీ లేదు. కాని పత్రికలలో రాదు. దానిని అందరు విన్నాము. మాట్లాడేవారికి అర్థం కావాలి. ఇటువంటివి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. పెరసనల్ వ్యవహారాలు అనవసరంగా మాట్లాడడం, నేను రాంబాబుగారికి సలహా ఇస్తున్నాను. ఆయనగారికి, నాకు కూడా ఉత్తమమైనది. ఆయనే విత్‌డ్రా చేసుకుంటే మంచిది. లేకపోతే దాని వల్ల పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. హెల్తీ కాంపిటీషన్ - హెల్తీ రన్నింగ్ ఆఫ్ ది హౌస్ - ఈ హౌస్ యొక్క డిగ్నిటీ, హెల్తీగా నడవడం కోసం నేను సలహా ఇస్తున్నాను. Through I am giving a suggestion. ధర్మారావుగారు ఉన్నారు, చెప్పమనండి. వారు సలహా ఎట్లా ఇస్తే మంచిదని నేను అప్రిషియేట్ చేస్తాను.

Sri K. Vidyadhara Rao:- Whatever he has said should not go on the record.

*** Expunged as ordered by the Chair.

Chairman:- Whatever remarks made against Mr. Rama Rao this will not go to the records.

(Interruptions)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- నేను మనవి చేసేది, వ్యక్తిగత విషయాలు వచ్చేటప్పుడు అదే పనిగా అటు బెంచ్ ......

(ఇంటరప్షన్స్)

మమ్మల్ని మాట్లాడనివ్వండి. ఆయన విత్‌డ్రా చేసుకోవాలి. ఆ రకమైన కామెంట్ చేస్తే ఆయనకే నష్టం. ఆయన విత్‌డ్రా చేసుకోవాలి. హౌందాతనానికి భంగము కాకుండా విత్‌డ్రా చేసుకోవాలని నా కోర్కె.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది విత్‌డ్రా చేసుకోవాలి. ఈ హౌస్ నడిచే పరిస్థితి ఉత్పన్నం కావాలి. There must be cordial atmosphere to run the House. మేము మీకు కోఆపరేట్ చేస్తామని చెపుతున్నాము. వారికి కూడా సలహా ఇస్తున్నాము. రోశయ్యగారు వచ్చారు. వారయినా విని సలహా ఇస్తే మంచిది వారి సభ్యులకు. రాంబాబుగారు నా స్నేహితుడు. ఆయనకు కూడా చెపుతున్నాను. Otherwise it will create some more problems. I am only advising this Government.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇది మంచిది కాదు. పదే పదే చెపుతున్నాము. ఈ హౌస్ నడవాలి, బిజినెస్ కావాలి.

ఛైర్మన్:- రాంబాబు......

శ్రీ ఎ. రాంబాబు:- అధ్యక్షా, దీనిని నేను ఒక్క విషయం చెపుతాను. ఇది ఎ. 7-35 గుంటల స్థలానికి సంబంధించినది. ప్రభుత్వానికి సంబంధించినటువంటి స్థలాన్ని దుర్వినియోగం చేసి మళ్లీ దబాయించడానికి ప్రయత్నం చేసి - ***

(ఇంటరప్షన్స్)

ఇదివరకు అక్కినేని నాగేశ్వరరావుగారికి ఇచ్చిన స్థలాన్ని టేక్ చేసుకున్నటువంటి సాంప్రదాయం మీదే ప్రవేశపెట్టి మీరు ఈవేళ ఇలా అనడం - దీనిలో నాగేశ్వరరావుగారు సలహా ఇచ్చారు, సంతోషం. దీనిలో తప్పు ఉంటే తప్పకుండా - వ్యక్తిగతమైన విషయం కాదు. ప్రభుత్వానికి సంబంధించిన ఎ. 7-35 గుంటల భూమి దుర్వినియోగం చేస్తే సరయినది కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం దీనిలో జోక్యం చేసుకొని ఆ ఎ. 7-35 గుంటల

*** Expunged as ordered by the Chair.

భూమిని తీసుకొని మరొక మంచి కార్యక్రమానికి ఉపయోగించవలసిందిగా. నేను కోరుతున్నాను.

(అంతరాయము)

శ్రీ పి౹౹ నాగేశ్వరరావు:- ఆయన విత్‌డ్రా చేసుకోకపోతే హౌస్ ఇట్లాగే ఉంటుంది౹౹

శ్రీ కె౹౹ విద్యాధరరావు:- అధ్యక్షా, షే దూలింగ్‌ను మా సభ్యులందరూ గౌరవించి కూర్చున్నారు౹౹ వారు హుందాతనంగా విత్‌డ్రా చేసుకొనేటు చూస్తామన్నారు౹౹ కాని వారు విత్‌డ్రా చేసుకోకుండా ఏదో కాకమ్మ కథలు చెప్పి చర్చ చేయడం మర్యాద కాదు౹౹ I am appealing to the Chairman that - I would like you to direct him to withdraw. Sir, otherwise you name him. Otherwise it will be leading to only creating pandemonium.

Chairman:- I have already told you that those remarks would not go into records.

Shri K. Vidyadhara Rao:- No Sir, -no- he has to withdraw what he has said. Let him withdraw. Otherwise, Sir, he should be named. He should be named Sir.

Shri P. Nageswara Rao:- Sir, you can direct him to withdraw.

Shri K. Vidyadhara Rao:- Sir, otherwise, you name him. He should be named.

Sri P. Nageswara Rao:- Sir, you can direct him to withdraw రోశయ్యగారు అయినా చెప్పవచ్చు విత్‌డ్రా చేసుకొమ్మని౹౹ మీ ఇన్‌హెరెంట్ పవర్స్ ఉపయోగించి డైరెక్ట్ చేయండి, డిసిప్లినరీ పవర్స్ ఉపయోగించి విత్‌డ్రా చేసుకొమ్మనండి౹౹

శ్రీ యం౹౹ నర్సింహులు:- సభ నుంచి బయటకు పంపించండి౹౹

Chairman:- No, you cannot demand like that please.

శ్రీ యం. నర్సింహులు:- ఆ నాయకుల బండారం బయటపెడతాం.

Sri P. Nageswara Rao:- Sir, you use your discretion - you use your discretionary powers and direct him. ఈ ప్రభుత్వానికి, రోశయ్యగారికి, అట్లాగే ఈ పదం ఎవరైతే వాడారో ఆ రాంబాబుగారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, ఈ సభ నడవాలి, లేకుంటే సీరియస్ అవుతుంది. You use your discretionary powers and direct him Sir.

(All the TDP and other opposition members were on their legs)

మీకు డిస్క్రిషనరీ పవర్స్ ఉన్నాయండీ.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, you please name him-

ఛైర్మన్:- రోశయ్యగారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరి ఆదేశంమేరకు మేము అందరినీ కూర్చోబెట్టాం.

Chairman:- I am making everything alright please - all of you sit down kindly -

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ డిస్కషన్ జరిగినప్పుడు నేను లేను. కాని నేను వచ్చిన తరువాత అటువైపు నుంచి నాగేశ్వరరావుగారుగాని, మిగతా మిత్రులుగాని మాట్లాడింది విన్నాను. వివరాలు కూడా తెలుసుకొనేందుకు ప్రయత్నం చేశాను. ఏమి మాట్లాడినా కూడా వ్యక్తిగతంగా పేరుపెట్టి ఆరోపణ చేయడం అనేది వాంఛనీయంకాదన్న భావంతో మీరు రికార్డులోంచి ఎక్స్‌పంజ్ చేశారు. అట్లాగే ఆ మాట చాలదంటే దానిని విత్‌డ్రా చేసుకొంటాం మా స్నేహితుడి తరఫున. వారు ఏదైతే వ్యక్తిగతమైన స్పెసిఫిక్ రిమార్క్స్ చేశారో, వి విల్ విత్‌డ్రా ఇట్ - we will withdraw it.

Sri K. Vidhyadhara Rao:- No Sir, no.

(All the T.D.P. Members were shouting "No .. No .. No.")

Sri K. Rosaiah:- There must be end Sir. వారి గౌరవం కోసం సభలో హుందాగా ఉండడం కోసం నేను లేచి మా మిత్రుడి తరఫున విత్‌డ్రా చేసుకొంటున్నానని చెపితే, అది కాదు, మేము చెప్పినట్లు చేయాలి, ఆయనే లేవాలి అనడం ఇదెక్కడిదండీ? మీరు ఎన్నోసార్లు మాట్లాడారు, ఎన్నోసార్లు ఎక్స్‌పంజ్ చేశారు, అయినా మేము తిరిగి అడిగామా? ఇంతకుముందు ఈ సంఘటన గురించి చర్చ జరుగుతున్నప్పుడు అనేకమంది పోడియం దగ్గరకు వచ్చారు. కమాన్, మీరు వాటన్నింటికీ ఒక్కొక్కరులేచి విత్‌డ్రా చేసుకొని అపాలజీ చెప్పండి. నేను కూడా మళ్లా చెప్పిస్తాను. అంతా మీ ఇష్టమేనా?

శ్రీ కె. విద్యాధరరావు:- పోడియం కాడికి వచ్చినా, దేని కాడికి వచ్చినా అలా మాట్లాడలేదు, మీరు సంస్కారం లేకుండా మాట్లాడారు.

**Sri K. Rosaiah:- I am taking it a very serious objection Sir.** సభలో సుహృద్భావ వాతావరణాన్ని తీసుకురావడానికి నేను ప్రయత్నం చేస్తే, నాగేశ్వర రావు సలహామేరకు విత్‌డ్రా చేసుకొంటే మళ్ళీ వారు పాత బాషలోకి వెడుతున్నారు. అలా అయితే తిరిగి మేము స్పందించవలసివుంటుంది. నేను ఏమంటున్నానంటే సభను హుందాగా నడుపుకొందాం అనే ఉద్దేశంతో మీకు నొప్పికలిగించే ఒక మాట అన్నారని తెలుసుకొన్నాక ఆ మాట అనవచ్చా లేదా అనే వివరాల్లోకి పోకుండా - నేను శాసనసభ వ్యవహారాల మంత్రిగా వాలంటరీగా మిత్రుడు అన్న మాటను విత్‌డ్రా చేసుకొంటున్నానని అన్నాను. మీరు దీనిని ఇంతకుముందే ఎక్స్‌పంక్షేయడం జరిగింది గనక దానిని పొడగించవద్దు. మీరు దీని మీద ఉపన్యాసాలు చేస్తే ఇవతలినుంచి కౌంటర్ ఉపన్యాసాలు కూడా వస్తాయి నాగేశ్వర రావుగారూ, ఆలోచించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, రోశయ్యగారు చాలా స్పష్టంగా చెప్పారు కాబట్టి ఈ సమస్యపై మళ్ళీ చర్చ అవసరం లేదు, నేనే అంశానికి పోమ్మని నేను ప్రార్థిస్తున్నాను.

(అధికార పక్షం నుంచి చప్పట్లు)

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ సభలో వ్యక్తిగత ఆరోపణలు చేసుకోవడం చాలా దురదృష్టకరం.

(ఇంటరప్షన్స్)

**Chairman:- You come to the Zero Hour please.**

శ్రీ సి. నర్సిరెడ్డి:- జీరో అవర్‌లో నాకు ఏమీ మాట్లాడే అధికారం లేదా? మీరు నాకు అవకాశం ఇచ్చారు, నా ఇష్టం వచ్చింది మాట్లాడతాను.

ఛైర్మన్:- నో.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మీరు నాకు అవకాశం ఇచ్చినప్పుడు దయచేసి నా మాట వినండి.

**Chairman:- When the House came to order, when we have taken a decision to expunge those things from the records why that particular members should apologise? So, there was no point to continue the same matter. You please come to the Zero Hour please. You please start. please - carry on ... come on please -**

శ్రీ సి. నర్సిరెడ్డి:- చెప్పగోరిన ఉద్దేశం నాకు లేదని చెపుతున్నాను. మోసీను చెప్ప గోరిన ఉద్దేశంతో నేను మాట్లాడటం లేదు. కనీసం వినే ఓపిక్కైన లేకపోతే ఎట్లా అధ్యక్షా? నేనేం తప్పు మాట్లాడాను? నేను చెప్పిన దానిలో తప్పేమైనా ఉందా? వ్యక్తిగత ఆరోపణలు చేయడం చాలా దురదృష్టకరమని అన్నాను. ఇందులో తప్పేమిటని అడుగుతున్నాను. ఊరికేనే ఉలిక్కిపడితే కష్టం. సభను సాంతంగా నడుపుకొనే బాధ్యత సునందరిపైనా ఉందని చెపుతుంటే సీపీఎం అంటే ఎట్లా? ఇకపోతే క్వశ్చన్ అవర్లో విద్యాశాఖామాత్యులుగారు సిటీలో పాఠశాలల్ని ఒక చోటినుంచి మరోచోటికి తరలించడం లేదని చెప్పారు. చాలా సంతోషం. కాని ఇప్పుడు ఒక విషయం మీ దృష్టికి తీసుకురాదలుచుకొన్నాను. జమేస్తాన్ పూర్ అని సీతాఫల్‌మండిలో ఒక లోకాలిటీ ఉంది. సీతాఫల్‌మండి ప్రాంతంలో గవర్నమెంటు హైస్కూలు ఫర్ బాయిస్ అండ్ గరల్స్ వుంది. యీ పాఠశాలను ఎక్కడ అయితేఉ నిర్వహిస్తున్నారో ఆ బిల్డింగును, ఆ స్థలాన్ని వేరే ప్రైవేటు వారు కొన్నారు. కొన్నవారు ఆ బిల్డింగును ఖాళీ చేయాలని గవర్నమెంటుపై ఒత్తిడి చేస్తున్నారు. కోర్టుకు వెళ్లారు. నానారకాలుగా యిబ్బందులను క్రియేట్ చేస్తున్నారు. అక్కడ వుండే లోకల్ వారు అంతా - బస్తీలోని వారు అంతా ఆ పాఠశాల అక్కడే వుండాలని ఎంతో ఆందోళన చేస్తున్నారు. నిరాహారదీక్ష చేస్తున్నారు. మా పార్టీ సిటీ అధ్యక్షుడు దీన్ని తొలగిస్తే ఆ మరణ నిరాహార దీక్షకు పూనుకోవడానికి సిద్ధంగా వున్నారు. కాని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. యీ పాఠశాలను ఖాళీ చేయించే ప్రయత్నంలో వున్నది. యీ యజమాని ఎవరు అయితే వున్నారో అతను యీ పాఠశాల భవనాన్ని యివ్వడానికి సిద్ధంగా వున్నాడు. ఒకవేళ యీ పాఠశాల భవన స్థలం ఏది అయితే వుందో దానికి సంబంధించిన స్థలం వేరే చోట యివ్వండి లేదా ఎక్విజిషన్ ప్రొసీడింగ్సు అయినా ప్రారంభించి తగిన నష్టపరిహారం యిస్తే యివ్వ డానికి ఆయన సిద్ధంగా వున్నాడు అధ్యక్షా. ప్రభుత్వం మాత్రం ముందుకు రాకుంటే, బస్తీ వారికి యిబ్బంది కలిగే విధంగా వుంది. ఆ విధంగా కాకుండా, ఆ పాఠశాల అక్కడే వుంచి, ఆ బిల్డింగును ఎక్వయిర్ చేసి యాజమానికి ప్రతిఫలం యిస్తారా? ఏ విధంగా తీసుకుంటారు? ప్రభుత్వం యీ బాధ్యత నిర్వహించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ వి.వి. రంగారావు:- నోట్ చేసుకున్నాను. దయచేసి ఆ వివరాలు పంపించండి?

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- యిది ముఖ్యమంత్రిగారికి సంబంధించింది. వారు లేరు, దయచేసి మునిసిపల్ మినిష్టరుగారు, శ్రీ ఎం. నర్సింహారెడ్డిగారు నోట్ చేసుకుని ముఖ్యమంత్రిగారికి యీ సమాచారాన్ని అందచేయాలని కోరుతున్నాను. యీ సమస్య ఏది అయితే వుందో అది శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు రెండవఫేజ్‌కు సంబంధించింది. కాకతీయ కెనాల్, డిబిఎం. 48 కి.మీ. 8.63 నుంచి 85 కి.మీ. వరకు వన్నెవరం కాలువకు సంబంధించినది ఏరియా. యిది మహబూబాబాదు, డోర్నకల్, రెండు నియోజకవర్గాలలో వుంది. బాగా కరువు ప్రాంతం కాబట్టి, వారికి ఉపయోగపడుతుంది. అందులో ఎక్కువ భాగం ఎస్‌సి, ఎస్‌టి జనాభా వుంటారు. 1964లో అనాడు దీనికి రెండవ ఫేజ్‌లో స్థానం కల్పించారు దురదృష్టం ఏమిటంటే, 30 ఏళ్లు గడిచినా యింతవరకు ఏమీ చేయలేదు.

ప్రజలు చాలా అసంతృప్తి చెందడం, ఆందోళనకు దిగారు. ఈ మధ్య గవర్నమెంటు వారు ఉత్తర గోదావరి వాల్యూ సర్కిల్ 4కు సంబంధించి సూపరింటెండెంటు ఇంజనీరుగారు దీని గురించి షెడ్యూలు తయారు చేయాలని ఆదేశాలు యిచ్చారు ప్రజలు నిజంగా నడుస్తుంది అనుకున్నారు. షెడ్యూలు తయారుచేయమని ఆర్డరు ఇచ్చారు కాని దానికి సంబంధించిన సర్వే డివిజన్ ఏర్పాటు చేయలేదు. డబ్బు కేటాయించలేదు. సర్వే డివిజన్ లేకుండా, డబ్బు లేకుండా సూపరింటెండెంటు ఇంజనీరుగారు ఏమి చేస్తారు. యిది కంటి తుడుపుమాదిరిగా ఉంటుంది. ప్రజలలో ఆందోళన పెరుగుతున్నది. నేను గవర్నమెంటును కోరేది ఏమిటంటే, వెంటనే సర్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలి. దీనికి అవసరమైన నిధులు కేటాయించండి. కనీసం రెండు సంవత్సరాలలో అయినా యీ పనిని చేపట్టేటట్లుగా ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- నోట్ చేసుకున్నాను. చీఫ్ మినిష్టరుగారికి ఇన్‌ఫామ్ చేస్తాను.

శ్రీ జె. రత్నాకరరావు:- యిది శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించింది. మూడు సంవత్సరాల క్రిందట శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కింద కొన్ని పనులు చేయించారు. సూపరింటెండెంటు ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరూగారు దాదాపు 50 లక్షలు యివ్వవలసి వుంది. చాలాసార్లు 'కాడా' మీటింగులో యిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికి కూడా యిప్పటివరకు మూడు సంవత్సరాలు జరిగినా యివ్వలేదు. దయచేసి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వారు నోట్ చేసుకొని రైతులకు తొందరగా డబ్బు యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఎవరో, సీనియర్ మంత్రులు నోట్ చేసుకోవాలి. చాలా ఇంపార్టెంటు విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. నాలుగు సంవత్సరాల నుంచి శ్రీకాకుళం జిల్లాకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు స్పష్టంగా కొన్ని కార్యక్రమాలు ప్రకటించారు. ఇంతవరకు కూడా ఒక్క కార్యక్రమం అమలుజరగలేదు. శ్రీకాకుళం జిల్లా, బావనంపాడు ఫిష్ హార్బర్, వంశధార ఎడమకాలువకు గవర్నమెంటు ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వంశధార ఎడమకాలువ కింద 11 వేల ఎకరాలకు ఎత్తిపోతల పథకం యిది, దానికి 4 కోట్లు యిస్తామని చెప్పారు. యివి నాలుగు సంవత్సరాలలో ప్రకటించారు. యింతవరకు కార్యాచరణలోకి రాలేదు. ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ అంతకంటే హయ్యర్ అథారిటీస్ స్టేట్‌లో వుంటారా? శ్రీకాకుళం జిల్లా నెగ్లెక్టెడ్ డిస్ట్రిక్టు. బ్యాకువార్డు డిస్ట్రిక్టు కాదు. కార్యక్రమాలు ప్రకటించినప్పటికీ, శాసనసభలో, ఎస్యూరెన్సులు యిచ్చారో వాటికి ఎప్పటిలోగా కార్యరూపంలోకి తెస్తారో స్పష్టంగా ప్రకటించాలి. రేపు శాసనసభ అవుతుంది. మాకు అవకాశం రావడం లేదు. యీ కార్యక్రమం పై కూడా ఒక స్టేట్‌మెంటు యివ్వాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. మా జిల్లా శాసనసభ్యుల తరఫున కోరుతున్నాను.

شری سید سجاد - جناب چیرمین صاحب ضلع کے تعلق حیدرآباد میں نظام کے زمانے کے ایک مسافر خانہ ہے جو مسلم وقف بورڈ کی جائیداد ہے۔ اس پر پولیس کا ناجائز قبضہ ہے۔ تقریباً ۵ سال سے ایس پی اور کلکٹر اور ڈی جی پی کو کئی بار لکھا۔ میں خود بھی کئی بار ملاقات کیا ہوں۔ حکومت اور منسٹر صاحب اعلان کرتے ہیں کہ آنے والے سال وقف بورڈ کیلئے ایک نیا قانون بنانے والے ہیں۔ اس مسافر خانہ پر پولیس کا ناجائز قبضہ ہے۔ اس مسافر خانہ کو وہاں کا ایس آئی اپنی رہائش گاہ بنایا ہوا ہے۔ وہاں پر وقف بورڈ کی با ضابطہ کمیٹی ہے۔ اس کے حوالے کیا جائے۔ پولیس کا جو ناجائز قبضہ ہے اسکو ایس آئی اپنی رہائش گاہ بنایا ہوا ہے اسکو برخاست کیا جائے تاکہ وہاں کے غریب بچے جو تعلیم حاصل کرنے کیلئے آتے ہیں ان کو ٹھیرنے کا انتظام کیا جائے۔ اس کی جو بھی آمدنی ہوتی ہے اسکو غریب نوجوانوں کی تعلیم میں خرچ کر سکے۔ میری حکومت سے مطالبہ ہے کہ اس رہائش گاہ پر جو ایس آئی اپنی رہائش گاہ بنایا ہوا ہے اس کو فوری برخاست کر دیا جائے۔

چیرمین صاحب آپ نے دوسری پارٹیوں کو بھی دو دو ممبرس کو زیرو اوور میں بات کرنے کا موقع دے رہے ہیں میں بھی دوسرے سبجکٹ پر بات کرنا چاہتا ہوں۔ شہر حیدرآباد کے اندر پانی نہیں ہے میرے حلقہ میں ایم ایل اے کوارٹرس سے زبان پر پانی دیا جا رہا ہے لیکن وہاں کے قریب جو غریب لوگ ہیں انکو پانی نہیں مل رہا ہے۔ کرشنا سے پانی لانے کا اعلان کرتے ہیں۔ ہمیں صرف سبز باغ دکھایا جا رہا ہے۔ جب میں ایم ایل اے بن کر آیا ہوں اس وقت ڈاکٹر ایم چنا ریڈی صاحب نے سکریٹریٹ میں ایک اجلاس رکھے تھے اس وقت اعلان کئے تھے لیکن اس پر عمل نہیں ہو رہا ہے۔ شہر حیدرآباد کے اندر لوگ پانی کے ایک ایک قطرے کے لئے ایک ایک پانی کے بوند کیلئے تڑپ رہے ہیں۔ انکو پانی نہیں مل رہا ہے لیکن منسٹر صاحب کے لان کو پانی مل رہا ہے۔ مسٹر پی جنار دھن ریڈی صاحب منسٹر بنتے ہی پانی کے تعلق سے کوئی بات نہیں کہہ رہے ہیں۔ یہاں پر وہ اپنا منہ پھیر لے رہے ہیں۔ شہر حیدرآباد میں آندھرا سے آ کر آپ لوگ یہاں پر رہنے کی وجہ سے ہم لوگوں کو پانی کی بہت ہی تکلیف ہو رہی ہے سیوریج بورڈ کا اچھا انتظام نہیں ہے۔ پانی لانے کا اعلان تو کیا جاتا ہے لیکن اس پر عمل نہیں ہوتا۔ کل ہند مجلس اتحاد المسلمین پارٹی آپ کے خلاف احتجاج کرنے کیلئے تیار ہے۔ ہم لوگ منسٹر کے پینے کے پانی کے جو کنکشن ہیں اسکو کاٹ دینگے۔ یہاں پر غریب عوام کو پینے کا پانی نہیں مل رہا ہے۔ وزیر بلدی کو اس جانب توجہ دینا ضروری ہے وزیر بلدی نے کہا کہ اس سال ۱۰ کروڑ روپئے سے زیادہ ورلڈ بینک سے لون ملنے والا ہے۔ ہمیشہ یہی بات کہتے ہیں۔ ورلڈ بینک والوں کی بھیک آنے والی ہے۔ کب تک ہم بھیک پر رہینگے۔ شہر حیدرآباد سے ہزاروں روپیہ ٹیکس کی شکل میں وصول کرتے ہیں۔

شری ایم نرسمہا ریڈی - پانی کا انتظام ہو رہا ہے۔ کل ہی میں اپنے جواب میں کہا تھا۔

شری سید سجاد - شہر حیدرآباد میں پانی نہیں ہے۔

شری ایم نرسمہا ریڈی - کرشنا کا پانی ابھی تو نہیں آ سکتا۔ جلد سے جلد پانی لانے کی کوشش کر رہے ہیں۔

శ్రీ యన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం 11.30
లేబర్ మినిస్టర్ మరియు ముఖ్యమంత్రిగారికి సంబంధించింది. నిన్న ఉదయం ఒక వర్కర్ ఉరి వేసుకొని చనిపోయిన విషయం అన్ని దినపత్రికల్లో ప్రధానంగా వచ్చింది. ఇండియన్ ఇమ్యునొలాజికల్స్ కంపెనీ యాజమాన్యానికి, వర్కర్స్‌కు మధ్య వచ్చిన వివాదం విషయంలో, ఆ కార్మికులు గత 110 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఆందోళన శాంతియుతంగానే ఉంది. ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు వందమంది, కుటుంబాలతో కలుపుకుంటే సుమారు 500 మంది ఆకలితో మలమల మాడి పోతున్న సందర్భంలో, పియఫ్ లోన్ మాత్రమే కాకుండా దొరికిన ప్రతి చోట అప్పు తీసుకున్నారు. స్నేహితుల దగ్గర, బంధువుల దగ్గర కూడా అప్పు తెచ్చుకోవడం జరిగింది. దాదాపు నాలుగు నెలలుగా కష్టాలు పడుతూ, తన కుటుంబాన్ని వేరే చోటుకి బంధువుల దగ్గరకు పంపించి, నిన్న ఉదయం తెల్లవారుజామున

ఒక కార్మికుడు ఉరి వేసుకున్నాడు. ఇంతకంటే ముఖ్య విషయం అసెంబ్లీలో లేదు. తమ ద్వారా శాసనసభ్యులకు, ముఖ్యమంత్రిగారికి, కార్మిక శాఖ మంత్రిగారికి విన్నవించు కుంటున్నాను. హైదరాబాదు నగరంలోని గచ్చిబౌలిలో నివశిస్తున్న అంజయ్య అనే 30 సంవత్సరాల కార్మికుడు సోమవారం విద్యుత్ స్తంభానికి, 80 అడుగుల ఎత్తులో ఉరి వేసుకొని మరణించాడు. 4 నెలలుగా ఆందోళన చేస్తున్నా ఇండియన్ ఎమ్యునిషన్ల కంపెనీ వారు పట్టించుకోనందువల్ల, ఆర్థిక యిబ్బందుల కారణంగా ఆయన ఉరి వేసుకొని మరణించారు. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే హైదరాబాదులోను, చుట్టుపట్ల ఎన్నో ఫ్యాక్టరీలు వుండి, అందులో వందలాది కార్మికులు పని చేస్తున్నారు.

**Chairman:-** The Hon'ble Minister has noted it down.

**శ్రీ యస్.వి. కృష్ణయ్య:-** అధ్యక్షా, ఇది కేవలం ఒక్కరికి సంబంధించిన సమస్య కాదు. వేలాది మంది కార్మికులకు సంబంధించినటువంటిది, వందలాది పరిశ్రమల్లో యిదే పరిస్థితి నెలకొని వుంది. సమ్మెలు, లాకౌట్లు అనేకం వున్నాయి.

**Chairman:-** This is Zero Hour. You send the paper. I will pass it on to the concerned Minister.

**శ్రీ యస్.వి. కృష్ణయ్య:-** అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. ఇది వేలాది కార్మికులకు సంబంధించిన విషయం.

**ఛైర్మన్:-** మంత్రిగారు సమాధానం చెబితే చాకు అభ్యంతరం లేదు. మీరు పేపర్లు పంపండి.

**శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):-** అధ్యక్షా, ఇదే అసెంబ్లీలో మూడు రోజుల నాడు నాగార్జున యూనివర్సిటీ విషయంలో సమాధానం చెబుతూ అవకతవకలు జరిగినట్లు ఒప్పుకున్నారు. సభ్యులందరూ పట్టుపట్టిన మీదట, సెక్రటరీ లెవెల్లో ఎంక్వయిరీ చేయిస్తామని, అపాయింట్ చేసిన వారిని తీసి వేస్తామని హామీ యిచ్చారు. వెంకటేశ్వర యూనివర్సిటీ విషయంలో కూడా ఎన్నో అవకతవకలు జరిగాయి. అసెంబ్లీలో అడిగినప్పుడు ఎంక్వయిరీ కమీషన్ను సెక్రటరీ లెవెల్లో వేశారు. 74 మంది ఎం.ఎల్.ఏ. లము గవర్నర్‌గారిని కలిసి ఈ విషయంలో మెమోరాండం కూడా సమర్పించాము. మరలా 80 పోస్టులకు-ఎడ్వర్‌టయిజ్ చేయగా ఆ కటింగ్‌ను మంత్రిగారికి పంపడం కూడా జరిగింది. 1994 జూన్‌లో రిటైర్ అయితే వచ్చే వేకెన్సీలను యిప్పుడే ఎడ్వర్‌టైజ్ చేశారు. ఇంతకు ముందు జరిగిన అపాయింట్‌మెంట్స్ విషయంలో అవకతవకలు జరిగాయని యిదే అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు మంత్రిగారు సంతృప్తి చెంది ఎంక్వయిరీ వేసి, యింతకు ముందు జరిగిన ఎపాయింట్‌మెంట్స్ ఆపివేస్తామని హామీ యిచ్చారు. కానీ ఆ ఎపాయింట్‌మెంట్స్‌ను తీసివేయలేదు. పైగా క్రొత్తగా 80 మందిని ఎపాయింట్ చేసుకోవడంకోసం ఎడ్వర్‌టైజ్ మెంట్ యిచ్చారు. ఇన్‌ఛార్జి మంత్రిగారికి కొంచెం టైమ్ యివ్వాలనే ఉద్దేశంతో ఆ

ఎడ్వర్‌టైజ్‌మెంట్ కటింగ్‌ను ముందుగా పంపించాము. రేపటితో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తాయి. మంత్రి పాటి రాజంగారు యిచ్చిన హామీ చెల్లుతుందా? లేదా? అసెంబ్లీలో యిచ్చిన హామీకైనా విలువ వుందా, లేదా? ఎంక్వయిరీ రిపోర్టు ఏమయింది? అవకతవకలు జరిగాయా, లేదా? అసెంబ్లీలో గతంలో చేసిన నియామకాలను తీసివేస్తామని యిచ్చిన హామీ విషయంలో మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

అడ్మిషన్స్ విషయంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ చివరకు అడ్మిషన్స్ అయిపోవలసి వుంటే, అక్టోబర్‌లో ఓపెన్ యూనివర్సిటీ రిజల్ట్స్ వస్తే, వారిని కూడా అడ్మిట్ చేసుకున్నారు. దాదాపు పది మందిని ఈ విధంగా యూనివర్సిటీలోకి అడ్మిషన్స్ తీసుకున్నారు. నియమ నిబంధనలనేవి లేకుండా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. తమ యిష్టం వచ్చినట్లుగా చేస్తూ అవినీతికి పాల్పడ్డారు. ఒక్కొక్క పోస్టుకు లక్షలాది రూపాయల చొప్పున వైస్ ఛాన్సలర్‌గారు వసూలు చేస్తున్నారు. వీటన్నింటి విషయాల్లో నిజానిజాలు తేల్చడం కోసం సభా సంఘాన్ని వేయవలసిందిగా కోరుతున్నాను. ఆ ఎంక్వయిరీ కమిటీ పని కూడా అయిపోయింది. ఆ కమిషన్ వారిని పెడదారి పట్టించారు. వారికి సరిగా ఎంక్వయిరీ చేయడానికి అవకాశం కూడా యివ్వలేదు. రౌడీయిజం చేసి, బెదిరించి కమీషన్ రిపోర్టు యివ్వకుండా చేశారు. పేపర్స్‌లో కూడా వచ్చింది. ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కాశీ పాండ్యన్‌గారు ఎంక్వయిరీకి పెడితే సాక్షులను ఆయన దగ్గరకు రానీయకుండా దౌర్జన్యం చేసి, ఎంక్వయిరీ సరిగా చేయనీయలేదు. హౌస్ కమిటీని వేయవలసిందిగాను, యింతకు ముందు చేసిన అపాయింట్‌మెంట్స్‌ను క్యాన్సిల్ చేయవలసిందిగాను, యికముందు జరుగబోయే అపాయింట్‌మెంట్స్‌ను ఆపవలసిందిగాను కోరుతూ, మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

ఛైర్మన్:- ఇట్ ఈజ్ నాట్ ప్రాపర్. సభా సంఘం వేయడం జరగదు.

శ్రీ కె. విద్యాధరరావు:- వేసిన ఎంక్వయిరీ కమిషన్ ఏమయింది? అధ్యక్షా, యిది సీరియస్ ఎలిగేషన్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక్క నిముషం వినండి. ఇదే హౌస్‌లో ఆందోళన చేయగా ఎంక్వయిరీ కమిషన్‌ను వేశారు. అవకతవకలు జరిగినట్లు మంత్రిగారు ఒప్పుకున్నారు. ఎంక్వయిరీకి వేశారు. ఎంక్వయిరీ కమిషన్ వారికి ఎవిడెన్సు యివ్వనీయకుండా, గలభాచేసి పంపించారు. గవర్నమెంట్ ఏమి చేస్తోంది? వాట్ ఈజ్ దిస్? హౌస్‌కు యిచ్చిన ఎస్యూరెన్సుకు విలువ లేదా? మరలా సుమారు 80 పోస్టులు ఫిలప్ చేయబోతున్నారు. కొన్ని కోట్ల రూపాయలకు ఆ పోస్టులను అమ్మబోతున్నారు. రోశయ్యగారిని ఎంక్వయిరీ చేయమనండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఇప్పుడు జీరో అవర్ జరుగుతూ వుంది. ముద్దుకృష్ణమనాయుడుగారు కొన్ని అంశాలను మెన్షన్ చేశారు. మంత్రిగారు నోట్ చేసుకొని తగు యాక్షన్ తీసుకోవలసి వుంటుంది.

దాన్ని డిబేట్ క్రింద మార్చారు. చంద్రబాబునాయుడుగారికి కోసం నచ్చి నేకలు పెడితే ఎలా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అదంతా మా ఆవేదన.

శ్రీ కె. రోశయ్య:- ఆవేదన అందరికి వుంటుంది. ఆవేదనను వ్యక్తం చేయడానికి ఒక పద్ధతి వుంటుంది. మనకు కొన్ని నియమనిబంధనలు వున్నాయి. ఆవేదనను వ్యక్తం చేయడం కోసం నియమనిబంధనలను వ్యతిరేకించడం గౌరవప్రదం కాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఒక చిన్న విషయం. పెద్దలు రోశయ్యగారు చెప్పిన దానితో ఏకీభవిస్తాను. ఈ సమావేశంలోనే, ఈ సభలోనే యస్.వి. యూనివర్సిటీ మీద, అక్కడ జరుగుతున్న విషయాల పైన, వి.సి. పైన సీరియస్ ఎలిగేషన్స్ వచ్చాయి. పెద్దఎత్తున చర్చ జరిగింది. మంత్రివర్యులు పాటి రాజంగారు కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేశారు. ఆ ఎంక్వయిరీని సరిగా జరగనివ్వలేదు. రిపోర్టు ఏమయిందో తెలియదు. తిరిగి అదేలాంటి అవకతవకలు జరుగుతున్నాయి. పరిస్థితిలోని సీరియస్‌నెస్ గమనించవలసిందిగా కోరుతున్నాను. అక్కడ జరుగుతున్న అవకతవకల విషయంలో పాలకవర్గంలోని సభ్యులు కొందరికి కూడా చాలా అసంతృప్తిగా వుంది. చాలా అన్యాయం జరుగుతోంది. మా విజ్ఞప్తి ఏమి చేశారు? సభా సంఘాన్ని వేయించండి. ఎంక్వయిరీ చేశారన్నారు. యూనివర్సిటీలో ఇలాంటి తప్పుడు రాజకీయాలకు నిలయం కాకూడదన్న అభిప్రాయంతో ఏకీభవించమని మనవిచేస్తున్నాను. సీరియస్‌నెస్‌ను గుర్తించమని మనవిచేస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:- ముద్దుకృష్ణమనాయుడుగారు కొన్ని ఆరోపణలు చేశారు. వెంకటేశ్వర యూనివర్సిటీ ఉద్యోగ నియామకాలు కానివ్వండి, స్టూడెంట్సును చేర్చు కోవడంలో, కాని చాలా ఆరోపణలు చేశారు. ఇంతకు మునుపు సభలో స్వర్గీయ పాటి రాజంగారు కొంత హామీ ఇచ్చారు. వెంకటేశ్వర యూనివర్శిటీ విషయం 1983 నుంచి వింటున్నాము. టి.డి.పి. హయాములో కూడా ఎన్నో ఆరోపణలు వచ్చాయి. 1983 నుంచి వాటి మీద కూడా టోటల్‌గా వెంకటేశ్వర యూనివర్శిటీలో జరిగిన అక్రమాల పైన ఈనాటి వరకు జరిగిన దాని పైన హౌసు కమిటీ వేసి దాని మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు సభలోకి వచ్చారు. వారిని హౌసు కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- జె.కె. రెడ్డిగారు చెప్పిన విషయం నేను సపోర్టు చేస్తున్నాను. 1983 నుంచి ఉండాలి. అందులో మినహాయింపు లేదు.

శ్రీ ఎం. రామిరెడ్డి (తిరుపతి):- ఆ రోజున ఉన్నత విద్యా శాఖామంత్రి శ్రీ పాటి రాజంగారు వారు ఇప్పుడు లేరు కీర్తిశేషులయినారు – ఆ రోజున టి.డి.పి. సభ్యులు కొన్ని అవకతవకలు వెంకటేశ్వర యూనివర్శిటీలో జరిగాయని అంటే ఇమ్మీడియట్‌గా స్పందించి ఒక సెక్రటరీని ఎంక్వయిరీకి పంపించారు. సెక్రటరీ ఎంక్వయిరీ చేసి గవర్నమెంటుకు ఇచ్చారో

లేదో నాకు తెలియదు కాని ముద్దుకృష్ణమనాయుడుగారు ఒక ఉద్యోగానికి లక్షా, రెండు లక్షలు వి.సి. గారు తీసుకున్నారని చెప్పారు. ఆ ఒక్కటి మాత్రం ఆయన విత్‌డ్రా చేసుకోవాలని చెబుతున్నాను. తిరుపతి శాసనసభ్యుడిగా ఆయన ఒక లక్షకు పైన తీసుకున్నారని నిరూపిస్తే చాలా సంతోషం లేకపోతే విత్‌డ్రా చేసుకుంటారా? ఎంక్వయిరీ జరిగింది. ఆనాడు ఆ సెక్రటరీని ఎవరూ ఇబ్బంది పెట్టలేదు. అది న్యూస్ పేపర్లలో రాలేదు. వారు వెళ్ళి చెప్పారు ఆయనకు. ఇది మాత్రం వాస్తవం. ఏవయినా అవకతవకలు జరిగితే సెక్రటరీగారు ఇస్తారు. దానిని బేస్ చేసుకుని సభా సంఘం వేయాలి కాని ప్రతి ఒక్కదాని మీద సభా సంఘం వేయడం న్యాయం కాదు, మంచిది కాదు.

Chairman:- I request the Hon'ble Minister to take appropriate action. Mr. Muddukrishnama Naidu, you please submit your petition.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆ రిపోర్టు రాలేదు. దానికి కారణాలు ఏమిటో తెలియదు. ఆ రిపోర్టు వచ్చి ఉంటే ముఖ్యమంత్రిగారు కాని ఎవరయినా చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ రిపోర్టులో చాలా స్పష్టంగా ఆరోపణలు వచ్చాయి. అవన్నీ రుజువయ్యాయని మేము భావిస్తున్నాము. ఇంతలోనే మళ్ళీ అడ్వర్టయిజ్ చేశారు. మళ్ళీ రిక్రూట్‌మెంట్ అవుతోంది. సీనియర్ వాళ్ళకు అన్యాయం జరుగుతుంది. క్వాలిఫైడ్ వాళ్ళకు అవకాశం లేదు. అందులో ఉన్న అవకతవకలు మళ్ళీ సర్టిఫికేట్ ఇచ్చి ఆయన చేత తప్పులు చేయించే అవకాశం కలుగుతుంది. కాబట్టి దీని మీద హౌసు కమిటీ వేయాలి. అంతవరకూ రిక్రూట్‌మెంట్ ఆపుదల చేస్తారా? ఆ రిపోర్టు సభలో పెట్టాలని కోరుతున్నాను 1983 నుంచీ పెండింగ్‌లో ఉంది.

Chairman:- The Hon'ble Minister will take appropriate action. It is not a debate. It is only a Zero Hour. You have mentioned the issue. For discussion, you come in some other form.

Sri Ch. Vidyasagar Rao:- It is a very big issue. We are thankful to you for allow it. At the same time, I request the Hon'ble Chief Minister to give an assurance. ఆ రిపోర్టు ఈ విధంగా సీక్రెట్‌గా ఉండడానికి వీలులేదు. తొక్కి పెట్టడానికి వీలు లేదు. తిరుపతి శాసనసభ్యుడు రిపోర్టు వచ్చింది కాని తొక్కిపెట్టారని చెప్పారు.

Chairman:- According to the Rules of Procedure, you come out in some other form. You cannot take it for discussion in Zero Hour and ask all these things.

Sri Ch. Vidyasagara Rao:- If the Chief Minister gives an assurance, it is alright.

Chairman:- If the Hon. Chief Minister is willing to give, it is a different matter, but in Zero Hour, you cannot demand all these things.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు లేచి చెప్పకపోతే రిక్రూట్‌మెంట్ ఆగదు. ఇల్లీగల్ రిక్రూట్‌మెంట్ అవుతుంది. The same person against whom the enquiry is pending has called for interviews.

Chairman:- You come out with a notice. We can discuss it and take a decision.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ దృష్టికి సీరియస్ విషయం చెప్పాము. మీరనుకుంటే దీనికి పరిష్కారము అవుతుందని, కాబట్టి ఒక మాట ఆ రిక్రూట్‌మెంట్ చేయడానికి వీలులేదని చెబితే అయిపోతుంది. తరువాత ఆ రిపోర్టు హౌసులో పెట్టండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఐ విల్ అపీల్ టు ది సి.ఎం. మీరు అవకాశం ఇవ్వండి. అధ్యక్షా, గతంలో కూడా ఈ శాసనసభలో ఆరోపణ వస్తే మంత్రిగారు అంగీకరించడం జరిగింది. ఆయన ఎంక్వయిరీ కమీషన్ సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌తో, వేసి ఎంక్వయిరీ చేస్తామన్నారు. పోస్టింగుల్లో, ప్రమోషన్లలో, రిక్రూట్‌మెంట్స్‌లో అవకతవకలు జరిగాయి. రిజర్వేషన్స్ పాటించలేదని మంత్రిగారు హౌసులో ఒప్పుకున్నారు. ఒప్పుకున్న తరువాత సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు.

Chairman:- It is only Zero Hour. You can merely mention and you cannot have a discussion.

(Interruptions)

How can it be? You come out with a notice. It is not correct.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ రిపోర్టు రాకముందే మళ్లీ ఫ్రెష్ రిక్రూట్‌మెంట్ కొరకు అడ్వర్టయిజ్ చేశారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము. ఒకసారి అవకతవకలు జరిగాయని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఎంక్వయిరీ జరిపిస్తామన్నారు. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ని వేశారు. ఆ రిపోర్టు రాకముందు మళ్లీ ఫ్రెష్ రిక్రూట్‌మెంట్ చేయడం మంచిది కాదు.

Chairman:- You can come out with a notice. You cannot demand the Government.

**Sri P. Nageswara Rao:- It is only our request. We are requesting the Hon. Chief Minister.**

శ్రీ పి. నాగేశ్వరరావు:- కొత్త తప్పులు చేయకుండా ఫర్దర్ అడ్మిషన్స్ జరగకుండా ఆపు చేస్తామని చెప్పమనండి. సి.ఎం. గారున్నారు. రోశయ్యగారు ఉన్నారు. మేము సి.ఎం.గారిని రిక్వెస్టు చేస్తున్నాము.

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కర రెడ్డి):- నాకు తెలియదు. తెలియని దాని మీద నేను హామీలు ఇవ్వలేను. రాజంగారుంటే చెప్పేవారు. వారు లేరు. చూసిన తరువాత ఏదయినా చెబుతాను. చూడకుండా ఎలా చెబుతాను. కాని ఒక్కటి మాత్రం చెబుతాను. ఇప్పుడు ఏదో అడ్వర్టయిజ్ చేశారన్నారు. దానిలో అన్యాయాలు జరగకుండా చూస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్...

**Chairman:- What do you want more than that?**

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఎంక్వయిరీ కమీషన్ వేశారు. ఆ రిపోర్టు ఏమయింది. అసలు సంగతి అసెంబ్లీకి చెప్పాలి కదా.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నా రిక్వెస్టు ఒకటి ఉంది. జీరో అవర్‌లో డిస్కషన్ చేసే అవకాశం లేదు. మీరు ఇంకో ఫారమ్‌లో రండి. ఎస్.ఎన్.క్యూ వేయండి. లేదా వేరేగా అడగండి. అడ్వర్టయిజ్‌మెంట్ ఇప్పుడు ఇచ్చారు. మీరు చూశారు కదా. మనకున్నటువంటి ప్రొవిజన్స్ ప్రకారం మీ ఇష్టం వచ్చిన ప్రకారం – దీని ఇంపార్టెన్సు అండర్‌మైన్డ్ చేయడం లేదు. తప్పు చేసిన వారిని సీల్డ్ చేయవలసిన అవసరం లేదు. ప్రధానమయిన అంశాన్ని మీరు సభలో రెయిజ్ చేసేదానికి ఏదో ఒక ప్రొవిజన్‌లో నోటీసు ఇచ్చి రండి. ది గవర్నమెంట్ విల్ కమ్ ఫార్వర్డ్ విత్ ది రిప్లయ్. అంతే కాని జీరో అవర్‌లో డిస్కస్ చేసి దీనికి ఇక్కడే జవాబు చెప్పాలంటే న్యాయం కాదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను రోశయ్యగారితో ఏకీభవిస్తున్నాను. జీరో అవర్‌లో రిప్లయి కావాలంటే రాదు. రోశయ్యగారు ఒక మాట అన్నారు. అన్యాయం జరగకుండా చూస్తామన్నారు.

ఛైర్మన్:- గౌరవనీయ ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఆయన చూస్తామన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- తేల్చుకునేదాక రిక్రూట్‌మెంట్ ఆపు చేయండి. మేము ఏమీ అనడం లేదు. సి.ఎం.గారు అన్యాయం జరగకుండా చూస్తామని క్యాటగారికల్‌గా చెప్పారు. వుయ్ ఆర్ థాంకింగ్ హిమ్. అడ్మిషన్స్, రిక్రూట్‌మెంట్స్ విషయం న్యాయాన్యాయాలు విచారించేదాకా ఆపు చేయండి. రేపు కాని ఎల్లుండి కాని 24, 48 అవర్స్ కోసం అడుగుతున్నాము. ఈ లోపల జరగకుండా చూడండి.

ఛైర్మన్:- మీరు సి.ఎం. గారి దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన ఆలోచిస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రేపు ఆఖరిరోజు. మా ఆవేదన చెప్పాము. వారి మంచికోసం చెబుతున్నాము. న్యాయాన్యాయాలు తేల్చడం కోసం ఆపుచేయమని చెపుతున్నాను. రోశయ్యగారు సి.ఎం. గారు ఏదో కన్సల్ట్ చేసుకుంటున్నారు. ఏదయినా చెబుతారేమో, న్యాయాన్యాయాలు తేల్చేదాకా రిక్రూట్‌మెంట్ ఆపు చేస్తామని హామీ ఇస్తే చాలా మంచిదన్న అభిప్రాయంతో చెబుతున్నాను.

నో రిప్లయ్.

ఛైర్మన్:- పిటిషన్స్ ఉంటే ఇవ్వండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి సమర్పించబోయే పిటిషన్ చాలా మంది మనరాష్ట్రంలో స్వాతంత్ర్య సమరయోధులు తమ శేష జీవితం చాలా నికృష్టంగా గడుపుతున్నారు. ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన క్విట్ ఇండియా స్వర్ణోత్సవాల సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఇస్తున్న రు. 400 ల నుంచి రు. 500లు చేస్తామన్నారు. ఉచిత బస్ సౌకర్యం కలుగజేస్తామన్నారు. మందులు కూడా ఇప్పిస్తామన్నారు. ఈ విషయం తమరి ద్వారా పిటిషన్ కమిటీకి పంపిస్తున్నాను. త్వరగా దానిని పరిశీలించి అమలు జరిగేలా చూడాలని కోరుతున్నాను.

(ఛైర్మన్‌గారికి పిటిషన్ అందజేయడం జరిగింది.)

శ్రీ డి. రాజగోపాల్:- నాది పిటిషన్ కాదు. ఒక సమస్య. మైనర్ డ్రైన్స్ తవ్వుతామని ఆనాడు చెన్నారెడ్డిగారు, జనార్ధనరెడ్డిగారు హామీ ఇవ్వడం జరిగింది. మొత్తం అన్ని జిల్లాల్లో తవ్వుతామన్నారు. ఆ విధంగా తవ్వకపోవడం వల్ల వరల్డ్ బ్యాంక్ సహాయంతో జరిగే పనులు జరగడం లేదు. వాటర్ జరిగే పనులు జరగడం లేదు. వాటర్ ఆగడం లేదు. రైతులు ఆందోళన చెందుతున్నారు. నెల్లూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో కూడా మైనర్ డ్రెయిన్స్ త్రవ్వకపోవడం వల్ల కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన డ్రెయిన్స్ కూడా నష్టపోవడం జరుగుతోంది. నేను ప్రభుత్వాన్ని ఒక డిమాండ్ చేస్తున్నాను. 1991-92 సంబంధించి సబ్సిడీ ఎమౌంటు రు. 63 కోట్లు వచ్చింది. ఆ రు. 63 కోట్లు మైనర్ డ్రెయిన్స్‌కు ఖర్చు పెట్టాలని మొత్తం రు. 2 కోట్లతో రాష్ట్రం అంతా మైనర్ డ్రెయిన్స్ త్రవ్వి అప్పటి ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- రాష్ట్ర సర్పంచుల సమాఖ్య నుంచి వచ్చిన అప్లికేషన్. పంచాయతీల ఆదాయంలో 30 శాతం ఆదాయానికి మించి స్టాఫ్ జీతాలకు ఖర్చు పెట్టకూడదని ఒక నిబంధన 859 జి.ఓ. ప్రకారం ఉంది. దానివల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. స్వీపర్స్‌ను, డ్రెయిన్స్ క్లీనర్స్‌ను వేసుకునే పరిస్థితి లేదు. కాబట్టి ఆ జి.ఓ.కు పంచాయతీ శాఖ వారు ఎమెండుమెంటు తీసుకువచ్చి సర్పంచులకు న్యాయం చేయవలసిందిగా

గ్రామసమస్యలను తీర్చవలసిందిగా సర్పంచుల తరపున నేను కోరుతున్నాను. ఆ పిటిషన్ తమకు పంపుతున్నాను.

(అధ్యక్షులకు పిటిషన్ అందజేశారు.)

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):- మా నియోజకవర్గంలో గ్రామసేవకుల జీతాలు పెంచడానికి ఒక పిటిషన్ ఉంది. అది తమరికి పంపిస్తున్నాను.

(పిటిషన్ ఛైర్మన్‌గారికి అందజేయడం జరిగింది.)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఆంధ్ర యూనివర్శిటీలో వి.సి. కొడుక్కి కె.వి.రమణగారు సెకండ్ క్లాసు ఉంటే ఫస్టు క్లాస్ ఇప్పించుకున్నారు. ఫస్టుక్లాసు తీసి వేయించమని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. ఇంతకు మునుపు ఉన్న ప్రొఫెసర్ కె.వి. రమణ చేశారని పేపర్లలో జడ్జిమెంట్ వచ్చింది. దానిమీద ప్రభుత్వం ఏమి చర్య తీసు కుంటుంది? దానిని మంత్రిగారికి పంపిస్తున్నాను.

(అధ్యక్షులకు పిటిషన్ అందజేశారు).

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో కొబ్బ దింపుడు సంఘం ఒకటి ఉంది. చాలా సమస్యలు ఎదుర్కొంటోంది. ప్రభుత్వానికి ఎన్నోసార్లు రిప్రజెంటేషన్ ఇచ్చినా పట్టించుకోవడం లేదు. తమరిద్వారా పిటిషన్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(అధ్యక్షులకు పిటిషన్ అందజేశారు.)

డాక్టర్ పి.వి. రంగారావు:- వుయ్ హావ్ ఆల్‌రెడీ టేకెన్ యాక్షన్. సర్టిఫికెట్ ఆఫ్ ది స్టూడెంట్ ఈజ్ రెసిన్‌డెంట్. కాన్సిల్ చేశాము.

శ్రీ టి. రాజేశ్వరరావు:- నా నియోజకవర్గంలో వర్ధన్నపేట, ఇల్లెందు, మొదలగు 10 గ్రామాలకు సంబంధించిన రైతులకు సంబంధించిన సమస్య. శ్రీరామసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ పని పూర్తయింది. ఉప కాలువలు పూర్తయితే 6 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. ప్రపంచ బ్యాంకు నిధులు మంజూరు చేసింది. ఆ పనులు సత్వరమే పూర్తి చేయమని రైతులనేకమంది రిప్రజెంటు చేశారు. ఆ విజ్ఞాపన పత్రాన్ని మీకు పంపిస్తున్నాను.

(అధ్యక్షులకు విజ్ఞాపనపత్రం అందజేశారు.)

డాక్టర్ ఎస్. పిచ్చిరెడ్డి(దర్శి):- అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో, దర్శిలో డ్రింకింగ్ వాటర్ సప్లయి గురించి, నెదర్లాండ్ గవర్నమెంటువారు పనులు పూర్తి చేయడం జరిగింది. కేవలం డ్రింకింగ్ వాటర్ సప్లయి కాకుండా అక్కడున్నటువంటి పారిశుద్ధ్యం పనులు కూడా చేపట్టారు. ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలు కమ్యూనిటీ లెట్రిన్స్ కట్టించారు. అలాగే హెల్త్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్ పెట్టి యూనిసెఫ్ సంస్థద్వారా 50 మేల మంది గత 4 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నారు. ఏ కారణం లేకుండా ఒక్క కలం పోటుతో అంతమందిని తీసి వేశారు. దీనిమీద ప్రభుత్వం స్పందించి వీరికి ఎన్.ఏ.పి. హెల్త్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో కంటిన్యూ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సారా నిషేధం మాపార్టీ తరఫున పూర్తిగా సమర్థించడం జరిగింది. అయితే నా నియోజకవర్గంలో, ధూల్‌పేటలో, దొంగసారా తయారు చేయరు కాని మత్తు పదార్థాలు తయారు చేస్తున్నారన్న నెపంతో తప్పుడు కేసులు నమోదుచేసి నాసా బిని కేసాలని పంపేయడం జరుగుతోంది. గత కొన్ని దశాబ్దాల నుంచి 40 సంవత్సరాల నుంచి ఏ ముఖ్యమంత్రి వచ్చినా కాని ధూల్‌పేట లోని నివాసులకు పునరావాసం కలుగ జేయడం లేదు. ఐ.ఎం.ఎఫ్.ఎల్ క్రింద ఫ్యాక్టరీస్ యూనిట్స్ పెట్టి ధూల్‌పేట నివాసులకు నిరుద్యోగులకు, పేదవారికి తిండిలేని వారికి ఉపాధి కలుగజేయాలని ఆబ్కారీ శాఖామంత్రి గారిని కోరుతున్నాను. గతంలో, కూడా మేము సర్వే చేసి యు.సి.డి. చేసిన సోషియో ఎకనామిక్ లిస్టు ప్రభుత్వం వద్ద ఉంది. వాళ్లకు పునరావాసం కల్పించడానికి లేకపోతే ఐ.ఎం.ఎఫ్. ఎల్ క్రింద చీఫ్ లిక్కర్ యూనిట్‌లో, భర్తీ చేయడానికి ప్రభుత్వం పూను కుంటుందా?

ఆబ్కారీ, మద్యపాన నిషేధ శాఖామంత్రి (శ్రీ జి. వెంకటరెడ్డి):- గౌరవసభ్యులు చెప్పిన దానిని పరిశీలించడానికి అందరితో, సమావేశమై పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇది ప్రధానమైన సమస్య.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్(సికింద్రాబాద్):- ఈ రోజు మార్నింగ్ క్వశ్చనవర్‌లో స్కూల్స్ పరిస్థితి మీద మాట్లాడాలంటే నాకు అవకాశం రాలేదు. సీతాఫల్‌మండి స్కూల్ విషయం ఎప్పటినుంచో చెబుతున్నాను. ఇందాక నర్సిరెడ్డిగారు చెప్పారు. సీతాఫల్‌మండి స్కూల్ గురించి చెప్పాలంటే పెద్ద ఫైలు ఉంటుంది. 20 సంవత్సరాల ఓల్డ్ ప్రాబ్లమ్. ఎన్నోసార్లు మినిస్టరుగారిదృష్టికి తెచ్చాము. కాని వారు పట్టించుకోలేదు. మినిస్టరుగారు
12.00 పట్టించుకోలేదని సి.ఎం. గారి దృష్టికి కూడా తీసుకువెళ్లాను. నేను ప్రైవేట్
మ. మీటింగ్‌కూడా పెట్టాను. సీతాఫల్‌మండి నా కాన్స్టిట్యుయెన్సీ క్రిందకు వస్తుంది. అక్కడ మొత్తం రాజకీయం జరుగుతోంది. చిన్న యిస్యూని రాజకీయం చేసి రభసచేయకముందే మినిస్టర్‌గారు చొరవ తీసుకొని తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

Chairman:- The Hon'ble Minister for Education will note the contents and take action.

Smt. Mary Ravindranath:- Sir, this is a twenty years old problem. With a stroke of the pen he can do it and I hope he will complete the work within a month.

Sri P.V. Ranga Rao:- I have noted down the contents.

Chairman:- The House is adjourned for ten minutes for Tea Break.

(The House then adjourned at 12.01 P.M.)

సభ తిరిగి మధ్యాహ్నం 12.20 గంటలకు సమావేశమైనది.

(డా. టి. వెంకయ్య అధ్యక్ష స్థానములో వున్నారు.)

(సభా సమక్షములో వుంచిన పత్రాలు.)

Chairman:- All the papers are deemed to have been laid and placed on the Table of the House.

COMPANIES ACT, 1956

1. Copy of the 15th Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited, for the year 1991-92 along with the comments of the Comptroller and Auditor General of India in pursuance of Section 619-A of the Companies Act, 1956.

A.P. Relief Undertaking (Special Provisions) Act, 1971.

2. Copy of the G.O.Rt.No. 1058, Ind. & Com. (S.II)Dept., dt. 13.10.1993 declaring certain Cooperative Sugar Factories as relief undertaking as required under Section 6 of the Andhra Pradesh Relief Undertaking (Special Provisions) Act, 1971.

Water (Prevention and Control of Pollution) Act, 1974.

Air (Prevention and Control of Pollution) Act, 1981.

3. Copies of the Audit Report of the Andhra Pradesh Pollution Control Board for the years 1979-80, 1980-81, 1981-82 and 1982-83, in compliance with Section 40(5) of Water (Prevention and Control of Pollution) Act, 1974 and Section 36 of Air (Prevention and Control of Pollution) Act, 1981.

సభా సమక్షములో పెట్టిన పత్రము

సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు

Copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 27th December, 1993.

సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 27th December, 1993 in regard to the Business to be transacted by the Assembly:

| | |
|---|---|
| 28.12.1993 (Tuesday) | 1. The Andhra Pradesh Municipal Corporations Bill, 1993 (L.A. Bill No. 26 of 1993.) |
| | 2. The Andhra Pradesh Urban Areas Development (Amendment) Bill, 1993 (L.A.Bill No. 23 of 1993.) |

3. The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1993 (L.A. Bill No. 24 of 1993.)

4. The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1993. (L.A. Bill No. 25 of 1993.)

5. The Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1993. (L.A. Bill No. 20 of 1993.)

SHORT DISCUSSION ON PRICE RISE OF ESSENTIAL COMMODITIES.

29.12.1993 (Wednesday)

1. Election of Deputy Speaker (10.00 a.m.)

2. The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1993 and other Government Bills.

3. Short Discussion on Drought situation in the State.

సభా కార్యక్రమము.

Chairman:- Hon' ble Minister for Home will make a statement.

Smt. E. Seetharamamma:- Point of order, Sir....

Chairman:- No point of order..What is your point of order? Tell me..

శ్రీమతి ఈ. సీతారామమ్మ:- నేను పిటిషన్ ఇస్తాను.

Chairman:- Mention your Section and rule..Simply saying 'point of order', I do'nt allow. If you mention the rule I will allow.

శ్రీమతి ఈ. సీతారామమ్మ:- నాకు ఎందుకు ఇవ్వరు అని అడుగుతున్నాను తప్ప ఇంకోటి కాదు.

Chairman:- Tomorrow.

శ్రీమతి ఈ. సీతారామమ్మ:- రేపు ఎందుకు ఇస్తారండి? వాళ్ళందరికీ రేపు ఇవ్వక పోయారా; నా ఒక్కదానికే రేపు ఎందుకు ఇవ్వాలి?

Chairman:- No deviation please...Please sit down.. Hon'ble Minister for Home.

హోంశాఖామంత్రి ప్రకటన: అనంతపూర్‌లో

ఐ.ఎం.ఎఫ్.ఎల్. మద్యం అక్రమ నిల్వల గురించి.

Sri A. Dharma Rao:- On information that unauthorised stocks of IMFL Liquor were being stored in a house, the Superintendent of Police, Anantapur, who was camping at Hindupur on 25.12.1993 instructed the C.I. of Police, Hindupur

Rural to search the House of J.E. Venkataswamy at Mukkidipet, Hindupur. Immediately C.I. Hindupur Rural Inspector of Police, II Town Police Station, Hindupur and their staff searched the house bearing Door No. 2.1.42, belonging to J.E. Venkataswamy at Mukkidipet, Hindupur, but nothing was found in the said House. Subsequently, they searched a dilapidated house situated adjacement to the house of J.E. Venkataswamy at Mukkidipet and found 320 quarter bottles and 4 packets of white powder, weighing about 4 Kgs. The Police seized the same under the cover of Mahazar. Assuming that it is a non-duty paid liquor, a case in No. 134/93 under section 34 of A.P. Excise Act was registered at Hindupur I Town P.S. J.E. Venkataswamy is cited as suspect accused int he FIR. The dilapidated house is situated adjacement to the house of J.E. Venkataswamy in Mukkidipet Street, Hindupur. None are residing in the said house. Originally the owner of the said dilapidated house is Smt. Kouserjahan, W/o. Najeer Ahmed, P.C. 1348, present working in Anantapur. The said house was given to her by her parents about five months back. She was said to have sold the house to J.E. Trimurthy, brother of J.E. Venkataswamy. On 26.12.1993 Narsing Rao, Vice-President, Town Congress produced an agreement unregistered, to the police to the effect that the said dilapidated house was sold to one Habib, S/o. Rahim of Hindupur on 28.10.1993 by Trimurthy. The matter is under investigation. Enquiries revealed that no interference of whatsoever nature has been caused either prior to or subsequent to the conducting of raid by police. The apprehensions expressed by the Hon'ble Members yesterday in this regard are wholly unjustified. అధ్యక్షా, మద్యపాన నిషేధ పాలసీని ప్రభుత్వం స్ట్రిక్ట్‌గా అమలుపరిచే విషయంలో, చిత్తశుద్ధితో, ఉంది. రాగద్వేషాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా, తన మన విచక్షణ లేకుండా, నిష్పక్షపాతంగా, సివియర్‌గా యాక్షన్ తీసుకొంటుంది అనే దానిని ఇది ప్రజల నిదర్శనం. కాబట్టి దీన్ని గురించి సభ్యులు ఎటువంటి అనుమానం ఎక్స్‌ప్రెస్ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వెరీ గుడ్...వెరీ గుడ్..

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, మంత్రిగారు చర్య తీసుకొంటున్నాం అని చేసిన స్టేట్‌మెంట్ మీద నేను అభినందిస్తున్నాను. మేము నిన్న చేసిన ఆరోపణల్లో వాస్తవం ఉందని ఈనాడు మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో, చెప్పుతూ, యాక్షన్ తీసుకొంటామని చెప్పారు. పార్టీలకతీతంగా చర్య తీసుకొంటామని కూడ చెప్పారు. ఆ విధంగా కేసు నమోదు చేశామనిన చెప్పారు. టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంటు వెంకటస్వామికి సంబంధం ఉందని అన్నారు. చాల సంతోషం. దీనిని బట్టి ముఖ్యమంత్రిగారు టి.డి.ఇ.పి. మీద చేసిన ఆరోపణలన్నీ హాలో అని స్పష్టంగా రుజువు అయిందని ఈ సభ ద్వారా తమరికి తెలియ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేసిన తరువాత, అభినందించడం కాని, అభిశంసించడం కాని మనకు రూల్స్‌లో ఎక్కడా అవకాశం లేదు.. అధ్యక్షా ఒక మాట అంటాను..

Sri K. Vidyadhara Rao:- Sir, there are precedents.

శ్రీ కె· రోశయ్య:- వారు దానితో పరిమితమై మాట్లాడితే పరవాలేదు· ఇంకొక అంగుళం ముందుకు పోయి, ముఖ్యమంత్రి టి·డి·పి· అంటూ, అంతా ఫేస్‌లెస్ అంటూ ఏదో అన్నారు· ఫేస్ ఏమైనా కావాలంటే, ఇప్పుడు మరల చెప్పుకోవడానికి మనకు స్కోప్ ఉందండి· ఇన్‌ఫర్మేషన్ చెప్పమంటారా? చెప్పడానికి మాకు ఇష్టం లేదని పదే పదే చెప్పు తున్నాను· నియమ నిబంధనలకు మీరు విరుద్ధంగా, అడ్డంగా నిలిచి మాట్లాడడం న్యాయం కాదు· అధ్యక్షా, ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని మంత్రి చెప్పారు· చెప్పితే, అంతటితో ఆగకుండా మీరు మరల ఏదో ముడివేసి చెప్పితే ···కావలసినన్ని నా దగ్గర ఉన్నాయి· అవి అన్నీ చెప్పితే, ఇంకొక డీవియేషన్ వస్తుంది····

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఈవాళ్టికి ఇది వదిలిపెట్టి రేపు ఏదైనా ఉంటే క్రొత్తగా చూద్దాం· ఇవాళ్టికి అభినందిద్దాం·

శ్రీ కె· రోశయ్య:- చెప్పడం సబబు కాదు కాని··(చేతిలో ఒక వార్తాపత్రికను చూపిస్తూ) దీనిని గురించి ఇప్పుడు ప్రస్తావన చేయడం సబబు కాదు· కనుక నేను మాట్లాడకుండా ఊరుకొంటున్నాను···కాబట్టి విద్యాధరరావుగారు వాటి అన్నింటిని పొడిగించ కుండా, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత వుయ్ మస్ట్ కీప్ క్వయిట్·

శ్రీ పి· నాగేశ్వరరావు:- సార్, రోశయ్యగారి చేతిలో ఉన్నది దయచేసి మాకు కూడ జిరాక్స్ కాపీ ఏదైనా ఇప్పించండి· ఎప్పుడైనా ప్రాపర్ టైమ్‌లో ఉపయోగించుకొంటాము· అదేవిధంగా మంత్రిగారు ఇచ్చినటువంటి పెద్ద స్టేట్‌మెంట్ కాపీలను కాస్త సభ్యులకు కూడ ఇస్తే మేము ఉపయోగించుకొంటామండి· వారు రాగద్వేషాలకు అతీతంగా ఉంటామన్నారు· అలాగే ఉండమని కోరుతున్నామండి· సార్ 74 నిబంధన క్రింద కాలింగ్ అటెన్షన్ తీసుకొందామండి·

మిస్టర్ ఛైర్మన్:- తీసుకొందాం·

శ్రీమతి పి· శమంతకమణి:- అధ్యక్షా, 1983వ సం·లో ఎన్నికల సమయంలో తాను నేర్చిన మాటలతో, సినిమా డైలాగులతో, మేము మహిళలకు మంచి చేస్తామని చెప్పుతూ····

శ్రీ కె· విద్యాధరరావు:- సార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్···వాట్ ఈజ్ దిస్·

శ్రీ పి· నాగేశ్వరరావు:- గవర్నమెంట్ బిజినెస్ నడపాలంటే ఇదా మార్గమండీ?

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇది పద్ధతి కాదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:- దిస్ ఈజ్ టు మచ్· మీరు ఎట్లా ఎలౌ చేస్తారండీ?

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా నేను అందుకనే ఇవి అన్నీ వస్తాయన్ విద్యాధరరావుకు చాలా సవినయంగా చెప్పాను· స్టేట్‌మెంట్ తరువాత మరల ఉపన్యాసాలు చేయడం, మీ

ఉపన్యాసాలు విన్న తరువాత, కౌంటర్ ఉపన్యాసాలు చేయడం జరుగుతాయి. ఇది పద్ధతి కాదు. మనకు ఎక్కడ ప్రొవిజన్ లేదని చెప్పాను...

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడు డిస్కషన్ పెట్టండి. షేము రెడీ.

శ్రీ కె. ఫోశయ్య:- కమాన్ డిస్కషన్‌కు రెడీ అంటే, దానికి ఒక టైమ్ అంటూ లేదండీ? ఈ సభలో మనం చేసుకోవలసిన కార్యక్రమాలు, నిర్ణయాలు ఏమీ అక్కరలేదా? ఎప్పుడు మీకు అవకాశం దొరికితే అప్పుడు, ఎప్పుడు కొంచెం కోపం ప్రకోపిస్తే అప్పుడు డిస్కషన్ పెట్టడమేనా?

శ్రీ కె. విద్యాధరరావు:- మైకు ఇవ్వండి. అధ్యక్షా, ఏదైనా క్లారిఫికేషనంటే అది 12.30 వేరు. కేసు నమోదయిందని మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు. అది వెంకటస్వామిని మ. సంబంధించింది.

(అంతరాయం)

శ్రీమతి పి. శమంతకమణి:- ప్రజలు అమాయకులై...1989 నుంచి నేటివరకు కూడా ప్రజా ప్రతినిధిగా...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సభను నడిపే విధానం యిదేనా?

(గౌ. సభ్యులు శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీమతి డి. నాగావళి, శ్రీమతి ఇ. సీతారామమ్మ లేచి ఒక్కసారిగా లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు.)

శ్రీమతి కె. శమంతకమణి:- తాము ఏదో గొప్ప వ్యక్తిగా ప్రకటించుకోవడం...

Chairman:- We will go to Calling Attention Motion. The Hon'ble Industries Minister will make a....

(Interruptions)

What is this. The House should be in order. Please go to your seats.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నేను చదివిన స్టేట్‌మెంట్‌లో ఎవరూ ఆందోళన చెందే ఆస్కారం లేదు. అనవసరంగా ఆందోళన నడుతున్నారు. నేను చదివిన స్టేట్‌మెంట్‌లో యిరువర్గాలవారు ఆందోళన పడవలసిన అవసరం లేదు.

Chairman:- Let the House go to order.

Sri A. Dharma Rao:- My appeal to the Hon'ble Members on The Ruling side is.... ఇన్‌ఫర్‌మేషన్ వచ్చేక వెంకటస్వామిని వాచ్ చేశాము. అది

అవసరం కూడా. వాచ్ చేసిన తర్వాత వెంకటస్వామిగారి యింట్లో ఏమీ దొరకలేదు. వారు ఆందోళన పడాల్సిన అవసరం లేదు.

(Interruptions)

శ్రీ పి. నాగేశ్వరరావు:- రెండువైపుల సభ్యులను కూర్చోమనండి అధ్యక్షా. ఇది మా మచ్. The Ministers themselves are encouraging. What is this?

(శ్రీమతి పి. శమంతకమణి స్పీకరు పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు. వెంటనే శ్రీ కె. వీరారెడ్డిగారు వచ్చి చేసిన అభ్యర్థనమేరకు ఆమె తమ సీటువద్దకు వెళ్ళారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు:- రూలు 74 కానివ్వండి. Why shold we waste our time. We are not against to have discussions. మీరు బిజినెస్సులోకి వెళ్ళండి అధ్యక్షా. ఇప్పటికిది చాలు. మిగిలింది రేపు చూద్దాం. Nothing wrong. We are not against. We will discuss.

Chairman:- When the Hon'ble Minister made a statement, Mr. Vidyadhara Rao has raised some little points.

(Interruptions)

Actually I have given time to the Lady Member to clarify things. She will ask, and the Minister will give clarification. Then we will go to further business.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అనుమతించండి అధ్యక్షా. She wants to bring something to the notice of the House.

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింటాఫ్ ఆర్డర్. క్లారిఫికేషన్ ఏమిటి?

(ఇంటరప్షన్స్)

12.40 శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఈ సంప్రదాయాన్ని పరిరక్షించాలని కోరు
మ. తున్నాను. ఇప్పుడు వున్న ప్రతిపక్షం ఇదివరకు ప్రభుత్వంలో ఉండగా ఏ విధంగా ఉన్నారు. ఇప్పుడు ఒక ఆడకూతురు, ఒక స్త్రీ తమ ఆవేదన ప్రజలకు తెలియజెప్పాలని, వారు చేసిన దురాగతాలను తెలియజెప్పాలని ప్రయత్నిస్తున్నప్పుడు ఆమె వాటిని తెలియజెప్ప డానికి అవకాశం ఇవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఇది వెంకటస్వామి ఇంట్లో దొరకలేదు. అక్కడ దొరికింది అంటే ఆ ప్రాంతములో ఎక్కడ జరిగినా కూడా ఆయన చెప్పినట్లుగా అనుకొంటే, ఒక కానిస్టిట్యుయెన్సీకి బాధ్యత వహిస్తున్న యన్.టి.రామారావుగారే ఆయన అనుచరులతో చేయించారని అనుకోవచ్చు గదా? మరి ఆయన బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. ఒక సభ్యుడిగా...

(అంతరాయం)

చైర్మన్ ఈ సభను 10 నిముషాలపాటు వాయిదావేస్తున్నాను.

(సభ తాత్కాలికంగా మధ్యాహ్నం 12.41 గంటలకు వాయిదాపడినది.)

**(సభ తిరిగి మధ్యాహ్నం 1.10 గం.లకు సమావేశమైనది.)**
**(డా. టి. వెంకయ్య అధ్యక్ష స్థానములో వున్నారు.)**

**సభా కార్యక్రమము.**

(ఇంటరప్షన్స్)

**Chairman:- All these things would not go on record. Please sit down.**

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు దేనిమీద రూలింగు ఇస్తున్నారో దయచేసిచెప్పి రూలింగు ఇవ్వాలి.అబ్జర్వేషన్ చెయ్యాలి. ఎందుచేతనంటే తమరు రూలింగు ఇచ్చిన తరువాత మేము మాట్లాడే అవకాశం లేదు. తమరు రూలింగు ఇచ్చే ముందు దేనిమీద ఇస్తున్నారో మాకు తెలియజేస్తే, మా అభిప్రాయాలు మేము చెబుతాము. మా అభిప్రాయాలు విన్నాక మీరు రూలింగు ఇవ్వండి. చివరకు మీ రూలింగు కాదనడానికి మాకు అవకాశం లేదు. ప్రజాస్వామ్య పద్ధతిలో మా అభిప్రాయాలు కూడా మీరు తీసుకోండి. ఆ తరువాత రూలింగు ఇవ్వండి. అంతే కాని, మీరు వెంటనే రూలింగు ఇవ్వవద్దని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, శాసనసభలో ప్రజాహితమైన కార్యక్రమాల గురించి చర్చించుకోవాలని ఆతృత అందరికీ ఉంటుంది. కాని ఇక్కడ జరిగే చర్చలో అప్పుడప్పుడు వేడి పుట్టినప్పుడు సర్దుబాటు చేసుకుని నడుపుకుంటున్నాము. ఈ రోజు హోంమంత్రిగారు ఒక ప్రకటన చేసిన తరువాత, దానిమీద ఎవరూ కూడా అనుకూలంగా కాని, వ్యతిరేకంగా కాని బాగుందని కాని, బాగోలేదని కాని మనం చర్చ చేసే సాంప్రదాయం కాని, నిబంధనలు కాని, ప్రొవిజన్లు కాని ఎక్కడా లేవు. నేను ఇందాక మిత్రులు మాట్లాడుతుంటే చెప్పాను. వారు అభినందిస్తానుఅంటే, అయ్యా అభినందించనూ వద్దు, అభిశంసించనూ వద్దు, రెండూ కూడా వద్దు అని చెప్పాను. After the statement of a Minister, according to our provision and established conventions also, there can not be any discussion. ఆ మాటకు కట్టుబడి ఉందామనే మాట పదే పదే చెప్పాము. నేను మొదట్లోనే ఊహించకపోయినా, ఇక్కడ జరగబోయే వాతావరణం చూచి చెప్పాను. ఒకరు ఒకమాట మాట్లాడితే, తరువాత మరొకరు మరొక మాట మాట్లాడే అవకాశం ఉంటుంది. దీనిలో ఒకరికి అనుమతి ఇచ్చి, మరొకరికి లేదనే సాంప్రదాయం కూడా మంచిది కాదు. అందుకని నేను తమద్వారా సభకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఈ

రోజున ఏ మాటలూ, ఎవరు మాట్లాడినప్పటికీ కూడా అవి అన్నీ రికార్డులలోకి పోనివ్వకండి. రూల్సు ప్రకారం మినిష్టర్ స్టేట్‌మెంట్ తరువాత లిస్టెడ్ ఐటెమ్స్‌లో ఉన్న బిజినెస్‌ను తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు సలహా ఇచ్చారు. ఆలోచించదగిన సలహా. మొదట్నించే కొత్తగాసేది కాదు. కాని కొన్ని ప్రిసిడెంట్స్ ఉన్నాయి. మన ముఖ్యమంత్రిగారు నీటి వనరులకు సంబంధించి, కేంద్రప్రభుత్వం నుంచి అనేకం తీసుకొచ్చి, స్టేట్‌మెంట్ ఇచ్చిన సందర్భాలలో అభినందించాము. అలాగే శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రజలకి ఉస్మానియాలలో జనగాములో ఒక వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారి దగ్గరకు వెళ్లి ఫ్లడ్ ఫ్లో కానెల్ గురించి పర్మిషన్ తెచ్చారు. తరువాత శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా ఇక్కడ ఎనౌన్స్ చేస్తే మేము అభినందించాము. ఒకవేళ వ్యక్తిగతంగా ఏదైనా ఒక మాట అన్ డెమాక్రాటిక్ ఉంటే ఎక్స్‌పంజ్ చేయండి. కాని మంచిని మంచిగా చూడాలి. ధర్మారావుగారిది చెప్పు వినండి. వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, రాగద్వేషాలకు అతీతంగా ఉంది అనేది దీనిద్వారా రుజువు అయిందని వారు చెప్పారు. అది అనివార్యం కాదని అంటే, నేను వారికి క్షమాపణ చెబుతాను. రాగద్వేషాలకు అతీతంగా ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితులలో ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చినందుకు ఆయనను అభినందించాము. దీనిని కూడా రికార్డుల నుంచి తొలగిస్తామంటే ఎట్లా? ఏదైనా అన్ పార్లమెంటరీ ఉంటే.....

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇపుడు నాగేశ్వరరావుగారు వాస్తవం చెప్పారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి పర్మిషన్ తెచ్చిన తరువాత మీరు ముఖ్యమంత్రిగారిని అభినందించిన మాట వాస్తవం. నేను మనవి చేసేదేమిటంటే, అభినందనలు కాని, మరొకటి కాని, సభలోని అందరమూ కూడా ఏకగ్రీవమైన ఒక అభిప్రాయంతో స్పీకరుగారి పర్మిషన్‌తో జరిగితే నేరు. ఈ రోజు అట్లా కాదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మేమైతే పర్మిషన్ తీసుకున్నాము.

శ్రీ కె. రోశయ్య:– పర్మిషన్ లేకుండా అడ్డంగా లేచి మాట్లాడారని నేను అనడం లేదు. ఏమైనప్పటికీ కూడా స్పీకరుగారు పరిస్థితిని చూచిన తరువాత వారు దీనిని ఆలోచించి ఒక నిర్ణయం చేసేటటువంటి సంపూర్ణమైన హక్కు ఛెయిర్‌కు ఉండాలి కదా? మీరు మీ మాట చెప్పండి. నేను నా మాట చెబుతానంటే ఎట్లా? స్పీకరుగారిని ఒక నిర్ణయం తీసుకోనివ్వండి. అంతేకాని, స్పీకరుగారూ మీరు ఏమి నిర్ణయం తీసుకోబోతున్నారో ముందే మాకు చెప్పండి...మేము మా అభిప్రాయాలు చెబుతాము అని అంటే – అసలు మనము ఎక్కడకు పోతున్నాము? You are well within your right. మీరు ఒకమాట చెప్పారు. ఇది వరలో అట్లా జరిగింది మనం ఇలా చేస్తే బాగుంటుందని. వారు ఒక మాట చెప్పారు. నేను ఒక మాట చెబుతాను. But at the same time let all of us agree that whatever Speaker feels right... ఎందుకని అంటున్నాను అంటే, కొన్ని సందర్భాలలో అందరమూ ఒక భావంతో ఉండి, ఏకగ్రీవమైన అభిప్రాయానికి రావడం నేరు. కొన్ని అలా కాకుండా వివాదాలు వచ్చే ఆస్కారాలు ఉన్న పరిస్థితులు ఉండవచ్చు. ఇవాళ అనుకోకుండా – మీ ఉద్దేశం అది కాకపోయినా, మా అభిమతం అది

కాకపోయినా , ఒక స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత భిన్నమైన వాదనలు వినిపించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నేను మళ్లీ రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రోజున హోమ్ మినిస్టర్ ధర్మారావుగారు ఒక స్టేట్‌మెంట్ చేశారు, స్పీకరుగారి అనుమతితో, షిప్ వెంటనే చెప్ప మన్నారు. దానికి వారు చెప్పారు. ఆ స్టేట్‌మెంట్ తరువాత ఎలాంటి చర్చకు తావు లేకుండా మరొక అంశానికి మనము వెళితే మంచిదని మరొక్కసారి పునరుద్ఘాటిస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను తమతో విజ్ఞప్తి చేసేదేమంటే, సంప్ర దాయానికి సంబంధించిగానీ, రూల్స్‌కి సంబంధించిగానీ నేను పెద్ద పార్లమెంటేరియన్‌ని కాను. ఒక సంఘటన మీద ఒకరు ఒకరకంగా స్పందించవచ్చు. మరొకరు మరొక రకంగా స్పందించవచ్చు. తమ అనుమతి తీసుకొని నిన్న జరిగిన విషయంమీద 24 గంటలలోపు స్టేట్‌మెంట్ చేస్తామని ప్రభుత్వం చెప్పి దానికి అనుగుణంగా స్టేట్‌మెంట్ తెప్పించి ధర్మారావుగారు చాలా హుందాగా చెప్పారు. దానిమీద మాకు రియాక్షన్ ఉంటుంది. మేము చెప్పాము. ప్రభుత్వం రాగద్వేషాలకు అతీతంగా వెంటనే సమాధానం చెప్పించనందుకు ధన్య వాదాలు చెప్పాము. మేము మాట్లాడిన దానిలో పార్లమెంటేతర పద్ధతిలో మాటలు ఉంటే తొలగించండి. కానీ మేము మా అభినందనలు చెప్పే హక్కు లేదని అంటే ఇది ఎక్కడి సాంప్రదాయం. పెద్దలు రోశయ్యగారు ఆలోచించాలి. దయచేసి ఆలోచించి అనుచితమయిన వ్యాఖ్యలు ఏమయినా ఉంటే తొలగించండి. ధన్యవాదాలు చెప్పాము. వీరు స్పందించిన తీరు సరిగ్గా లేకపోతే తొలగించండి. పార్లమెంటేతర పరిభాషలో మేము ఏదయినా మాట్లాడితే తప్ప తొలగించే వీలు లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, అధిక ధరల మీద చర్చించుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. రికార్డ్స్‌లోంచి తొలగించబడిన విషయాలను ఈ రెండు, మూడు రోజులలో చాలా ఉన్నాయి. దాని గురించి వివరంగా పోవడం లేదు. ఈ అంశం మీద ధర్మారావుగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ముఖ్యమంత్రి ఒక విషయాన్ని ఢిల్లీలో పోరాడి సాధించుకొని వస్తే, దానికి ధన్యవాదాలు తెలిపాము. ధర్మారావుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది ప్రభుత్వ బాధ్యత. ఏదయితే ప్రతిపక్షాలు పాయింటవుట్ చేశారో, 24 గంటలలో దానిని ఇన్వెస్టిగేట్ చేసి బయట పెట్టారు. అది ప్రభుత్వ బాధ్యత. దానికి ధన్యవాదాలు చెప్పారు విద్యాధరరావు, కానీ మేము స్వీకరించడానికి లేము మొర్రో అంటే దానికి ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం లేదు. ఇది మర్చిపోదాము. కాబట్టి వెంటనే అధిక ధరలమీద చర్చ ప్రారంభిద్దాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అనేక సహచర పక్ష నాయకులు చెప్పినట్లు మంత్రిగారు వారి పార్టీకి అతీతంగా చక్కని స్టేట్‌మెంట్ చేశారు. తగు చర్య తీసుకున్నారని నేను అభినందిస్తూ ఒక వ్యాఖ్య చేశాను. అది అన్‌పార్లమెంటరీగానూ, కేవలం అది వారికి ఇబ్బందికరంగా ఉందని తొలగించాలని తమ మీద ఇబ్బందిపెట్టడం, ఈ విధంగా సభను ఎంతోసేపు వాయిదా వేయడం సమంజసంకాదు. దయచేసి నేను చేసిన రిమార్క్స్ అన్‌పార్లమెంటరీ అని అంటే అన్నీ తమరు విన్నారు. అక్కడ రోశయ్యగారు లేచి స్పందించారు. నేను మాట్లాడిన అన్‌పార్లమెంటరీగా ఉందని తొలగించమని వారూ అనలేదు. గతంలో అనేక సందార్భాలలో వెంటనే తొలగించాలని చెప్పిన సందర్భాలు ఉన్నాయి. వారు మాట్లాడిన తరువాత హౌస్‌నుండి బయటకు వెళ్లడం జరిగింది. అటువంటప్పుడు కేవలం కొంత మందికి ఇబ్బందిగా ఉందని దాని గురించి రూలింగు ఇవ్వాలనే ఆలోచన, దాని గురించి చర్చించడం దురదృష్టకరం. ఇది ఇంతటితో ముగించి వేరే రూలింగు లేకుండా, ఈ ధరల పెరుగుదల మీద చర్చించడానికి అవకాశం కలిగించడానికి తాము ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- కొత్త కొత్త సాంప్రదాయాలు తెచ్చి సమయం వృధాకాకుండా ఉండాలనే తప్ప, ఏదో కాసేపు మానుకుందాము, మీరు ఏదో మాట అంటే ఇవతల అనలేక పోయారు. లేకపోతే ఇవాళ అంటే తాము అనలేకపోయామని కాదు. మనం కొత్త సాంప్రదాయాన్ని పెట్టుకోవద్దనే మాట ఆ ధోరణిలో నేను చెప్పాను.

ఛైర్మన్:- రూల్ 298 ప్రకారం నేను రూలింగ్ ఇస్తాను....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- రూలింగ్ ఎందుకు? దేనికి సంబంధించి.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చర్చ ముగిసినది. కాబట్టి ధరల పెరుగుదల మీద చర్చించుకుందాము.

(అంతరాయం)

Chairman:- If you want me to get the House into order and if you all are prepared to discuss, well. If you are not prepared for discussion, I hae to go in for a ruling.

Sri K. Vidyadhara Rao:- No, sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- విద్యాధరరావు ఒప్పుకున్నారు.

Chairman:- I hope, all members will co-operate with me. We will go to the next item- discussion on 'Price rise' 304 and Call attention matters are postponed for want of discussion.

## లఘుచర్చ

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు అతిముఖ్యమైన విషయము, ప్రతి ఒక్కరూ కూడా ఈ ధరల పెరుగుదల గురించి ఎంతో బాధపడుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంగానీ, కేంద్ర ప్రభుత్వంగానీ ఏ విధంగా వ్యవహరిస్తున్నారో మనము ఆలోచించవలసిన అవసరం ఉంది. 1991 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టులో చాలా క్లియర్‌గా చెప్పారు. 1991 ఎలక్షన్ మ్యానిఫెస్టో తమరు చూడండి. ధరల పెరుగుదల 1989 మార్చిలో ఏ విధంగా ఉందో ఆ విధంగా తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీ ఇచ్చారని తెలియచేస్తున్నాను. అయితే ఆ రోజు ప్రజలను మోసము చేశారేతప్ప ఈ విషయంలో ఏ మాత్రమూ ఏ ప్రభుత్వము పట్టించుకోలేదు. అంతే కాకుండా కేంద్రంలో ఉండే ఆర్థిక శాఖామాత్యులు మన్‌మోహన్‌సింగ్ ఈ ధరలు తగ్గించడం మావల్ల కాదని ఆయన స్పష్టంగా చెప్పారని తమకు తెలియచేస్తున్నాను. 1989-90లో హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ చూస్తే 165.7 ఉంటే 1992-93కి 228.7 కి పెరిగింది. అదే విధంగా రిటైల్ ప్రైస్ ఇండెక్స్ 1989-90లో 796 ఉంటే 1992-93లో 1118కి పెరిగింది. ఈ రోజు ఆలోచిస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికిగానీ, కేంద్ర ప్రభుత్వానికిగానీ ఏ మాత్రం ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేదని తెలియచేస్తున్నాను. రోశయ్యగారు ఇక్కడే చెప్పారు. ఇంతకు ముందు ఈ అసెంబ్లీలో వైట్ పేపర్ పెట్టి ఆ రోజు తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మొత్తం ఆర్థిక వ్యవస్థ అంతా ప్రభుత్వం నాశనం చేసిందని ఆయన మాట్లాడడం జరిగింది. ఈ ప్రభుత్వానికి తెలియచేసేదేమంటే ధరలు ఒక్కసారి చూడండి. 1989లో బియ్యం ధర రూ. 4.90 పైసలుంటే ఈ రోజు రూ. 11/- నుండి రూ. 12/- వరకూ ఉంది. అధ్యక్షా, పాలు 5 రూపాయలు నలభై పైసలు ఉంటే ఇప్పుడు ఎనిమిది రూపాయలు అమ్ముతున్నారు. గోధుమలు రూ. 4.36 పైసలు ఉంటే 9 రూపాయలు అమ్ముతున్నారు, కంది పప్పు రూ. 9.70 పైసలు ఉంటే 19 రూపాయలు అమ్ముతున్నారు. అదే విధంగా చింతపండు 10 రూపాయలు నుండి 18 రూపాయలకు పెరిగింది. ఉల్లిపాయలు రూ. 1.92 పైసలు ఉంటే అది రూ. 14 కి పెరిగి ఇప్పుడు 5 రూపాయలకు తగ్గింది అని మనవిచేస్తున్నాను, అదే విధంగా అల్లము రూ. 4.50 పైసలు ఉంటే ఇప్పుడు 32 రూపాయలకు అమ్మి ఈ రోజు రూ. 16 కి తగ్గింది. ఇలా పెరుగుతూ ఉంటే ఏమీ చేయమంటే *** ఈ ప్రభుత్వం రాజీనామా చేస్తే మేము ధరలు కంట్రోల్ చేస్తామని చెపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఐ టేక్ స్ట్రాంగ్ అబ్జెక్షన్. *** అంటే నేకు *** అని అనాలా? దేనికి ఆ మాట అంటున్నారు, మీరు చెప్పారు శ్రీ రాంబాబు అన్న పదాలను పెద్దలు ఇందాకన విత్‌డ్రా చేసుకోవాలని చెప్పారు ఆయన తరఫున నేను లేచి విత్ డ్రా చేసుకొంటున్నాము అన్నాను దయచేసి *** అనే పదం మరొకరికి అభ్యంతరం కాకుండా, ఎక్స్‌పంజ్ చేయకుండా ఆయనే విత్‌డ్రా చేసుకొంటే గౌరవంగా ఉంటుంది. మీరు ఒకటి అంటే అయిదు మేము అనవలసి వస్తుంది.

---

***Expunged as ordered by the Chair

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరూ అనండి. ఫర్వాలేదు మీరు అంటున్నారు మేమూ అంటున్నాము.

(అధికార పక్షం నుండి అభ్యంతరం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇది పద్ధతి కాదు. నాగేశ్వరరావుగారు ఇందాకనే మాకు చెప్పారు. దయచేసి వీరికి చెప్పండి.

Sri P. Nageswara Rao:- Again and again I am saying that unparliamentary things should not be uttered by anybody at all. మా దగ్గర నుంచి వచ్చినా కూడా వద్దని చెపుతున్నాను.

Chairman:- I request Mr. Chandrababu Naidu to withdraw that word. It is unnecessary waste of time.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, రాను రాను ఇటీవల కాలంలో తెలుగుదేశం అంటే తిట్లు. దూషణ పార్టీ అని ప్రజలు అర్థము చేసుకొంటున్నారు దానిని కన్ఫరం చేయవద్దు. ఆ నిందను మానుకొండని చంద్రబాబునాయుడిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సభను నడపుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. ప్రభుత్వం పక్షం పైనా ఎక్కువగా ఉంది అనే భావతో ఎంతవరకూ సర్దుబాటు చేసుకోవడానికి వీలుఉంటే అంతవరకు సర్దుబాటు చేసి మాట్లాడుతున్నాం. మా దగ్గర కూడా ఉడుకు రక్తం ఉన్నవారు, ఇంతకంటే తీవ్రంగా మాట్లాడే వారు ఉన్నా సర్దుబాటు చేసుకొంటూ సభ నడపడానికి చేస్తున్నాము, దీనిని మా బలహీనతగా తీసుకొని అవతల ఉన్న వారు ఏమి మాట్లాడినా చెల్లుబాటు ఔతోందనే భావన ఉండడం మంచిది కాదు. దయచేసి *** అనే పదాలు మీకుగా మీరే విత్‌డ్రా చేసుకొంటే బాగుంటుంది అది విత్‌డ్రా చేసుకోకపోతే We are not going to swallow all these things.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సభ్యుడు మాట్లాడుతూ ఉంటే ప్రొవొకేట్ చేయడం మీవంతే మా పార్టీ వాళ్లు ప్రొవొకేట్ చేయవచ్చు ప్రొవొకేషన్‌కి కారణం ఇంకో మాట చెపితే వీరు ఛైర్‌ని బెదిరించడం ఏమిటి? అధ్యక్షా, సీనియర్‌గా, మంత్రి ఉండి ఇంత లెజిస్లేచర్ అనుభవం ఉండి లెజిస్లేటివు అఫైర్స్ మంత్రిగా ఉండి...ఇలా అనడం ఎంత మాత్రం సమంజసం కాదు. *** అనే పదము అన్ పార్లమెంటరీ కాదు. దీనిని ఉభయులు వాడడం జరిగింది. అందులో ప్రొవొకేట్ చేయడం ఇది ఎక్కడి పద్ధతి అధ్యక్షా. సబ్జెక్టు మాట్లాడుతూ ఉంటే ప్రొవొకేట్ చేయవచ్చా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఆ పదం అన్ పార్లమెంటరీ అని చెప్పడం లేదు. ఏ పదము వాడినా సందర్భం, సమయం ఉండాలి. అసందర్భంగా మాట్లాడారు మీకు *** లేకపోతే మీరు తప్పకుండా...అధ్యక్షా, ఫ్లోర్ లీడర్లందరూ చెప్పారు. మాకూ చెప్పారు, మీకు

*** Expunged as ordered by the chair.

చెప్పారు మీకు కన్వీనియంట్‌గా ఉటే వింటారు లేకపోతే లేదా? నేను మనవిచేసేది ఒకటే ఏ పదము వాడినప్పటికీ కేవలం పార్లమెంటరీ సాంప్రదాయంగా మాట్లాడాలి నిన్న నేను కేకలు అన్న పదం వాడితే అది సబబు కాదని అన్నారు. నేను హుందాగా ఉండే పద్ధతికి అలవాటు పడ్డాను కాబట్టి అది తప్పు కాదని తెలిసి కూడా అది ప్రజాస్వామ్యానికి పార్లమెంటరీ సాంప్రదాయంలో వాడకూడదన్న అభిప్రాయంతో నేను హుందాగా విత్‌డ్రా చేసుకొన్నాను. మీరందరూ సలహాలు చెప్పండి. సభను చక్కగా నడుపుకొందాం.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను మా పార్టీకి సంబంధించినంతవరకూ మేము ప్రభుత్వాన్ని విమర్శించడానికి రాజకీయ పదజాలంలో పరుషమైన పదజాలం వస్తుంది, కాని రెచ్చకొట్టుకొనే ఉపన్యాసాలు వద్దని చెపుతున్నాను. ఎప్పటికీ దీనిపైనే కట్టుబడి ఉంటాము.

ఛైర్మన్:- ప్రొవొకేషన్ వచ్చినప్పుడు కూడా - I request Mr. Chandrababu Naidu not to get himself attracted by the remarks or comments from the Members. *** is an unparliamentary word definitely. Kindly, withdraw the word; I request the Member.

## గందరగోళం

శ్రీ కె. రోశయ్య:- సార్, నేను మరల వివాదంలోకి, ఉద్రిక్తమైన వాతావరణం లోకి రాకూడదన్న ఉద్దేశ్యంతో సంయమనంతో మాట్లాడుతున్నాను. ఇందాక మాట్లాడిన మాటలు పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమండీ, ఆ వివాదాలలోకి వెళ్లకూడదనే భావంతోనే విత్‌డ్రా చేసుకోవడం జరిగింది.

Chairman:- I appeal to the member to withdraw, so that the House will be in order.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ***అనేపదం అన్ పార్లమెంటరీ కాదండే. అందుకని అట్లా వద్దు. రేపు మేము అనవచ్చు ఇట్ ఈస్ ఇన్ బ్యాడ్ టేస్ట్ ఆయన విత్‌డ్రా చేయమని అడిగాము, అదే చెప్పాము.

శ్రీ కె. రోశయ్య:- ఆ పదము పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమైన మాట. అసభ్యమైన మాట అయినా అభ్యంతరకరం అయిన మాట కాదు, కానీ సమయం సందర్భం ఉండాలి కానీ, ఉచితానుచితంగా ఉండాలి కదా. ఇందాకన మా మిత్రులు మాట్లాడిన మాట రిపీట్ చేస్తే మీరు అంతా తీవ్రంగా స్పందిస్తారు. దాంట్లో పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధంగా ఏమి ఉంది.

*** Expunged as ordered by the chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇదే హౌస్‌లో రోశయ్యగారు మాట్లాడిన మాటలైతే కొన్ని మాటలను రిపీట్ చేయాలన్నా రిపీట్ చేయలేని మాటలు మాట్లాడారు. నిన్న ముఖ్యమంత్రిగారు నాన్‌సెన్స్ అన్నారు...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇందాకటి నుంచి ఒక చర్చ తరువాత ఒక మంచి వాతావరణంలో చర్చ జరుపుకొందాం అన్నారు, మరల ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు నేను మాట్లాడిన మాటలు అంటే నిన్న మొన్న సంగతి పాత సంగతి తరువాత ఈ రోజు ఉదయం మాట్లాడిన మాటలలో ఏమిటి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏదండీ...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇద్దరు అన్నదమ్ములు అంటే, తప్పా, బంధురికం ఉంది అంటే తప్పు దానికి వారంతా తీవ్రంగా స్పందించారు మేముగా సహకరించి సభని సవ్యంగా నడుపుకొందామనే ఉద్దేశ్యంతో ఉన్నాము. మీకు కూడా అదేవిధంగా ఉండాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అయ్యా, రోశయ్యగారు మీరు కానీయండి. మాకు మైక్ ఇవ్వండి మేము అంటాము.

శ్రీ కె. రోశయ్య:- ఆల్ రైట్ అధ్యక్షా, వారికి కార్యక్రమాల పట్ల ఆసక్తిలేదు.

1.40 మ. అది వారు మాట్లాడవలసిన మాట కాదు. మేము స్ట్రాంగ్ అబ్జెక్షను చెపుతున్నాం. వారు ఆ పదాన్ని ఉపసంహరించుకోవాలి. అలా చేయకపోతే....

(అంతరాయం)

Chairman:- Let us go to the most important topic for the people. So, withdraw that word and continue your speech. *** అన్నమాట విత్‌డ్రా చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది అన్‌పార్లమెంటరీ కాదు. అయితే ఇదే అసెంబ్లీలో రోశయ్యగారూ వాడారు. ఆ ప్రక్కవారు వాడారు. మేమూ వాడాము. మీరు ఒకవేళ డైరెక్టు చేస్తే నేను విత్‌డ్రా చేసుకుంటాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు సామాన్య ప్రజానీకం వాడే టమేటాలు జనవరి 1990లో 2.84 రూపాయలు ఉంటే ఈ రోజు 11 రూపాయలు అమ్ముతున్నారు. టీపొడి 50 రూపాయలు వుంటే, ఇప్పుడు 75 రూపాయలు అయింది. వెల్లుల్లిపాయ ఆ రోజు రూపాయలు 4 వుంటే ఇటీవల 50 రూపాయలకు పెరిగి, ఈ రోజు 20 రూపాయలకు వచ్చింది. ఇవన్నీ మీరు

*** Expunged as ordered by the chair.

ఆలోచిస్తే నాలుగు సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం ఆ రోజు ఎలక్షన్స్‌లో ధరలు తగ్గిస్తామని ప్రజలను మోసంచేశారు. ఈ 4 సంవత్సరాల్లో వాస్తవానికి ధరలు 125 శాతం పెరిగాయి. 1989లో బియ్యం ధరకూ యిప్పటికీ 38.5 శాతం, పప్పుధాన్యాలలో అప్పటికీ ఇప్పటికీ 65.2 శాతం ధరలు పెరగడం జరిగింది. వేరుశనగ నూనె 55 శాతం, మాంసము, గుడ్లు 50 శాతం పెరగడం జరిగింది. ఉప్పుధర 61.5 శాతము పెరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 6 1/2 సంవత్సరాల కాలం బియ్యం కిలో రెండు రూపాయలకు యిచ్చి సగర్వంగా తలెత్తు తిరిగితే, మీ ప్రభుత్వం ఉప్పు 3 రూపాయలకు అమ్మే దౌర్భాగ్య స్థితికి చేరుకుంది. దీనికి మీరు ఏమి సమాధానము చెపుతారు? ఈ ప్రభుత్వం ఇటీవల గొప్పలు చెపుతూ కిలో బియ్యం 5 రూపాయలకు అన్ని కార్పొరేషన్లలో సప్లై చేస్తాం అని మాటలు చెప్పారు. మీ మాటలు ఏమయ్యాయి? ఎక్కడ యిచ్చారు? ఈనాడు కార్పొరేషన్‌లో 12 రూపాయలు అమ్ముతున్నారు. మరి మీరేంచేస్తున్నారు? ఈ రోజు ఈ ధరలు పెరగడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలే కారణమని, నేను మీకు తెలియజేస్తున్నాను. కేంద్ర అడ్మినిస్ట్రేటివ్ ప్రైసెస్ పేరిట ధరలు విపరీతంగా పెంచుతున్నారు. కోల్ ధర, పెట్రోలియం ధరలు 3 సార్లు పెంచారు. చక్కెర ధర, రైల్వే ఛార్జీలు పెంచారు. ఎక్సైజ్ డ్యూటీ పేరిట మనకు షేర్ కేంద్రంనుంచి రాకుండా ధరలు విపరీతంగా పెంచి ఆ షేర్‌ను దూరం చేశారు. ఆర్టీసీ రేట్లు చూడండి. ఈ 4 సంవత్సరాల్లో రేట్లు మూడుసార్లు పెంచారు. 400కోట్ల రూపాయలు నష్టం తెచ్చారు. కొందరు మంత్రులు, శాసనసభ్యులు ప్రైవేట్ క్యారేజెస్ ఇల్లీగల్‌గా నడుపుతూ ఆర్‌టిసిని నష్టాలలో పడేశారు. 400కోట్ల రూపాయలు ప్రజలమీద వేశారు. అంతేగాక కరెంటు ఛార్జీలు 3సార్లు పెంచారు. 1000 కోట్ల రూపాయలు పెంచారు. మోటార్ వెహికల్స్ టాక్స్ విషయం 150 కోట్ల రూపాయలు పెంచారు. అన్నింటి కంటే ఘోరం రిజిష్ట్రేషను ఛార్జీలు కూడా 100 కోట్ల రూపాయలు పెంచారు. మీరు పేపర్లో చూసే వుంటారు. వీళ్ల మంత్రి ఆ రోజు రవీంద్రారెడ్డి చెప్పారు. రిజిష్ట్రేషను చేసేటువంటి *** ఐ.జి. రిజిస్ట్రేషనులో వున్నారని, ఆయన చాలా కరప్టు అని వాళ్లు పెంచిన రిజిస్ట్రేషను చార్జీలన్నీ ఆయన జేబులోకే పోతున్నాయనీ, కనుక అలాంటివారిని తొలగించాలంటే అలాటి అవినీతిపరుడ్ని తొలగించమనీ చెప్పారు. ఇది చాలా దారుణమైన విషయం. ఆరోజు రవీంద్రారెడ్డి అతనిపై యాక్షను తీసుకోమంటే ఇంతవరకూ యాక్షను తీసుకోలేదు. అదీకాకుండా ప్రాపర్టీ టాక్సు, టర్నోవరు టాక్సు పెంచి సుమారు 1200కోట్ల రూపాయలు పెంచారు. రెండు రూపాయల బియ్యాన్ని 3.50 చేసి సుమారు 200 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ప్రజలమీద వేశారు. ఈ విధంగా అన్ని ధరలనూ మీ ప్రభుత్వం విపరీతంగా పెంచారు. అదేవిధంగా ఈ రోజు ఫుడ్ ప్రొడక్షను కూడా పడిపోయింది. 1988-89లో 129.01 శాతం లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ ప్రొడక్షను వస్తే ఈ రోజు 117.05కు పడిపోయింది. మరి ఇది ఎవరు నిర్వహించిన ఘనకార్యం? ఈ ప్రభుత్వం అవలంభించిన రైతు వ్యతిరేక విధానంవల్ల ఫుడ్ ప్రొడక్షను పడిపోయింది. మరి దీనికి సమాధానం మీరు చెపుతారా? అంతేకాకుండా ఈ రోజు ఇన్‌డిస్క్రిమినేట్ పవర్‌కట్ జరుగుతోంది. అలాగే ఇన్‌ట్రెస్ రిబేట్ కట్‌చేశారు. ఎరువుల ధరలు విపరీతంగా పెంచారు. నాచ్యురల్ కలామిటీస్ వస్తే ఆదుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. వీళ్లు డబ్బులు పెట్టకపోతే ఫరవాలేదు. కేంద్రప్రభుత్వం యిచ్చే నిధులు ఉపయోగించుకోలేని

*** Expunged as ordered by the chair.

దౌర్భాగ్యస్థితిలో వుంది. కేంద్రప్రభుత్వం రాష్ట్రాలలో నాచ్యురల్ కల్లామిటీస్ వచ్చినట్లయితే ఖర్చు పెట్టుకోవడానికిగాను కొంత రిలీఫ్ ఫండు యిస్తుంది. అది కేంద్రం 75 శాతం యిస్తుంది. రాష్ట్రం 25 శాతం పెట్టుకోవాలి. ఈ పథకం క్రింద 1990-91, 1991-92లో 175 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం మనకు యిచ్చింది. అయితే మన రాష్ట్రప్రభుత్వం 58 కోట్ల రూపాయలు మాత్రమే వాడింది. తక్కినది వాడలేదు. అది కూడా గవర్నమెంటాఫ్ ఇండియా సెక్యూరిటీస్‌పై మీరు ఇన్వెస్ట్‌చేయాల్సి వుంది. కాని రాష్ట్రప్రభుత్వం ఖజానాకు డైవర్ట్ చేసుకుని మొత్తం ఖర్చు పెట్టారు. దానివల్ల కేంద్ర ప్రభుత్వం రాబోయే కాలానికి ఫండు యివ్వదు. ఇవ్వనని కూడ చెప్పారు. ఇదీ మన ఆర్థిక స్తోమత. ఇది సి.ఏ.డి. రిపోర్టులో ఉంది. దీనికి మీరు సమాధానం చెప్పండి. నిన్న మొన్న చూశాం ఆర్థిక స్తోమత గూర్చి. కల్లబొల్లి మాటలు చెప్పి కేంద్రం నుండి 130కోట్ల రూపాయలు తీసుకున్నదనే అదంతా రాష్ట్ర ఖజానాకు తరలించిందనే, ఇది వాస్తవమేనా? ఈ రోజు ఫుడ్ స్టఫ్స ధరలు 15 శాతం నుండి 40 శాతం పెరగాలి. అదే విధంగా అగ్రికల్చర్ ఇన్‌పుట్స నూటికి నూరు శాతం పెరిగాయి. ఈ విధంగా ఫుడ్ ప్రొడక్షను తగ్గిపోయి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అంతేగాకుండా ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంటే ఎవరికైతే డబ్బులు వున్నాయో వారికే విపరీతమైన రాయితీలు యిచ్చారు. ఆ విషయం మనం అసెంబ్లీలో డిస్కస్ చేశాము. ఐ.యం.ఎఫ్. ప్యాకేజీ క్రింద ఆ రోజు డబ్బులకు ఆ రోజు ప్రభుత్వాధినేతలు 178 కోట్ల రూపాయల రెట్రాస్పెక్టు ఎఫెక్ట్‌గా రాయితీలు ఇచ్చారు. సిమెంటు ఫ్యాక్టరీ వాళ్లకి 60 కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చారు. ఐ.డి.సి. ఆయిల్‌సీడ్స వాళ్లకు 5 కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చారు. అంతేకాకుండా ఐ.ఎం.ఎఫ్.ఎల్ ఏది అయితే ఉందో రేట్లు పెంచి ఆ స్టాకు అమ్ముకోనిచ్చి రాష్ట్రప్రభుత్వానికి 60కోట్ల రూపాయలు నష్టం వచ్చేటట్లు చేసినారని మీకు తెలియచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో చూసినట్లైతే 900కోట్ల రూపాయలు కలక్టు చేయకుండా ఔటుస్టాండింగు ఉన్నాయి. ఒక రూపాయి, రెండు రూపాయలు కాదు. 900 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం అటు 600 కోట్ల రూపాయలు రాయితీ ఇవ్వడం, 900 కోట్ల రూపాయలు కలెక్టు చేయకుండా పోవడం ఈ విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలాతీయించారు. దీనికి తోడు అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. ***.

Chairman:- You should not make such aspersions.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, I want a clarification, Sir.

శ్రీ చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ శ్రీ చెన్నారెడ్డిగారి పేరు, ఇంతకుముందు ఈ సందర్భంలో స్పెసిఫిక్‌గా ఐ.జి. రిజిస్ట్రేషన్ పేరు మెన్షన్ చేస్తూ, ప్రభుత్వం పెంచిన చార్జీలు అన్నీ వారి జేబులోకి పోతున్నాయి అని మాట్లాడారు. ఈ రకమైన ఆరోపణల ప్రభుత్వం యాక్సెప్టు చేస్తున్నదా లేకపోతే ఎట్లా వారు అవి అన్నీ నిరూపణ చేస్తారు. ఈ రకంగా అట్లా వేక్‌గా ఒకరిమీద ఒకరు ఆరోపణ చేసి మనం నోటికి వచ్చినట్లు మన మాట్లాడుకుంటే దీని శాంకిటిటీ ఏమిటి? ఎవరు ఆరోపణ చేశారో వారు రుజువు చేయాలి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఏమీ లేకుండా మాట్లాడుకుంటే ఎట్లా ఇది పద్ధతి కాదు

*** Expunged as ordered by the chair.

ి అన్నీ ఎలా వేస్తున్నార్రా, లేక రికార్డు నుంచి తీసివేస్తున్నారా because he mentioned the name of the officer.

Chairman:- He can as well say stamp duties officer. He eed not mention certain names of officers. It is expunged.

శ్రీ ఎన్· రఘుమారెడ్డి:- అధ్యక్షా, మనం ఆఫీసర్లు పేర్లు తీసుకొంటాము·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఎవరూ పేర్లు చెప్పకుండా ఎం? సెంట్లీ

శ్రీ జె·కె· రెడ్డి:- అధ్యక్షా, నాకు ఏమీ అభ్యంతరం లేదు· ఆఫీసర్ల పేరు చెబితే they must prove it.

శ్రీ ఎ· ధర్మారావు:- అధ్యక్షా, Members are entitled to raise. hey are no doubt entitled to criticise and make allegations gainst officers if there are specific allegations and oncrete proof. రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీస్ డబ్బు అంతా ఆయన జేబులోకి ోతుందని అంటే ఎట్లా పోతుంది· ఆయన జేబులోకి ఫలానా దాంట్లో ఈయన లంచం ుసుకొన్నాడు అనో ట్రాన్జాక్షన్ తప్పు చేసినాడుఅనో స్పెసిఫిక్‌గా ఏదైనా వుంటే ఆయన ుద ఎలిగేషన్ చేస్తే ప్రభుత్వం ఆయనమీద యాక్షన్ తీసుకొంటుంది· అంతేకాదు సెలైన్ ియడానికి ఉపయోగపడుతుంది· They cannot make seeping allegations. ్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతుంది·

శ్రీ ఎన్· రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఆఫీసర్ల పేర్లు తీసుకోవచ్చు· మేము అబ్జెక్టు ేస్తున్నాము·

(ఇంటరప్షన్)

Chairman:- It will not so into the records. All these things mentioned will not go to the record.

(Interruptions)

If you want Rule No. 280, don't waste time....

Sri P. Ashoka Gajapathi Raju:- I tried to catch your attention.

Chairman:- I have got this rule. I know the rule.

(Interruptions)

The House will come to a close by 2 p.m. by 4.30. we will again meet. Please resume your seat. Raju.

Sri P. Ashoka Gajapathi Raju:- ***

Chairman:- Do'nt pass such remarks. It will not go into the records.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, శ్రీ అశోకగజపతిరాజు రూలు కోడ్ వేస్తున్నారు.

Chairman:- I want to tell you. I want to give more time to Chandrababu Naidu. That is what I want to tell you.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఆ రోజు రెవెన్యూ మంత్రిగా ఉన్న వ్యక్తి ఐ.జి. కాన్ఫిడెన్షియల్ రిపోర్టు ముఖ్యమంత్రిగారికి రాస్తూ He is highly corrupt. మరి సమాధానం చెప్పండి. అదే మాదిరిగా....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, వారు చెప్పిన వాటి అన్నిటికి సమాధానం చెబుతాం

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఈ విషయాలు నేను చెప్పడం కాదు. వాళ్ళ శాసనసభ్యులే మెమోరాండం ఇచ్చి ముఖ్యమంత్రిగారిని తీసివేసే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం కాదా? అని నేను అడుగుతున్నాను. ప్రపంచ బ్యాంకు టెండర్లు, 12 మెడికల్ కాలేజీలు 12 టెండర్ కాలేజీలు గెలాక్సి గ్రానైట్సు గురించి ఏమిటి అని అడుగుతున్నాను. 12 బ్రేవరీస్ గురించి అడుగుతున్నాను.

Sri A. Dharma Rao:- It was absolutely no relevance. Let him come up with some relevance, please. ర్యాంకింగ్ ప్రైసిస్‌కి గెలాక్సీకి ఏమీ సంబంధం లేదండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ విధంగా అవినీతికి పాలుపడటం. అవినీతికి అర్థర్లువేసి విపరీతంగా ధరలు పెరిగినాయి. ఇట్లా లెవెన్యూ అని తెలియ చేస్తున్నాను. ఈ ఆర్థికశాఖ మంత్రిగారు వైట్ పేపరు పెట్టినారు. ఈ రోజు వైట్ పేపరు ఏమైనది అని అడుగుతున్నాను. రాష్ట్రప్రభుత్వం డెట్‌లో చిక్కుకు పోయింది. రాబోయే సంవత్సరాలలో జీతాలు కూడా పే చేసే పరిస్థితిలో లేదు అని మీరే ఒప్పుకొన్నారు. 1993-94లో 10,970 కోట్ల రూపాయలు అప్పు ఉంటే ప్రిన్సిపల్ 1012 కోట్ల రూపాయలు పే చేసినారు. 331 కోట్ల రూపాయలు వడ్డీ పే చేస్తున్నారు. మీరు చెప్పిన ప్రకారం మొత్తం కూడా అప్పులు తేవడం అప్పులు రీ పే చేయడం రాబోయే రోజులలో అవి

*** Expunged as ordered by the chair.

కూడా చేయలేమని మీరే చెబుతున్నారు. ఆ విధంగా మీరే స్టేట్‌మెంట్ ఇచ్చారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో 1989-90 సంవత్సరంలో ఆ రోజు 470.94 కోట్ల రూపాయలు ప్రిన్సిపల్ అమౌంటు రీ పే చేయాల్సి వస్తే ఈ రోజు 1,011 కోట్ల రూపాయలు ప్రిన్సిపల్ ఎమౌంటు రీ పేమెంటు పరిస్థితి తెచ్చారు. ఇదే కాకుండా వడ్డీ ఉంది. ఇంతే కాకుండా 4,631 కోట్ల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పు ఉంటే ఈ రోజు 10,970 కోట్ల రూపాయలకు పెరిగిపోయింది. ఇదే పరిస్థితి కంటిన్యూ అయితే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సకాలంలో వేతనాలు పొందలేరు. తుదకు పూర్తి జీతం పొంద లేకపోవచ్చు. ఈ రోజు ట్యాక్సులు విపరీతంగా పెంచుకున్నాము. ఇది మంచిపద్ధతి కాదు. ఈరోజు మన పొరుగు రాష్ట్రాలలో టాక్సులు పెంచకుండానే సేల్స్ టాక్స్ మనకంటే ఎక్కువ కలెక్టు చేస్తున్నారు. కర్నాటకలో అమ్మకపు పన్ను 3,500 కోట్లు కలెక్టు చేస్తున్నారు. తమిళనాడులో 3,000 కోట్లు కలెక్టు చేస్తున్నారు. మహారాష్ట్రలో 4,500 కోట్లు కలెక్టుమ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రము 2,200 కోట్లు కలెక్టు చేస్తున్నాము. దానికి కారణం ఏమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. అంతేగాకుండా మీరు యీ రోజు టాక్సేషన్, యిరేషనల్‌గా వేస్తున్నారు. ఇరేషనల్‌గా వేశారు గాబట్టి యీ రోజు కలెక్టు రావడం లేదు. కర్నాటకలో గాని మహారాష్ట్రలో గాని గ్రౌండ్‌నట్ ఆయిల్ మీద ఒక పర్సెంట్ టాక్స్ వేస్తున్నారు. దానివల్ల వారికి టాక్స్ వస్తున్నది. మీరు 4 పర్సెంట్ వేసి టర్నోవరు టాక్స్ వేయడం వల్ల యీ రోజు మొత్తం ఆదాయం పోతున్నది. వ్యాపారస్థులు చెబుతున్నారు. 400కోట్ల రూపాయలు, దొంగ వ్యాపారం చేసి ప్రభుత్వానికి రావలసిన ఆదాయం పోతున్నదని నేను తెలియచేస్తున్నాను. అధికారులు చెబుతున్నారు. ఇప్పుడున్న అడ్మినిస్ట్రేషనును మనం స్ట్రీమ్‌లైన్ చేస్తే 700 కోట్ల మొత్తం కలెక్టు చేసుకోగలుగుతామని వారే చెబుతున్నారు. అంతేగాకుండా, అంటే బాధ పడతారు - సారాయిని ఆ రోజు బ్యాన్ చేయమన్నది కొన్నివేల కోట్ల రూపాయలు, పేద ప్రజలయొక్క సొమ్ము మధ్యవర్తులు తిని వేస్తున్నారు. వారు అవస్థ పడుతున్నారు. వారి జీవనప్రమాణం పెరగాలి అని సారాయి బ్యాన్ చేయమని చెప్పాము. ఈ రోజు ఏమి జరుగుతున్నది? ప్రభుత్వానికి రావలసిన ఆదాయం పోయింది. మొత్తం దొంగసారా, కల్తీ సారా అమ్ముతున్నారు. దానివల్ల, రాజకీయ నాయకులు ఎవరైతే ఉన్నారో, వారు లబ్ధి పొందుతున్నారని తెలియజేస్తున్నాను. అంతేగాకుండా యీరోజు టర్నోవర్ టాక్స్...

**Chairman:-** You confine to the prices.

**శ్రీ వి. జనార్ధనరెడ్డి:-** అధ్యక్షా, సారా అనేది చంద్రబాబునాయుడుగారికి నిత్యావసరవస్తువు. అందుకే ఆయన మాట్లాడుతున్నాడు.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** అయ్యా, ఎవరికి నిత్యావసర వస్తువో, ఎవరు కక్కుర్తి పడి సారా కూడ అమ్ముకొనే పరిస్థితికి వచ్చారో ఎవరికి తెలియదు? అదే చెబుతున్నాను. హైకోర్టు సిటింగ్ జడ్జిద్వారా రెగ్యులర్ కోర్టు పెట్టించండి. ఈ రోజు ***

*** Expunged as ordered by the chair.

కూడ లేకుండా మీ వెంకటస్వామి పట్టుబడ్డాడు. నాసా క్రింద బుక్ చేసే ధైర్యం వుంటే చేయమని కూడ డిమాండు చేస్తున్నాను. ఆ పరిస్థితి వస్తే....

(ఇంటరప్షన్స్)

Chairman:- No, it will not go into the record.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, 78లో నేను, చంద్రబాబునాయుడుగారు యిద్దరము ఎం.ఎల్.ఎ.లుగా వున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నీ జాతకం అంతా నాకు తెలుసు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వుండబట్టి అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, ఆయనకు మంత్రి పదవి యిచ్చారు కాబట్టి ఎన్.టి. రామారావుగారు తన బిడ్డను ఆయనకు యిచ్చారు. లేకపోతే రామారావుగారు తన బిడ్డను యివ్వకుంటే యీ రోజు ఆయన అక్కడ వుండకపోయేవాడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అబ్బ...నీవు అక్కడికి ఎట్లా వచ్చావు?...

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేనా? నేను చెప్పాను. అంజయ్యగారి శిష్యుడిని అని. నేను అప్పుడు కాంగ్రెస్‌లోనే వున్నాను, యిప్పుడు కాంగ్రెస్‌లోనే వున్నాను. నీలాగా రంగులు మార్చ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇదే కాంగ్రెస్ పార్టీవారు ఆ రోజు మేము ఎంట్రీ టాక్స్ వేస్తే...

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సబ్జెక్టు - ప్రైస్ రైజ్ - ఇవి అన్ని కూడ ప్రైస్ రైజ్ క్రింద వస్తాయా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- యస్...

Sri K. Rosaiah:- They must be prepared to hear the reply also.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- యెస్.

శ్రీ కె. రోశయ్య:- రిప్లయి చెప్పేటప్పుడు మాత్రము, యివేమి మాట్లాడకూడదు. మేము చెప్పిన వాటికే జవాబు చెప్పాలంటారు. అడ్డగోలుగా మాట్లాడితే సరిపోతుందా? ప్రైస్ రైజ్ గురించి మాట్లాడతాము అంటే మేమంతా ఓపిగ్గా రెండుగంటలు అయినా కూడ కూర్చుని ఉంటే ప్రైస్ రైజ్ గురించి వదిలిపెట్టి సారా దగ్గరకువెడితే...మళ్లీ సారా గురించి చెప్పనక్కరలేదా? సారానిషేధం కావాలని అంటున్నారే.. మీరు వుండగా నిషేధించారు కదా. మీరు వుండగా యీ పాపం జరుగుతుందని మీకు తెలియదు కద్యా, సీసాల్లో పోస్తే సీసాలు క్యారీ చేయడం కష్టంగా వుందని జేబుల్లో వేసుకోడానికి వీలుగా ప్యాకెట్లలో పోసి, త్రాగితే

తప్పు ఏముందని డ్యాన్స్‌చేసి, సారాను పెంచి పెంచి, 192 కోట్ల ఆదాయం 700 కోట్లకు పెంచిన మహానుభావులు మీరు కాకపోతే యింకెవరు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారి నిజస్వరూపం ఏమిటో నిన్న ధర్మారావుగారి స్టేట్‌మెంటుతో బయటపడింది. మేము ఆ రోజు ప్రొహిబిషన్ పెట్టాలను కోలేదు. ఈ ప్రొహిబిషన్ సక్సెస్ కాదని తెలిసి కూడ పెట్టామని ఆయనే అడ్మిట్ చేశారు. దానినిబట్టే అర్థం అవుతుంది. టర్నోవరు టాక్స్‌వల్ల....

Chairman:- I request the Members to conclude in five minutes. I will adjourn the House. We will sit at 4.30 p.m.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, రెండు గంటలకు ఎడ్జర్న్ చేస్తామన్నారు. చేయండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇప్పుడు రెండు గంటల అయిదు నిమిషాలు అయింది. వారు ప్రైస్ రైజ్‌ను బహుశ: మధ్యలో టచ్‌చేసి అట్లా వదిలిపెట్టినట్లుగా వుంది. ఏదేదో మాట్లాడారు. వారు మరలా ప్రైస్ రైజ్ గురించి మాట్లాడడానికి సమయం కావలసి వస్తుంది. నా రిక్వెస్టు ఏమంటే – నౌ లెటజ్ ఎడ్జర్న్, సాయంత్రం నాలుగున్నర గంటలకు మీట్ అయి గవర్నమెంటు బిల్స్ తీసుకొని తరువాత యీ డిస్కషన్ కంటిన్యూ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఫస్టు స్పీకర్ అయిపోయిన తరువాత 2.30 గంటలకు ఎడ్జర్న్ చేసి 4.30 గంటలకు కూర్చుందాము. ఒకరు కానీయండి.

శ్రీ కె. రోశయ్య:- వెంకటేశ్వరరావుగారు, మీరు చెప్పండి, ఎన్నింటికి ముగిద్దాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రెండున్నరకు..

శ్రీ కె. రోశయ్య:- రెండున్నరకా? ఇంకొక గంట తీసుకోండి. వెంకటేశ్వర రావుగారు మీరు చెప్పారు. ఎలా? ఫస్టు స్పీకరు అని ఎంతసేపు మాట్లాడతారు? బిజినెస్ రెగ్యులేట్ కానక్కరలేదా? గవర్నమెంటు బిజినెస్ అక్కరలేదా?

Chairman:- You can conclude in ten minutes. Anyhow we are meeting in the evening also.

శ్రీ ఎ. ధర్మారావు:- 10 మినిట్స్ అంటే గంట అవుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బిఫోర్ 2-30 ఐ విల్ కంప్లీట్. అధ్యక్షా, ఈ రోజు టర్నోవర్ టాక్సు వల్ల ధరలు విపరీతంగా పెరిగాయి. మంత్రులు గాని ప్రభుత్వం గాని టర్నోవరు టాక్సు వల్ల ధరలు పెరగలేదని పదేపదే చెప్పారు.. కాని అది వాస్తవం కాదని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీవారికి అధికారంలోకి వస్తే ఒక రూలు, అధికారములో లేకపోతే ఒక రూలు ఉంది. ఆ రోజు మేము ఎంట్రీ టాక్స్ ఇంటర్‌డ్యూస్ చేస్తే – అది కూడ మూడు కమోడిటీస్ మీద, టెక్స్‌టయిల్స్, టుబాకో, నాన్ లెవీ షుగర్ పైన, – దాని పైన ఎంత ఆందోళన చేశారో మీకు కూడ తెలుసు. 4 పర్సంటు వేసి ఒక పర్సంటు

తగ్గించడం జరిగింది. ఆ విధంగా తగ్గిస్తే కూడ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టి వారి ప్రభుత్వం వస్తే ఏదో ఘనకార్యం చేసినట్లుగా యీరోజు ఎంట్రీటాక్స్‌ను తీసివేశారు. ఈ టర్నోవరు టాక్సు విషయం ఆలోచిస్తే, చరిత్రలో యిదివరలో యీ అసెంబ్లీలో యింటర్ డ్యూసింగ్ స్టేజిలో యీ టర్నోవర్ టాక్స్‌ను అపోజ్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆ రోజు ఓటింగ్ వస్తే 110 మంది ఫర్ గా ఓటు వేస్తే, 68 మంది ఎగెనెస్ట్‌గా ఓటువేశారు. అయితే మమ్ములనందరినీ సస్పెండుచేసిన తరువాత టర్నోవరు టాక్స్ బిల్లు పెట్టితే 59మంది ఫర్ గా ఓటు వేస్తే 17 మంది ఎగెనెస్ట్‌గా ఓటువేశారు. కనీసం అపోజ్ చేసినంత మంది కూడ లేకుండా యీ బిల్లును పాసుచేశారు. అది లీగల్‌గా వాలీడ్ కావచ్చు. కాని మోరల్‌గా కరక్టా అని అడుగుతున్నాను. ఇంత మేజర్ ఇస్యూను 1200కోట్ల రూపాయలకు సంబంధించిన యిస్యూను – మీరు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. పొలిటికల్‌గా పార్టీస్‌ను పిలువ లేదు. ట్రేడర్స్‌ను పిలువ లేదు. ఇండస్ట్రియలిస్టులను పిలువ లేదు. కంజ్యూమర్ ఆర్గనైజేషన్సును పిలువ లేదు. ఏదో మీరు చేయాలనే ఉద్దేశ్యముతో చేశారు తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. దీనివల్ల 200 కోట్లు వస్తుందని మంత్రిగారు అంటున్నారు. యీ సంవత్సరము 150 కోట్లు వస్తుందంటున్నారు. ట్రేడర్సు గాని బయట వుండేవారు గాని చెప్పేదేమంటే, 1200 కోట్ల వరకు వస్తుందని చెబుతున్నారు. అంతే గాకుండా, యీ రోజు మంత్రిగారికి 200 కోట్లు కావాలంటే – ట్రేడర్సు చెప్పారు. సింగిల్ పాయింటు టాక్స్ వేయండి. అవసరం అయితే 300 కోట్లు యిస్తామంటే కూడ మీరు ఎందుకు వెనక్కు పోయారని అడుగుతున్నాను. కాబట్టి యిది వాస్తవం కాదని తెలియజేస్తున్నాను. టోటల్ గూడ్స్ రాష్ట్రం మొత్తంమీద సంవత్సరంలో ట్రేడింగ్ అయ్యేది
2·10 30వేల కోట్ల నుండి 40వేల కోట్లవరకు ఉంటుంది. దీనిపైన మీరు 3% కాని 4% కాని
మ· తీసుకున్నా మినిమం 1200కోట్ల నుంచి 1600కోట్ల రూపాయల వరకు టాక్సేషను ఉంటుంది. ఇది వాస్తవం అని మీకు తెలియజేస్తున్నాను. అదేకాకుండా మంత్రిగారు పదే పదే చెప్పారు. ధరలు పెరగవు అని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఇంకా ముందుకు వెళ్లి ఎవరైనా ధరలు పెంచితే వారిని అరెస్టు చేస్తామని చెప్పారు. ఎంతమందిని అరెస్టు చేశారు. ధరలు పెరిగితే మీరు ఏమి చేసారని అడుగుతున్నాను. ఈ రోజున ఇవన్నీ చూస్తూ ఉంటే ఒక కథ గుర్తుకు వస్తున్నది. ఇంతకుముందు ఒక రాజు ఉండేవారట. ఆయన దగ్గరకు ఒక బ్రాహ్మణుడు చదరంగం ఆడాలనే కుతూహలంతో మీలాంటివారి రికమండేషను పట్టుకొని వెళ్లాడట.

(ఇంటరప్షన్స్)

కాస్కేడింగు ఎఫెక్టు ఎంత ఉందో చెప్పడానికి చెబుతున్నాను. సీరియస్‌నెస్ గురించి చెబుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, ఆయన కథ చెప్పవచ్చు కాని అధ్యక్షుల వారిచేత రికమండేషను చేయించుకొని చదరంగం ఆడటం అనేది బాగుండదు. ఆ విధంగా చెప్పడం డిగ్నిఫైడ్‌గా లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- O.K. I will withdraw. No problem. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు వడ్లగింజల కథ ఒకటి వ్రాసారు. ఆయన వ్రాసిన దానిలో ఇది ఉంది. ఒక రాజుగారితో చదరంగం ఆడాలని శ్రీ రోశయ్యగారిలాంటి తెలివైన బ్రాహ్మణునికి కుతూహలం కలిగింది. ఎవరితోనో రికమండేషను పట్టుకొని రాజుగారి దగ్గరకు వెళ్ళారు. ఆయన రాజుగారి దగ్గరకు వెళ్ళిన తరువాత చదరంగం ఆడారు. ఆయన రాజుగారిని ఓడించారు. మన రోశయ్యగారికి తెలివి ఎక్కువ కదా. రాజుగారు ఆయనను అడిగారు. ఏమికావాలో కోరుకోమని అన్నారు. మహారాజా, మామూలు ప్రజలకు కావలసింది తిండి, బట్టలు కావాలి. కనుక నేను తిండి కోరుకుంటాను అని అన్నారు. ఓ. కె. కోరుకోమని అన్నారు. మనం ఆడిన చదరంగంలో 64 గడులు ఉన్నాయి. ఒక్కొక్క గడిలో ఒకొక్క బియ్యం గింజ పెట్టి - మొదటి గడిలో ఒకటి, రెండవ దానిలో రెండు, మూడవ దానిలో 4 - ఈ విధంగా మల్టిప్లయి చేసి పెట్టుకొంటూ పోయి 64 గడులలో ఎన్ని వస్తాయో అన్ని బియ్యం గింజలు ఇప్పించమని రాజుగారిని అడిగారు. చాలా సింపుల్‌గా ఉంది. ఓ.కె. అని ఆయన మంత్రిగారిని పిలిచి మొత్తం కాలిక్యులేట్ చేసి ఇమ్మని అన్నారు. అప్పుడు మంత్రిగారు చెప్పారు. ఇది చాలా కాంప్లికేటెడ్ అయిన విషయం. ఈ విధంగా చేస్తే మన పెద్దాపురం సామ్రాజ్యమే కాదు, మన త్రిలింగ దేశంలో మనం పండించే నూరు సంవత్సరాల పంట దీనికే సరిపోతుందని చెప్పారు. ఈ రోజున ఈ కథ ఏమో కాని ఈ ప్రభుత్వం విధించినటువంటి టర్నోవరు టాక్సు చూస్తే - ప్రజలమీద ఎంత భారం పడుతుందని అంటే, ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారని మీకు తెలియ జేస్తున్నాను. ఈనాడు మన్మోహన్ సింగ్‌గారు పదేపదే చెబుతున్నారు. సింపుల్ టాక్సేషను ఉండాలి. కాంప్లికేషన్ ఉండకూడదు, ఆ విధంగా సింపుల్ టాక్సేషను పెడితే టాక్సేషను ఎక్కువ వస్తుందని ఆయన మాట్లాడుతున్నారు. మీరు ఏమి చేసారని నేను అడుగుతున్నాను. ఈ రోజున ఈ టాక్సేషను వల్ల కాస్కేడింగు ఎఫెక్టు ఉందా లేదా అని అడుగుతున్నాను. ఒక స్టేజ్ కాదు, 2, 3, 4, 5 స్టేజీలలో ఈ టాక్సు పడే విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మాన్యుఫ్యాక్చరర్ ఉన్నాడు, హోల్ సేలర్ ఉన్నాడు, స్టాకిస్టు ఉన్నాడు, డిస్ట్రిబ్యూటరు ఉన్నాడ, రిటెయిలర్ ఉన్నాడు, షాప్ కీపరు ఉన్నాడు. మీరు చెప్పినట్లు 0.5%, 1% కాదు. ఈ విధంగా 4, 5 స్టేజీలలో ఇది మారుతున్నది. ఆ విధంగా మినిమం 6 నుంచి 10% టాక్సేషను పడుతున్నదని మనవిచేస్తున్నాను. టర్నోవరు టాక్సుకు ముందు బియ్యం ధర 8 రూపాయలు ఉండేది. ఈనాడు 12 రూపాయలు అయింది. చక్కెర ధర 11 రూపాయలు ఉండేది 13 రూపాయలు అయింది. గోధుమ పిండి 8 రూపాయలు ఉండేది 11 రూపాయలు అయింది. కందిపప్పు 17 రూపాయలు ఉండేది 19 రూపాయలు అయింది. సీలింగు ఫ్యాన్ 855 రూపాయలు ఉండేది 920 రూపాయలు అయింది. కాల్గేట్ టూత్ పేస్టు 24-95 పైసలు ఉండేది 29 రూపాయలు అయింది. ఎడిబుల్ ఆయిల్ ఒక టిన్ను 566 రూపాయలు ఉండేది 680 రూపాయలు అయింది. ఈ రోజున మనం ఆలోచిస్తే భారత దేశంలో ఆంధ్రరాష్ట్రంలోనే ధరలు విపరీతంగా ఉన్నాయి. మనరాష్ట్రంలోనే అధిక ధరలు ఉన్నాయని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- టాక్సేషను సిస్టంలో ప్రభుత్వం మొన్ననే రాజా చెల్లయ్య కమిటీ వేసింది. ఏనాటినుంచో ఉన్నటువంటి చట్టాలకు మార్పులు, కూర్పులు చేసుకొంటూ

వచ్చాము. రాజా చెల్లయ్య కమిటీ వేయడం జరిగింది. ఆయన రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం దానిని పరిశీలన చేస్తుందని చెప్పడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:- టర్నోవరు టాక్సు గురించి చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- టర్నోవరు టాక్సుమీద కూడా ఇంటీరియం రిపోర్టు ఇమ్మని రాజా చెల్లయ్యగారిని అడగడం జరిగింది. ఆయన ఈ రోజున ఇక్కడకు వచ్చారు. అన్ని వర్తక సంఘాలను వారు ఇన్వైట్ చేసారు. Just now he is in the midst of discussion with them.

Sri K. Vidyadhara Rao:- Why don't you stop that T.O.T. then?

Sri K. Prabhakara Rao:- We have asked for an interim report.

Sri K. Vidyadhara Rao:- You have totally failed to hold the price line completely... మీరు రాజా చెల్లయ్య కమిషను అప్పాయింటు వేసామని అంటున్నారు. అటువంటప్పుడు ఆ రాజా చెల్లయ్య కమిటీ రిపోర్టు వచ్చేవరకు ఈ టర్నోవరు టాక్సును విత్‌డ్రా చేయండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- ఈ ముఖ్యమంత్రిగారికి ఒక సదుద్దేశం, ఒక బ్రాడ్ అవుట్ లుక్ ఉంది కనుక యాంబిగ్యుటీ ఏమైనా ఉంటే, లాస్ ఏమైనా ఉంటే according to the present changed needs of the society. దానిని మార్పుచేయాలనే ఉద్దేశంతో రాజా చెల్లయ్య కమిటీని ఇన్వైట్ చేయడం జరిగింది. వారి రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం కన్సిడర్ చేయడం జరుగుతుంది. అలాగే టర్నోవరు టాక్సుమీద కూడా we asked for an interim report. అది వచ్చిన తరువాత కన్సిడర్ చేస్తాము అని చెప్పాము.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు ముఖ్యమంత్రిగారు చాలా బ్రాడ్‌మైండెడ్, అందుకే రాజా చెల్లయ్య కమిటీని వేశారు. దీని ఎఫెక్టు గురించి విచారణ చేయడానికి, సామాన్య ప్రజలకు న్యాయం చేయడానికి అని చెప్పారు. ఈవేళ ఉన్న ప్రయిస్ లైన్ను బట్టి you have totally failed. మీరు అంగీకరిస్తున్నారు. కనుక దయచేసి రాజా చెల్లయ్య కమిషను రిపోర్టు వచ్చేవరకు టర్నోవరు టాక్సును ఎబెయన్సులో పెట్టండి. మీరు వసూలు చేయకండి. మీరు ఈవేళ వసూలు చేస్తున్నారు కాని మీకు ఆ ఆదాయం రావడం లేదు. వ్యాపారస్థులు 4 రకాలుగా విభజించారు. 10 లక్షల లోపు చూపుతున్నారు. ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు కాని సామాన్యుడి మీద టర్నోవరు టాక్సు పేరుతో 8 రెట్లు పెరిగింది. అది మీకు అవగాహన లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. ఇంత పెద్ద ఇస్యూ డిస్కస్ చేస్తూ ఉంటే సభలో ఆరుగురు మంత్రులు, ఒక విప్, ఒక కాంగ్రెస్ శాసనసభ్యుడు మాత్రమే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజా సమస్యలు పట్టవా?

(తెలుగుదేశం సభ్యులు షేమ్ షేమ్ అని నినాదం చేశారు).

శ్రీ కె. రోశయ్య:– షేమ్, షేమ్ అని అంటున్నారు. అవహేళన అక్కరలేదు. మీరు ఉన్నటువంటి సంఖ్య మొత్తానికి మేము ఆరుగురం సరిపోతాము అని చెప్పడానికే మేము కూర్చున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ప్రజా సమస్యలి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎట్లాగ స్పందిస్తున్నదో తెలుస్తున్నది.

శ్రీ కె. రోశయ్య:– వెంకటేశ్వరరావుగారూ – ప్రయిస్ రైజ్ గురించి మాట్లాడతారు. వినాలి అని చాలామంది ఆసక్తిగా ఉన్నారు. వారు సారా గురించి, ఏదో మాట్లాడుతున్నారు. ఇది ఈ సమస్యకు సంబంధం లేదని వారందరు వెళ్ళిపోయారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా,....

ఛైర్మన్:– సాయంత్రం కంటిన్యూ చేద్దాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కాదు, మీరు చెప్పినట్లు 2–30 నిమిషముల లోపల పూర్తిచేస్తాను. ఈ డిస్టర్బెన్సు లేకపోతే ఇంకా ముందు అయ్యేది. వీలేనంత తొందరలో పూర్తిచేస్తాను.

శ్రీ కె. రోశయ్య:– వీలైనంత 4.30 నిమిషములకు కలుస్తున్నాము కదా, అప్పటి వరకు కంటిన్యూ చేయండి.

(నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారికి ఆసక్తి ఉంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు. నేను కంటిన్యూ చేస్తాను.

శ్రీ కె. రోశయ్య:– కంటిన్యూ చేయండి. I have no objection - Commo carry on - please continue it.

గౌరవసభ్యుడు:– రోశయ్యగారు తిని వచ్చినట్లు ఉన్నారు.

శ్రీ కె. రోశయ్య:– నేను తినివచ్చి మిమ్ములను ఎండగట్టే దౌర్భాగ్యమైన మనస్తత్వం లేదు. నేను తినలేదు. పొద్దుటే ఒకసారి కాఫీ త్రాగాను. మీరు ఎన్నిసార్లు త్రాగారో నాకు తెలియదు.

శ్రీ యం. ఓంకార్:– అధ్యక్షా, ఎడ్జర్న్ చేయండి...

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఈ రోజున రాష్ట్రములో యిదివరకు టర్నోవరు 20 టాక్సు లేని రోజులలో ఒకటి నుంచి ఒకటిన్నర లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నటు వంటి వారు సెల్ఫ్ ఎసెస్మెంట్ క్రింద ఉండేవారు· వారిమీద హెరాస్మెంట్ లేకుండా ఉండేది· ఈ రోజున రాష్ట్రంలో టర్నోవరు టాక్సు పెంచినందువలన ప్రభుత్వానికి ఆదాయం వస్తే ఫరవాలేదు· ఈ రోజున రాష్ట్రములో రెండు లక్షలమంది ట్రేడర్సు ఉన్నారు· ఈ రెండు లక్షల మంది ట్రేడర్సు కూడా ఎసెస్మెంట్ క్రిందకు వచ్చారు· సేల్సుటాక్సు ఎసెస్మెంట్కు క్రిందకు కూడా అందరినీ చేర్చుకోవాలి· నేను చెప్పడం లేదు· మంత్రిగారే ఒప్పుకున్నారు· ఆ రోజున టెంకాయల వ్యాపారము నేను కూడా ఎసెస్మెంట్ గురించి డబ్బులు యిచ్చి చేసుకున్నానని చెప్పారు···

శ్రీ కె· ప్రభాకరరావు:– నేను చెప్పిన విషయాన్ని వారు వక్రీకరించి చెబుతున్నారు· మా ఎక్కౌంట్స్లో ఒక అఫీషియల్, ఒకతను తప్పు పట్టి అతను ఏదో డబ్బు అడిగాడు· నేను అప్పుడు అతనితో చెప్పినది ఏమిటంటే నేను వస్తే ఆ పొరపాటు పనిచేయను· నువ్వు ఎంత పెనాల్టీ వేస్తే అంత పెనాల్టీ కడతాను అని చెప్పినాను· Finally I do not pay any fire. I paid the tax and I complained the Officer concerned, against that Officer.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– సంతోషం, మంత్రిగారు ఒక విషయం ఒప్పుకున్నారు· మీ డిపార్టుమెంటులో ఎక్కువమంది అవినీతిపరులు ఉన్నారని ఒప్పుకున్నారు· కరప్షను ఉందని ఒప్పుకున్నారు·

శ్రీ కె· ప్రభాకరరావు:– ఏ మూర్ఖుడు తమ డిపార్టుమెంటులో అందరూ దొంగలు ఉన్నారని ఎప్పుడూ చెప్పుకోడు· I am sorry. In every wack of life there will be black sheep.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అందరూ అని చెప్పలేదు· మీ డిపార్టుమెంటులో ఎక్కువమంది అవినీతిపరులు ఉన్నారని చెప్పినారు·

శ్రీ కె· ప్రభాకరరావు:– దయచేసి ఆ మాట విరమించుకోండి· ఉపసంహరించుకోండి· ఆ మాట అనలేదు· అనలేదు· అనలేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– పేపరులో స్టేట్మెంటు వచ్చింది·

శ్రీ కె· ప్రభాకరరావు:– నెవర్·· I have not said. You please withdraw.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీరు కండెమ్ చేయలేదు·

శ్రీ కె· ప్రభాకరరావు:– పబ్లిక్ లైఫ్లో డిపార్టుమెంటు అంతా తప్పు అని చెబుతాడా; ఎప్పుడూ నేను చెప్పలేదు·

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ప్రతి సంవత్సరం సేల్సుటాక్సు ఎసెస్‌మెంటు చేసుకోవాలి. నేను చాలామంది ట్రేడర్సుతో మాట్లాడాను. యూజుయల్ ప్రాక్టీసులో ఎసెస్‌మెంటు చేయాలంటే 300 రూపాయల నుంచి 5000 రూపాయల వరకు తీసుకుంటారు. డబ్బులు. రొటీన్ ప్రాక్టీసులో కొంతమంది ఎక్కువ తీసుకుంటారు. కొంతమంది తక్కువ తీసుకుంటారు. యిది వాస్తవం అని మనవిచేస్తున్నాను. ఆ విధంగా రెండులక్షల మంది ట్రేడర్స్ ఆవిధంగా పే చేయాలంటే 3000 రూపాయలు పే చేస్తే 60 కోట్ల నుంచి 100 కోట్ల రూపాయల వరకు ప్రజాధనం అవినీతి పాలు అవుతున్నది. ఈ విషయం గురించి ఆలోచన చేశారా? యింతకుముందు మనకు వచ్చే సేల్సు టాక్సు అంతా డిపార్టుమెంటులో పెద్ద అఫీషియల్స్ చూసేవారు. యిప్పుడు జూనియర్స్, ఎ.సి.టి.ఓ.లు. చేస్తున్నారు. తక్కువ స్థాయిలో ఉన్నవారు చేయడంవలన అవినీతి పెరిగిపోయే ప్రమాదం ఉన్నది. సింగిల్ పాయింట్ ఆలోచిస్తే ఒక్క దగ్గరే కరప్షను ఉంటుంది. టి.ఒ.టి. మల్టీ పాయింట్ పెడితే విపరీతంగా కరప్షను పెరిగిపోతుంది. హరాష్‌మెంటు పెరిగిపోతుంది. సేమ్ కమోడిటీ గురించి ఆలోచించినట్లయితే షాప్స్ డిఫరెంట్ రేట్స్ అమ్ముతున్నారు. ఎందుకంటే ఎన్నిచోట్ల టర్నోవరు టాక్సు పడిందో వారికి తెలియదు. కాబట్టి ట్రేడరు ఏ రేటు పెడితే ఆ రేటు కన్స్యూమరు పే.చేసే పరిస్థితికి వచ్చాడు. దానివలన కూడా కన్స్యూమరు మోసపోతున్నాడు. చాలావరకు నష్టపడుతున్నారు. ట్రేడు అంతా డైవర్షను అయిపోతున్నది. ఎందుకంటే మహారాష్ట్రలోను, కర్నాటకలోను, తమిళనాడులోను తక్కువ రేట్లు ఉంటే అక్కడకు పోయి కొనుక్కొంటున్నారు. ఈ విధంగా ఎకనమిక్ ఏక్టివిటీ దెబ్బ తింటున్నది. రెవిన్యూ దెబ్బ తింటున్నది. అన్‌ఎంప్లాయిమెంట్ పెరిగిపోతున్నది. పేకేజ్ కమోడిటీ ఏక్టు క్రింద ఏదైతే ధర ఉందో ఫైనల్ సెల్లింగు ప్రయిస్ నాట్ ఎక్సీడింగు నో అండ్ నో అని ఎమౌంట్ కూడా వేస్తారు. ఈ రోజున టర్నోవరు టాక్సు వలన ఎన్ని కోట్ల టాక్సు పడిందో తెలియదు. కాబట్టి అది కూడా వేయడానికి వీలులేదు. ట్రేడరు ఏ రేటు పెడితే ఆ రేటే ఫైనలైజ్ అవుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మినిస్టరుగారు యిక్కడకు వచ్చి పదే పదే చెబుతున్నారు. చాలా కమోడిటీస్ మీద ఎగ్జంప్షను యిచ్చినామని చెప్పినారు. అది వాస్తవం కాదని మనవిచేస్తున్నాను. ఆరోజున ఎగ్జంప్షను ఇ.ఇచ్చినవి సి యన్ టి సెక్షను 14 క్రింద డిక్లేర్ ఏడున్నకు ఎగ్జంప్షను తప్ప కొత్తగా ఏమీ లేదు. అది వాస్తవం కాదని మనవిచేస్తున్నాను. లాస్టు ఇయరు 2200కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం పన్ను ఉంటే టర్నోవరు టాక్సు 1200కోట్ల రూపాయలకు పెంచి. మీరు చెప్పిన ప్రకారం 200కోట్ల రూపాయలు అంటున్నారు. పెంచింది కూడా జూలై నెలలో. నాలుగైదు నెలలు అయినది. కాని మీకు ఆదాయం ఎంత పెరగాలో అంత పెరగలేదు అనేమాట వాస్తవం అని మనవిచేస్తున్నాను. నాకు ఉన్న సమాచారం ప్రకారం నా ఎస్‌పెక్టేషను ప్రకారం 20 శాతం ఆదాయం పడిపోయింది. యిది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఆ విధంగా ఆదాయం పడిపోయిందని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా కన్స్యూమర్సు అందరూ రాష్ట్రములో ఏజిటేషన్ చేస్తున్నారు. అన్నిరాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ట్రేడర్సు కూడా యింత భారీ ఎత్తున కంటిన్యూగా ఏజిటేషను చేస్తున్నారు. గత నాలుగైదు నెలల నుంచి ప్రభుత్వానికి ఏమీ పట్టలేదని మనవిచేస్తున్నాను. కడకు ఈ రోజున మెడిసిన్ ధరలు కూడా పెరిగిపోతున్నాయి. ఆవిధంగా రోశయ్యగారు ఒప్పుకున్నారు. బయట కూడా చెప్పినారు.....

శ్రీ కె. రోశయ్య:— నేను ఎక్కడ చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ధరలు విపరీతంగా పెరిగినాయని విజయవాడలో పబ్లిక్ మీటింగులో చెప్పారు. వారు ఒప్పుకున్నారు.

శ్రీ కె. రోశయ్య:— ఏది ఎక్కడ చూపించండి.. అటు వైపు ముందు కూర్చున్నవారు వెనుక కూర్చున్నవారు వారికి గుర్తు వచ్చిందల్లా మాట్లాడి ఇది రోశయ్యగారు మాట్లాడి నారు అంటే, యిది ఏమిటండి? అధ్యక్షా.

(నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— మీటింగులో విని చెప్పలేదు... పేపరులో వచ్చింది చదివి చెబుతున్నాను. వారు కాదని కండెమ్ చేసినట్లయితే ఆ విషయం డ్రైడ్ చేయము.. రాజా చెల్లయ్యగారి కమిటీ వేశామన్నారు. రాజా చెల్లయ్యగారి కమిటీ రిపోర్టు యివ్వ మనండి. అంతవరకు ఈ ఆర్డరును ఎబెయన్సులో పెట్టమనండి. ఆ విధముగా చేస్తే ధరలు కొంతవరకు అదుపులోకి వస్తాయి. సామాన్య ప్రజానీకాన్ని కనికరించి, దానిని అబెయన్సులో పెట్టండి. టి అండ్ టి ఎబెయన్సులో పెట్టండి. దేశంలో కల్లా ఆంధ్రప్రదేశ్ లోనే అధిక ధరలు ఉన్నాయనే మాట వాస్తవం అని మనవిచేస్తున్నాను. నేను ఫిగర్సు యిచ్చినాను. నేను చెప్పడం కాదు. కాంగ్రెసు వారు వారి వారి యిండ్లలలో హోం డిపార్టుమెంట్ను అడగమనండి. టర్నోవరు టాక్సు పెట్టిన తరువాత ధరలు పెరగలేదు అని. వారు చెబితే బేషరతుగా విరమించుకుంటాము. ప్రెస్ చేయము అని మనవిచేస్తున్నాను. నేను ఈ రోజున ప్రభుత్వాన్ని మల్టీ పర్పస్ టాక్సు వద్దు అని. కాంప్లికేటెడ్ టాక్సు వద్దు అని ట్రేడర్సును గాని, కన్స్యూమర్సును గాని బాధపెట్టే పని వద్దు అని, సింగిల్ పాయింట్ టాక్సు వేయండి అని డిమాండు చేస్తున్నాను. సింగిల్ పాయింట్ టాక్సు ద్వారా 300కోట్ల రూపాయలు వస్తుంది. అందరూ కూడా సిద్ధంగా ఉన్నారు. మీరు అనుకున్న 300 కోట్ల రూపాయలో, 350 కోట్ల రూపాయలో సింగిల్ పాయింట్ టాక్సుద్వారా డ్రైడ్ చేసుకుంటే ఏమీ సమస్యలు ఉండవని మనవిచేస్తున్నాను. ఏవైతే రాయితీలు ఇచ్చినారో అవి కట్ చేయండి. బకాయిలు వసూలు చేయమనండి. యివన్నీ వసూలు చేస్తే ఆర్థిక వ్యవస్థ బాగు పడుతుంది. ఈ రోజున వరల్డ్ బ్యాంకు లోన్సు తీసుకుంటున్నారు. వరల్డ్ బ్యాంకు లోన్సు తీసుకుంటే 100 పర్సంటు టు 200 పర్సంటు ఎక్సెస్ కోట్ చేసి కాంట్రాక్టర్సు పరం చేస్తున్నారు తప్ప రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపరచడం లేదు. అది కూడా ఆలోచించాలి. ఇదమా పార్టీ తరఫునుంచి తెలియచేస్తున్నాను.. మాపార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ మల్టీ టాక్సును ఎప్రూవ్ చేయదు. సింగిల్ టాక్సునే ఎప్రూవ్ చేస్తుంది. ఈ ప్రభుత్వము సింగిల్ టాక్సు పెట్టేవరకు మాపార్టీ తరఫునుండి పోరాటము జరుగుతుంది. అవసరమైతే మా ఎలెక్షన్ మానిఫెస్టోలో పెడతాము ఇప్పటికయినా మంత్రిగారు టర్నోవరు టాక్సును విత్‌డ్రా చేసుకోవలసిందిగా మరొకసారి డిమాండుచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

ఛైర్మన్:— వాయిదా వేస్తున్నాను. సభ తిరిగి సాయంత్రం 4.30 గంటలకు సమావేశ మవుతుంది.

(సభ తిరిగి సాయంత్రం 4.30 గంటలకు సమావేశమగుటకుగాను సాయంత్రం 2.31 గంటలకు వాయిదాపడినది.)

సభ తిరిగి సాయంత్రం 4.33 గంటలకు సమావేశమైనది.

(డాక్టర్ టి. వెంకయ్య అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమము.

ఛైర్మన్:- బిల్స్....

శ్రీ కె. విద్యాధరరావు:- ముందు డిస్కషన్ కంటిన్యూ చేయండి.

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారు మనము ఒక ఒప్పందము చేసుకొన్నాము. డిస్కషన్ బిల్స్ తరువాత తీసుకుందామని అనుకున్నాము...

శ్రీ డి. శివరామరాజు:- ఓటింగ్ పెడితే ఓడిపోతారు, నేను మీ కోసమే చెపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అవసరం అయితే నేను వస్తే సరి....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- బిల్స్ కూడా చిన్న చిన్నవి ఉన్నాయి.

శ్రీ కె. రోశయ్య:- బిల్స్ ముందు త్వరగా పూర్తి చేసుకొని డిస్కషన్ కంటిన్యూ చేద్దాము. ఇందాక అనుకున్నది అదే. నేను మనవిచేసేది మీరు మాట నిలుపుకుంటారని. బిల్స్ చేయండి. తరువాత డిస్కషన్ రాత్రి 12 గంటలదాకా అయినా చూద్దాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మాట ఎవరిచ్చారు. 9.00 గంటల దాకా బిల్స్ పాస్ చేస్తాము. డిస్కషన్ కంటిన్యూ చేయాలి. బిల్స్ పాస్ చేసేటందుకు తోడ్పడతాము.

శ్రీ కె. రోశయ్య:- చాలా స్పష్టముగా అన్నారు. నాగేశ్వరరావుగారిని అడగండి.

శ్రీ వి. అశోకగజపతిరాజు:- మీ స్ట్రెంగ్త్ లేక మామీద పడితే ఎట్లాగ?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- గౌరవనీయులైన రోశయ్యగారు మాట ఇచ్చారని అంటున్నారు. బిల్లులు నిన్న చేశాము. ఇప్పుడు ఈ చర్చ ప్రారంభించి పూర్తయిన తరువాత బిల్స్ అయ్యేదాక మేము ఇక్కడినుంచి లేవము. ప్రారంభమైన డిస్కషన్ పూర్తి చేయించండి. తరువాత బిల్లులు తీసుకోండి.

శ్రీ కె. రోశయ్య:- మాట మాట అక్కరలేదు. మార్నింగ్ డిస్కషన్ అవి అప్పటి వరకు అయిన తరువాత దానిని అవి సాయంత్రము బిల్స్ తీసుకున్న తరువాత తీసుకుందామని అనుకున్నాము. ఈవినింగ్ కూర్చుని ముందు బిల్స్ తీసుకుంటామని అన్నారు. మేము ఆ మాట అనలేదంటే ఐ విల్ లీవ్ ఇట్ టు యు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నిన్న మీరు బిల్స్ పెట్టారు. మీ అభిప్రాయంతో వ్యతిరేకించాము. అంతకు ముందు బిల్లులు పెడతాము అన్నారు. వ్యతిరేకించామా? ఈవేళ కూడా బిల్లులు అంటే ఆమోదించాము.

శ్రీ కె. రోశయ్య:- నేను చెప్పేది దయచేసి వినండి. మీరు అనలేదంటే చెప్పాను. మనకు కలిసి ఒక పద్ధతి ప్రకారంగా నడుపుకోవాలని, నడుపుకుందామని కోరుతున్నాము. రాత్రి 9 గంటలు అయినా ఇది ఇలాగ సాగాలంటే మీ మాటే చెల్లుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- థేంక్ యు.

శ్రీ ఎ. నరేంద్ర:- డిస్కషన్ అనేది కంటిన్యూ చేయాలి.

**లఘుచర్చ:**

**- నిత్యావసర వస్తువులపై ధరల పెరుగుదల గురించి.**

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కన్నా ముందు ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు. అదృష్టవశాత్తు కేంద్రప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వం అయినప్పటికి ఈవేళ కాంగ్రెస్ పరిపాలిస్తున్నది. కాని ప్రణాళికలో మా ప్రభుత్వం రాగానే 100 రోజులలో పెరిగిన ధరలను తగ్గిస్తామని చెప్పారు. రైతులకు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇప్పిస్తామని చెప్పారు. కాని ఈ రెండు వాగ్దానాలు సంపూర్ణముగా విఫలం అయ్యాయి. ఒక 100 దినాలే కాదు. ఇప్పటికి మూడు నాలుగు సంవత్సరాలు అయినా కాని వాగ్దానాలు ప్రణాళికలో ఏవయితే ఉన్నాయో అవి విఫలమయ్యాయని చెప్పటందుకు నేను విచారపడుతున్నాను. అంతేగాక ఆర్థిక మాంద్యము తగ్గిస్తామని చెప్పారు. అది కూడా తగ్గలేదు. కాబట్టి మీరు ఎన్నికల ప్రణాళికను స్పష్టముగా ఉల్లంఘించారు. ప్రజలకు చేసిన వాగ్దానాలను ధిక్కరించారు. ఆర్థిక మాంద్యము, ఆర్థిక సంక్షోభము తగ్గించక పోయి అదనముగా పెంచారు. దానితోపాటు రూపాయి విలువ కూడా మీరు తగ్గించారు. రెండవది, నేను చెప్పేది మరి ధాన్యం నుంచి ఉప్పువరకు ఏ వస్తువు ధర కూడా తగ్గలేదు. ఇప్పుడు వినిమయదారులకు అనుగుణంగా ధరలు నిర్ణయించలేదు. మద్దతు ధర ఇప్పించడం లేదు. రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించడం లేదు. కాని సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారు ఇప్పుడు మా టేబుల్ మీద ఒక రిపోర్టు పెట్టారు. నేను రెండు విషయాలు చెప్పి ముగించేటందుకు ప్రయత్నం చేస్తాను. గత సంవత్సరం మీరు మద్దతు ధర వరి ధాన్యానికి ధర రు. 270 ఇస్తామని చెప్పారు. అది మీరు ఇప్పించగలిగారా అని అడుగుతున్నాను. మద్దతు ధర 1993-94 కు రు. 310 ధర ఇప్పిస్తామని ప్రకటించారు. అది
4.40 రైతులకు ఇప్పించగలుగుతున్నారా అని నేను అడుగుతున్నాను. కాబట్టి మీ చేతిలో మార్కెట్
సా. లేదు. మార్కెట్ వ్యాపారస్థుల చేతుల్లో, పెట్టుబడిదారుల చేతుల్లో, గుత్తాధిపతుల చేతుల్లో ఉంది. ఈ మార్కెట్‌ను మీరు కంట్రోల్ చేయగలుగుతారా? ఈ సబ్జెక్టు కేంద్రప్రభుత్వానిదని నాకు తెలుసు. కాని కేంద్రప్రభుత్వం కంట్రోల్‌చేసే పరిస్థితి లేదు. రాష్ట్రప్రభుత్వం కూడా కంట్రోల్ చేసే పరిస్థితి లేదు. వారు పోటీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మీ ఆదేశాలను ధిక్కరిస్తున్నారు. వ్యాపారస్థులు, పెట్టుబడిదారులు, గుత్తాధిపతులు మీ చేతిలో లేరు. వారిని మీరు అదుపుచేసే పరిస్థితి లేదు. మీరు బియ్యం మద్దతు ధరను ప్రకటించారు.

మామూలు బియ్యం మద్దతు ధర 310 రూపాయలు, మేలురకం ధర 330 రూపాయలు, అది మేలురకం ధర 350రూపాయలు. కాని ఇది రైతులకు ఇప్పించగలరా? ఉత్పత్తిచేసే పేద రైతుకు ఈ ధర ఇప్పించగలుగుతారా? మీ చేతిలో మార్కెట్ ఉందా? మీకు తెలుసు. ఎప్పుడైతే రైతులు ఉత్పత్తి చేస్తారో ఆ సమయంలో ధరలు తగ్గిపోతున్నాయి. మీరు ప్రకటించిన మద్దతు ధరను కూడా అమలుచేయడం లేదు. ఎప్పుడైతే ధాన్యంగాని, ఇతర వస్తువులుగాని రైతుల చేతులనుంచి వెళ్ళిపోతాయో అప్పుడు ధరలు పెరుగుతాయి. ఆ ధరల్ని మీరు అదుపుచేసే పరిస్థితి లేదు. మరోవైపు రైతులకు మీరు మద్దతు ధర ఇప్పించే పరిస్థితి లేదు. పెట్టుబడిదారులకు, వ్యాపారులకు అనుకూలంగా మీరు వ్యవహరించడం వల్ల వారు విపరీతంగా లాభాలు సంపాదించుకొంటున్నారన్న విషయాన్ని మీద్వారా స్పష్టంగా ఈ ప్రభుత్వానికి చెప్పదలచుకొన్నాను. బియ్యం సేకరణ ధర చాలా మామూలుగా ఉంది. మామూలు బియ్యం సేకరణ ధర రూ. 518.90 పైసలు, మేలురకం బియ్యం ధర రూ.540, అతి మేలురకం సేకరణ ధర రూ.581.90 పైసలు. ఈ సేకరణ ధరను మీరు ప్రకటించారు. కాని దీనిని బట్టి వినియోగదారులకు మీరు బియ్యం ఇప్పిస్తున్నారా అని అడుగుతున్నాను. మీ చేతుల్లో ఏమి ఉంది? సేకరణ ధర ఈవిధంగా వుంటే బజార్లలో ధర ఏవిధంగా ఉందో చూస్తే రూ.600, రూ.800, రూ.1200ల దాకా ధర పెరిగిపోయింది. మీరు దీనిని ఏవిధంగా అదుపులో పెడతారో ధైర్యంగా చెప్పవలసిన అవసరం ఉంది. బియ్యం మార్కెట్ ధర గురించి మంత్రిగారే స్పష్టంగా ఒప్పుకొన్నారు. బియ్యం మామూలు రకం మార్కెట్ ధర రూ.584, అతి మేలురకం ధర 800 రూపాయలని మీరే ఒప్పుకొంటున్నారు. మంత్రిగారు నోట్‌లో ఏదో చెప్పారు. వారు వాణిజ్య వర్గాలను పిలిచి కూర్చుండబెట్టి అయ్యా, మీరు మార్కెట్ ధరకంటే రెండు రూపాయలు తగ్గించుకోండి. నాలుగు రూపాయలు తగ్గించుకోండి అని మంత్రిగారు బ్రతిమాలితే వారు ఒప్పుకున్నారు. రైతుల వద్ద తీసుకొన్న ధాన్యం ధరను వ్యాపారస్థులు ఏవిధంగా ప్రభుత్వ విధానం అటు వినియోగ దారులకు ఏమీ ఉపయోగపడడం లేదు. మరోవైపు పండించిన వారికి గిట్టుబాటు ధర రావడం లేదు. అదేవిధంగా పొగాకు పరిస్థితి చూస్తే గత సంవత్సరం మద్దతు ధర లభించక రైతులు ఎంతగానో బాధపడ్డారు. వారికి గిట్టుబాటు ధర ఇప్పించలేక చివరకు మీరు అన్నది ఏమిటంటే. పొగాకు ఉత్పత్తి తగ్గించమని అన్నారు. రైతులు పొగాకు ఉత్పత్తిని తగ్గించి ఇబ్బంది పడుతున్నారు. ఆ భూముల్లో పొగాకు తప్ప వేరే పంటలు పడించ లేనందువల్ల వారు నానా బాధలు పడ్డారు. ఇక మిర్చిధర గత సంవత్సరం 600 రూ.లు ఉంది. ఎప్పుడైతే మిర్చి రైతుల చేతినుంచి వెళ్ళిపోయిందో అప్పుడు ధర విపరీతంగా రెండు వేల రూపాయలదాకా పెరిగిపోయింది. ప్రత్తి పరిస్థితి కూడా అట్లాగే ఉంది. రైతుల వద్ద సరకు వున్నప్పుడు వెయ్యి రూపాయలు, ఇప్పుడు రెండు వేలు; మూడు వేల రూపాయలకు పెరిగింది. అలాగే ఉల్లిపాయ ధర, చింతపండు ధరలు కూడా బాగాపెరిగాయి. ఇక ఎరువుల ధరల్ని మీరు పెంచారు. ఎరువుల ధరలు ఎంత పెరిగాయో మీకు తెలుసు. అదేవిధంగా ఈనాడు గుత్తపెట్టుబడిదారుల చేతులలో వున్న పారిశ్రామిక వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. నేను ఒక్కటే చెప్పదలచుకొన్నాను. ఈనాడు వాణిజ్య వర్గాలు, పెట్టుబడిదారులు, గుత్తాధిపతులు రైతులను దోపిడీచేస్తుంటే మీరు మౌనం వహిస్తున్నారు. ఒకవైపు పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించక, మరోవైపు వినియోగ దారుడివరకు

వచ్చేసరికి ధరలు విపరీతంగా పెరిగిపోయి ఈనాడు ఆర్థిక సంక్షోభం కూడా వచ్చింది. ఈనాడు దేశంలో వాణిజ్య వర్గాలు, పెట్టుబడిదారులు, గుత్తాధిపతులు పోటీ ప్రభుత్వంగా చెలామణీ అవుతున్నారు. కేంద్రప్రభుత్వం గాని, రాష్ట్రప్రభుత్వం గాని, వారికి ఈనాడు అలాంటి అవకాశాలు కల్పిస్తున్నారు. వారిని అదుపుచేయలేకపోతున్నారన్న విషయాన్ని నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. రెండవది ఏమిటంటే ఈనాడు రాష్ట్రప్రభుత్వం టర్నోవర్ టాక్స్‌ను విధించి ధరల్ని పెంచేందుకు అవకాశం కల్పించింది. టర్నోవర్ టాక్స్ విధించిన తరువాత ధరలు పెరగలేదని వారు చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను. ఈనాడు బియ్యం ధర పెరిగింది. మిర్చి ధర పెరిగింది. టర్నోవర్ టాక్స్ విధించిన తరువాత వాణిజ్య వర్గాలు ప్రతి వస్తువుపైనా విపరీతంగా ధరలు పెంచడం జరిగింది. మీ ఉద్దేశం వేరే వుండి వుండవచ్చు. టర్నోవర్ పన్ను అనేది వర్తకుడిపై పడుతుందని మీరు అనవచ్చు. ఒకేచోట పడుతుందని మీరు అనవచ్చు కాని మొదట కొన్నవాడు, అతని దగ్గర కొన్నవాడు, మళ్లీ అతని దగ్గర కొన్నవాడిపై – ఇలా రెండు, మూడు చోట్ల పన్ను భారం పడుతోంది. ఈ భారం అంతా వినియోగదారుడిపై పడుతోంది. ఈనాడు విస్కీ, బ్రాందీ త్రాగేవాడు కూడా పన్ను చెల్లించే పరిస్థితి ఉంది. టర్నోవర్ పన్ను వల్ల వినిమయదారుడిపై అదనపు భారం పడదనిమీరుచెపుతున్నాభారంపడేది వినిమయదారుడిపైనే. మొత్తానికి టర్నోవర్‌టాక్స్‌వల్ల ధరల చెపుతున్నా భారం పడేది వినియమదారుడిపైనే. మొత్తానికి టర్నోవర్ టాక్స్ వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీనిని అదుపులో పెట్టే పరిస్థితి లేదని నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. ఈ పరిస్థితులవల్ల ఈనాడు ఆర్థిక మాంద్యము పెరిగిపోయింది. ఆర్థిక సంక్షోభం కూడా తీవ్రస్థాయికి వచ్చింది. ఈ విషయాలను మీరు గమనించవలసిన అవసరం ఉంది. ఈ సబ్జెక్టు కేంద్రప్రభుత్వానికి సంబంధించిందే అయినా రాష్ట్రప్రభుత్వమే ప్రత్యక్షంగా రైతులతో సంబంధం కలిగి ఉంటుంది. ఈ ధరలు పెరుగుదలమూలంగా పేద ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతోంది కాబట్టి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోబో తోందో స్పష్టంగా చెప్పాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

4.50 సా. శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ప్రభుత్వం ధరలకు సంబంధించి యిచ్చిన నోటులోనే పరస్పర విరుద్ధమైన వివరాలు చూస్తాము. నిత్యజీవితావసర వస్తువుల ధరలు చుక్కలనంటి సామాన్య ప్రజలయొక్క జీవితం దుర్భరం అవుతోంది. ప్రభుత్వం – పొద్దున్న చర్చ జరిగే సందర్భంలో టర్నోవర్ టాక్సును ధరలు పెరగడానికి కారణం ఏమిటన్నారు అధ్యక్షా. దానికి దీనికి సంబంధం వున్నదా? టర్నోవరు టాక్సు యొక్క దుష్ఫలితాలు పెరిగిన ధరలమీద వున్నది. తమద్వారా ఒక చిన్న విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ సన్నవి బియ్యం 8 రూపాయలు అని చెప్పారు. 12 రూపాయలు అంటే దొరకడం లేదు. 11, 11.50 రూపాయలకు సన్నవి మసూరి బియ్యం యిస్తున్నారు. అందుకని ధాన్యం ధర తీసుకుంటే, పంటకల్లాలు 1992–93; 1993–94లో బస్తా 65 కేజీలది రు. 220–230 వుంటే, అదే ధర నవంబరు నెల వచ్చేసరికి మొద్దు వడ్లు 5293 రకం, రు. 375 అంటే, 260 వున్న సంగతి. ప్రస్తుతం బస్తా 430 రూపాయలు నవంబరు నెలకే వుంది; కాని రైతులకు మద్దతు ధర లేదు. అదే వున్నది. సామాన్య రైతు ధాన్యాన్ని ఉంచుకోలేడు. ధర వచ్చేవరకు వుంచుకొనేవారు ఎవరంటే, పెద్ద పెద్ద మిల్లర్లు, పెద్ద పెద్ద భూస్వాములు. యిదే

పద్ధతిలో ప్రతి వస్తువు ధర వుంది. యిదే సమావేశంలో చర్చించాము. వడ్లకు మద్దతు ధర ప్రకటించలేదు. కనీసం ప్రభుత్వం అయినా కొనుగోలుచేయాలని మేము కోరాము. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కొంటామని చెప్పలేదు. రు.61 వుండే ధర 12 రూపాయలకు ఉల్లిపాయధర పెరిగింది. ఎంత పెరిగింది. మేము ఏమి చేస్తామంటే, అది ప్రభుత్వం తమ బాధ్యత నుంచి తప్పించుకున్నట్లు కాదా అని మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వం మీద మేము అందరం గొడవ చేస్తున్నాము. టోకు వ్యాపారాన్ని గవర్నమెంటు ఎప్పటిదాకా జాతీయం చేయదో యీ ధరలు మన కంట్రోలులో వుండవని మేము చెప్పాము. యిది మన కేంద్రప్రభుత్వంతో సాధ్యం కాదని చెప్పాము. ఇక్కడ బియ్యం రు.4.75 అంటున్నారు. అది కూడా బ్రతిమిలాడి ఇక్కడికి పోదాము. ఎక్కడికైనా పోదాము ఏమి బియ్యం యిస్తున్నారో చూస్తాము. యిప్పుడు అమ్మేవారు లేరు. తీసుకునేవారు లేదు. దానిలో నూక, మట్టి పెళ్లలు, మెరిగలు యివన్నీ పనికిరాని బియ్యం యిస్తే నాలుగు రూపాయలకు ఎవ్వరూ తీసుకోరు. రెండు రోజుల ముందు నుంచే తీసుకోమంటున్నారు. ఎక్కడా అమ్మడంలేదు. అయితే ధర పరిస్థితి అదేవిధంగా ఉంది. ఎన్నో రకాలు పెరిగాయి. ఒక చిన్న ఉదాహరణ చెప్పుతాను. బియ్యం దగ్గర నుంచి ఏ వస్తువు ఎంత పెరిగింది చెప్పుతాను. ఒక్కొక్క వస్తువు ధర 15-50 శాతం, 200 శాతం కూడా పెరిగింది. బియ్యం 5 శాతం పెరిగితే, కందిపప్పు, 32 శాతం, నూనె 25 శాతం పెరిగాయి. రు. 24 వున్న నేతుశనగనూనె అక్టోబరు నాటికి 40 రూపాయలు కేజికి పెరిగింది. యిట్లా లెక్కవేసుకుంటే 32 శాతం, నూనె 25 శాతం, పెసరు 5 శాతం చింతపండు 50 శాతం, పంచదార 50 శాతం, మైదాపిండి నూరుశాతం తెల్లగడ్డలు 48 శాతం, వరుసగా నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరుగుతుంటే 215 నుంచి 200 శాతం దాకా ధరలు పెరిగి సామాన్య మానవుని జీవితం దుర్భరం అయ్యే పరిస్థితి వున్నది. దీనికి ప్రధాన కారణం ఒక వైపున ధరలు అదుపులో వుంచే శక్తి లేదు. నూతన ఆర్థిక విధానం ద్వారా. దానితోపాటు రాష్ట్రప్రభుత్వం విధించే టర్నోవరు టాక్సు వల్ల మల్టిపుల్ టాక్సుగా మారి ధరలు మిక్కలంటుతున్నాయి. కూరగాయలు ఏ హైదరాబాదు మార్కెట్‌కు వెళ్లి కొనినా తెలుస్తుంది. అంటే మంత్రిగారు స్వయంగా వెళ్లి కొనరు. నౌకర్లు కొంటారు. కూరగాయలు కిలో 8 రూపాయలకు తక్కువ లేదు. టమాటోలు మాత్రం నాలుగు రూపాయలు అమ్ముతున్నారు. ప్రతి వస్తువు ధర, కూరగాయలు, 11-16 రూపాయలు రేట్లు వున్నాయి. 8-10 రూపాయల లోపున ఏ కూరగాయలు లేవు. మందుల ధరలు 15 శాతం పెరిగాయి అని మీరు చెప్పుతున్నారు. ప్రభుత్వం లెక్కలప్రకారం ఎంత పెరిగాయంటే హోల్‌సేల్ డీలర్లు కమీషన్ బోనూ ఎంత పెంచుతున్నారంటే యాంటిబయాటిక్ 10, హృద్రోగమందులు, టిబి మందులు 15 శాతం అదేవిధంగా చిన్నపిల్లలు వాడే మందులు 800-930 శాతం పైచిలుకు పెరిగాయి. దాదాపు యీ రకమైన లెక్కలు లెక్కలోకి తీసుకుంటే ధరలు ఎంత పెరిగాయో నేను చెప్పవలసిన పనిలేదు. ఒకవైపు మద్దతు ధర ఆలోచించడం లేదు. రెండవవైపు మద్దతు ధర యివ్వడం లేదు. ప్రభుత్వం టర్నోవరు టాక్సు విధించడం వల్ల వినిమయదారుల మీద పన్ను పడుతున్నది. యీ ధరలు అంటూ పొంతూ లేకుండా ఉన్నది. ధరలు పెరగకుండా వుండాలంటే, క్రమబద్ధం చేయాలంటే ప్రభుత్వం టోకువ్యాపారాన్ని జాతీయం చేయాలి. అది మనదా అంటే కేంద్రప్రభుత్వానిది.

పోరాడాలి. మన దగ్గర సివిల్ సప్లయి డిపార్టుమెంటు ఉన్నది. దీనికి కావలసిన గొడౌన్లు ఉన్నాయి. పదే పదే చెప్పుతున్నాను. అత్యంత ఆధునికమైన మిల్లులు కట్టించారు. ఒక్కటి కూడా పనిచేయడం లేదు. యీ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు ఏమిచేస్తున్నది. గవర్నమెంటు హామీ ఇవ్వాలి. మీరు ఎందుకు మార్కెట్లో వచ్చి కొనరు? పదే పదే ప్రతి పక్షాలవారు చెప్పుతున్నాము. రైతుకు మద్దతు ధర నిలపాలంటే మీరు నిర్ణయించిన ధర ప్రకారం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌వారు కొనాలి. డిపార్ట్‌మెంటు వున్నది. ఉద్యోగులు ఉన్నారు. గొడౌన్లు ఉన్నాయి. పనిచేసే మిల్లులు ఉన్నాయి. కోట్ల రూపాయలు విలువ చేసే మిల్లులు వృధాగా వున్నాయి. ఆ రకంగా బియ్యం ధరను తగ్గించవచ్చు. ఉన్న పరిస్థితుల్లో పనిచేయాలంటే చేయరు. అందుకని, సామాన్యుని యొక్క జీవితం ఎంత దుర్భరం అయిందో శాతానితో మనవిచేశాను. చింతపండు 29రూపాయలు; ఉల్లిగడ్డలు 60 పైసల నుంచి 12 రూపాయలకు పెరిగింది. మనకు యిప్పుడు 9 రూపాయలకు దొరుకు తున్నది. టివోటిని జాగ్రత్తగా ఆలోచించాలి. ప్రతిపక్షాలు దుమ్ము పొయ్యడానికి చెప్పే మాట కాదు. మల్టిపుల్ టాక్సు మీరు ఆపుచేయండి? సింగిల్ పాయింటు పడేటట్లు చూడండి? మేము తప్పనిసరిగా సపోర్టు చేస్తాము. ఏ ప్రభుత్వం అయినా పన్ను వేయకుండా నడవదు. సామాన్యుని మీద పడకుండా వుండాలి. వున్నవారిమీద పడాలి. ఆ పద్ధతి మీరు అనుసరించనందువల్ల ధరలు అదుపులో లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేక పోతున్నారు. సామాన్యుని జీవితం ఎట్లా వుందంటే, పచ్చి కారం తీసుకోవడం జరుగు తున్నది. ధరలు చుక్కలను అంటుతున్నాయి. అందువల్ల ఇంత అధ్వాన్నంగా పరిస్థితు లున్నాయి. కాబట్టి రోజు రోజుకు పెరుగుతున్న ధరలు ప్రభుత్వం అదుపులో పెట్టాలి. టోకు వ్యాపారాన్ని జాతీయం చేయండి. టర్నోవరు టాక్సును మానుకోండి. అవసరమైన
5·ంండబ్బు రావాలనుకొని చేసినా ఆ డబ్బు కూడా రావడం లేదు. అవినీతిపరుల పాలవుతోంది.
సా· అందుకని మల్టిపుల్ ట్యాక్స్‌గా కాకుండా సింగిల్ పాయింట్ మీద పడేలాగ చూడాలని, ధరలను అదుపు చేయడానికి మేము చెప్పిన మార్గం తప్ప మరొకటి లేదని మనవిచేస్తూ, ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలను తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా గతంలో మార్చిలో బడ్జెటు సమర్పించిన తరువాత ధరలపై ప్రభావం పడి, ధరలు పెరిగేవి. ఇప్పుడు ఆ సాంప్రదాయం పోయింది. ఎప్పుడు ఎక్కడ ఎలా పెరుగుతాయో అర్థం కాకుండా ధరలు పెరుగుతున్నాయి. 'పెరుగుట విరుగుట కొరకే( అనేది యిదివరకటి సామెత. ఆ సామెత మార్పు చెంది 'పెరుగుట పెరుగుట కొరకే, అన్న విధంగా తయారయింది. ఎప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు, పాలకులు ఏ విధంగా వున్నరంటే, ధరలు ఆకాశంలో వున్నాయి. ప్రజలు పాతాళంలో ఉన్నారు. పాలకులు త్రిశంకు స్వర్గంలో వున్నారు. ఆకాశంలోకి పోతారో, పాతాళంలోకి పోతారో పాలకులు అనేది ప్రజలు తేల్చుతారు. ఎన్నికలే తేల్చుతాయి. ఈ పరిస్థితుల్లో మీరు నోట్ యిచ్చారు. ధరల పెరుగుదలకు గల కారణలను చెప్పారు. ప్రొడెక్షన్, ఎవైలబిలిటీ, మార్కెటెడ్ సర్‌ప్లస్, యిన్‌ఫ్లేషన్ నోటిఫైడ్ ప్రైసెస్ మొదలయిన ధరల పెరుగుదలకు గల కారణాలుగా నోట్‌లో పేర్కొన్నారు. వీటికితోడుగా మరొక రెండు కూడా యాడ్ చేస్తే బాగుండేది.. ఇరేషనల్ ట్యాక్సేషన్, మల్టిపుల్ ట్యాక్సేషన్, టర్నోవరు

ట్యాక్స్ కూడా యాడ్ చేయవలసిన అవసరం ఉంది. ఇది మన రాష్ట్రానికి మాత్రమే కాదు. మొత్తం దేశానికే సంబంధించింది. వరల్డ్ బ్యాంక్ ఐ.యం.యఫ్. కండిషన్స్ World Bank and IMF are stipulating conditions while advancing loans and they are detrimental to our economic policy. ఇది కూడా చేర్చి వుంటే బాగుండేది. వీటిని కూడా చేర్చవలసిందిగా అడుగుతున్నాను. ఈనాడు పరిస్థితులను చూసినట్లయితే, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉప్పు నుండి నిప్పు వరకు, ఉల్లి నుండి వంకాయ వరకు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఒకప్పుడు చక్కెరను తలుచుకుంటే నోట్లో నీరు ఊరేది. ఇప్పుడు నోట్లో వేసుకుంటే చేదుగా కనబడుతోంది. ఒకప్పుడు ఉల్లిపాయను తరుగుతే కంటిలో నీరు వచ్చేది. ఇప్పుడు ఉల్లిపాయను మార్కెట్లో చూస్తేనే కంట్లో నీరు వస్తోంది. ఒకప్పుడు జేబునిండా డబ్బు వుంటే సంచి నిండా సరుకులు వచ్చేది. నేడు సంచి నిండా డబ్బు తీసుకు వెళ్ళినా జేబునిండా సరుకులు రాని పరిస్థితి ఉంది. మీరు యిచ్చిన రిపోర్టులో యింకా కొన్ని విషయలు చేరుస్తే బాగుండేది. గత ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు రేట్లు 6 నెలలు కాలంలోనే రేట్లు ఏ విధంగా పెరిగాయంటే, నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కొక్కటి 400 శాతం, 250 శాతం, 200 శాతం 100 శాతం ఆ విధంగా పెరిగాయి. అన్నింటికంటే ప్రధానమైన ఉప్పు గత మూడు సంవత్సరాల కాలంలో 80 పైసల నుండి 3 రూపాయలకు పెరిగింది. ఉల్లిపాయల ధరలు కిలో ఒక్కింటికి ఒక్క రూపాయి నుండి 9 రూపాయలకు ప్రభుత్వం యిచ్చిన నోట్ ప్రకారమే ధర పెరిగినట్లుగా ఉంది. మార్కెట్లో అంతకంటే ఎక్కువ రేటుకే అమ్మారు. నాకు ముందు మాట్లాడిన సోదరులు కూడా చాలావిషయాలు చెప్పారు. ప్రతి వస్తువు ధర, బియ్యం, వేరుశనగ, కందిపప్పు, గోధుమ, వెల్లుల్లి మొదలుకొని అనేక వస్తువుల ధరలు పెరిగాయి. ఇటువంటి నిత్యావసర వస్తువుల ధరలు దినదినం పెరుగుతూ ఉన్నాయి. రెండు, మూడు రెట్లు రేట్లు పెరిగాయి. దీనికి అనుబంధంగా కూలీ రేట్లు, మిగతా రేట్లు మాత్రం పెరగడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితి యిలాగే ఉంది. దారిద్ర్య రేఖకు దిగువన వున్న 40 శాతం ప్రజలు రెండు పూటలా ఏవిధంగా భోజనం చేయగలరో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. దీనికి తోడుగా మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా, వర్షాభావ పరిస్థితులు, ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్ తగ్గడం మొదలైనవి కూడా కొంతవరకు కారణం. రైతుకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. కంజ్యూమర్ మార్కెట్లో ఎక్కువ ప్రైస్ చెల్లించి కొంటున్నాడు. రైతుకు 20 శాతం మాత్రమే గిట్టుబాటు ధర లభిస్తోంది. మిగతా 80 శాతం ఎవరు దోచుకుంటున్నారో అర్థం కావడం లేదు. మధ్య దళారీలు దోచుకుంటున్నారు. దీన్ని అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని చెప్పకతప్పదు. 5 వస్తువుల విషయంలో నోట్ యిచ్చారు. బియ్యం, వేరుశనగ, పప్పుధాన్యాలు, చక్కెర, ఉల్లిపాయలను గురించి నోట్ యిచ్చారు. ధరలను కంట్రోల్ చేయడానికి శాయశక్తులా ప్రయత్నం చేశామని చెప్పడం జరిగింది. చక్కెర విషయంలో ఏమీ చేయలేకపోయినట్లు చెప్పారు. మీరు సూపర్ఫిషియల్ మెజర్స్ తీసుకోకుండా టెంపరరీ మెజర్స్ తీసుకోవడం వల్ల మార్కెట్ ట్రెండ్ మారదు. ఎన్ని ఔట్లెట్స్ ఓపెన్ చేసింది చెప్పారు. కిలో ఒక్కింటికి రూ.4.75 చొప్పున ఎన్ని ఔట్లెట్స్ ఓపెన్ చేసి ఎన్ని కిలోల బియ్యం అమ్మించారు? అదేవిధంగా వేరుశనగనూనె. ఉల్లిగడ్డలు

ఎన్నిదుకాణాల ద్వారా అమ్మించారు? తాత్కాలిక చర్యల ప్రభావం మార్కెట్‌మీద వుండదు. తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత చర్యలు ఏమి తీసుకున్నారు? ఎన్నికల ప్రణాళికలో నూరు రోజుల్లో ధరలను తగ్గిస్తామని చెప్పారు. ధరలు తగ్గించేది పోయి రెండు, మూడు రెట్లు ధరలు పెరిగాయి. గత 40 సంవత్సరాలుగా ఫిస్కల్ పాలసీలో సోషలిజం ఏదయితే అవలంభించామో అది మార్చి ఈనాడు సరళీకృత విధానం, అంటే లిబరలైజేషన్ వైపుకు వచ్చాము. లిబరలైజేషన్ విధానం కూడా సరిగా చేయలేకపోయినాము. మనం ఊబిలో యింకా యింకా లోతుకు దిగబడి పోతున్నాము. పూర్తిగా గొంతుదాకా కూరుకు పోతున్నామనే విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

మనం విదేశాల నుండి అప్పు తీసుకున్నాము. ఆ అప్పు పది సంవత్సరాల క్రితం రూ.25 వేల కోట్లు వుండేది. పది సంవత్సరాల తరువాత రూ.2 లక్షల 50 వేల కోట్లకు పెరిగిపోయింది. ఈ అప్పును ప్రజలే చెల్లించాలి. కనుక ధరల మీద యిది రిఫ్లెక్టు అవుతుంది. ధరల రూపంలో ప్రజలు తిరిగి చెల్లించవలసి వుంటుంది. నేచురల్‌గా తద్వారా యిన్‌ఫ్లేషన్ పెరుగుతుంది. ఇన్‌ఫ్లేషన్ పెరిగినప్పుడల్లా దాన్ని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవాలి. ఎగుమతులు పెంచి, దిగుమతులను తగ్గించవలసి వుంటుంది. ఇన్‌ఫ్లేషన్ తగ్గించడం కోసం ప్రభుత్వంవారు రూపాయిమారకం విలువను తగ్గించారు. గత మూడు సంవత్సరాల కాలంలో మూడుసార్లు రూపాయి విలువను తగ్గించడం జరిగింది. 30 శాతం రూపాయి మారకం విలువను తగ్గించడం వల్ల ధరలు కూడా ఆటోమేటిక్‌గా 30 శాతంవరకు అన్ని వస్తువులమీదా పెరిగాయి. ఇది విషస్ సర్కిల్. ఐ.యం.యఫ్. ప్రపంచబ్యాంక్ ప్రభావం మన ధరల మీద ఏ విధంగా ప్రభావం చూపించిందో కూడా చెబుతాను. మనం యింటర్‌నేషనల్ మార్కెట్ నుండి కొనే వస్తువులు కొన్ని వున్నాయి. గల్ఫ్‌వార్ వచ్చినప్పుడు డీజిల్, పెట్రోలియం ప్రొడక్ట్సు ధరలు పెరిగాయి. యుద్ధానంతరం ఆ ధరలు తగ్గిపోయాయి. కానీ మనం రేట్సు తగ్గించకుండా అదేవిధంగా వుంచాము. ఆ ధరల పెరుగుదల ప్రభావం రైతులమీద పడడం జరిగింది. అదేవిధంగా ఐ.యం.యఫ్. వరల్డ్ బ్యాంక్ నిర్ధుష్టమైన కొన్ని కండిషన్స్ పెట్టడం జరిగింది. రాయితీలను కట్ చేయండని చెప్పడం జరిగింది. ఈనాడు రైతులకిచ్చే రాయితీలను పూర్తిగా కట్‌చేయడం జరుగుతోంది. పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ మీద సబ్సిడీని తగ్గించడం జరిగింది. ఇంప్లిమెంట్సు మీద కూడా సబ్సిడీ తగ్గించడం జరిగింది. గోధుమ ప్రొడక్షన్ తగ్గడం వలన విదేశాల నుండి 20 లక్షల టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. అది ఎక్కువ రేట్సుతో దిగుమతి చేసుకుంటున్నాము. మనదేశంలో రూ.320 వుండగా, విదేశలనుండి రూ.540 ఒక్క క్వింటాలుకు చెల్లించి దిగుమతి చేసుకుంటున్నాము. మన రైతు కడుపు కొట్టి విదేశాలకు ఎక్కువ ధర చెల్లిస్తున్నాము. పెట్రోల్ ప్రొడక్టు విషయంలోను ధర తగ్గించకుండా అదేవిధంగా వుంచాము. డీజిల్ ధర 23 శాతం పెంచడం జరిగింది. వంటగ్యాస్ ధర 24 శాతం పెంచడం జరిగింది. అదేవిధంగా కిరోసిన్ మీద కూడా ధరలు పెంచారు. ఫెర్టిలైజర్సులో వాడే ఫర్నేస్ ఆయిల్ ధర పెంచారు. ఈ విధంగా పెంచుకుంటూ పోతుంటే రవాణా ఛార్జీస్ పెరుగుతున్నాయి. దానివల్ల ప్రొడక్షన్ మీద టాక్సెస్ పెరుగుతూ ఉన్నాయి. రేట్లు పెరుగుతున్నాయి. ఇదంతా విషవలయంగా

తయారయింది. ప్రభుత్వం శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. ధరలు తగ్గించడానికి ప్రయత్నం చేయ్యాలి. ఈనాడు టర్నోవర్ టాక్సుపై విషయంలో రాజా చల్లయ్య రికమండేషన్స్ ఆధారంగానే టాక్స్‌లను వేయవచ్చు. కనుక ఆ రికమండేషన్స్ వచ్చేవరకు ఆపాలి. ప్రభుత్వం అనుకున్నట్లుగా ఇది రు. 200కోట్లతో ఆగలేదు. రు. 1200 కోట్లు వరకూ పోతోంది. రు 2000 కోట్లు కూడా వస్తుంది మధ్య దళారులు కాజేస్తున్నారు. కనుక మల్టిపుల్ టాక్స్ సిస్టం. టర్నోవర్ టాక్స్‌లను వెంటనే ఆపేసి, చల్లయ్య కమిటీ రికమండేషన్స్ వచ్చిన తరువాత ఆలోచించండి. ఇంతకు ముందు డంకెల్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఈ హౌస్‌లో రెజల్యూషన్ పాస్ చేశాము. భవిష్యత్తులో దానిని ఒప్పుకుంటే మన దేశానికి ప్రమాదం వస్తుంది. రైతాంగం మీద పెద్ద దెబ్బపడితే, దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది. కనుక మనం ఆ ప్రపోజల్స్‌ను రిజెక్ట్ చెయ్యాలి. వెంటనే డంకెల్ ప్రతిపాదనల విషయంలో మనం ఖచ్చితంగా రిజెక్ట్ చేస్తూ మరొకసారి తీర్మానం చేయాలి. టర్నోవర్ టాక్సెస్ విషయంలో సక్రమంగా మరొకసారి ఆలోచించి, ధరలను అదుపులో పెట్టేందుకుగాను పర్మనెంట్ మెజర్స్ తీసుకోవాలి.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ఈరోజుఅతిముఖ్యమైనసమస్యమీద చర్చజరుగుతోంది అందరికీ తెలిసిన విషయమే. నిత్యజీవితావసర వస్తువుల ధరలు మిక్కలనంటుతున్నాయి. మరొకవైపు రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ఉండడం లేదు ఇవి రెండూ పరస్పర విరుద్ధమైన లక్షణాలు. వీటిని మనం నిత్యజీవితంలో చూస్తున్నారు కారణాలు చూస్తే – ధరలు ఏ రకంగా పెరిగాయో గౌరవసభ్యులు చాలామంది లెక్కలతో సహా చెప్పారు వాస్తవానికి పెరిగిన దానికంటే తక్కువగానే వారు చెప్పారు. అంతకంటే ఎక్కువగానే పెరిగాయి. నేను డయబెటిక్ పేషెంటును. హ్యూమన్ ఇన్సులిన్ సీసా ఒక్కొక్కటి ఇదివరకు రు 120 ఉండేది ఇప్పుడు రు. 270 ఉంది. ఎన్ని రెట్లు పెరిగిందని లెక్క వెయ్యాలి? టర్నోవర్ టాక్స్ ఆర్డినెన్సు రూపంగా వచ్చినప్పుడే ధరలు పెరిగాయి. పెరుగుతూనే ఉన్నాయి. ఈ రోజున పరిస్థితి ఏమంటే టర్నోవర్ టాక్స్ విరమించుకున్నా కూడా పెరిగిన ధరలు తగ్గవు. ఈనాడు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి అన్న దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఆ లెక్కలు చెప్పి ఇబ్బంది పెట్టను. కారణాలు ఏమంటే, ప్రభుత్వం చెబుతున్నది "Normal price rise is on account of the various factors like Production, Availability, Marketed Surpluses, notified Prices, Inflation etc." (Extraction from the note). అసలు సంగతి మరచిపోతున్నారు. స్వేచ్ఛా మార్కెట్ అని పేరు పెట్టారు. మేకల మందలోకి పెద్దపులులను వదిలినట్లు చేశారు. గుత్తేదారులకు, పెద్ద వ్యాపారస్థులకు, బ్లాక్‌మార్కెట్ చేసేవారికీ, లంచగొండులకు అంతులేని స్వేచ్ఛనిచ్చారు. ప్రభుత్వం అసలు ఉందా లేదా? ఉన్న తరువాత, మార్కెట్‌ను రెగ్యులేట్ చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. కేంద్రప్రభుత్వం కానీ రాష్ట్రప్రభుత్వం కానీ దానిని చెయ్యడం లేదు. కేంద్రప్రభుత్వం విఫలం అయింది. అంతకంటే ఘోరంగా రాష్ట్రప్రభుత్వం విఫలం అవుతోంది చేతకానితనంతో అని కాదు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారు. గుత్తేదారులకు, వ్యాపారస్థులకు, పెద్ద బిజినెస్‌దారులకు లాభాలను సమకూర్చే ఉద్దేశం ఒకవైపు. వారి

లాభాలలో కొంత కొంత శాతం పార్టీ ఫండ్ అనో మరొకటనో రాబట్టడం మరొకవైపు. సిమెంటు ఫ్యాక్టరీల నుంచి రు. 100 కోట్లు లేదా రు. 50 కోట్లు చందా కావాలంటే, వారు అంతకు రెండింతలు పనిచేసుకుని సగం చందా ఇచ్చి, సగం లాభం పొందుతారు. ఎవరయినా సరే ఈ విధంగానే ఉంది మార్కెట్ చెలామణిలో పదిరకాల వస్తువులుంటే వాటిమీద మాత్రమే పన్నులువేస్తే, మిగతా వస్తువుల ధరలు పెరగకుండా ఉంటాయనుకుంటే పొరపాటవుతుంది. ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. ఒక వస్తువు ప్రభావం మరొక దానిమీద పడుతుంది. మార్కెట్‌ను రెగ్యులేట్ చేయ్యడం లేదు. మార్కెట్ ప్రయోజనాల దృష్ట్యా రెగ్యులేట్ చెయ్యడం లేదు. గుత్తపెట్టుబడిదారులకు లాభాలను చేకూర్చేలోగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. కేవలం ఎన్నికల నిధులకోసం, ఇతర అవసరాల కోసం చూసి, వారి మెప్పును పొందడానికి, సంపాదించడానికి జనాన్ని దోచుకోడానికి వదలిపెట్టండి

అన్నదివాస్తవం ఏమందులుకాని బట్టలకుకాని వస్తువులకు ఒకమార్క్
అన్నది వాస్తవంఏమందులకుకానిబట్టలకుకానివస్తువులకు ఒకమార్క్‌వేస్తున్నారునూనెడబ్బా ఇంతని రేట్లు ఫిక్స్ చేస్తున్నారు. పరిశ్రమలలో తయారయ్యే వస్తువులకు ధరలు నిర్ణయించి, వాటిమీద ముద్రిస్తున్న సమయంలో వ్యవసాయ ఉత్పత్తులకు ధరలను ఎందుకు నిర్ణయించరు? అఖిల భారత వ్యవసాయ సరుకుల ధరల నిర్ధారణ సంఘంవారు వచ్చి చెప్పాలా? వారయినా కూడా ముందుగా ఎందుకు నిర్ణయించరు? ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తమ బాధ్యతను వదులుకుంటున్నది. నూతన ఆర్థిక విధానం, దాని దుష్ఫలితాలను తక్కువగా అంచనా వెయ్యడానికి వీలులేదు. ఈ మధ్యన మరొక మోజు పెరిగింది. సకలం స్వేచ్ఛా మార్కెట్. ప్రయివేటైజేషన్ పట్ల మోజు పెరిగింది దీనివల్ల, డంకెల్ ప్రతిపాదనలతోను ధరలు తారాస్థాయికి పెరుగుతాయి. వాటిని అదుపు చెయ్యడం చేతకాని పని, చివరకు ఇదెక్కడకు పోతుందంటే ఆత్మహత్యా సదృశ్యానికి దారితీస్తుంది దీని నుంచి బయట పడే మార్గం ప్రధానంగా చూడాలి. కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వము రెండూ సమానంగా బాధ్యత వహించి, సమన్వయంతో చూడవలసి ఉంటుంది మాకు షార్ట్ నోటీస్ డిస్కషన్‌పై సప్లయ్ చేసిన నోట్ ఆత్మవంచన, పరవంచనగా ఉంది కానీ వాస్తవ విషయాలను దృష్టిలో పెట్టుకుని చేసినట్లు లేదు. మార్కెట్ మీద గవర్నమెంటుకు కంట్రోల్ ఉండాలి. మార్కెట్‌ను రెగ్యులేట్ చేయ్యాలి స్వేచ్ఛా మార్కెట్ పేరుతో వ్యాపారులకు, ప్రయివేటు యాజమానుల చేతులకు వదిలేశారు. ఒక ప్రత్యేకమైన నిపుణుల సంఘాన్ని నియమించి వ్యవసాయ సరుకులను, పారిశ్రామిక సరుకులను స్టాండర్డయిజ్ చెయ్యడానికిగాను ఒక పాలసీని పెట్టాలి. ఆ పాలసీ ప్రకారం రెండింటి సరుకుల ధరలను స్టాండర్డయిజ్ చెయ్యాలి ఇన్‌ఫ్లేషన్ ఇంతగా పెరగడానికి ప్రభుత్వ ఆర్థిక విధానాలే చాలా వరకు కారణాలుగా ఉన్నాయి. ఇవి మార్చుకుని ఇన్‌ఫ్లేషన్ పెరగకుండా తప్పకుండా చూడ వలసిన బాధ్యత ఉంటుంది. మన అంతరంగిక ఆర్థిక వ్యవహారాల మీద విదేశీ సంస్థలయిన ఐ.ఎం.ఎఫ్. ప్రపంచబ్యాంక్, గాట్ వంటి వాటి ప్రమేయం లేకుగా స్వతంత్రంగా వ్యవహరించేలోగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. గ్రామసీమలో వెనువెంటనే అవసరాలు ఉంటాయి. ఇప్పటివరకూ ఏం చేస్తున్నారంటే ట్రేడర్స్‌ను, మిల్లర్స్‌ను పిలుస్తున్నారు. ఫ్రీక్వెంట్‌గా, ఎప్పటికప్పుడు వారిని పిలిచి సమీక్షించే పద్ధతి మానమని అనడం లేదు. కానీ అదొక్కటే సరిపోదు ఇప్పటివరకూ ప్రయివేటు రంగంలో కొందరు కన్‌స్యూమర్

కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసుకుని ఒక మేరకు అదుపులో పెట్టుకుని వినియోగదారులకు మార్కెట్ కంటే తక్కువ ధరకు అమ్ముతున్నారు. ధాన్యం ఉత్పత్తిదారుల సంఘాలున్నాయి. వారుకూడా బయటికంటే రు 10 ఎక్కువగానే తమ సభ్యులకు ఇవ్వకో గలుగుతున్నారు. వినియోగదారులకు బియ్యాన్ని రు. 10 తక్కువకే అమ్ముతున్నారు. పదంటే పదని ఎగ్జాక్ట్‌గా కాదు ఉదాహరణకు చెప్పాను. బయట మార్కెట్ ధర కంటే రైతుకు ఎక్కువ ధరే వస్తోంది. కొనుగోలుదారుకు తక్కువ ధరకు వస్తున్నాయి

మీరు కూడా మనకున్న కో ఆపరేటివ్ సొసైటీద్వారా వాటిని కన్స్యూమర్ కో ఆపరేటివ్ 5-20 సొసైటీలుగా కన్వర్ట్‌చేయండి. అన్ని రకాల వస్తువులు వీళ్ళద్వారా అమ్మేటట్లు ఉంటే ఆ రకంగా మార్కెట్టును బ్యాలెన్సు చేయడం జరుగుతుంది అదయినా గవర్నమెంటు చాలా తీవ్రమయిన చర్యగా పరిగణించాలి. టర్నోవర్ టాక్సు విధానం వల్ల దుష్ఫలితాలను మనం గమనించాము. ఈ రోజుకే వర్తకులు చాలామంది స్ట్రయిక్ చేస్తున్నారు అది వాళ్ల ప్రయోజనం కోసం కాదు. వర్తకుల జేబులు నింపుకోవడానికి కాదు. వర్తకుల చేతినుంచి పెట్టుకోరు. ఒక్క పైసా వారు ఖర్చు పెడితే జనం దగ్గర 10 పైసలు వసూలు చేస్తారు. కనుక భారం అంతా ప్రజలపైన పడుతుంది. కనుక మీ ఆదాయం తగ్గకుండా పెరిగే విధంగా సులభతరమైన పద్ధతి పెట్టండి. సింగిల్ పాయింట్సు టాక్సు పెట్టండి. అదే విధంగా పన్నులు అడ్డగోలుగా పెంచే విధానం గూడ మంచిది కాదు పాలు ఇచ్చే గేదె పొదుగు కోసినట్లుగా ఉంటుంది. ఇటువంటి చర్యలు చేపట్టకండి. సత్వర చర్యలద్వారా ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా,ధరలపెరుగుదల అన్నవిషయం చాలా ముఖ్యమయిన విషయం. చాలామంది వక్తలు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కాని నాకు మాత్రం ఒక విషయం అర్థం కావడం లేదు. ఈ టర్నోవర్ టాక్సును ఇప్పుడు ఎందుకు విధించారు; దీనిన గతంలో ఎందుకు విధించారన్న కారణాలు కనుక చూస్తే ప్రభుత్వం చెప్పిన దానిని బట్టి చూస్తే నాకు తెలిసినంతవరకు సారాయి నిషేధించాము. దానిలో పోగొట్టుకున్న ఆదాయాన్ని ఇక్కడ సంపాదించుకోవచ్చునే ఉద్దేశ్యం కనిపిస్తున్నది. కాని వాస్తవంగా చూస్తే ఈ రోజు సారాయిలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని పోగొట్టుకున్న మాట వాస్తవమే కాని సారాయి నిషేధించడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. నాకు తెలిసినంతవరకూ తెలంగాణా ప్రాంతంలో ఆ రోజుల్లో గవర్నమెంటు పాట పాడి షాపులకు తెచ్చుకుని సారాయి అమ్ముకున్నా ప్రభుత్వానికి అంతో ఇంతో ఆదాయం ఉండేది., ఈ రోజు ప్రభుత్వానికి ఏమీ ఇవ్వకుండా ఎలా ఉంటే సారాయి దుకాణాలు అలానే ఉన్నాయి. నాటు సారా తయారు చేస్తున్నారు. విచ్చలవిడిగా ప్రజలకు లభ్యంగా ఉంది. ప్రజలు తాగుతున్నారు. తాగుడు మానారని చెబితే నిజం లేదు కాంగ్రెసు వాళ్ళు ఎన్నికలలో చెప్పిన మాటలు లేకపోతే ఎన్నికల పూర్వం ఏర్పాటుచేసిన ఎలక్షన్ మ్యానిఫెస్టోకి ఈరోజు అమలులోకి వచ్చిన విధానం చూస్తే పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది ధరలను తగ్గిస్తామని గతంలో ఉన్న ధరలను మళ్ళీ వెనకొల్పుతామని సామాన్య మానవుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని ఎన్నికలలో చెప్పి నెగ్గారు చాలా సంతోషం.

మంచివే వారు చెప్పిన మాటలు. చెప్పిన మాటలు నిలబెట్టుకోకుండా దిన దినానికి ధరలు పెరుగుతూ పోతుంటే వాటిని అదుపు చేయడానికి వాటిని నిలబెట్టడానికి - ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం కాని కృషి కాని ఏమాత్రం కనపడడం లేదు. ప్రభుత్వం మర్చిపోయి ఉండవచ్చు ఆ మాటలు. ఎన్నికలు జరిగి నాలుగు సంవత్సరాలు అయింది. ఆ రోజు చెప్పిన మాటలు ప్రజలు మర్చిపోరు. మళ్లీ ఒక సంవత్సరంలో ఎన్నికలు జరుగుతున్నాయి. అవన్నీ జ్ఞాపకం చేసుకోవడమే కాకుండా ఇప్పుడు చేసిన పొరపాట్లన్నీ పైకి వస్తాయి. ఎన్నో ఇబ్బందులు ఏర్పడడమే కాకుండా మీరు ప్రభుత్వాన్ని కోల్పోతే విచిత్రం ఏమీ ఉండదు అన్న విషయాన్ని మీద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఇప్పటికయినా గమనించి అర్థం చేసుకుని ఏమి ఇబ్బంది జరిగిందో, ధరలు ఏ విధంగా పెరిగాయో వాటిని అదుపు చేయగలుగుతామా లేదా సామాన్య మానవుడికి రైతుకు సహాయం చేయగలుగుతామా లేదా అన్న విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన సమయం ఆసన్నమయింది. ఈ రోజు చూసినట్లయితే మందుల ధరలు పెరిగాయి. బస్ ఛార్జీలు పెరిగాయి. కరెంటు ఛార్జీలు పెరిగాయి. ఫెర్టిలైజర్స్, క్రిమిసంహారక మందులు, వంట గ్యాసు రేట్లు పెరిగాయి. వ్యవసాయదారునికి కావలసిన ఇన్‌పుట్స్ అన్నీ విపరీతంగా పెరిగాయి. ఉత్పత్తి చాలా పెరిగిన మాట వాస్తవమే కాని దానిని దీనిని పోల్చి చూస్తే రైతుకు గిట్టుబాటు ధర మార్కెట్లో లభ్యం కావడం లేదు. పండించిన సరుకు మార్కెటుకు తీసుకువెళ్లినా కానీ అప్పటికప్పుడు డబ్బు చెల్లించి తీసుకునే వారు లభ్యంకావడం లేదు. ఆ పద్ధతిలో ఇప్పుడు మార్కెట్లో పని చేయడం లేదు. రైతాంగం తెచ్చిన సరుకు కొనడంలో కూడా తూనికలు కాని, డబ్బు చెల్లించే విషయంలో కాని ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. రైతులు ఎంతో బాధ పడుతున్నారు. ప్రభుత్వానికి తెలియని విషయం కాదు. అయినా పట్టించుకోకుండా ప్రభుత్వం ఒంటెద్దు పోకడ పోతున్నది. ఏమి చేస్తారన్న భావన లేకుండా ఎన్నికలు ఫేస్ చేయాలనే ఉద్దేశ్యం లేకుండా దేనినీ పట్టించుకోకుండా ఉన్నారంటే చాలా విచారకరమయిన విషయం. నిత్యావసరవస్తువులు కాని ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా గ్రామాలలో సప్లయి చేస్తున్నవి కూడా గతంలో బియ్యం 25 కేజీలు ఇస్తుంటే ఇప్పుడు 16 కేజీలు మాత్రమే ఇస్తున్నారు. కేజి బియ్యం ధర రు. 2లు ఉంటే రు. 3.50 లకు పెంచారు. అవి కూడా సామాన్య మానవుడికి అవసరం ఉన్నప్పుడు లభ్యం కావడం లేదు. సరుకు దొరకడం లేదు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ సరుకు పంచిపెట్టడంలో బ్లాక్‌మార్కెటింగ్ జరుగుతోంది. దానిని అదుపు చేసే స్థితిలో ప్రభుత్వం లేదు. వాటిని అన్నిటిని గమనించి ప్రభుత్వం స్పందించి సామాన్య మానవుడిని ఆదుకోవడానికి మీరేమి చేస్తున్నారు? ప్రభుత్వం ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామో, రైతులలో సామాన్య మానవునిలో దీన దినానికి కాన్ఫిడెన్సు పెంచుకుంటున్నామా, తగ్గించుకుంటున్నామా అని ఆలోచించవలసిన అవసరముంది. ప్రభుత్వం ఇప్పటికయినా దానిని వసూలు చేయడం ఆపవలసిన అవసరం ఎంతయినా ఉంది. కమర్షియల్ టాక్సెస్‌లో ఫిల్ఫరేజెనస్, లీకేజెస్ ఉన్నాయి. వ్యాపారస్థులు చెల్లించవలసిన మొత్తాలు చాలా ఉన్నాయి. అధికారులు వ్యాపారస్థులు కుమ్మక్కై టర్నోవర్ టాక్స్‌ద్వారా వచ్చే డబ్బు రాకుండా చేస్తున్నారు. రెట్టింపు రావలసి ఉంది. ఇక్కడ మే అడ్మినిస్ట్రేషన్ చక్కబెట్టుకుని ఆ డబ్బు రాబట్టుకుంటే కొరత లేకుండా పోతుంది.

దానిపైన శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. గతంలో వ్యాపారస్థుల దగ్గర రావలసిన దానిని రాబట్టుకుంటే లోటురాదన్న భావన ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జగపతిరావు(కరీంనగర్):- అధ్యక్షా, నిత్యావసరవస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయని చాలామంది సభ్యులు చెప్పారు. కొంతవరకూ పెరిగిన మాట వాస్తవం. ఆ పెరిగిన వాటికి రకరకాల ధరలు ఉన్న విషయం సభ్యులకు తెలుసు. ఇంటరెస్ట్‌కు సంబంధించి కాని ప్రొడక్షన్‌కు సంబంధించి కాని రెగ్యులేషన్స్‌కు సంబంధించి కాని గవర్నమెంటు ఆర్గనైజేషన్స్ ఇవ్వవలసిందే. ప్రతి మిడిల్ మ్యాన్‌కు రెగ్యులేషన్స్ అమలు చేయడానికి, కంట్రోలు చేయడానికి ప్రయత్నించవలసిందే. ఏది ఏమయినప్పటికీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ కాంగ్రెసు హయాములో ప్రత్యేకంగా కొన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని చెప్పడం జరిగింది. రాజకీయ దురుద్దేశ్యంతో చెప్పిందిగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ 1983లో మొట్టమొదటిసారి ప్రజలలోకి వెళ్ళే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు ఆ హామీకి విరుద్ధంగా చాలా వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటిన సంగతి గుర్తుచేస్తున్నాను. స్టాటిస్టిక్స్ కూడా సభ ముందు పెడుతున్నాను. 1983లో ఫైన్ రైస్ రు. 3.21 ఉంటే 1989లో గద్దె దిగే ముందు రు. 5.21 పైసలయింది. 69 శాతం పెరిగింది. కోర్సు రైస్ రు.2.74 ఉంటే 89 నాటికి రు.3.91 అయింది. 30 శాతం పెరిగింది. కందిపప్పు 6.65 రూపాయలుంటే 1989నాటికి రు.10.76పైసలయింది. 50 శాతం పెరిగింది. పెసరపప్పు రు.4.88 ఉంటే రు.10.45 అయింది. నూరుశాతం పెరిగింది. పల్లీనూనె రు.10.34 ఉంది రు. 22.75 అయింది. 50 శాతం పెరిగింది. మిర్చి రు. 7.75 ఉంటే రు.20.26 ఉది. 150 శాతం పెరిగింది. ఉల్లిపాయలు 83లో రు. 1.80 ఉంటే 89లో రు. 2.40 వరకూ పెరిగింది. నిత్యావసర వస్తువులే కాకుండా నూనె తినుబండారాలలో కూడా పెరిగింది. పాలమీద టి.డి.పి. హయాములో ఎన్నోసార్లు పెంచడం జరిగింది. చాలామంది అల్లరిచేయడం జరిగింది. పర్ కేజి 40 పైసలున్నదానిని 58 పైసలకు పెంచిన ఘనత టి.డి.పి.కే దక్కింది. కంజూమర్ మీద పాల ధరను వేయడం జరిగింది. ఆవుపాల ధరను 16 పైసలనుంచి 25 పైసలకు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. ఆర్.టి.సి. రేట్లను 8పైసల నుండి 10 పైసలకు తరువాత 13 పైసలకు అంటే 30 శాతం పెంచారు. ఇది ఆర్డినరీ బస్సుల విషయం. డీలక్స్ బస్సు రేట్లను 12 పైసల నుండి 17 పైసలకు (కిలోమీటర్‌కు) పెంచారు. తరువాత 25పైసలకు పెంచారు. ఆర్.టి.సి. రేట్లను పెంచిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానిదే అని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

పవర్ విషయం తీసుకున్నప్పుడు డొమెస్టిక్ పవర్ 1983లో 45 పైసలు వుంటే తరువాత 50 పైసలకు, తరువాత 60 పైసలకు 70 పైసలకు పెరిగింది. 1987, 88, 89 సంవత్సరాలలో వరుసగా ధరలు (యూనిట్ కాస్ట్) పెరిగాయి. ఇండస్ట్రియల్ కంజమ్షన్ 55 పైసల నుండి 90 పైసలవరకు అంటే 69 శాతం ధర పెరిగింది. ఈ రకంగా మనం చెప్పుకుంటూ పోతే ఆర్.టిసి. బస్ ఫేర్, పవర్ రేట్స్, ఎసెన్షియల్ కమోడిటీస్ రేట్లు పెంచడం,

చివరకు నీటి తీరు కూడా పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది. నేను ఉదాహరణలు చెబుతున్నాను. ధరల విషయం ప్రస్తావిస్తున్నాము కాబట్టి చెబుతున్నాను. 1983-1989 మధ్యకాలంలో ధరల ఆకాశాన్ని అంటడం జరిగింది. ఈనాడు ధరలు పెరిగింది. వాస్తవమే.

(బెల్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు: - అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, He has no business to interfere when I am speaking. I am offering suggestions. Let him take his time. It is very irregular on his part. I am going to offer some suggestions to the State Government. No points are required to be clarified. Let there be clarifications from the Government. He has nobusiness to interfere. I am coming up with my suggestions.

(Interruptions)

శ్రీ వి. జగపతిరావు:- నేను మాట్లాడిన దానిమీద క్లారిఫికేషన్ ఏమిటండీ? ఇది పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదు కదా. చెప్పాలంటే ఆర్థిక విషయాలమీద చాలావుంది. ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసి మొత్తం ఆంధ్రదేశాన్ని ఎందుకూ కొరగాకుండా చేసిన ఘనత తెలుగుదేశానిదే.

(అధికార పక్షంనుండి హర్షం).

ఏడుసంవత్సరాల కాలంలో ఏడవ ప్రణాళిక రూపురేఖలను మార్చింది వారు. ఆర్థిక వ్యవస్థను కూలగొట్టింది వారే. పవర్, ఇరిగేషన్ పడగొట్టింది వారే. ఏడవ ప్రణాళిక పూర్తి సమయాన్ని వృథా చేశారు. దానికి కట్టుబడ్డారా?

(ఇంటరప్షన్స్)

ఆంధ్రదేశంలో ఏడవ ప్రణాళిక రూపురేఖల్ను మార్పు చేసింది ఈ ప్రభుత్వమే. ఇరిగేషన్ పూర్తిగా కుంటుపడింది. బండలు పాతడం, శంకుస్థాపనలు తప్ప ఏ డిసిప్లిన్ వారికి వుంది?

(షేమ్, షేమ్ అంటూ అధికారపక్షం నుండి)

నేను డిసిప్లిన్ విషయం మాట్లాడుతున్నాను. వారికి ఆర్థిక డిసిప్లిన్ లేదు. తెలంగాణాలో ఎన్నో ప్రాజెక్ట్లు మూలపడ్డాయి. ఏడవ ప్రణాళికలో ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఎక్కడ వుంది వారికి?

ఛైర్మన్:- సబ్జెక్ట్కు కన్ఫైన్ అయి మాట్లాడండి.

శ్రీ వి· జగపతిరావు:– ఆంధ్రరాష్ట్రంలో స్వయంసమృద్ధిగా వున్న బియ్యంమీద ఈనాడు ప్రభుత్వం కొన్ని ఆంక్షలను విధించవలసిన పరిస్థితి ఏర్పడింది· ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేదని వారు మాట్లాడిన దానిమీద మాట్లాడాను· ఎవరికి ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేదు? ఆంధ్రరాష్ట్రంలో బియ్యం స్వయం సమృద్ధిగా ఉంది· యితర రాష్ట్రాలమీద ఆధార పడవలసిన అవసరం లేదు· దాదాపుగా వెయ్యి రైస్‌మిల్స్ వున్నాయి· 114 సహకార రైస్ మిల్లు వున్నాయి· మన రాష్ట్ర అవసరాలకు సరిపడే నిల్వలు వున్న తరువాత బయటకు పంపాలి· తెలుగుదేశం హయాంనుంచి పర్మిట్స్‌ను బయటకు పంపే ఆచారం వస్తోంది· దాన్ని రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను·

మనం పప్పు దినుసులను యితర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నాము· బఫర్ బిల్డ్ చేయనంతకాలము ధరల కంట్రోల్ వుండదు· ప్రొడ్యూసర్, కంజూమర్స్ మధ్య కో ఆర్డినేషన్ ఉండాలి· మిడిల్‌మెన్ మీద కంట్రోల్‌తోబాటు విజిలెన్స్ కూడా ఉండాలి· సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, కోఆపరేటివ్ రంగం, ఫ్రెష్, మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్ వీటన్నింటి ద్వారా ఎస్సెన్షియల్ కమోడిటీస్‌నురెగ్యులేట్ చేయడం, బఫర్ బిల్డ్ అప్ చేయడం, అవసర మని భావిస్తున్నాను· చక్కెర, బియ్యం విషయంలో స్వయం సమృద్ధి వుంది· నూనె విషయంలో కోఆపరేటివ్ సెక్టార్‌లో 150 టన్నుల ఆయిల్‌ను ఉత్పత్తి చేసే కెపాసిటీ గల మూడు ఫ్యాక్టరీలు అనంతపూర్, విజయవాడ, కరీంనగర్‌లో వున్నాయి· వీటిని మూతపడ గొట్టారు· వాటికి కిరాయికి యివ్వడమో, ఐడిల్‌గా వుంచడమో జరుగుతోంది· ఆయిల్ మిల్స్‌ను సహకార పద్ధతిలో నడపకపోతే మార్కెట్లో కంట్రోల్ చేసే అవకాశం వుండదు· సహకార రంగ సంస్థలను బలపరచవలసిన అవసరం ఎంతయినా ఉంది· ఎస్సెన్షియల్ కమోడిటీస్ డిస్ట్రిబ్యూషన్ సహకార రంగంలో వుండేవిధంగా మార్కెటింగ్ ఆర్గనైజేషను స్ట్రెంగ్తెన్ చేసినప్పుడు ఫలితాలు బాగా వుంటాయి· పప్పు దినుసులు మనరాష్ట్రంలో తగి నంతగా లేవు· ఆ విధంగా తక్కువగా పండే పంటల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా రైతులు ఉత్పత్తులను పెంచడంకోసం సబ్సిడీలు, ఎయిడ్స్, గ్రాంట్స్ యిచ్చి, ఉత్పత్తిని పెంచడానికి కృషిచేయాలని ఆ విషయంలో ప్రభుత్వానికి రైతులకు మధ్య కోఆర్డినేషన్ అవసరమయిన ప్రభుత్వానికి చెబుతున్నాను· పప్పు దినుసుల పంటలు అధికం చేయడానికి ప్రభుత్వ సబ్సిడీ అవసరమని చెబుతున్నాను·

(బెల్)

విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ యొక్క కంట్రోల్, మిడిల్‌మెన్ మీద కంట్రోల్ వుండాలని అన్నారు· దీనికి తప్పకుండా డిపార్ట్‌మెంట్ లెవెల్‌లోకృషి ఉండాలని ప్రభుత్వానికి సూచన యిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– గౌరవనీయులు జగపతిరావుగారు దేటాతోసహా సమర్థ వంతమైన ప్రసంగాలు చేస్తారు· నాకు ఒక కన్‌ఫ్యూజన్ వస్తోంది· శాసనసభలో కూర్చున్న పిడియఫ్ గ్రూప్‌లోని ఒక సభ్యుడు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కుండబద్దలు కొట్టి నట్లుగా మాట్లాడారు· అదే గ్రూప్‌కు చెందిన మరొక సభ్యుడు ఇటువైపుకు వ్యతిరేకంగా (టిడిపికి) కుండబద్దలు కొట్టినట్లుగా చెబుతున్నారు·

40 Is it a Public Distributory Fund? I do not understand, with this sort of political group, they are going to function. With due respect to the Hon'ble Member, basically, this must be thrashed out.

శ్రీ వి. జగపతిరావు:- వారి అమాయకత్వానికి నేనేమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. అన్నీ పేపర్లో వచ్చాయి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్ర శాసనసభలో స్పీకర్‌గారు డిక్లేర్ చేసి, వారందర్నీ పి.డి.ఎఫ్. గుర్తించడం జరిగింది. మరి వారు ఏ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నారో తెలియటం లేదు. ఎందుకంటే, వారు నాకు కావలసిన వారు కాబట్టి సలహా ఇస్తున్నాను.

శ్రీ అగిశం వీరప్ప(నల్లమడ):- అధ్యక్షా, ఈనాడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల గురించి డిస్కస్ చేయాలనుకొన్నాం. దీంట్లో మనం అనేక రకాలుగా ఉన్న పరిస్థితులను గమనించవలసి ఉంది. సంఘంలో వినియోగదార్లు, ఉత్పత్తిదార్లు రెండు కళ్లు వంటివారు. వారిని గమనించవలసిన పరిస్థితి ఈనాడు ఉంది. గిట్టుబాటు ధరలు పడిపోయాయి. ఎరువుల ధరలు పెరిగిపోయాయి. మాన్యూర్స్ ఎక్కువ కావాలి. విత్తనాల ధరలు ఎక్కువయిపోయాయి. రైతులకు చాల ఇబ్బందులు పడుతున్నారు. దారుణమైన పరిస్థితులు రైతులు ఎదుర్కొంటున్నారు అని అంటున్నాం. అది ఒకవైపు. రెండవది, ఉత్పత్తి తగ్గుదల, ఒక వస్తువును ఉత్పత్తి చేసినపుడు ఉన్న పరిస్థితులేమిటి? అప్పుడు ఉన్న బాధలేమిటో మనం ఒకసారి గుర్తించవలసి ఉంది. మూడవది, వినియోగదారులను కూడ మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ మూడు బాధ్యతలు మనపైన ఉన్నాయి. రైతు తాను పండించే పంటలకు కావలసిన మాన్యూర్స్ అయితేనేమి, ఫెర్టిలైజర్స్ విషయం అయితే నేమి విత్తనాల ధరల విషయం అయితేనేమి, లేబర్ అయితేనేమి ఇవి ఏ సదుపాయాలు లేవు, రైతులకు అందుబాటులో లేక అధ్వాన్నపరిస్థితిలో రైతు ఉండిపోతున్నాడు. రైతుల విషయానికి వచ్చేసరికి మధ్య దళారుల సమస్య కూడ ఉంటుంది. ఇక ముఖ్యమైన విషయం ఏమిటంటే, టర్నోవర్ టాక్స్. దీనివల్లే ధరలు పెరిగాయని ఆర్గ్యుమెంట్స్ చేయడం సరి అయినది కాదు. అది వ్యాపారస్థులకు సంబంధించిన విషయం కాదు. దానివల్ల వాళ్లకు ఎట్టి నష్టం లేదు. ఒకవైపు టాక్స్ పరిస్థితి అట్లా వుంటే, రైతుల పరిస్థితి ఇంకొక విధంగా ఉంది. నిత్యావసరవస్తువుల ధరలు ఒకవైపున పెరిగిపోతున్నాయి. ఈ మూడింటిని మనం సమన్వయం చేసుకొని మాట్లాడుకోవలసిందే కానీ, ఏ ఒక్కదాన్ని విడిగా ప్రస్తావిస్తూ, ధరల పెరుగుగల గురించి చెప్పుకోకూడదు. టర్నోవర్ టాక్స్‌ను ప్రభుత్వం ఏమైనా ఇచ్ఛతో చేసిందా? టాక్స్ వేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది, దానిలో ఉన్న సాధకబాధకాలు ఏమిటి మొదలైన విషయాలు మనం విచారించవలసి ఉంది. మల్టీటాక్స్ విధానం కాకపోతే, సింగిల్‌పాయింట్‌ను అయినా మనం గమనించాలి. ఇవి అన్నీ ఆలోచించి, ఏమైన ఇబ్బందికర పరిస్థితులు ఉంటే, వాటిని పరిశీలించుకొని తొలగించుకోవాలి గాని, టర్నోవర్ టాక్స్‌వల్ల ధరలు పెరిగిపోతున్నాయని మాట్లాడడం సమంజసంకాదు, న్యాయం కాదు.

ఉదాహరణకు ఉల్లిపాయలు ఉత్పత్తి విషయం తీసుకొంటే, దానిధర ఒక్కొక్కసారి అకస్మాత్తుగా పడిపోయి, రైతులకు కనీసం గిట్టుబాటు ధరకూడ దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. ఏ సంవత్సరంలో అయినా పంట దిగుబడి ఎక్కువగా ఉండి మార్కెట్‌లో ఎక్కువ దొరికితే, కిలో ఆరు రూపాయలకు అమ్మబడే ఉల్లిపాయలు రెండు రూపాయలకే అమ్ముకోవలసి వస్తుంది. దీనికి కారణం ఏమిటి అని ఆలోచిస్తే, మళ్ళీ మనం ప్రొడ్యూసర్ల దగ్గరకే రావలసి ఉంది. ఎకరానికి 1200రూపాయలు రావలసిన చోట 1000 రూ.లే వస్తే, మరి వాళ్ల దుస్థితి కూడ మనం చూడవలసిందే. కాబట్టి ప్రతి ఒక్క వస్తువుకు సపోర్ట్ ప్రైజ్ ఇవ్వవలసి ఉంటుంది. అది ఇవ్వకపోతే, నిత్యావసరవస్తువుల ధరలే కాదు ప్రతి వస్తువు రేటు పెరిగిపోతుంది. ఒకసారి పెరిగిన ధరలు మళ్ళీ తగ్గిన పరిస్థితులు మనం ఎప్పుడూ గమనించలేదు. అది జరుగలేదు. ఎప్పుడూ కరువుకు గురయ్యే రాయలసీమ ప్రాంతంలోని మా అనంతపురం జిల్లాలో డ్రైక్రాప్‌గా గ్రౌండ్‌నట్ పండిస్తారు. అయితే ఈ రోజు దాని ధర సగానికి సగం పడిపోయింది. అదేవిధంగా సెరీకల్చర్ తీసుకుంటే, పట్టు గూళ్లరేటు కూడ సగానికి సగం పడిపోయింది. దీనితో రైతులు గగ్గోలు పెడుతున్నారు. అంతేకాకుండా సన్‌ఫ్లవర్ రేటు కూడ సగానికి సగం తగ్గిపోయింది. ఇవి అన్నీ చక్కబడే పరిస్థితులు కనపడటం లేదు. కాబట్టి రాయలసీమలోని రైతులంతా ఎన్నో బాధలు పడుతున్నారు. రాయలసీమలో ప్రధానంగా పండించే ఈ మూడు పంటలకు అయినా సపోర్ట్ ప్రైజ్ ప్రకటించవలసి ఉంది.

రైతుల బాధలు తగ్గి, మాన్యూర్స్ పుష్కలంగా దొరికి, మందులు దొరికి, పనిముట్లు దొరికితే రైతుల పరిస్థితి బాగుపడుతుంది. పనిముట్ల విషయానికి వస్తే, ఈనాడు ట్రాక్టర్స్ ఖరీదు ఒకటికి మూడింతలు పెరిగిపోయాయి. కాబట్టి ట్రాక్టర్లను ఉపయోగించి వ్యవసాయం చేసుకొనే పరిస్థితులు ఇప్పుడు లేవు. ప్రొడ్యూసర్స్ పరిస్థితి మనం ఆలోచించకుండా, చూడకుండా, రైతులకు మాత్రం అన్యాయం జరిగిపోయింది అని పదేపదే అంటున్నాం. అందువల్ల ఇద్దర్నీ మనం సమన్వయ దృష్టితో చూస్తూ ఆలోచించి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా టర్నోవర్ టాక్స్ విధానంలో ఏదైన ఇబ్బందికర పరిస్థితులు ఉంటే, వాటిని డిస్కస్ చేసుకోవాలి. అదేరకంగా, రైతులకు ఏదైన ఇబ్బంది ఉంటే, వాటిని ఆలోచించి, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గేట్లు చూడాలి. ప్రొడ్యూసర్స్‌ను గమనించకుండా ధరలు పెరిగాయని మాట్లాడడం చాల ఇబ్బందికరంగా ఉంటుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అధ్యక్షా, నా ముందు మాట్లాడిన గౌరవసభ్యులు 1983 5-50
కు ముందు రేట్లు, 1983కు తర్వాతి రేట్లు, 1989 తర్వాతి రేట్లు చెబుతున్నారు. చాల మంచిదే. కాంగ్రెసుపార్టీ గాని, తెలుగుదేశం పార్టీగాని ఒకరిమీద ఒకరుపోటీ పడి రేట్లు పెంచుకుంటూ పోతున్నారేమోనని నా అనుమానం. 1983 వరకూ ఒక రకం, ఆ తర్వాత మరో రకం, 1989 నుండి ఒక రకం, ఈ రకంగా తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీలు తమ పరిపాలనా కాలంలో పోటీల పడి ధరలు పెంచుతున్నారని ఖచ్చితంగా అనుమానం వస్తోంది. వాస్తవం ఏమిటంటే, ఉత్పత్తిదారుకు గిట్టుబాటు కావడం లేదు. వినియోగదారునికి ఎక్కువ ధర అవుతోంది. ఒక రకంగా దళారీలు లబ్ధి పొందుతున్నారు. ఉదాహరణకు ఈ కాగితంలో యిచ్చినవన్నీ అసత్యాలు. ప్రభుత్వం యిచ్చిన నివేదిక ప్రకారం తక్కువ ధర

బాగా పెరిగిపోయింది. కిలో రూ. 12.60. ఎవరు పెంచారిది? సి.పి.ఐ.నా? సి.పి.ఎం.నా? ఎవరు? ఈ పరిపాలన ఎవరి చేతులలో వుంది? ఉల్లిపాయలు కిలో రూ.3.30 పైసలు అవి పెరుగుతూ ఉంటే ప్రభుత్వం ఎందుకు వుంది? వీటిని కంట్రోల్ చేయదా ప్రభుత్వం? ఈ పరిస్థితి ఎలా వుందంటే – అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి, బంజారాహిల్సులోను, జుబ్లీహిల్సులోను 20 సంవత్సరాల క్రితమే కోటానుకోట్లు సంపాదించుకున్నవాళ్ళు ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఈ దోపిడీని అరికట్టకుంటే సమస్య పరిష్కారం కాదు. అందుకోసం ప్రజలు పెద్ద ఎత్తున స్పందించవలసిన అవసరం వుందని చెబుతూ, మీ ద్వారా నా అసంతృప్తిని ప్రకటిస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, when we discuss the price rise, the first thing we should keep in mind, across party line, is the purchasing power of our people.

The figures made available to us in the House, show the per capita income and national product as 5528. So, what is the purchasing power available to our people we have to think of Yet, there is another aspect, that is, the economy itself is in a kind of recession. Our industrial production has gone down, our agricultural production has come down, and there is less of jobs and less of wages and that also has to be kept in mind when we think of price rise.

Notwithstanding the Congress Election Manifest wherein they sought to hold back prices to March '89 level, the figures show something different, as far as the consumer price index hike from March '89 to October, '92 of 49.93 per cent of industrial workers is concerned. During the same period, for agricultural workers, the consumer prise hike is of 68.68 percent, and now we are in the end of 1993. And these figures are bound to increase due to various factors, particularly, with Government of India hiking the prices. Not only the Government of India is responsible for price hike, but the State Government is also responsible to a lesserextent, then both of them have contributed to the increase in prices. Basically, they are the administered prices by Government of India. When we look at prices of coal, petroleum products, basis infrastructure projects, Railway fares (hiked twice)- all these had a cumulative effect an common man.

Our state did not lag behind in respect of raising prices. They have increased R.T.C. fares twice. The basis infrastructure of power tariff has gone up. It had its effect on everything - whether agricultural production or industrial production. Even with regard to foodgrains where the State Government ought to have paid much attention, I think the State Government has failed, even with their own projection of 119 lakh tonnes of foodgrains production in our State, they have not been able to achieve that target. Let the Minister clearly tell what are the achievement and what are the reasons for sluggish production. In addition to this there had been indiscriminate power cut and failure to maintain

industrial progress. Added to all this the Turnover Tax has come. Normally, any tax does not have cumulative effect. But this tax - it is a multi-point tax and it has contributed in increasing the prices tremendously. The Chief Minister and the Commercial Taxes Minister give a statement that prices would not go up. A classical example is that of petroleum products. There are three Companies in the whole of Andhra Pradesh which handle these products. They are Government of India owned. How is it that the prices of petroleum products were allowed to go up? When the Congress Party and its Government have not been able to control their own Companies, what could they do for the private undertakings.

Tamilnadu and Karnataka, though have this tax, but have specifically prohibited the transfor of the burden of this tax to the consumers. Strangely, Andhra Pradesh Government does not have this intention but this intention cannot be just wished away. The dangerous effect of this Turnover Tax is reflected in industries, in hike of prices of raw material, intermediate and consumer articles, and packaging material. This Turnover Tax has slowed down employment generation and we are going to throw away thousands of workers on the street. This will affect the common man as the prices of foodgrains are bound to increase further.

I request the Government to take into consideration all these aspects. I also request the Government not to ignore history. We want them to learn lessons from history, and see the present and future butnot live in the past. I request the Government to leave of the past and shoulder the responsibility with vision, courage and foresitedness. If you want to have any control have it today on the wholelsale index. For this, develop a mechanism, where your unjust taxes do not contriute directly to inflation. Therefore, my request is withdraw this Turnover, multipoint tax, and relieve the burden on common man Thanking you.

Thank you.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ అధికధరలకు సంబంధించి చర్చలో పాల్గొన్న ౬౦ గౌరవసభ్యులు చాలామంది తమ సలహాలను, సూచనలను అందించారు. శ్రీ విఠల్ సా. రెడ్డిగారు, చంద్రబాబు నాయుడుగారు, వెంకటేశ్వరరావుగారు, రవీంద్రారెడ్డిగారు, ఓంకార్‌గారు, నర్సిరెడ్డిగారు, జగపతిరావుగారు, వీరప్పగారు కృష్ణయ్యగారు గావి తదితరులు ఈ చర్చలో పాల్గొని ధరల పెరుగుదల గురించి వారి వారి ఆలోచనలను చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమిటంటే, ఈరోజు ధరలు అదుపుచేయడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నం చేస్తోంది. ఈ అధిక ధరల వలన ప్రజలకు గానీ, రైతులకు గానీ అందరికీ సంబంధం వున్నమాట వాస్తవం. రైతులు ఎన్నో అవస్థలు పడి పంట పండించిన తరువాత గిట్టుబాటు ధర రాకపోతే ఆవేదన చెందుతున్న సందర్భం మనకు తెలియంది కాదు. అందువలన రైతు మద్దతుధర ఈ సంవత్సరంలో రు.310 మామూలు రకం వరికి, మరి మేలురకం వరికి రు. 330, అతిమేలురకం వరికి రు.350 లుగా

పెంచడం జరిగింది. గత సంవత్సరంలో రు.270 ఉంటే సుమారు 40 రూపాయలు పెంచి దానిని 310 గా ఈ 1993 సంవత్సరంలో పెంచడం జరిగింది. మరి మేలురకం గత సంవత్సరం 280 ఉంటే ఇప్పుడు ఇంకో 50 పెంచి 330గా వేయడం జరిగింది. అతి మేలు రకం వరి గత సంవత్సరం 290ఉండగా ఈ సంవత్సరం ఇంకా 60 పెంచి 350గా నిర్ణయించడం జరిగింది. ఈ విధంగా ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే కూడా రైతుకు గిట్టుబాటు ధర పెంచినా కూడా గత సంవత్సరం మీద....

శ్రీ కె. విద్యాధరరావు:— ఒక చిన్న సబ్మిషన్ సార్, వినండి. మీరు ధాన్య ధర పెంచ మన్నారు. చాలా సంతోషం. అదేవిధంగా ఎరువుల ధర ఎంత పెంచారు. ఇన్‌పుట్స్ ధర గురించి చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, ఎరువుల ధర గానీ, ఇన్‌పుట్స్ విషయంలోగానీ, రైతుల విషయంలో వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఎంతో ఇబ్బందికి గురయి, ఎంతో కష్టపడి, చెమటోడ్చి పంట పండించిన తరువాత సరైన ధర లేకపోతే బాధ పడతారు. పెద్దలు విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర యివ్వడంలో మధ్య దళారీలు వారికి ధర యివ్వకుండా యిబ్బంది పెడుతున్నారని అన్నారు. నేను చెప్పేది ఏమిటంటే, రైతులకు ఈ గిట్టుబాటు ధర లభించకపోతే ఎఫ్.సి.ఐ. గొడౌన్స్‌కు తెచ్చి వారు అమ్మడం లేదు. అక్కడ మామూలు రకంబియ్యం ఈ సంవత్సరం 1993—94లో రు.518.90 పైసలు ఇవ్వడం జరుగుతోంది. మేలురకానికి రు. 550.40 పైసలు, అతిమేలు రకం 561.90 పైసలకు యిస్తున్నాము. గత సంవత్సరం మామూలు రకం బియ్యం 454.15 పైసలు ఉంటే ఇప్పుడు 64.70 పైసలు పెంచాము. మేలురకం ఇంతకుముందు 469 రూపాయలు ఉంటే, దానిని 550కు పెంచడం జరిగింది. అతిమేలు రకం గత సంవత్సరం 485 ఉంటే దానిని ఇప్పుడు 561కు పెంచడం జరిగింది. దీనిని గత సంవత్సరం కంటే సుమారు 95 రూపాయలకు పెంచాము. ఈ రోజు ప్రభుత్వం ఎంత ప్రొక్యూర్‌మెంట్ చేసినా, సపోర్టింగ్ రేటు పెట్టినా బియ్యం ధర కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఇంతకుముందు 1989లో ఈ సబ్సిడీ బియ్యం పైన తెలుగుదేశం ప్రభుత్వం చివరిలో 195 కోట్ల 76 లక్షల రూపాయలు సబ్సిడీ యిచ్చారు. ఈ సంవత్సరం1993—94లో 402 కోట్ల సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. మరి ఎప్పుడయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు 2 రూపాయల 82 పైసలు కిలోబియ్యం ఉంటే ఓపెన్ మార్కెట్‌లో 5 రూపాయల 16 పైసలు అమ్మారు. ప్రొక్యూర్‌మెంట్ 2.82 పైసలు అయితే 5.16 పైసలకు అమ్మడం జరిగింది. 1989లో ప్రొక్యూర్‌మెంట్‌కు ఉన్నదానికంటే 83 శాతం ఎక్కువ ఓపెన్ మార్కెట్లో అమ్మడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు ప్రొక్యూర్ మెంట్ రేటు 5.50 పైసలు ఉంటే ఓపెన్ మార్కెట్లో 7.18 పైసలకు అమ్మడం జరుగు తోంది. అంటే ప్రస్తుతం మా ప్రభుత్వం 30 శాతం మాత్రమే పెంచడం జరిగింది. అప్పుడు 83 శాతం పెరిగితే, ఇప్పుడు 32 శాతం మాత్రమే పెరిగింది.

ఈ మధ్య సెప్టెంబరు, అక్టోబరులలో మనరాష్ట్రానికి కొత్తపంటలు వస్తాయి. రేట్లు పెరుగుతాయి. మంచినూనె ధర రు. 44 ఉన్నప్పుడు మేము ఆయిల్ మిల్లర్స్‌ను పిలిపించి

వాళ్లతో మాట్లాడిన తరువాత రు. 34.10 పైసలకు తగ్గించడం జరిగింది. ఆవిధంగానే వాళ్ళు అమ్ముతున్నారు. హైదరాబాదులోనే కాకుండా రాష్ట్రంమొత్తంమీద కలక్టర్లను పిలిపించి, సెప్టెంబరు 21న ఒక సమావేశం ఏర్పాటుచేసి జిల్లాలోని రైస్ మిల్లర్స్‌ను, నూనె మిల్లర్స్‌ను పిలిపించి బియ్యం 4.80 పైసలకు, నూనె రు.34 కంటే తక్కువకు ఇప్పించాల్సిందిగా ఆదేశాలు యిచ్చాము. ఇందుకు సంబంధించి 407 కౌంటర్స్ పెట్టించడం జరిగింది. వీటిద్వారా 2836 టన్నుల బియ్యం అమ్మడం జరిగింది. మంచినూనె ధర అప్పట్లో 41 రూపాయలు ఉంటే పిలిచి మాట్లాడిన తరువాత 34కు తగ్గించడం జరిగింది. సన్‌ఫ్లవర్ నూనే రు. 42 వుంటే దానికి 32కు ఫేయిర్‌ప్రైస్ షాపులలో ఇప్పించడం జరుగుతోంది మంచినూనె 31, 32 మధ్యకు రావడం జరిగింది. ఈ పామ్ ఆయిల్ వచ్చిన తరువాత రు.27.50 పైసలకు ఇవ్వడం జరుగుతోంది.

ఉల్లిగడ్డగురించి చెప్పాలంటే ఈమధ్య రేటు పెరిగింది. మనరాష్ట్రంలోనె కాదుదేశం మొత్తం మొద పెరిగింది. అటువంటిది వ్యాపారస్థులను పిలిపించి ఉల్లిగడ్డను ఫ్రెష్ కౌంటర్స్ ద్వారా కిలో రు.3.30 లకే యివ్వాలని ఆదేశించడం జరిగింది. మేము ప్రభుత్వం తరఫున ఎన్నో విధాలుగా ప్రయత్నం చేసి, ధరలు అదుపుచేయాలనే ఉద్దేశ్యంతోనే వారిని పిలిపించి మాట్లాడి, చర్చించి, ధరలు తగ్గించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ధరలు అదుపులో ఉన్నాయని మీ దృష్టికి తెస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1988–89లో 'ప్యాడీ' మద్దతుధర రు.180 లు ఉండేది. అటువంటిది 1983–84లో కేంద్రప్రభుత్వం రూ.350 ఏర్పాటు చేయడం జరిగింది. అంటే, రైతులకు గిట్టుబాటు ధర రెండింతలు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. అపుడు ఈ బియ్యం కామన్ రైస్ రు.255/– ఉండేది. ఈ రోజు రు. 518/– ఉంది. మేలురకం బియ్యం రు.281/–లు గా 1988–89లో ఉంటే, ఈ రోజు రు.555–40 ఉంది. ఈ విధంగా బియ్యం ధర రైతులకు గిట్టుబాటు ధర ఎక్కువగా ఉండాలనే ఉద్దేశ్యంతో, రైతులు గిట్టుబాటు ధర లేదని ఆవేదన, బాధ చెందుతుంటే వారు బాధ పడకుండా ఉండాలంటే ఉద్దేశ్యంతో, కేంద్రప్రభుత్వం ధరలు నిర్ణయించిన ప్రకారం ప్రొక్యూర్‌మెంట్ కూడా పెద్ద ఎత్తున చేయడం జరుగుతోంది.

ఇంక టర్నోవర్ టాక్సు గురించి చెప్పారు. బియ్యం, పప్పులు వగైరా వాటిపై ఈ టర్నోవర్ టాక్సు ప్రభావం చూపడం లేదు. రు. 3 లక్షల నుంచి రు.10 లక్షల పై వరకు ఉన్న వారికి టర్నోవర్ టాక్స్ ఇంతకు ముందు వేయడం జరిగింది. దానితో ఎంతో మంది ట్రేడర్లు టర్నోవర్ టాక్సు పరిధిలోకి వచ్చేవారు కాదు. ఈ పన్నుల విధానం ఒక పద్ధతి ప్రకారం ఉండాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రిగారు రాజా చెల్లయ్యకమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ త్వరలో సమర్పించబోయే రిపోర్టును ప్రభుత్వం పరిశీలించి దానిమీద ఏవిధంగా చర్యలు తీసుకోవాలనే విషయాన్ని నిర్ణయిస్తుంది. ప్రభుత్వం అందరికీ మేలు కలిగేవిధంగా చర్యలు తీసుకుంటుందనే నమ్మకం నాకు ఉంది. 1983లో కాంగ్రెసు ప్రభుత్వం ఉంది. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్.టి.రామారావుగారు కొత్త కొత్తగా రాజకీయాలలోకి రావడం జరిగింది. 35సంవత్సరాలుగా సినిమాలలో నటించిన వారిమీద ప్రజలు నమ్మకం ఉంచి, ఈయన అధికారంలోకి వచ్చినట్లయితే సినిమాలలో వి

విధంగా ప్రజలకు మేలు చేస్తున్నారో...

(అంతరాయం)

ఆయన రాజకీయాలలోకి వచ్చినపుడు ఆయనకు బ్యాక్‌గ్రౌండ్ అదే ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో, ప్రజలు ఇచ్చిన తీర్పుపై ఎంత గౌరవం ఉంది అనేది మంత్రివర్యులు చెప్పే విషయాలను బట్టి తెలుస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పులో ఒక పర్యాయం కాదు. నాలుగైదు పర్యాయాలు రామారావుగారు గెలవడం జరిగింది. దానిని కాదనే హక్కు మంత్రిగారికి ఎక్కడ ఉంది? అదే ప్రజా తీర్పుతో ఆయన కూడా అధికారంలోకి వచ్చారు. ఆ ప్రజా తీర్పును విమర్శించడం వల్ల ప్రజాస్వామ్యం మీద ఆయనకు ఎంత నమ్మకం ఉంది అనేది తెలుస్తోంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, సభలో రాష్ట్రంలో ఉన్న ధరల పరిస్థితి మీద చర్చ జరుగుతుంటే, గౌరవ శాసనసభ్యులు శ్రీ చంద్రబాబునాయుడుగారు మన్‌మోహన్ సింగ్‌గారి గురించి, ప్రధానమంత్రిగారి గురించి మాట్లాడడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:- మన్మోహన్ సింగ్ గురించి ఏమి చెప్పారు? మల్టిపుల్ టాక్సు వేయకూడదు, టాక్సు కాంప్లికేషన్ లేకుండా ఉండడంకోసం సింగిల్ పాయింట్ టాక్సు వేయాలని మన్మోహన్‌సింగ్‌గారు చెప్పారని ఆయనచెప్పారు. మరి మీరు ప్రధాన మంత్రిగారి గురించి, మన్మోహన్‌సింగ్ గారిగురించి చెప్పారని అంటే, మంచికే చెప్పారు కానీ, చెడు ఏమీ చెప్పలేదు. ఈ మంత్రిగారికి తెలియదు. కనీసం తెలుసుకునే ఆలోచన కూడా లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఇది మా పార్టీ మానిఫెస్టో. మేము ఆ విధంగా చేస్తున్నాము అని చంద్రబాబునాయుడుగారు చెప్పడం జరిగింది. మొన్న మొన్ననే నవంబరు నెలలో ఉత్తర భారతదేశంలో ఎలక్షన్లు జరిగాయి. ఉత్తర భారతదేశంలో ఎన్నికలు జరిగితే, వారికి సంబంధం ఉన్న జనతాదళ్ పార్టీకాని, నేషనల్ ఫ్రంట్‌లో ఉన్న పార్టీలు కాని, లేక బి.జె.పి. వంటిపార్టీలు కాని రాకుండా ఆ 6 రాష్ట్రాలలో ప్రజలు తీర్పు ఇవ్వడం జరిగింది. పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి కాకముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉంది? పి.వి. నరసింహారావుగారు రాష్ట్ర ప్రధానమంత్రి అయిన తరువాత.....

(అంతరాయం)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఆయన రాష్ట్ర ప్రధానమంత్రా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రఘుమారెడ్డిగారు ఇంత తొందరగా ఉత్సాహ పడితే ఎలా? ఒకవేళ రఘుమారెడ్డి అనబోయి, రామయ్య, పుల్లయ్య, అని పేర్లు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక్కొక్కసారి పొరపాట్లు జరుగుతాయి. మా సహచర

మంత్రి అన్నది ఏమిటంటే, పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి అయ్యేనాటికి ఈ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉంది అని అన్నారు. అంటే, భారతదేశంలో ఆంధ్రదేశం కూడా ఒక భాగమే.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి అయినపుడు దేశ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉంది అని చెప్పబోతున్నాను. పి.వి.నరసింహారావుగారు దేశానికి ప్రధానమంత్రి కాక ముందు - ఒక సంవత్సరం నేషనల్ ఫ్రంట్‌కు చెందిన శ్రీ వి. పి. సింగ్‌గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. వారిని ప్రధానమంత్రిగా ప్రజలు 5 సంవత్సరాలు ఉండమని పంపిస్తే, ఒక సంవత్సరంలోనే దిగిపోవడం జరిగింది. వారు ప్రధానమంత్రి అయినపుడు దేశ పరిస్థితి ఎలా ఉన్నదంటే దేశంలో ఉన్న బంగారాన్ని కుదువ పెట్టడం జరిగింది. విదేశాలలో, అటువంటిది, పి.వి.నరసింహారావుగారి ప్రభుత్వానికి సరియైన మెజారిటీ లేకపోయినా, చాకచాక్యంగా పరిపాలించి, ప్రజలకు కావలసిన వసతులు కల్పించే విషయంలో.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్ట్‌లను రోశయ్యగారిని చెప్పమనండి. మనదేశం తరఫున 67 1/2 టన్నుల బంగారాన్ని కుదువ పెట్టింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వి.పి.సింగ్‌గారు ప్రధానమంత్రి అయ్యాక, దేశ ఆర్థిక పరిస్థితి ఏ విదంగా కొల్లకొట్టబడిందీ, చంద్రశేఖర్‌గారు ప్రధానమంత్రి అయ్యాక ఆ బంగారాన్ని కుదువ పెట్టడం జరిగిందని చెబుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా బహుశ గౌరవనీయులైన మిత్రులకు చెప్పనక్కర లేదు. దేశంలో చిన్న పిల్లల నుంచి, పెద్దల వరకు అందరికీ తెలుసు. ఆర్థికపరిస్థితి చితికి పోవడం, అప్పు ఇచ్చేవారు లేకపోవడం. ఇదివరకు మనం వెళుతూ ఉంటే, రెడ్ కార్పెట్ వెల్‌కం చెప్పేవారు అందరూ అయ్యో, వీడు అప్పు అడగడానికి వస్తున్నాడని మొహం చాటు చేసుకున్న సందర్భాలు తెలుసు. నాగేశ్వరరావుగారికి, వెంకటేశ్వరరావుగారికీ, అందరికీ తెలుసు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, అత్యంత పేదరికాన్ని అనుభవించే, రోజులలో నైనా మనం విదేశాల నుంచి తెచ్చుకున్న అప్పుకు, అప్పు ఇవ్వమని కాని వడ్డీ ఇవ్వమని కాని చెప్పిన సందర్భాలు ఇంతవరకూ ఎప్పుడైనా విన్నారా? కాని వి.పి.సింగ్, చంద్రశేఖర్‌గారు 6 ఉన్నరోజులలో వారు మాతో ఉండి ఉంటే బాగా నడిపేవారు. వీరితో స్నేహం చేశారు కాబట్టి వారు దిగిపోయారు.

(అంతరాయం)

అసలు సంగతి దేవుడెరుగు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏనాడూ వడ్డీ వాయిదా వేయమని అడగలేదు. పాపం వారు ఇద్దరూ అనుభవంతో వడ్డీ ఇవ్వలేము అన్నారు. ప్రపంచ దేశాల్లో అప్పు ఇచ్చేవారు పారిపోయారు. మరల ఇవాళ వెదుక్కొని విద్యాధర రావు ఎక్కడ ఉన్నారు? బాగా ఉన్నారా? మీకు ఏమయినా సహాయం చేయాలా అని లేదా విజిబుల్‌గా కనపడ్తోందా లేదా. వీరు అప్రిషియేట్ చేయలేరు పాపం. అప్రిషియేట్

చేయకుంటే ఇటువంటి వాస్తవాలను అంగీకరించాలి కదా. జనార్ధనరెడ్డిగారు చెప్పేది వాస్తవాలు కాస్త ఓపికగా వినండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నన్ను పూర్తిచేయనివ్వండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావు లేచి జవాబు చెప్పమంటేనే లేచి జవాబు చెప్పాను నాకు రిఫర్ చేస్తేనే నేనే లేచాను....ఆయన మాట్లాడమన్నారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- దేశ ఆర్థిక పరిస్థితి అంతా చిన్నాభిన్నమవుతున్న సమయాన దేశానికి పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి అయి దేశ ఆర్థిక పరిస్థితి చక్కదిద్దడం జరిగింది. దాని తరువాత ప్రజలకు బాగా నమ్మకం. విశ్వాసం ఉందా లేధా అనడానికి మొన్ననే ఆరు రాష్ట్రాలలో ఎన్నికలు కావడం జరిగింది.

(అంతరాయం)

Chairman:-Let the Minister complete his reply. Later I will give time to you. Then you can have your own clarifications.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు మా పేర్లతో మమ్ములను చూపించి మరీ చెప్పారు. వి.పి.సింగ్ మరియు చంద్రశేఖర్ ప్రభుత్వం గవర్నమెంట్లు వేరి సాహసం చేసి అని చెప్పారు. దానికి క్లారిఫికేషన్ ఇవ్వవలసిన బాధ్యత మాపైన ఉంది.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- వీరికి అక్కడ వారితో పరిచయం లేదు. పరిచయం ఉందని అంటగట్టను. వీరికి ఆ భయము అక్కరలేదు. నేనేమన్నాను అంటే విద్యాధరరావు రోశయ్య గారు జవాబు చెప్పాలి అంటే నేనే చెప్పాను. దయచేసి చంద్రబాబునాయుడుగారు అవగతం చేసుకోవాలి. వీరు మాట్లాడినప్పుడు అనేకమయిన కోణాల నుంచి సంబంధం ఉన్నా లేక పోయినా వీరికి ఉన్న పరిజ్ఞానంతో మొత్తం మాట్లాడారు. మేము మెదలకుండా కూర్చున్నాము. వీరికి ఓపిక అనేది ఉండాలి. మంత్రిగారు జవాబు చెప్పిన తరువాత ఏదయినా సందేహాలు ఉంటే.......

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నా పేరు అన్నారు....

శ్రీ కె. రోశయ్య:- రికార్డు తీయండి. చంద్రబాబునాయుడు అని పేరు చెప్పి ఉంటే, రికార్డు నుంచి తొలగించండి. నాకు అభ్యంతరం లేదు. నేను చెప్పలేదు. ఉలిక్కిపడనక్కర లేదు. నేను వారి పేరు చెప్పలేదు. ఉంటే తీసివేయండి.

(అంతరాయం)

బహుశా జనార్థనరెడ్డి జవాబు వినే ఓపిక లేక అసహనం ప్రదర్శిస్తే ఎలా? వీరు ఉదయం గంటకు పైబిలుకు మాట్లాడుతూ ఉంటే మేము ఓపికగా విన్నాము. పెద్దలందరు కూడా చెప్పారు. త్వరగా పూర్తిచేసి బిల్లులు తీసుకుందామని. ఆ విషయాలను గుర్తు చేస్తున్నాను. వీరు మాట్లాడినంతసేపూ ఫరవాలేదు. మేము మాట్లాడితే ఇలా?? ఇది న్యాయమా? ఆయన మాట్లాడవద్దా? జవాబు చెప్పక్కర్లేదా?

(అంతరాయం)

Chairman:- Do not interrupt when the Minister is giving his reply. Mr. Raghuma Reddy, what is that? Do not challenge the decision of the Chair. It is not good. Do not talk anything. Mr. Raghuma Reddy, I do not give mike to him now. Let the Minister continue his reply. I will give time for clarification.

Sri N. Chandrababu Naidu:- No. It is not the way.

Chairman:- I do not give time for you now.

(అంతరాయం)

శ్రీ ఎ. ధర్మారావు:- వారి డెప్యూటీ లీడర్‌కి ఇచ్చారు. వారికి ఇవ్వమంటే ఎలా? రోశయ్యగారిని మాట్లాడమని వారంటేనే రోశయ్యగారికి మైక్ ఇచ్చారు. ఈ రోజు ధరల పెరుగుదల గురించి గంటకు పైగా చంద్రబాబునాయుడు మాట్లాడడం తప్ప రిప్లై చెప్ప నివ్వడు, చెబితే వినడు. ఇలా అయితే ఎలా? He has taken more than an hour, just like the general budget speech. He does not allow the Minister to give reply. Only one-way traffic is therefrom their side.

(అంతరాయం)

జవాబు చెప్పనివ్వకుండా అబ్జక్షన్ చేయడం అలవాటయితే ఎలా?

Chairman: Mr. Chandrababu Naidu, I am not refusing to give time or permission or mike to you. Let the Minister finish his reply. I will give time for clarification and

then, you can have your own time. Let the Minister continue his reply.

(At this juncture, several Hon'ble Members from the Telugu Desam Party were on their legs and began to speak in a loud voice. The Hon'ble Chairman was on his legs and appealed to the Hon'ble Members to resume their seats).

Chairman:- Mr. Raghuma Reddy, please sit down. Mr.Vidyadhara Rao, please sit down. Mr. Chandrababu Naidu, please resume your seat.

Sri N. Chandrababu Naidu:- No, Sir.

Chairman:- I will give time. Whatdo you want now? No. This is not the way.

Sri N. Chandrababu Naidu:- No. No.

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగార్ని అడుగుతున్నాను. దయచేసి వారిని ఒక్కోసారి మూసుకోమనండి. వారు మాట్లాడి మధ్యలో రోశయ్యగార్ని జవాబు చెప్ప మనండి అంటేనే నేను చెప్పాను. ఇది పద్ధతి కాదు. వీరు ఉదయం గంటకు పైన దేశంలో ఉన్న ప్రపంచంలో ఉన్న సంగతులన్నీ మాట్లాడారు. అన్నీ ఓపికగా విన్నాము. తిరిగి జవాబు చెప్పే హక్కు కూడా లేదా? ఇది పద్ధతా? విద్యాధరరావుగారూ అలా చెవిలో వెయ్య పెట్టుకోవడం కాదు. ఇది పద్ధతా?

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ బాధ అంతా చూస్తే, పాపం విద్యాధర రావు ఎంత అవస్థ పడుతున్నారంటే ఆయన చెప్పినది వాస్తవమే. రోశయ్యగారిని చెప్ప మనండి అన్న మాట వాస్తవమే కానీ ఆయన దురదృష్టవశాత్తు వార్ని కంట్రోల్ చేయలేక పోతున్నారు. కానీ వారి అసలు నాయకుడు ఉండి ఉంటే పాపం కూర్చోమంటే కూర్చునే వారు. లేవమంటే లేచేవారు. "చుక్కాని లేని నావ మాదిరి దిక్కు తెన్నులు లేకుండా" కొట్టాడుతూ ఉన్నారు, ఎవరంతకువారు, ఇటువంటి పరిస్థితిలో సభ ఎలా నడిచేది?

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయనకు అవకాశం ఇస్తే ఆయన ఇష్టము వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ముందు మినిస్టర్‌గారు పూర్తిచేయనివ్వండి. ఒక మంత్రి జవాబు చెప్పేటప్పుడు ఆయన జవాబు పూర్తి అయ్యేవరకూ ఉండండి. ఇలా మధ్యలో చేయడం మంచిది కాదు. Let the Minister completle his reply.

(అంతరాయం)

Sri N. Chandrababu Naidu:- He cannot dictate to the Chair.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am not dictating. I am making my submission to the Hon'ble Chair. Let the Minister complete his reply.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు చెప్పినట్లు జవాబు చెప్పమన్నప్పుడు జవాబు చెప్ప 6.30 మనాలి. మేము అదే పాటిస్తున్నాం. కానీ పరస్పరం ఇద్దైన తరువాత తమరు చంద్రబాబు నాయుడు అన్న తరువాత మైకు వచ్చింది. లేకపోతే మినిస్టర్‌గారు మాట్లాడినాకనే క్లారిఫికేషన్స్ గురించి వెయిట్ చేస్తాము. Since, Mr. Chandra Babu Naidu was given chance, let him speak Sir.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారు చెప్పినట్లు వి.పి.సింగ్ ప్రభుత్వం ఉన్నంతవరకూ ఈ దేశం బాగుంది. కానీ, చంద్రశేఖర్ ప్రభుత్వం వచ్చిన తరువాత, కాంగ్రెస్ వాళ్ళు సపోర్టు చేసినప్పటి నుండే ఆర్థిక పరిస్థితి ఇట్లా తయారు అయినది. వారు గొప్పలు చెప్పుకొంటున్నారు. రూపాయి విలువ 16 పైసలకు తగ్గించి విదేశీ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఈ రోజు దేశాన్ని తాకట్టు పెట్టి ప్రపంచబ్యాంకు నుంచి ఋణాలు తెచ్చి ఈ దేశాన్ని అభివృద్ధి చేస్తాం అంటున్నారు. దానికంటే అవమానము ఇంకొకటి లేదు ఈ రోజు మన బడ్జెటు కూడా ఐ.ఎం.ఎఫ్. డిక్టేట్ చేసే పరిస్థితి వచ్చింది. అదేవిధంగా ఇటీవల డంకెల్ ప్రతిపాదన వచ్చింది, దానిపైన రేజొల్యూషన్ పెట్టాము దానికి వ్యతిరేకంగా ఈ రోజు కేంద్రప్రభుత్వం పాస్ చేసింది. రాబోయేరోజుల్లో ప్రత్యేకంగా రైతులకు గానీ, మెడిసన్స్ విపరీతంగా పెరిగిపోతాయి. విదేశీ సంస్థలకు ఈ దేశాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీవల్లే వచ్చిందని చెపుతున్నాను. అధ్యక్షా, మాకు లీడర్స్ ఉన్నారు. మాకు డిసిప్లిన్ ఉంది. డి.కె.సమరసింహారెడ్డి చెప్పవలసిన పనిలేదు. మా డెప్యూటీ లీడర్ ఏమి చెప్పినా వినే పరిస్థితిలో సిద్ధంగా ఉన్నాము. ఆ పరిస్థితి కాంగ్రెస్ లోనే లేదు. నాలుగు సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు అయినారు. నాలుగవ ముఖ్యమంత్రి వస్తున్నాడు. అది వారు గుర్తు పెట్టుకోవాలని చెపుతున్నాను సార్.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఆ దేశాన్ని ఆయన తాకట్టు పెట్టి పూర్తిగా నాశనము అయిపోయింది. మేము మటుకు ఏ దేశాన్ని తాకట్టు పెట్టలేదు. మీరు తాకట్టు పెట్టుకొంటున్నారు. అమ్ముకొంటున్నారు. ఏమి చేసుకొంటున్నారో చేసుకొంటున్నారు. డ్రెస్సులు మారుస్తున్నారు, కమ్మలు పెట్టుకొంటున్నారు. తీసి వేస్తున్నారు. ఏమేమో చేస్తున్నారు. మీకు తప్ప మాకు కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, చంద్రబాబునాయుడు ఏ పార్టీలో ఉన్నా లాయర్‌గా ఉంటాడు, ఎందుకంటే ఆయన నేను ఇందిరాగాంధీ గారి పేరు చెప్పుకొని 1978 నుండి 82 వరకూ కాంగ్రెస్‌పార్టీ ఎం.ఎల్.ఏ.లుగా ఉన్నాము. నేను మనవిచేసేది

ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసినప్పుడు చంద్రబాబునాయుడు నేను ఎన్.టి.ఆర్.తో అయినా పోటీ చేయడానికి వెనుకాడనని స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మా పార్టీలో ఉన్నప్పుడు చాలా లాయల్‌గా ఉండి, మళ్లీ తెలుగుదేశం లోకి వెళ్లిన తరువాత అక్కడ కూడా లాయల్‌గా ఉన్నాడు. మళ్లీ ఇక్కడకు వస్తే అదే మాట మాట్లాడతాడు. అధ్యక్షా, దేశం సంగతి ఏమో కానీ....

(అంతరాయం)

అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే దేశం దివాళా తీస్తుందో లేదో తెలియదు కాని తెలుగు దేశం మాత్రం దివాళా తీసింది. ఈ ఎలక్షన్స్ అయిన తరువాత అని మనవిచేస్తున్నాను. శ్రీ పి.వి. నరసింహారావుగారు దేశానికి ప్రధాని అయిన తరువాత ఆయన తీసుకొన్న చర్యల వల్ల నవంబరు ఎలక్షన్స్‌లో మధ్యప్రదేశ్ ప్రజలు, హిమాచల్‌ప్రదేశ్ వారు, మిజోరాం వారు కాంగ్రెస్‌పార్టీకి అత్యధిక మెజారిటీతో గెల్పించిన సంగతిని వీరి దృష్టికి తెస్తున్నాను. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో కాంగ్రెస్ సీట్లు ఎక్కువగా పెరిగాయని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీయే దేశ ప్రజలను రక్షించ గల్గుతుందన్న నమ్మకాన్ని వారు ప్రకటించారు. తీర్పు నిచ్చారు. అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు చెప్పిందంతా మేము వింటున్నాం. వారు హిమాచల్‌ప్రదేశ్, మిజోరాం, ఢిల్లీ రెఫర్ చేయమనండి. అన్నిటికంటే ముఖ్యంగా దివాళీ తీసిన పరిస్థితిని అద్దం పట్టినట్లు మన్‌మోహన్‌సింగ్ రాజీనామా చూపిస్తున్నది దాని పరిస్థితి చెప్పుకోండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మన్‌మోహన్‌సింగ్ ఎందుకు రాజీనామా చేశారో ఇంకా వారికి తెలీదా ఏమి అధ్యక్షా.

(నవ్వులు)

జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్టు ఇస్తే దానిపై రాజీనామా చేయడం జరిగింది. గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైకోర్టు ఏడు ఛార్జీలు పెట్టి జడ్జిమెంటు ఇచ్చినా ఆయన రాజీనామా చేయలేదు అది ఎవరికి ** చేటో మీరే తేల్చాలి.

(అధికారపక్షం నుంచి "షేమ్, "షేమ్" అనే నినాదం)

అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే ఇప్పుడు భారతదేశంలో ఉన్న దక్షిణాది రాష్ట్రంలో ఉన్న బియ్యం, గోధుమలు, నూనెలు, పప్పుధాన్యాల విలువలు మన హైదరాబాద్ పట్టణంలోని ధరల విలువలు మీ దృష్టికి తెస్తాను.

హైదరాబాదు సిటీలో కిలో బియ్యం ఆరు రూపాయలు ఉంటే అదే మద్రాస్‌లో ఏడు రూపాయలు ఉంది. బెంగుళూరలో రు. 6.50 పైసలు ఉంది. త్రివేండ్రంలో 7.50 పైసలు.

ఉంది. గోధుమలు హైదరాబాద్‌లో రు. 6.50 పైసలు కిలో ఉంటే మద్రాసులో 7.50 పైసలు, బెంగుళూరులో రు.6.50 పైసలు [illegible]యిలో రు.7.00 ఉంది. అదే విధంగా శెనగపప్పు ఇప్పుడు 18.50 పైసలు [illegible] ఉంటే మద్రాసులో రు.19.00 ఉంది. అదే బొంబాయిలో రు.20.00 ఉంది. కందిపప్పు ఇక్కడ 16 రూపాయలు ఉంటే మద్రాసులో 18 రూపాయలు, బెంగుళూరులో 18 రూపాయలు, త్రివేండ్రంలో రూ.23.55 పైసలు ఉంది. అదే బొంబాయిలో 19 రూపాయలు ఉంది. గ్రౌండ్‌నట్ ఆయిల్ 32 రూపాయలు మన రాష్ట్రంలో ఉంటే మద్రాసులో 34 రూపాయలు, బెంగుళూరులో 33.20 పైసలు ఉంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారు చెపుతున్నది నేను వింటున్నానండి, నేను ఏమీ అనడం లేదు కాని - What is the comparison? బొంబాయిలో అన్నారు. మరి అక్కడ శరద్‌పవార్ ఉన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం మీరు ఎందుకు కంపేర్ చేసుకొంటున్నారు

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు దేశంలో ఉన్న పరిస్థితులు అంటే కొన్ని ఒక్కో రాష్ట్రంలోనే కాదు. మిగతా రాష్ట్రాలలో ఎవరి పరిపాలనలో ఉన్నా ఏమున్నా ఈ ధరలు ఎలా ఉన్నాయి అని సమాచారం అందించడానికి తప్ప బెంగాలులో ధరలు పెచ్చు ఉన్నాయండీ అని విమర్శించడానికి అనవమ్మ లేకపోతే రాజస్థాన్‌లోని ధరలు తెచ్చి మమ్మలను విమర్శించడానికి అనవమ్మ. అందుకని అవి ఏమి చెప్పకుండా మేము పరి పాలనలో ఉన్నదేశంలో మిగిలిన ప్రాంతాలలో ఎలా ఉన్నాయని చెపుతున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది ఆల్ ఇండియా ఫినామినా అని చెప్పమనండి. కాంగ్రెస్ గవర్నమెంట్ అయినా ఏ గవర్నమెంటు అయినా మేము ఏమి చేయలేకపోతున్నా మని చెప్పమనండీ, వి విల్ ఆక్సెప్ట్ ఇట్....

Chairman:- Well - it is only a comparison he is giving not to do anything other than that.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ కంపారిజన్‌తోబాటు పర్‌క్యాపిటా ఇన్‌కం బొంబాయిలో ఎంత? తమిళనాడులో ఎంత మన రాష్ట్రంలో ఎంత దయచేసి చెప్పమనండి. ఏదో విధంగా పర క్యాపిటా స్టేట్ డెట్ ఎంత మహారాష్ట్రలో ఎంత, తమిళాడులో ఎంత మనరాష్ట్రంలో ఎంతో చెపితే మీ లెఖ్ఖలు ఎంత పొడుగో మీకే అర్థమౌతుంది. వారికి ఆదాయం ఎక్కువ, కొనుగోలు శక్తి ఉంది. మనరాష్ట్రంలో ఆదాయం ఎంత కొనుగోలు శక్తి చెప్పమనండి. అదే అమెరికాలో 10 డాలర్లు ఉంటుంది వారి పర్‌క్యాపిటా ఇన్‌కం ఎక్కువ.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అదేవిధంగా ఉల్లిపాయల ధర బాగా పెరిగిపోయింది అనే చెపుతున్నారు, అది మన హైదరాబాదులో 5 రూపాయలకు కిలో ఉంది. మద్రాసులో రు.7 ఉంది. బెంగుళూరులో ఏడు రూపాయలు బొంబాయిలో 11 రూపాయలు ఉంది. ఈ విధంగా ఇతర రాష్ట్రాలలో లెఖ్ఖల్లోకానీ, గత సంవత్సరం కంటే కానీ, ఇంతకు ముందు కూడా ధరలు ఏవిధంగా ఉన్నాయో కంపేర్ చేస్తే 1989, 1993-94తో కంపేర్ చేస్తే పర్సంటేజీ పెరిగింది అని చెప్పడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేసేది రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజలకు నిత్యావసరం అయిన వస్తువులు ఎప్పటికప్పుడు దొరికేటట్లు, అమ్మేట్లుగా శాయశక్తులా పనిచేస్తున్నాం. 1983 కన్నా ముందు శ్రీ విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రానికి కావలసినంత కరెంటు ఉండేది. ఇంకా బయటి రాష్ట్రాలకు కూడా యిచ్చేవాళ్ళు. 1983 తరువాత టి.డి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారి 7 సంవత్సరాల పరిపాలనలో రేట్ల పరిస్థితీ, కరెంటు పరిస్థితిలో కూడా మార్పులు వచ్చాయి. కరెంటు ఏ సమయంలో ఎంతసేపు ఎక్కడ పోతుందో అన్నది తెలియకుండా పోయింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకునే ప్రజలంతా వారి 7 సంవత్సరాల పాలనకు విసుగు చెందినవార్మై ఎన్నికల్లో తిరిగి కాంగ్రెసు వారిని గెలిపించారు. వారు మానిఫెస్టోలో సింగిల్ టాక్స్ పెడతామని చెప్పారు. రేపు ప్రజలు మళ్ళీ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెసునే గెలిపిస్తారని నేను చెపుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెపుతున్నాను.

Chairman:- Mr. Chandra Babu Naidu, you have completed your chance-you have already explained all the points.

Sri N. Chandrababu Naidu:- Sir, he is giving only the figures of rice, ground-nut etc., ఇప్పుడు టర్నోవరు టాక్సువల్ల ధరలు పెరుగుతాయి. మరి ఆ విషయం గూర్చి అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు. వారు సమాధానంలో ఒక బియ్యం గూర్చి మాత్రమే చెప్పారు. వేరుశనగనూనె, పప్పు ధాన్యాలు, వెల్లుల్లి ఈ 4 ధరలూ చెప్పారు. ఈ నాలుగూ మొత్తం ధరలు కాదు. అన్ని వస్తువుల ధరలూ చెప్పాలి. టర్నోవరు టాక్స మూలంగా ధరలు పెరుగుతాయని ఆ రోజు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, కమర్షియల్ టాక్స మినిస్టర్ అన్నారు. ఒప్పుకున్నారు. ఈ టాక్సుమూలంగా బియ్యంధర 100 రూపాయలు పెరిగింది. వంటనూనె ధరలు పెరిగాయి. ఆ విధంగా టర్నోవరు టాక్స మూలంగా బియ్యం 8 రూపాయల కేజీ 12 రూపాయలకు పెరిగింది. చక్కెర 11 రూపాయలు కేజి 13 రూపాయలకూ, గోధుమపిండి 8 రూపాయలది 11 రూపాయలకు పెరిగింది. కందిపప్పు 17 రూపాయలు ఉండేది. 19 రూపాయలు అయింది. సీలింగ్ ఫ్యాన్ 885 రూపాయలు వుండేది. ఇప్పుడు 920 రూపాయలు అయింది. ఈడ్వబుల్ ఆయిల్ 566 నుంచి 685 రూపాయలు అయింది. టర్నోవరు టాక్స వేసిన తరువాత గవర్నమెంటు ఆదాయం పడిపోయింది. ఎందుకంటే, ట్రేడర్స్ వేరువేరుగా అక్కౌంట్స్ మెయిన్‌టేన్ చేయడం జరిగింది. ముఖ్యంగా వారు టర్నోవరు టాక్స ఉంటుందని 4, 5 అక్కౌంట్స్ చూపించి, బుక్స్ మెయిన్‌టేన్ చేసి ఈ టాక్సును ఎగ్గొడుతున్నారు. దానితో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం పడిపోయింది. వాడకందారుప్కై భారం పడింది. తరువాత ధరలు పెరిగాయి. నేను కామెంట్స్‌ను చేశాను. వాటికి మీరు సమాధానం చెప్పాలి. తరువాత జూలై 17వ తారీఖున ఆర్డినెన్స్ తెచ్చారు. ఇప్పటికి 4, 5 నెలలుగా పన్ను వసూలు చేస్తున్నారు. అయితే ఈ 5 నెలలుగా ప్రభుత్వాదాయం తగ్గిన మాట వాస్తవ మేనా? ఆదాయం 20 శాతం పడిపోయింది. మరి దానిపైన మీరు ఏమి యాక్షను తీసు కుంటున్నారు? ఈ ఆదాయం పడిపోవడం నిజం అయితే యిక మీ చేతుల్లలో ఏమీ లేదు.

మీరు ఏమీ వేయలేరు. కనుక టర్నోవరు టాక్స్‌ను విత్‌డ్రా చేసుకుంటే, రాజా చెల్లయ్య కమిటీ ఉంది. అది వచ్చాక కావాలంటే మళ్ళీ ఆలోచించుకోవచ్చు. ట్రేడర్స్ కూడా రెడీగా ఉన్నారు. మీకు 300 కోట్ల రూపాయలు యివ్వడానికి, మీకు ఆదాయం వస్తుంది. ఈ హరాస్‌మెంట్ పోతుంది. ధరలు తగ్గుతాయి. ఈ విషయాలకు నాకు సమాధానం చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను బియ్యం, పప్పుధాన్యాలు, నూనె గురించి చెప్పడం జరిగింది. యివన్నీ 1992 రేట్లు, 1993లో వున్న వాటిని చెపుతాను. బియ్యం సూపర్ ఫైన్ 1992లో 7.48 వుండేది. ఈ రోజు అది 7.18గా ఉంది. అలాగే కామన్ రైస్ 1992లో 5.86 వుంటే యిప్పుడు 5.84 వుంది. బన్సీ గోధుమలు 6.59 పైసలు...

(అంతరాయం)

అధ్యక్షా, ఇప్పుడు నిత్యావసర వస్తువులపై టర్నోవరు టాక్స్ ఎఫెక్టు ఏమీ లేదు. కొన్ని కొన్ని వస్తువులకు టర్నోవరు టాక్స్‌కూ సంబంధం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- టర్నోవరు టాక్స్ వేసిన తరువాత ధరలు పెరిగాయా లేదా? ప్రభుత్వాదాయం పడిపోయిందా లేదా? స్పెసిఫిక్‌గా ప్రశ్న వేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు: దీనికి సమాధానం రోశయ్యగారు గానీ, ప్రభాకరరావుగారు గానీ చెప్పాలి. డబ్బు ఎంత వచ్చింది? ఎంత ఆదాయం తగ్గింది అన్నది చెప్పాలి. లేకపోతే అన్యాయం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, ఈ టర్నోవరు టాక్స్ వేయడం వల్ల ఆదాయం పడిపోవడం అన్నది వాస్తవం కాదు. శ్లాక్ సీజన్స్ కొన్ని వుంటాయి. శ్లాక్ మంత్స్ కొన్ని వుంటాయి. అలాంటప్పుడు ఆదాయం తగ్గుతూ వస్తుంది. నవంబర్, అక్టోబరులో ఆదాయం తగ్గుతుంది. హార్వెస్టు అయిపోయిన తరువాత అంటే యిప్పుడు డిసెంబరు, జనవరులో ఆదాయం బాగా ఉంటుంది. ఇది సప్లై డిమాండు వల్ల తప్ప ఆదాయంలో హెచ్చుతగ్గులు మీరన్నట్లు వ్యాపారస్థుల మూలంగా కాదు. మీరు వ్యాపారస్థులకు గొప్ప సర్టిఫికేట్ యిచ్చారు. ఏదో కొంతమంది తప్పు చేయవచ్చు. అందరూ, ఎప్పుడూ తప్పు చేయరు. ఆదాయం తగ్గడం కేవలం టర్నోవరు టాక్స్‌ద్వారానే జరగదు. 2 లక్షల 53 వేల మంది ట్రేడర్స్ వుంటే ఈ రాష్ట్రంలో కేవలం 40 వేల మంది మాత్రమే టర్నోవరు టాక్స్ పే చేసే వాళ్ళున్నారు. అంటే 83 శాతం అవుతుంది. నేను యిచ్చేది అథెంటిక్ ఇన్ఫర్మేషన్. I am informing you with authority - I am talking with authority Mr. Chandra Babu Naidu.

Chairman:- OK...OK....

అంతరాయం

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ నెలలో ఎంత ఆదాయం వచ్చిందో చెప్పండి. అగ్రికల్చర్ ఆపరేషన్స్ వుంటాయి. కాబట్టి కొంత ఆదాయం వస్తుంది అంటున్నారు. పోయిన సంవత్సరం ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చింది? ఈ ఆదాయం కరెస్పాండింగ్ మంత్స్‌కు అంటే జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులలో ఎంత ఆదాయం వచ్చిందో చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- ఇప్పుడు నా దగ్గర ఇన్ఫర్మేషను లేదు. నేను చెప్పే ఇన్ఫర్మేషన్ మీకు నచ్చదు. మొత్తం రాష్ట్రంలో 2 లక్షల 53 వేల 771 మంది ట్రేడర్స్ ఉన్నారు. అందులో అందరు ట్రేడర్సు టర్నోవరు టాక్సు చెల్లించరు. అలాంటి అవసరం అందరికీ ఉండదు. ఒక లక్ష లోపు వ్యాపారం చేసేవారు ఒక లక్షా 11వేల 330 మంది వున్నారు. వాళ్ళకు టర్నోవరు టాక్సు లేదు. రెండు లక్షలలోపు వ్యాపారం చేసే వారు 40వేల 835 మంది వున్నారు. వారికీ టర్నోవరు టాక్సు లేదు. 3 లక్షల లోపు వారు 21వేల మంది వున్నారు. 3 లక్షల నుంచి 5 లక్షల లోపు వారు 15 వేల 425 మంది వున్నారు. 5 లక్షల నుంచి 7 లక్షల లోపు వారికి కూడా టాక్సు లేదు. వారు 17వేల 480 మంది వున్నారు. 10 లక్షలపైన వారు కేవలం 28 వేల మంది వున్నారు. 50 లక్షల వరకూ వున్నవారు ఒక కోటి లోపు వ్యాపారం చేసే వారు వున్నారు. వాళ్ళు 6,800 మంది వున్నారు. ఒక కోటి పైన వారు 6,400 మంది వున్నారు. మొత్తం మన రాష్ట్రంలో టర్నోవరు టాక్సు పే చేసే వారు 40వేల మంది మాత్రమే ఉన్నారు. ఇది వాస్తవ పరిస్థితి.

It is not a jugglery of figures - these are authenticated figures.

Sri K. Vidyadhara Rao:- cascading prices మీదనా చెల్లా రాజయ్య కమిటీ....

(అంతరాయం)

Sri K. Prabhakara Rao:- That is why we have referred the matter to Raja Challiah. We are expecting that report now. After it's receipt, we will take proper action - Our Chief Minister has got a broad vision. That is why he has appointed the Committee to rationalise the taxation structure itself. Sir, this is the first time in India - it is taken for the first time. No where in India such action is taken.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the multi-point rnover tax is not on the dealer, it is on the commondity. e whole GST Act Scheme is on the commodity. The prices of e commodities are rising because of the economic transactions om place to place and the cascading effect of the taxes is ..lt on the commodities. Our agitation is that because of the cascading effect of taxes on the commodities, the prices are rising. Normally, a commodity has to pass through four stages of transaction and the GST allows taxation on either purchase

or sales. Since the multi-point turn-over tax is at both the stages, the commodity suffers taxation at four stages....

Chairman:- The Minister will answer all the questions.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, allow me to seek the clarification. The Government has gone on record on numerous occasions quoting commodities which become declared goods under section 14 of the Central Sales Tax act 1956 (Central Act 74 of 1956). Here, the State Government does not have the power to tax even a quarter or a half a per cent more than four per cent. Can the Minister enlighten us of atleast one commodity which do not come under this or do not suffer because of multi-point turnover tax? The cascading effect of taxes has made miserable the.....

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, ఇప్పుడు రైజింగు ప్రైసెస్ గురించి డిస్కషన్· ఈ డిస్కషన్‌లో అనేకమైనటువంటి యాంగిల్సు వచ్చినాయి· ప్రత్యేకంగా కాన్‌సెంట్రేషన్ చేసి టర్నోవర్ టాక్సు అది ఎక్కడెక్కడ పడుతుందని ఏరకంగా ధరలు పెరుగుతున్నాయి అంటే కొన్ని ప్రత్యేకంగా షెడ్యూల్డు గూడ్సు మీద ఉన్నటువంటి పరిస్థితి వివరించారు· Can the Minister enlighten us? ఇది ఎలా సబబు అవుతుంది·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఆయన అన్నది ఏమిటంటే

These goods which do not come under Sales Tax. You show us a one commodity which this Government has not taxed.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, తమరు ఒకసారి చూడండి ఉదయం 1-30 గంటలు చర్చించాము· ఇప్పటి వరకు 2-30 గంటలు అయినది మొత్తం నాలుగు గంటలు అయినది· మామూలు ఒక ఇష్యూ నాలుగు గంటలు చర్చించి పొద్దున్న చేసుకోవలసిన గవర్నమెంటు బిల్సు సాయంత్రం చేద్దాము అన్నారు· దయచేసి ఇప్పుడు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను· క్లారిఫికేషన్ Don't make it a general debate. ఒక్క ప్రైస్ రైజ్ గురించి అడిగారు· మంత్రిగారి దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారం ఈ రాష్ట్రంలో దేశంలో ఉన్నటువంటి పరిస్థితి చెప్పారు· let us go to the other business.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ధరలు పెరిగినాయని మా అభిప్రాయం· ధరలు పెరగలేదని వారు అంటున్నారు· టర్నోవర్ టాక్సు తరువాత మరింత ధరలు పెరిగినాయని టర్నోవర్ ట్యాక్సు విత్‌డ్రా మీద చెప్పండి·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, ఆ ఇష్యూని శ్రీ నాగేశ్వరరావు క్లియర్ చేసి చెప్పారు· శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు చాలా స్పష్టంగా ముఖ్యంగా రాజా చెల్లయ్య కమిటీ అపాయింటు చేశామని He is on expert, known expert in the country

వారి నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది· దీనికి తోడు శ్రీ చంద్రబాబునాయుడు ఒకమాట చెప్పారు నాకు తెలియదు మీకు రావలసిన ఆదాయం పన్నుల రూపంలో రావడం లేదని చెప్పారు· ఇ

ఇన్నీ తప్పనిసరిగా రాష్ట్ర మంత్రివర్గం మనస్సులో పెట్టుకుని తగు సమయంలో నిర్ణయం తీసుకుంటామని మరొకసారి మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ ఆదాయం తగ్గడానికి కారణం ఈ వ్యాపారాన్ని స్ప్లిట్ చేస్తున్నారు. 10 లక్షల రూపాయలు మీద మాట వాస్తవం. ఈ రకంగా విభజించి తీసుకోవడం వల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రావడం లేదు. అందులో అవినీతి చోటు చేసుకుంటుంది. మందుల విషయం చెబుతాను నేను నెక్కల్ అనే కాప్సిల్స్‌రోజు వేసుకోవాలి. పూర్వం 2.75 పైసలు ఉంటే ఇవాళ ఆ కాప్సిల్స్ 5.95 పైసలు అంటే పూర్వం రోజు 18 రూపాయలు ఖర్చుపెడితే ఇప్పుడు 36 రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తుంది. ఇవి అన్నీ అట్లా పడుతున్నాయి. ఒకచోట నుంచి ఒకచోటికి చేతులు మారిన కొద్దీ మల్టీపుల్ ట్యాక్స్ పడుతుంది. ఇది అమలు జరుగుతుంది. గౌరవనీయులు శ్రీ రోశయ్యగారు చెప్పినట్లు రాజా చెల్లయ్య కమిటీ సిఫార్సు చేస్తుందని చెప్పారు. మీరు ట్యాక్స్ వేయాలి ఆదాయాన్ని పెంచుకోవాలి. మల్టీపుల్ ట్యాక్స్ ఉండకూడదు. సింగిల్ పాయింటు మీద ట్యాక్స్ ఉండాలి. అది వచ్చేదాకా టర్నోవర్ ట్యాక్స్‌ని ఆపుచేయండి చెప్పి ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంది రెండోవైపు అవినీతి పెద్ద ఎత్తున చోటు చేసుకొంటుంది. ఏ రకంగా అంటే ఆదాయం 10 లక్షల రూపాయలు ఉంటే 5 లక్షల రూపాయలకు కుదించారు. ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. కాబట్టి ప్రభుత్వం దీనిని ఆలోచించి ఇప్పటికైనా ఆలోచించి రాజాచెల్లయ్య కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత సిఫార్సు అమలు చేయండి అప్పటి దాకా అమలు కాకుండా చూస్తారా?

Sri K. Prabhakara Rao:- Sir, this turnover tax is not a unique feature of Andhta Pradesh. It is an established practice in Karnataka having been introduced 12 years back.

12 సంవత్సరాల క్రితం టర్నోవర్ ట్యాక్స్ కార్నటక రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. అక్కడ సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. It stood the scrutiny of the Supreme Court. మూడువారాల క్రితం నేను బెంగుళూరు వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రిగారిని (శ్రీ మొయిలీ) కలిసాను. టర్నోవర్ ట్యాక్స్ మీ రాష్ట్రంలో ఏ విధంగా ఉంటే దీనిమీద ఏ విధమైన యాజిటేషన్ కాని గందలగోళం కాని లేదు. హ్యాపీ అని చెప్పారు. మాకు రావలసిన ఆదాయం వస్తుందని చెప్పారు. ఎక్స్‌పెండిచర్ ఏదైతే ఉన్నదో చాంపియన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఆదాయం తగ్గితే మాకు బాధ ఉంటుంది. డబ్బు తగ్గకుండా ఎక్కువ సంపాదించవలసిన బాధ్యత మాకు ఉంటుంది. It is not a unique experiment in Andhra Pradesh. We are taking a cue from other States. We are also more anxious to get more money. You are not alone in this. తప్పకుండా మీరు ఇచ్చినటువంటి మంచి సలహాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. I am verymuch thankful to you for the good suggestions you have made.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Minister has told us that turnover tax is not new. Sir, the turnover tax is everywhere, but multi point tax is there in Andhra Pradesh. The other States that are mentioned have turnover tax, but that is single point. Is it not a fact that 33.4 per cent of GDP is paid towards debt. servicing of Government and 12 crores as debt payments of the State Government and 330 Crores of the Central Government? Does not that contribute to inflation? Does not that reduce the manoeuvrebility of both the Central and State Governments in checking the prices?

Chairman:- You are making a statement once again.

Sri P. Ashoka Gajapathi Raju:- I am asking a question. Does is not.....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, క్లారిఫికేషన్‌కూడా ఇవ్వరా?

Chairman:- You have taken ten to fifteen minutes and once again you are making a statement.

Sri P. Ashoka Gajapathi Raju:- Does is not preclude the Government of India or the State Government from controlling the prices? Please tell us. Another important point is multi point turn over. We also have turnover tax when I was the Minister.

Sri A. Dharma Rao:- Sir, we are not discussing the turnover tax Bill. It is not before us. This discussion is about....

Sri P. Ashoka Gajapathi Raju:- Does it not have its effect....

Sri A. Dharma Rao:- In a developing country, rise in prices is inevitable. It is a normal phenomena. There is increase in prices ever since 40 years. There is nothing new in it. We are not discussing turnover tax Bill now. This subject can be closed and we can go to other business.

7.00 రా. ఛైర్మన్:- రాజుగారు పదిహేను నిమిషాలు మాట్లాడారు. వైండింగ్ అప్ అని తరువాత క్వశ్చన్ అడిగారు....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, టర్నోవర టాక్స్ అన్ని రాష్ట్రాలలో వున్న మాట వాస్తవమే. కాని యితర రాష్ట్రాలలోసింగిల్ పాయింటు మీద వుంటే మనరాష్ట్రంలో మల్టీ పాయింటు మీద వుంది. అది వాస్తవం కాదా? దానికి సమాధానం చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

ఇది న్యాయమా? తెలియని విషయాలు తెలియజెపితే అర్థం చేసుకోకపోతే ఎట్లా?

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, యిప్పటివరకు గంటల తరబడి వాదప్రతివాదాలు, ఎలిగేషన్సు కౌంటర్ ఎలిగేషన్సు జరిగాయి...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోకగజపతి రాజు:- నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

శ్రీ యం. ఓంకార్:- ఇంతసేపు జరిగిన చర్చల తరువాత బయటకు వెడితే, ఎవర్నైనా, పెరిగిన ధరలు తగ్గించడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుందని అడిగితే, ఏమి చెప్పమంటారో చెప్పండి.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- అధ్యక్షా, ఇంతకుముందే చెప్పాను. నిత్యావసర వస్తువుల ధరలు గత సంవత్సరము ఏవిధంగా వుండెనో అదేవిధంగా వున్నవని మనవిచేస్తున్నాను. టర్నోవర్ టాక్స్ గురించి చెల్లయ్య కమిటీ వేయడం జరిగింది. వారి కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత తగిన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

Chairman:- Let us go to the Bills.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we do not understand what the Minister is talking about. We are not asking about Raja Challaiah Commission recommendations. We are asking a simple question. Does not the multi-point turnover tax contribute to price hike because of the cascading effect? If it is not a fact, I don't want to rpess the Government. If it is a fact that the cascading effect adds to the price rise, will this Government withdraw the multi-point tax till the Raja Challaiah Commission submits its report?

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, రాజా చెల్లయ్యగారితో కమిటీని వేయడం జరిగింది. ఈ రోజు కూడ వారు యిక్కడికి వచ్చారు. ఈ రాష్ట్రములో వుండే వేరియస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘాల పెద్దలను కలుసుకోవడం జరిగింది. వారి

యిబ్బందులను తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం, ఇంటీరియం రిపోర్టు టర్నోవరు టాక్స్‌మీద యివ్వమని కోరడం జరిగింది. కాని అంతవరకు దీనిని ఎబేయన్స్‌లో పెట్టడం సాధ్యం కాదు. మీకు తెలుసు. ఈ ప్రభుత్వం రేసోర్సెస్ మొబిలైజ్ చేసుకోడానికి వేరియస్ టాక్సేషన్ మెజర్స్ తీసుకొని 1200 కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి అనేక రకాల టాక్సెస్ వేయవలసిన అవసరం వుంది. మీరు కూడ ప్రభుత్వకష్టాలను అర్థం చేసుకొని ప్రాగ్మెటిక్ ఎప్రోచ్‌తో మాట్లాడాలి. Opposition for opposition sake అనేది గాకుండా రెస్పాన్సిబుల్‌గా చెప్పండి. విమర్శ కొరకు విమర్శ చేయడం కాదు. అందుకని, దీనిని ఎబేయన్స్ పెట్టడంవల్ల లాభం లేదు. We will get the Report from Raja challaiah Committee. *

Chairman:- Now Municipal Bill

(Interruptions)

I am giving this last opportunity to the Deputy Leader of Opposition.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈ క్యాస్కేడింగ్ రేట్స్ వల్ల....

Sri K. Prabhakar Rao:- Sir,I have clearly spelt out. I am not in a position to answer any more.

Sri N. Chandrababu Naidu:- Why?

Sri . Prabhakar Rao:- It is nothing but repetition and I have already spelt out.

(Repeated Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- నా ప్రశ్న విన్న తరువాత వారికి అంగీకారం అయితే చెప్పమనండి.

Sri K. Prabhakar Rao:- So much of Government business is there and so many Bills are to be considered.

శ్రీ కె. విద్యాధరరావు:- టర్నోవర్ టాక్స్ వల్ల రేట్లు పెరిగాయనే నిదర్శనం - గవర్నమెంటు ఆఫ్ ఇండియా పెట్రోలు కంపెనీలు మూడు వున్నవి. వారు స్పష్టంగా చెప్పారు. టర్నోవరు టాక్స్ విధించినప్పుడు కంజ్యూమర్స్‌మీద భారం పడబోదని, కాని తమకు తెలుసు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఓపెన్‌చేసే పెట్రోలు కంపెనీలే లీటరుకు 62 పైసలు పెంచిన మాట వాస్తవం కాదా?
Becasue of multi point turnover tax...

ప్రభుత్వ బిల్లులు

(1) 1993 భారతీయ భాగస్వామ్య (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు.

Chairman:- Now Government Bills.

(Interruptions)

Sri A. Dharama Rao (Deputising the Minister for Mining):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1993."

Chairman:- Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(Repeated Interruptions)

(2) ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల బిల్లు.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Corporations, Bill, 1993 be taken into consideration.'

Chairman:- Motion moved.

(Cries of 'Shame, Shame' from Opposition)

లఘుచర్చ:

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను స్పష్టంగా ఒక క్వశ్చన్ వేశాను. I have clearly asked one question. It is about the effect of turnover tax on the prices. We are appealing this Government. ఇందులో అనేక అవకతవకలు వున్నవి. మీరు రాజా చెల్లయ్య కమీషను వేశారు. దాని రిపోర్టు వచ్చేవరకు దీనిని ఎబేయన్స్‌లో పెడతారా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మా విజ్ఞప్తి ఒకటి. టర్నోవర్ టాక్సువల్ల ధరలు పెరిగాయని మేము చెప్పాము. మంత్రిగారు దానిని విత్‌డ్రా చేసుకొనడానికి సిద్ధంగా లేరు. కాబట్టి దానికి నిరసనగా మా పార్టీ సభ్యులం వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము చెప్పినవాటిని ప్రభుత్వం కన్సిడరేషనులోకి తీసుకొనడానికి సిద్ధంగా లేదు కనుక మేము దానిలో భాగస్వాములం కాము.

దానికి మా పార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము·

(సి·పి·ఎమ్· గౌ·సభ్యులు వాకౌట్ చేశారు·)

(ఇంటరప్షన్స్)

(శ్రీ సి· నర్సిరెడ్డిగారు కూడా సభనుంచి వాకౌట్ చేసిరి)·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, కేవలం మెజారిటీ ఉందనే అభిప్రాయంతో పాస్ చేసుకోవాలనే ఆలోచన ప్రజాస్వామ్యానికి మంచిది కాదు· ఈనాడు ఈ టర్నోవర్ టాక్సువల్ల–మల్టిఫుల్ టాక్సువల్ల సామాన్య ప్రజానీకం మీద ఏవిధంగా ధరవరలు పెరుగుతున్నాయో మేము చెప్పాము· కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది· అక్కడ ఆర్థిక శాఖామాత్యులు స్పష్టంగా చెప్పడం జరిగింది· కాంప్లికేషన్ ఆఫ్ టాక్సేషన్ ఉండకూడదు· సింప్లిసిటీ ఆఫ్ టాక్సేషన్ మెతడ్ ఉండాలి· సామాన్యునికి అవగాహన కలిగే విధంగా ఉండాలి అని చెప్పడం జరిగింది· ఈనాడు రాష్ట్రప్రభుత్వానికి దాని ఫలితాలు రాలేదు సరికదా, మల్టిఫుల్ టాక్సేషన్‌వల్ల ప్రతి వస్తువుమీద ధరలు పెరుగుతున్నాయి· సామాన్యునికి ధరలు పెరుగుతున్నాయి· రాజా చల్లయ్య కమిటీని అప్పాయింటు చేసామని మీరే చెప్పారు· ఎందుకు అప్పాయింటు చేశారు? అందులో లేకున్నా ఉందని, దీనివల్ల ప్రజలకు ఇబ్బంది ఉందని, దీనివల్ల అనేక వర్గాలకు ఇబ్బంది కలుగుతున్నదనే అభిప్రాయంతో దానిని పరిశీలన చేయడానికి రాజా చెల్లయ్యకమిటీని వేశారు· మీరు వేసిన మల్టిఫుల్ సిద్ధాంతం ఏద్నైతే ఉందో దానివల్ల ఈనాడు స్పష్టంగా ధరలు పెరిగాయి· అది ఈనాడు మీకు స్పష్టంగా కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది· కనుక దయచేసి రాజా చెల్లయ్య కమిటీ రిపోర్టు —

Chairman:- It is very clear.

(Interruptions)

Chairman:- No. Motion moved. Discussion on bill. శ్రీ విద్యాధరరావుగారూ–మునిసిపల్ బిల్లుమీద మాట్లాడండి·

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు టాక్సు పెంచండి· రాష్ట్రానికి ఆదాయం అవసరం· సింగిల్ పాయింటుమీద పెంచండి·

Chairman:- No. Discussion on the Bill.

Sri A. Dharma Rao:- He cannot make a general speech and it should not go on record. Number of times the matter has been spoken and number of times the facts are repeated. We are not discussing on turnover tax bill now. The turnover tax issue is under consideration of an expert now. This is not

the appropriate time to discuss it in detail. Therefore, the Hon'ble Member may kindly understand it and co-operate for transaction of further business.

Sri K. Vidyadhara Rao:- The Trade has come forward. కాంప్లికేషను లేకుండా, సామాన్య ప్రజలకు అర్థం అయ్యేవిధంగా, ధరలు అదుపులో పెట్టే విధంగా మీకు 300కోట్లు ఇస్తామని అంటే మీకు ఇబ్బంది ఏమిటి? The intention of the Government is to raise additionally Rs. 200 crores only; whereas the traders have come forward to give Rs.300 crores.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, విద్యాధరరావుగారు ఇంజనీరు, మేము లాయర్లు తప్ప టాక్సేషను ఎక్స్‌పర్ట్సుము కాము. ఆల్ ఇండియా టాక్సు ఎక్స్‌పర్ట్‌ను అప్పాయింటు చేసాము దీనికోసం. ఆయన ఎడ్వయిజ్ తీసుకొని ప్రజలకు ఉపయోగం ఉండేట్లు, గవర్నమెంటు ఆదాయం దెబ్బతినకుండా చూసేవిధంగా, వర్తకులకు కష్టం లేకుండా ఉండేట్లుగా నిర్ణయం తీసుకొనడం జరుగుతుంది. దాని విషయంలో ఇక్కడ అనవసరంగా సమయం వ్యర్థం చేయవద్దని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు: మీరు అంతవరకు ఎబెయన్సులో పెట్టండి.

శ్రీ ఎ. ధర్మారావు:- ఈ సభ్యులందరికంటే బెటర్ నాలెడ్జి ఉన్న బెస్టు ఎక్స్‌పర్ట్సను అప్పాయింటు చేసాము. అటు వర్తకులకు ఇబ్బంది లేకుండా, ప్రజలకు భారం పడకుండా, ఇటు గవర్నమెంటు ఆదాయం దెబ్బతినకుండా ఉంటే సూత్రాన్ని బెస్టు ఎక్స్‌పర్ట్ నుంచి తీసుకోవాలని చూస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- విద్యాధరరావుగారు, చంద్రబాబునాయుడు గారు kindly take your seats. Mr. Chandrababu Naidu, please hear me. Mr. Vidyadhara Rao, please hear me. The Government gave sufficient answer, The Government very clearly said that they give sufficient Clarifications on this discussion. You cannot expect more than that. If you go on giving lectures the Ministers are not prepared to give further anawers.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రయిస్ రైజ్ అరెస్టు చేయడానికి ఏమి చేస్తున్నారో చెప్పండి. మేము బైటకు వెళితే ప్రజలకు చెప్పడానికి ఏమి చేస్తారు?

Chairman:- That is not the way. I have given a lot of time to you. Be contented with that.

38. Sri N. Yethiraja Rao and
39. Sri N. Prasanna Kumar Reddy."

Chairman:- Motion moved. The question is:

"That all the T.D.P. Members except Sri K. Vidyadhara Rao, Deputy Leader, who are standing and obstructing the proceedings of the House as shown below be suspended for the rest of the session.

1. Sri Nerella Anjaneyulu,
2. Sri Kolla Appala Naidu,
3. Sri R.S.D.P. Appala Narasimha Raju,
4. Smt. P. Arunamma,
5. Sri P. Ashoka Gajapathi Raju,
6. Sri P. Chalapathi Rao,
7. Sri V. Chander Rao,
8. Sri N. Chandrababu Naidu,
9. Sri M. Damodar Reddy,
10. Sri L.B. Dukku,
11. Sri B. Gopala Krishna Reddy,
12. Sri P. Kanaka Sundara Rao,
13. Sri Y. Krishnamurthy,
14. Sri B.V. Mohan Reddy,
15. Sri Mutyam Reddy,
16. Smt.D., Nagavali,
17. Sri G. Nagi Reddy,
18. Sri P. Narayanaswamy Naidu,
19. Sri K. Nooka Raju,
20. Sri T. Penchalaiah,
21. Smt. K. Prathibha Bharathi
22. Sri M. Raghuma Reddy,
23. Sri Nimma Raja Reddy,
24. Sri K. Ramachandra Raju,
25. Sri Ch. Ramachandra Rao,
26. Sri N. Ramakrishna Rao,
27. Sri N.K. Ramakrishna Reddy,
28. Sri B. Satyanarayana Murthy,
29. Sri S. Satyanarayana Rao,
30. Sri N.Sivaramakrishna Prasad,
31. Sri D. Sivarama Raju,
32. Dr. P. Subbaiah,
33. Sri K. Subbarayudu,
34. Sri K. Subba Reddy,
35. Sri A. Sudarshan,
36. Sri M. Venkateswara Rao,
37 Sri S. Venkateswara Rao,
38. Sri N. Yethiraja Rao, and
39. Sri N. Prasanna Kumar Redd

(Pause)

The motion was adopted.

Chairman:- Marshals will remove them from the House, except Sri Vidyadhara Rao Garu.

(ఇంటరప్షన్స్)

Let them move.... Discussion on the Bill please....Mr. Omkar...

శ్రీ కె. విద్యాధరరావు:-

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారూ, రిక్వెస్టు చేస్తున్నానని పదే పదే చెప్పాను. మీరు నిన్నటి నుండి ఈ సభా కార్యక్రమాలు జరగకూడదని ఒక నిర్ణయం తీసుకొని వచ్చారు. వారి నిర్ణయాన్ని అమలు చేయడానికి ఇది చేస్తున్నారు. సభ నడవనీయకుండా చేస్తున్నారు. చాలా ఓపికగా ఎంత ఓపికతో వుండాలో అంత ఓపికతో వున్నాము.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా.

Chairman:- No point of order..

Sri K. Vidyadhara Rao:- You have been directed by the ruling party...

(Interruption)

Sri K. Rosaiah:- I have made a request...I am not a man to give directions.
వారికేకాదు, మీకుకూడా ఇవ్వను. మాకా అలవాటులేదు. మీలాగా అదిరించడం, బెదిరించడం నేనునేర్చుకోలేదు. నేను డైరెక్షన్ ఇవ్వడం నాచేతకాదు.

I am only making an appeal to the Chair. ...Through the Chair I am making an appeal to you..మీరు కూడా సభాకార్యక్రమాలను నడుపుకోడానికి దోహదము కలిగించండని వినయపూర్వకంగా అడుగుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, శాసనసభా కార్యక్రమాలను సమావేశపరచమని వాళ్ళు తరచుగా డిమాండు చేస్తూ వస్తున్నారు. సమావేశాన్ని ఏర్పాటు చేయగానే శాసన సభను నడవనీయకుండా, ప్రతి రోజూ రూల్సుకు విరుద్ధంగా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, అజెండాకి విరుద్ధంగా ఈ విధంగా అబ్‌స్ట్రక్టు చేసి, సమయాన్ని వ్యర్థం చేసి, ఇతర సభ్యుల హక్కులను కూడా హరింపజేస్తున్నారు. They are holding the House to ransom.. Not only today, everyday they are doing it. It is the most unfortunate thing that the main opposition has taken this most apprehensible stand....

Sri K. Vidyadhara Rao:- Point of order, Sir.

Chairman:- What is your point of order?

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- You cannot deny my right of point of order. Just now my colleagues have been named in such a haste ప్రజాస్వామ్యాన్ని హాస్యాస్పదం చేసేవిధంగా ప్రతిపక్షాలను బయటకు పంపించాలనే ఆలోచనతో 7.30 గంటలకు ఆలోచన లేకుండా నేను అడిగిన దానికి సమాధానము చెప్పాలి. దానికి ఈవాళ చర్చ 4.30 గంటలకు జరగాలని అన్నారు. వాస్తవంగా చర్చ జరిగింది. ధరవరల పెరుగుదల మీద చర్చ జరిగిన మాట వాస్తవమే. ఈ ధరవరల పెరుగుదలపై ఒక సూచన అయినా చేశారా అంటే, దానికి సమాధానము చెప్పకుండా, మమ్మల్ని బయటికి పంపించి నంత మాత్రాన సమస్య పరిష్కారము కాదు. అది నేను ప్రశ్నిస్తే, లెజిస్లేచర్ మినిష్టరుగారు మీకు డైరెక్షన్ ఇస్తారా? నో పాయింటాఫ్ ఆర్డర్ అని? ఇదేనా వీరియొక్క విజ్ఞత? ఇదా వారియొక్క సంస్కృతి?

శ్రీ కె. రోశయ్య:- నేను వారిదగ్గర విజ్ఞత నేర్చుకోవలసిన అవసరము లేదు. నాకు విజ్ఞత తెలుసు. దేశమంతా చూస్తున్నారు. బయట ఒక ఆలోచన చేసి, లోపలకు వచ్చి కుట్ర చేసి, సభ నడవనీయకుండా అపహాస్యంపాలు చేయాలని ప్రభుత్వం బిజినెస్ నడవ నీయకుండా చేయాలని, సభ మొదలు పెట్టినప్పటి నుండి ఈ క్షణము వరకు దేశం అంతా చూస్తున్నారు. ప్రతిపక్షాలు అందరూ చూస్తున్నారు. పథకము ప్రకారంగా, అడుగు అడుగునా అడ్డు తగిలి, సభా కార్యక్రమాలను నడవనీయకుండా చేస్తున్నారు. స్పీకరుగారికి గానీ కనీసం వారికి కూడా నేను హెచ్చరిక చేసేట్లు లేను. అపీల్ చేస్తున్నాను. దయచేసి, రిపీటెడ్‌గా అపీల్ చేశాను. మాతో సహకరించండి. సభను నడుపుకొందాము అన్నాను. 4-5 గంటలు మీరు మాట్లాడినంత మాట్లాడారు. మేము జవాబు చెప్పాము. మీకు తృప్తి కలిగే సమాధానము మేము చెప్పినా, మీకు తృప్తికలిగించదు. ఎందుకంటే, నిద్రపోయేవాడిని లేప గలుగుతాము. మేల్కొన్న వారికి చెప్పగలుగుతాము. కానీ, నిద్రపోయినట్లుగా నటించే వారికి చెప్పడం సాధ్యము కాదు. మా విజ్ఞప్తి మీద్వారా వారికి, ఏమంటే, ఇప్పటికయినా మనము అనుకొన్న ప్రకారంగా ప్రభుత్వ బిల్సు టేకప్ చేయాలి. సహకరించండని కోరు తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రజాస్వామ్య పద్ధతిలో, మా పార్టీ సిద్ధాంతముపైన ఈ మల్టీఫుల్ టాక్స్ ఈనాడు ప్రజలకు హాని కలిగిస్తుంది. ధరవరలు పెరుగుతాయని పదే పదే చెప్పాము. మీరు టర్నోవరు టాక్స్‌ను వేసినప్పుడు, ఎవరినీ సంప్రదించకుండా, డిక్టేటర్‌లాగా మీ ఇష్టానుసారంగా టర్నోవర్ టాక్స్‌ను వేసి, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఈనాడు కేంద్రప్రభుత్వము అధీనములో వున్న పెట్రోలియం ప్రొడక్ట్స్ అన్నీ కూడా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వము అదుపుచేయలేకపోతే, ఇక ప్రయివేటు సంస్థలను, ప్రయివేటు ఏజెన్సీలను ఏవిధంగా అమలు చేస్తారు? ఈ విధమైన నిరంకుశ వైఖరికి కేవలం మీయొక్క సిద్ధాంతాన్ని మీరు అమలు చేయడం ఇది మంచి పద్ధతి కాదు. నా కొలీగ్స్‌ని బయటికి పంపి, నన్ను

ఒకడిని చేసి, మీ బిల్లును పాస్ చేసుకోవలెనని అనుకోవడం మీ తరం కాదు. మీ తరం కాదు అని చెప్పాము. ఇప్పటికయినా సరే వెంటనే టర్నోవర్ టాక్సును మానుకొని...

శ్రీ కె. రోశయ్య:- ఈ బెదిరింపులేమిటండీ? 'మీ తరం' కాదని ఆ బెదిరింపు లేమిటండీ. ఆ శాపనార్థాలు ఏమిటండీ.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు బయటకు పంపించవలసిన అవసరం ఏమి వచ్చింది? అది కూడా 7.30 గంటలప్పుడు. నేను మరొకసారి అపీల్ చేస్తున్నాను.

Chairman:- All right.. It is over.. It is not a point of order. Except discussion on the Municipal Bill I do'nt allow any point of order.....Your point of order is disallowed. Omkar Garu....

7.40 రా. శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు విద్యాధరరావుగారు చెప్పినదల్లా వింటూ ఉంటే మహాభారతములో కురు సంగ్రామము తరువాత అందరు, 99 మంది తమ్ముళ్ళు చచ్చిపోయినాక దుర్యోధనుడు చేసినటువంటి ప్రతిజ్ఞ మాదిరిగా అనిపిస్తూ ఉంది. పోయి ఆయనను కూడా జలస్థంభన చేసుకుంటే చేయమనండి. మా తరం అవుతుందో మీ తరం అవుతుందో మిమ్ములను ఎట్లా చేయాలో మాకు కూడా బాగా తెలుసు. మీకు ఇంత వరకు ఎన్నిసార్లు చెప్పినా మీకు బుద్ధి రావడం లేదు. కాబట్టి ఇప్పటికి అర్థం చేసుకొని దయచేసి పోయి జలస్థంభన చేయి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా,.....

Chairman:- What are you going to get? Omkar Garu...

శ్రీ జె.కె. రెడ్డి:-అధ్యక్షా। ఎంతసేపు విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఉంటే ఎట్లాగ, మేము కూడా ఈ సభలో చర్చలలో పాల్గొనాలని వచ్చాము. మా హక్కులకు భంగము కలిగించే రకంగా వారు అయిదు గంటల సేపు చేస్తున్నారు. కాని ఎట్టకేలకు వారి కోర్కె ఏదయితే ఉండినదో వారి మనస్సులో అది మీరు తీర్చారు. మరి విద్యాధరరావుగారి కోర్కె కూడా, అది కూడా తీర్చేస్తే ఈ సభా కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. ఏదో అది కూడా కానిచ్చేయండి. వారి కోర్కె కూడా తీర్చేస్తే సభా కార్యక్రమాలు జరుపుకుందాము. మేము అంతా కూడా పార్టిసిపేట్ చేయాలి.

Chairman:- Let us go for business.

శ్రీ జె.కె. రెడ్డి:- ఎట్లా సార్, మేము నాలుగు గంటల నుంచి చూస్తున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాండవులు ఆయనని చెప్పి మాది కురుక్షేత్రము అని చెప్పి తమ్ముళ్ళు అందరూ చచ్చిపోయారు దుర్యోధనుడు ఉన్నాడు అన్నాడు మహాను భావుడు. పాండవులు ఏనాడు ఈ విధంగా ఈ విధమైన దుష్ట పరిపాలన ప్రజలకు

ఇవ్వలేదు. మరి తన ప్రభుత్వమును పాండవుల పరిపాలనతో పోల్చుకునే దౌర్భాగ్య స్థితి- ఆయన పోల్చుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మడానికి సిద్ధముగా లేరు. ఈ నిరంకుశ వైఖరికి మరొకసారి దీనిని ప్రతిఘటిస్తూ, నిరసిస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు).

ప్రభుత్వ బిల్లులు:

(1) 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు....

(2) 1993, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల బిల్లు.

శ్రీ ఎమ్. ఓంకార్:- నేను చర్చించడం మొదలు పెట్టలేదు. ఒక సూచన చేస్తున్నాను. నా అభిప్రాయం చెప్పడం లేదు. నా సూచన ఏమిటంటే ఇప్పుడు 23, 24, 25, 26 నెంబర్లు కలిగిన నాలుగు బిల్లులు ఉన్నాయి. అందులో 25,26 నెంబరు బిల్లులు చాలా విలువైనటువంటివి, పెద్దవి. 74వ అమెండుమెంటు దృష్ట్యా తీసుకువస్తున్నటువంటివి. ఇంత పెద్ద, తీవ్రమైనటువంటి వాటిని ఇప్పుడు హడావిడిగా చర్చించి చేయగలిగేది లేదు. పైగా వారు 24వ బిల్లులో తెలిపినట్లుగా ఎలక్షన్స్ కూడా 1994 మార్చి 31 దాకా దాని ప్రోసెస్ కూడా అయ్యే అవకాశం లేదని అన్నారు. కనుక ఎలక్షన్స్ కూడా దాదాపు ఇప్పట్లో అయ్యే పరిస్థితి లేదు. అటువంటప్పుడు ఈ రెండింటిని బిల్లు నెంబర్స్ 25,26 లను సెలక్టు కమిటీకి పంపించి, నెల రెండు నెలల్లో వారి రిపోర్టు పెట్టేలా చేస్తే బాగుంటుంది.

Chairman:- Let us go to discussion...Then we will see whether to send it to Select Committee.

శ్రీ ఎమ్. ఓంకార్:- ఇప్పుడు ఏమి డిస్కస్ చేస్తారు. ఇంత పెద్ద బిల్లులను ఇన్ని కాంప్లికేషన్స్ ఉన్నటువంటి వాటిని ఇంత రాత్రి కూర్చుని, మిగిలిన బిల్లులు చూడండి. 23, 24 నెంబర్లు గల బిల్లులు ఇప్పుడు చేసినా ఫరవాలేదు. ఇబ్బంది లేదు. అవి పెద్ద ఆక్షేపణీయం కాదు. కాని ఇంత పెద్ద తీవ్రమైనటువంటివి ఫండమెంటల్‌గా చాలా మార్పులు చేస్తున్నటువంటివి....

ఛైర్మన్:- ఇప్పుడు సెలక్టు కమిటీకి పంపవలసి వస్తే it depends upon the House opinion

శ్రీ ఎమ్. ఓంకార్:- హౌస్ ఒపీనియన్‌కి మంత్రిగారు ముందుకి వస్తే సరి పోతుంది. ఇప్పుడు బేక్‌వర్డు క్లాసులకు 20 శాతం రిప్రజెంటేషన్ ఇస్తాము అన్నారు. అలాగే ఎమ్.ఎల్.ఏ. ఎమ్.పి.ల స్థానాలు ఏమిటి. స్టాండింగ్ కమిటీల స్థానం ఏమిటి? వార్డు కమిటీలు, ఒక్క విషయములో కాదు. చాలా కాంప్లికేషన్స్ ఉన్నాయి. ఇప్పుడు హడావిడిగా చేస్తే ఎట్లా అవుతాయి. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రెండు బిల్లులు నెం. 25, 26 లను సెలక్టు కమిటీకి పంపించండి. హడావిడిగా చేసేది ఏమీ లేదు. మంత్రి గారు ఏమైనా చెప్పండి ప్రభుత్వం వైపు నుంచి.

Chairman:- I request the Minister...Please sit down..

శ్రీమతి ఎస్. ఉమా వెంకట్రామిరెడ్డి (మేడ్చల్):- అధ్యక్షా, మునిసిపాలిటీస్ యొక్క బిల్లులు నెం. 25, 26 ఇందాక మునిసిపల్ శాఖామాత్యులు ఇంట్రడ్యూస్ చేశారు. దీని పైన రిజర్వేషన్స్ ఆఫ్ సీట్స్ గురించి చాలా విపులంగా ఇవ్వడం జరిగింది. ఇందులో, చాలా విషయాలు కూడా ఇచ్చారు. ముఖ్యంగా టోటల్ సెంటర్ ఆఫ్ సీట్స్‌లో, వన్‌థర్డ్ స్త్రీలకు ఇచ్చారు. చాలా సంతోషం. కేంద్రములో ఏదయితే రిజర్వేషన్స్ పార్లమెంటులో, ఈ బిల్లుకు అమెండుమెంటు చేసి ఇక్కడకి పంపించిన దానిని ఇక్కడ మన శాసనసభలో, ఇంట్రడ్యూస్ చేయడం చాలా బాగా ఉంది. అదే విధంగా 20 శాతం బేక్‌వర్డ్ క్లాసుల వారికి కూడా ఈ సీట్స్ కేటాయించడం జరిగింది. 15 శాతం ఎస్.సీ., ఎస్.టీ. లకు ఇచ్చారు. అయితే ఈ రిజర్వేషన్ ఆఫ్ సీట్స్ గురించి ఎవరికీ ఏమీ ఆక్షేపణ ఉండదు. చాలా సంతోషం. మహిళలకు వన్‌థర్డ్ సీట్స్ కేటాయించడం ముందు కన్నా ఇప్పుడు మాకు చాలా ఎక్కువ సీట్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. కాని ఇంకొకటి. ఇందులో, కాలపరిమితి గురించి చాలా విపులంగా చర్చించవలసి ఉంది. వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదేవిధంగా వార్డ్ కమిటీలు; స్టాండింగ్ కమిటీలు రెండూ ఈ బిల్లులో ఇంట్రడ్యూస్ చేశారు. గతములో ఈ వార్డ్ కమిటీలు అనేటటువంటివి 5 వార్డులకు కలిసి ఒక వార్డు కమిటీ కానిస్టిట్యూట్ చేస్తున్నారు. దీనిలో ఛెయిర్ ఫెర్సన్‌ను ఎలక్ట్ చేసుకోవడం గురించి ఇవ్వడం జరిగింది. అయితే ఈ ఛెయిర్ పెర్సన్ యొక్క ఫంక్షనింగ్ ఏమిటి. పవర్స్ ఏమిటి, డ్యూటీస్ ఏమిటి, కాలపరిమితి ఏమిటి, ఇలాంటివి ఏమీ కూడా ఇందులో ఇవ్వలేదు. దానికి ముందు మున్సిపల్‌శాఖా మాత్యులను వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా వార్డ్‌కమిటీకి ఎలక్టెడ్ పెర్సన్స్ అంతా కలిసి ఒక స్టాండింగ్ కమిటీ కానిస్టిట్యూట్ చేస్తున్నారు. దానిలో, కూడా ఛెయిర్ ఫెర్సన్స్‌ను ఎలక్ట్ చేసుకోవలసిన అవసరం ఉన్నట్లుగా ఈ బిల్లులో, చెప్పారు. ఈ ఛెయిర్ ఫెర్సన్ డ్యూటీస్ ఏమిటి, బాధ్యత ఏమిటి, పవర్స్ ఏమిటి, ఫంక్షనింగ్ ఏమిటి అనేవి ఇలాంటివి కూడా ఇందులో, విపులంగా ఇవ్వలేదు. అదే విధంగా ఈ వార్డ్ కమిటీలు, స్టాండింగు కమిటీలు కూడా చాలా కన్‌ఫ్యూజన్‌గా ఉన్నాయి. అందుకొరకు దీనిని విపులంగా చర్చించవలసిన అవసరం ఉంది. ఇది చాలా సార్లు, ఈ ఆక్టు అంతా ఒకసారి కాదు. రెండు సార్లు చదివాను. ఇందులో చాలా కన్‌ఫ్యూజన్‌గా ఉంది కనుక దీనిని, మీద్వారా కోరుతున్నది ఏమిటంటే, సెలక్ట్ కమిటీకి పంపించి క్షుణ్ణంగా దీనిపైన వివరణ ఇచ్చిన తరువాత మనము మళ్లీ ఇంట్రడ్యూస్ చేసుకుంటే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు నెం. 25, 26 బిల్లులు ప్రవేశ పెట్టారు. చాలా విషయాలు చర్చించవలసినవి ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారంగా ఇవి గాసాందించబడినవి. కాని స్త్రీలకు కూడా ఇందులో, అదనంగా కొంచెము రిజర్వేషన్ చేశారు. కాని 25లో రిజర్వేషన్స్ చేయలేదు. బేక్‌వర్డ్ క్లాసుల వారికి ఇంకా ఈ సమస్య పరిష్కారం కాలేదు. కాబట్టి, ఈ బిల్స్ ఇప్పుడు దీర్ఘంగా ఆలోచించేదాకా అవకాశం కలిగించవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇవి సెలక్ట్ కమిటీకి పంపిస్తే బాగుంటుంది. కాబట్టి మంత్రిగారు సెలక్ట్ కమిటీకి పంపించడానికి అంగీకరించాలని నేను మీద్వారా కోరుతున్నాను.

**Chairman:-** The Member wanted to send the Bill to the Select Committee...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- దురదృష్టం, ఈ శాసనసభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చించబడడం ఇది విచారకరం. మేము బిల్లుల డిస్కషన్‌లో పాల్గొనాలని వచ్చాము. కారణాలు ఏమైనా కాని...

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా,....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మా మాట కూడా చెప్పనియ్యరా, ఏమిటండీ, నాకు అర్థం కాదు - వెంకటరావుగారు మా అభిప్రాయం చెప్పనియ్యరా మీరు. ఇందాకా మీ 7. అభిప్రాయాలు చెప్పారు. రా.

(ఇంటరప్షన్)

వెంకటరావుగారు మరల ఏమి చెప్పబోతున్నారు?..

(ఇంటరప్షన్)

మీరు సభా నాయకులు అయిన తరువాత మాట్లాడండి. ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చించడం విచారకరమని అంటున్నాను. బిల్లు నెం. 25, 26 చాలా కీలకమైన బిల్లులు. ఉమా వెంకటరామారెడ్డిగారు, ఓంకార్‌గారు చెప్పారు. విఠల్‌రెడ్డిగారు కూడా చెప్పారు. నా అభిప్రాయం ఏమంటే తతిమ్మా బిల్లులను పెట్టండి. ఈ రెండు బిల్లులను సెలెక్టు కమిటీకి పంపండి. తతిమ్మా బిల్లులను కన్సిడర్ చేద్దాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయ మునిసిపల్ శాఖామాత్యులు బిల్లు నెం. 23, 24, 25 మరియు 26 నాలుగు బిల్లులను ప్రవేశపెట్టారు. 23, 24 బిల్లులను చర్చించుటకు సుముఖంగా వున్నాము. 25, 26 బిల్లును త్వరలో చర్చించాలంటే చాలా సమయం కావాలి. చాలా అనుమానాలు కల్గించేవి అందులో ఉన్నాయి. రిజర్వేషన్ విషయంలో వ్యతిరేకించడం లేదు. రిజర్వేషన్ కావాలి. దాన్ని గురించి స్పష్టంగా లేదు. ఎస్.సి., ఎస్.టి.లకు 15 శాతం ఉంది. దాన్ని పెంచాలి. మహిళలకు 1/3 పెట్టారు. హర్షిస్తున్నాము. వార్డు కమిటీలు, ప్లానింగ్ కమిటీలు ఇవి ఏవిధంగా ఫంక్షన్ చేయాలో డిస్కస్ చేయవలసి వుంటుంది. అధికారులు చెప్పిన ప్రకారం, దాన్ని మంత్రిగారు ఇక్కడ పెడితే లాభం లేదు. కాంగ్రెసు పార్టీకి ఒక చిత్తశుద్ధి లేదు. వాళ్ళకు ఎలక్షన్స్ పెట్టాలని లేదు. ప్రజలే చెబుతున్నారు. 74వ రాజ్యాంగ సవరణను వివరించడానికి, దానిని గురించి చర్చించడానికి ఇప్పుడు సమయం లేదు. కనుక ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలెనని కోరుతున్నాను. పట్టణాలలో జనాభా పెరుగుతూ పోతున్నది. గతములో గుంటూరును, వరంగల్‌ను కార్పొరేషన్స్ స్థాయికి చేస్తామని అన్నారు. రీజన్‌వైజ్ తీసుకోండి. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనే పేరుతో, మన గౌరవనీయ ముఖ్యమంత్రిగారు కర్నూలు జిల్లానుండి వచ్చారు. కొన్నింటిని కార్పొరేషన్ స్థాయికి పెంచుతున్నారు. దాన్ని మేము వ్యతిరేకించడం

లేదు. తిరుపతి మిగతా జిల్లాలు ఉన్నాయి. పట్టణాల జనాభా 3 లక్షల కంటే ఎక్కువ వుంటే కార్పొరేషన్ స్థాయికి పెంచే అవకాశాలున్నాయి. ఇటువంటి జనాభా వున్న జిల్లాలను లెక్క పెట్టవలసిన అవసరముంది. మా పార్టీ తరఫున బిల్ నెం. 25, 26 లను కూలంకషంగా చర్చించాలంటే సెలెక్టు కమిటీకి పంపించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు బిల్ నెం. 25 మరియు 26 లను ఇంట్రడ్యూస్ చేయబోతున్నారు. ఇంట్రడ్యూస్ చేసి, పాస్ చేయటానికి ఈ సమయములో వీలు లేదు. రేపటితో ఈ సమావేశాలు ముగుస్తున్నవి. బిల్లును ప్రవేశ పెట్టిన తరువాత 7 రోజుల వ్యవధి అవసరముంది. ఏడు రోజులు వ్యవధి తీసుకున్నా లాభ ముండదు. ఇది చాలా ముఖ్యమైన బిల్లు. తొందరగా పాస్ చేయవలసిన అవసరం లేదు. కాబట్టి, ఈ బిల్లు పాస్ చేసే అవకాశము లేదు. ఇప్పుడు, ఎలక్షన్ జరిగే అవకాశం కూడా లేదు. టైం వుంది. కనుక కాబట్టి వచ్చే సమావేశముతో, చర్చిస్తే బాగుంటుంది. ప్రభుత్వము ఈ బిల్లును సెలెక్టు కమిటీకి రెఫర్ చేయాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

Dr. Mohd. Virasat Rasool Khan (Charminar):- Sir, I do not repeat again what my colleagues have said. I agree that the Bill may sent to the Select Committee, as far as Bill Nos. 25, 26 are concerned. Sir, I want one more clarification.

Chairman:- The question of clarification does not arise here. You express your opinion.

Dr. Mohd. Virasat Rasool Khan:- No, Sir... it is very a very important matter. i.e., with regard Bill No. 18. Why it has been withdrawn. It seemed that due to lot of pressure from the promoters Lobby and Builders Lobby, in the last minute the Government has withdrawn this Bill.

Chairman:- That Bill is not before us.

Dr. Mohd. Virasat Rasool Khan:- Why it has been withdrawn. It seems that it is due lot of pressure from the builders lobby. This is such an important Bill which will benefit thousands and thousands of persons who purchased flats. Sir, I do not understand why the Government has withdrawn in the last minute? Why they are not introducing this Bill No. 18.

Chairman:- That is not before us. If you want to tell anything, tell just your opinion on the Municipal Bills i.e., Bill Nos. 25 and 26.

Dr. Mohd. Virasat Rasool Khan:- What abo... Bill No. 18.

Chairman:- We will take it after some time.

Dr. Mohd. Virasat Rasool Khan:- But that has been withdrawn.

Chairman:- No. It has not been withdrawn. It is under the consideration of the Government. So, let us try tomorrow.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు ప్రధాన ప్రతిపక్షము సభలో లేకపోవడం దురదృష్టకరమని అన్నారు, నిజమే, బాధ్యతగల తెలుగుదేశం సభ్యుల ప్రవర్తన తీరు ఈ రోజు కూడా సభలో చూస్తే, ఏదో రకంగా సభ నుండి సస్పెండ్ కావలెనని, నిజంగా ప్రజా సమస్యలపట్ల, ప్రజాస్వామ్యం పట్ల, శ్రద్ధ చూపుతున్నట్లు కనిపించడం లేదు. ఈ విధంగా సభ నుండి ఎన్నిసారులు సస్పెండ్ అయితే ప్రజలలో పాపులారిటీ పెరుగుతుందని అనుకుంటున్నట్లుంది. సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తూ, సభా సమావేశాల్లో సమయాన్ని వృధా చేసి, ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చకు రానీయకుండా, చేయడమే కాకుండా, మేము మాట్లాడే అవకాశాన్ని కూడా రానీయకుండా చేశారు. వారు సభలో లేరు కాబట్టి అదృష్టంగా భావిస్తున్నాను. ఇంకా ప్రజాసమస్యలు ఉన్నాయి. ఇంకా ప్రతిపక్ష నాయకులున్నారు. వాళ్ళ చర్చలో పాల్గొంటారు...

(ఇంటరప్షన్)

ఆ అవకాశము రేపు వస్తుందని నేను ఆశిస్తున్నాను. మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్సులో బిల్ నెం. 25 మరియు 26 బిల్సు విషయంలో, సోదర సభ్యులు చెప్పినట్లుగా వాటిల్లో చాలా విషయాలు చర్చించవలసిన అవసరముంది. ఈ రెండు బిల్స్‌ను సెలెక్ట్ కమిటీకి పంపుతారని ఆశిస్తున్నాను. ఇప్పుడే బాల్‌రెడ్డిగారు ఒకటి చెప్పారు. రాష్ట్రములో కొన్ని మునిసిపాలిటీలు కార్పొరేషన్ స్థాయికి రావలసినవి ఇంకా వున్నాయి. వాటిని కూడా గైడ్‌లైన్స్ ప్రకారంగా, మిగతా ఏ ఏ పట్టణాలు కార్పొరేషన్ స్థాయికి వస్తాయో, వాటిని త్వరగా గుర్తించి, ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపుతారు కాబట్టి, ఆ లోపల అవి కూడా కార్పొరేషన్ స్థాయికి గుర్తింపు చేస్తే బాగుంటుంది. ఏ ఏ వి కార్పొరేషన్ స్థాయికి వున్నాయో, నెక్స్ట్ బడ్జెటు సెషన్‌కు తెలియజేస్తారని ఆశిస్తున్నాను.

Sri M. Narasimha Reddy:- Sir, there are 4 Bills before us. Regarding the Two Bills i.e., Bill Nos. 25 & 26, just now you have heard the feelings of the opposition and the Ruling Party also. I have no objection except one objection that we have given our commitment to the Supreme Court that we have to hold the elections till May. So, my request is the Select Committee should sit as urgently as possible within 10 to 15 days, and if they can discuss it and if we can come to a conclusion, then we can move it in the next session or in a special session. So, for Bills 25 and 26 I have no objection for sending them to the Select Committee.

8.00 రా. శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, వివరంగా చర్చించడానికి అడిగితే వారు అంగీకరించారు. 15 రోజులు తరువాత తిరిగి పెడతామన్నారు. సంతోషం. పదే పదే చెప్పారు. 72 రాజ్యాంగ సవరణ ప్రకారం ఎన్నికలు జరపాలి. 15 రోజుల్లో కమిటీ అయిన తరువాత ప్రత్యేక సెషన్ జరిపి బిల్లు తీసుకొచ్చి ఎన్నికలు జరుపుతారా? నిన్న కూడా యిదే; విషయం ప్రకటించారు.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- తప్పనిసరిగా జరుపుతామండి.

Sri M. Narasimha Reddy:- Sir, I request you that both the bills will be considered only by one Select Committee.

Chairman:- Agreed, both the Bills will be considered by One Select Committee.

Sri M. Narasimha Reddy:- Sir, with your permission, I beg to move:

"that the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill 1993, be referred to the Select Committee".

AND

"that the Andhra Pradesh Municipal Corporations Bill 1993 be referred to the Select Committee".

Chairman:- Motion moved.
The question is:

"that the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1993 be referred to the Select Committee".

AND

"that the Andhra Pradesh Municipal Corporations Bill, 1993 be referred to the Select Committee".

(Pause)

The Motion was carried and the Bills were referred to the Select Committee.

Chairman:- The names of the Select Committee Members will be announced later on.

Sri M. Narasimha Reddy:- Sir, the names shold be announced tomorrow itself.

Chairman:- Yes.

(3) 1993, ఆంధ్రప్రదేశ్ పట్టణప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు.

Chairman:- The Minister for Municipal Administration will now move the Motion for taking consideration of

"The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993".

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move.

"that the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993 be taken into consideration".

Chairman:- Motion moved.

Sri M. Narasimha Reddy:- Sir, this is a very small bill. అన్ని అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్‌కు యిది వర్తిస్తుంది. ఒక స్పెషల్ ఆఫీసర్‌ను ఎప్పాయింటు చేస్తారు. ఆయన పరిధి ఆరు నెలలు. ఒక ఏడాది పైదా రెండు సంవత్సరాలుగా వుండవలసిందిగా నేను కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ యం. నర్సింహారెడ్డి:-నామినేటెడ్ బాడీస్ లేనప్పుడు స్పెషల్ ఆపీసర్‌ను వేస్తారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మీరు అధికారం తీసుకుంటున్నారు. యిది ప్రజాస్వామ్య పద్ధతి కాదు. మీకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం లేదు.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ఎన్నికలు జరిపేది కాదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- యింత అధికారం తీసుకుంటున్నారు. 6 నెలలు బదులు సంవత్సరం తీసుకుంటున్నారు. సంవత్సరం బదులు 2 సంవత్సరాలు తీసుకుంటున్నారు. రెండవది, దీనివల్ల మీరు ఎన్నికలు జరిపే ఉద్దేశ్యం లేదు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. కాబట్టి మేము దీన్ని వ్యతిరేకిస్తున్నాము. ఏమీ అవసరం లేదు. మీరు ఎన్నికలు జరుపుతారా లేదా? మంత్రిగారు చిత్తశుద్ధితో చెప్పండి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- చిత్తశుద్ధితో చెప్పుతున్నాను. మునిసిపల్ కార్పొరేషన్స్‌కు ఎన్నికలు జరుగుతాయి. తప్పనిసరిగా జరుగుతాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఎన్నికలు ఎప్పుడు పెడతారండి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- జూన్ ఫస్టుకు, ఏది అయిన మన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇష్యూ అయిందో, వన్ యియర్‌లో జరపాలి. మళ్లీ జూన్‌వరకు జరుపుతాం. కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉన్నది. యిది ఎలక్టెడ్ బాడీస్ కొరకు ఎక్స్‌టెన్షన్ అడగడం లేదు. ఎక్కడ అయితే అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్‌లో నామినేటెడ్ బాడీస్ ఉన్నాయో, అక్కడ

నామినేట్ చేయలేకపోతున్నాము. పుట్టపర్తి ఇనీషియల్ స్టేజిలో వున్నది. అక్కడ కలెక్టరును స్పెషల్ ఆఫీసర్‌గా పెట్టాము. కనుక అక్కడ ఆరునెలలు టరమ్ పూర్తి అయింది. కాబట్టి ఒక సంవత్సరం పొడిగించడానికి అధికారం అడుగుతున్నాం. చర్చ అవసరం లేదు. ఇంకొకటి వున్నది. ఇలాంటిదే. అక్కడ కూడా మూడు సంవత్సరాలు అయింది. ఎలక్షన్స్ జరపలేక పోయారు. దానికొరకు కూడా ఒక సంవత్సరం పొడిగింపు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అర్బన్ బాడీ అయినప్పటికీ మేము వ్యతిరేకం. ఈ స్పెషల్ ఆఫీసర్ పేరుమీద మీరు దొడ్డిగారి పద్ధతి అవలంభిస్తున్నారు. గతం నుంచి యిలాగే జరుగుతున్నది. ఎలాగూ బిల్ నెం. 25, 26 పంపుతున్నారు. కాబట్టి యీ బిల్లును కూడా సెలెక్టు కమిటీకి పంపించండి? ఎందుకంటే, యీ ఆరు నెలలు, సంవత్సరం, రెండు ఏళ్ళు పేరుమీద ఎలక్షన్స్ పెట్టకుండా వుంటారు. ఎలక్షన్స్ పెడతామని. మీరు చెప్పలేక పోతున్నారు. కాబట్టి దీన్నికూడా సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకరుగారు, మన మంత్రిగారు చెప్పుతున్నారు, యిది కేవలం పుట్టపర్తిలో ఒక సంవత్సరం నుంచి అక్కడ బాడీని నామినేట్ చేయలేకపోయాం. బౌండరీస్‌ను ఫిక్సు చేయలేకపోయాం అన్నారు. హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలో కూడా మళ్ళీ ఎక్స్‌టెన్షన్ యివ్వలేదు. ఖాళీగా ఉన్నది. బిల్లు పాసు చేసు
8·10 కున్నారు 6 నెలల గురించి. సంవత్సరం గురించి అన్నారు. ఇప్పుడు ఆరునెలలు పొడిగించు
రా. కొంటామంటున్నారు. రేపు సంవత్సరం అంటారు. ఎన్నికలు పెట్టాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వున్నప్పుడు సంవత్సరం దాకా ఎందుకు, ఆరు నెలలు కూడా పొడిగించకండి. హైదరాబాద్ హుడాలో కొంత....

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ఇది అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీది. హుడాకు ఎక్స్‌టెన్షన్ బాడీ వస్తుంది. 24వ నెంబర్ బిల్లు తీసుకున్నప్పుడు మాట్లాడుదాము. అది వేరే విషయం. ఇది ప్రభుత్వ నిర్ణయం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హైదరాబాద్ హుడాలో కాంగ్రెస్‌వారే మెంబర్లు అవుతున్నారు. అందులో ప్రతిపక్ష పార్టీలకు కూడా అవకాశం కల్పిస్తే బాగుంటుంది.

Sri M. Narasimha Reddy:- That is the decision of the Government.

Chairman:- The question is:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

Chairman:- The question is:

"That Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993 be passed".

Chairman:- Motion moved.

(Pause)

The question is:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1993 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

(4) 1993, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1993 be taken into consideration."

Chairman:- Motion moved.

Sri M. Narasimha Reddy:- The term of office of Councillors of the Hyderabad Municipal Corporations expired on 31.3.1991. Under Section 70 G, a Special Officer can be appointed where it is not possible to hold elections to the Corporations before the date of the expiration of the term of the Councillors. Accordingly, a Special Officer has been appointed to the Hyderabad Municipal Corporation with effect from the 31st March, 1991 under Section 70G aforesaid. Under that section, the period of appointment of the Special Officer shall not in the aggregate exceed three years.

Therefore the term of the Special Officer appointed to the Hyderabad Municipal Corporation expires on 31.3.1994. I am requesting the House to extend it for another one year.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాద్ గత చరిత్రను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 1970వ సంవత్సరంలో తెలంగాణా ఏజిటేషన్‌లో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ కార్పొరేషన్‌ను డిజాల్వ్ చేశారు. తరువాత 16 సంవత్సరాల వరకు ఎన్నికలు పెట్టలేదు. ఇప్పుడు నాకు ఏమి అనుమానం వస్తున్నదంటే ప్రభుత్వం మూడు సంవత్సరాలు వున్నదానిని ఇంకో సంవత్సరం పెంచారంటే నాలుగు సంవత్సరాలు అవుతుంది. ఈ నాలుగు సంవత్సరాలు 16 సంవత్సరాలు చేస్తారేమో అని నాకు భయంగా వున్నది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జూన్ మాసంలో తప్పక ఎన్నికలు పెడతామని మంత్రిగారు వాగ్దానం చేస్తున్నారు. వారిని నేను అభినందిస్తున్నాను. వారు ఇచ్చిన హామీకి మాత్రం మేము కట్టుబడి వుంటాము. ఆ ఎన్నికలు తప్పకుండా జరుపుతారని ఆశిస్తున్నాము. గతంలో కూడా హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారంగా తెలుగుదేశం ప్రభుత్వం 1986వ సంవత్సరంలో ఎన్నికలు జరిపారు. మరి ఈ ప్రభుత్వం కూడా జూన్‌లో ఎన్నికలు జరుపుతుందా? జూన్‌లో ఎన్నికలు పెడుతున్నప్పుడు ఆరు నెలలవరకు పొడిగించవద్దు. గతంలో కూడా ఇలాగే చేశారు. రిజర్వేషన్లను గురించి ఆలోచిస్తున్నాము. 74వ సవరణ ప్రకారం చేస్తామంటున్నారు. కాని చీఫ్ ఎలక్షన్ కమీషనర్ శేషన్‌గారు ఐడింటిటీ కార్డ్స్ ఇంట్రడ్యూస్ చేయాలని అన్నారు. హైదరాబాద్ కార్పొరేషన్‌లో దొంగ వోట్లు, దొంట వోట్ల నమోదులతో ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నాము. కాబట్టి ఈ ఐడెంటిటీ కార్డ్సును ఇంట్రడ్యూస్ చేయడానికి సమ్మతమేనా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇందులో స్పష్టంగా అర్థం అవుతున్నది. లాస్ట్ పేరా4లో హైదరాబాద్ పురపాలక కార్పొరేషనుల చట్టం సవరించిన తరువాత పురపాలక కార్పొరేషన్‌కు ఎన్నికలు జరపడానికి అనేక చర్యలు తీసుకోవలసి వుంటుంది. 1994వ సంవత్సరం మార్చి 31వ తేదీ లోపల ఎన్నికలు ప్రక్రియలు పూర్తి చేయడం అసాధ్యం అని తలచినందున ప్రత్యేక అధికారిని 31.3.94 తరువాత కూడా కొనసాగించవలసి వుంటుంది. ఈ పరిస్థితిలో 70-జి పరిచ్ఛేదం క్రింద గరిష్ఠ కాలపరిమితి మూడు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాల వరకు పెంచాలని నిర్ణయించబడింది. అంటే 1995వ సంవత్సరం నుంచి అయిదు సంవత్సరాలు 1999వ సంవత్సరం వరకు వెడుతుంది. ఎంత సమయం తీసుకుంటున్నారో అర్థం చేసుకోండి. అందుచేత ప్రభుత్వానికి ఎన్నికలు జరిపే ఉద్దేశ్యం లేదు. జనరల్ ఎన్నికలు నవంబర్, డిసెంబర్ నెలల్లో వస్తాయి. ఇప్పుడు జూన్‌లో ఎన్నికలు జరుపుతామంటే మేము ఎలా నమ్ముతాము. జూన్‌లో తప్పక ఎన్నికలు జరుపుతామని హామీ యివ్వండి. ఎన్నికలు జరుపుతామని జరపకపోతే ప్రివిలెజ్ మోషన్‌కు వచ్చే అవకాశం వుంటుంది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఆల్‌రెడీ సుప్రీంకోర్టులో కమిట్‌మెంట్ వున్నది. వెనక్కు పోయే ప్రసక్తి లేదు. మే లో ఎన్నికలు జరుపుతామనే సుప్రీంకోర్టు ఆదేశానికి ఇక వేరే ఉండదు. ప్రొమోల్గేట్ ఫస్ట్ జూన్‌కు అయింది. ఏడాది లోపల ఎన్నికలు జరిపి తీరాలి. మే లేకపోతే జూన్ మాసంలో ఎన్నికలు జరిపి తీరాలి. మార్చి 1993కు మూడు సంవత్సరాలు అయింది. 1994వ సంవత్సరం మార్చి వరకు ఒక సంవత్సరం ఎక్స్‌టెన్షన్ యివ్వడంలో మునిగిపొయ్యేది ఏమీ లేదు. నేను చెప్పేది ఏమిటంటే మాటి, మాటికి ఎక్స్‌టెన్షన్ కోరే దాని

కంటే జూన్ నెలలో ఎన్నికలు జరుపుతామని వాగ్దానం చేస్తూ ఎక్స్టెన్షన్ మాత్రం ఒక సంవత్సరంకు అడుగుతున్నాం.

శ్రీ డి. రాజగోపాల్:-ఇది ప్రజా వ్యతిరేక బిల్లు. ఎందుచేత అంటే ఎన్నికలు నాలుగు సంవత్సరాలుగా జరుపకుండా చేయాలనే ఉద్దేశ్యంతో, అక్కడ స్పెషల్ ఆఫీసర్ను పెట్టారు. ఈ ప్రభుత్వము జరపకుండా ఉండాలంటే ఉద్దేశ్యములో ఉంది. మాకు మంత్రిగారి మీద నమ్మకం ఉంది గాని కంగ్రెసు పార్టీ ఈ ప్రభుత్వము మంత్రులు ముఖ్యమంత్రి ఎన్నికలు జరిపించడంలేదు. ఎన్నికల చేస్తున్నాము. ఈ బిల్లును మా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నా

Dr. Chairman Mohd. Virasat Rasool Khan: Speaker Sir, the Hon'ble Minister Mr. Narasimha Reddy, from the last fiour years telling "THAPPAKA EDUCATION PEDATHANU". Whenerver he stood in the House for explanation for the period of the Special Officer, he has used the same sentence "THAPPAKA ELECTION PEDATHANU". My Party was the ruling party in the Hyderabad Mucicipal Corporation and the period ended on March 31, 1991. From 1991 onvards, our Hon'ble Minister on the Floor of the House, said the same thing. Whenever we have objected, he had given us the assurance 'do not worry: we will definitely go to the election's. The High Court had given an order to hold elections within six months in 1991. The State Government of Andhra Pradesh has gone to the Supreme Court against the order of the High Court where they assured the Supreme Court they will conduct the elections in August 1994. They haved taken the execuse of Nagarapalika Bill there. I want specific assurance from the Hon'ble Minister - because I have been hearing the sme reply for so many times. My Party was the ruling party in the Hyderabad Municilpal Corporation.The people are suffering a lot under the Special Officers's rule Kindlgive me the clarifications from the Hon'ble Minister. The Chief Election Commissioner Mr. Seshan has said that they are going to introduce identity cards. I want to ask the Minister whether they have the same idea. When the period of Special Officer is ending, why they want extension of the period for one year. They can take only six month. Till the Assembly Elections are over, he is taking

the time. In the congress circles Even in the Congress Circles, we are hearing that they will not conduct the elections, till the Assembly Elections are over. I want an assurance from the Hon'ble Minister whether the Municipal Corporations Elections will be held before the Assembly Elections.

శ్రీ యం. కోదండరెడ్డి:- అధ్యక్షా, తమద్వారా సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకుని వస్తున్నాను. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో 100 డివిజన్లు ఉన్నాయి. ఒక్కొక్క డివిజన్‌లో 2000 ఓట్లు నుంచి 25వేల ఓట్లు వరకు ఉన్న డివిజన్లు ఉన్నాయి.

Dr. Mohd. Virasat Rasool Khan:- That Bill has gone to the Select Committee. We are not discussing on that.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ గతములో చాలా దొంగ ఓట్లు వేసినారని చెప్పినారు. అందువలన ఐడెంటిటీ కార్డులు యివ్వాలని కోరుతున్నాను. స్త్రీలకు కొన్ని సీట్లు కేటాయించడం జరిగింది. వారికి ఆ ప్రకారంగా ప్రాతినిధ్యము యివ్వాలని కోరుతున్నాను. యస్.సీ.లకు యస్.టీ.లకు సరిగా ప్రాతినిధ్యం జరుగలేదు. యిప్పుడే ఆదరాబాదరాగా ఎన్నికలు జరిపితే మంచిది కాదని తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముందు నగరపాలిక బిల్లును క్షుణ్ణంగా పరిశీలించి - ఆ తరువాత ఎలక్షన్లు జరిపితే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. నరసింహారెడ్డి:- బద్దం బాల్‌రెడ్డిగారు రెండు మూడు ప్రశ్నలు అడిగారు. మేము ఒకటి చెప్పి ఒకటి చేయడానికి వీలు లేదు. There is a Constitutional obligation. దీని గురించి సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది. ఖచ్చితంగా తప్పనిసరిగా ఎలక్షన్లు జరిగి తీరుతాయి. గతములో 16 సంవత్సరముల వరకు ఎన్నికలు జరుగలేదు అని అన్నారు. యిప్పుడు 16 సంవత్సరములు అన్నది కాదు. ప్రస్తుతం పరిస్థితి ఏమిటంటే సుప్రీంకోర్టులో యిది పెండింగులో ఉంది కాబట్టి ఖచ్చితంగా ఎన్నికలు జరుగుతాయి.

Chairman:- The question is:

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1993 be taken into consideration".

The Motion was adopted and the Bill was considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Chairman:- The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1993 be passed."

Chairman:- Motion moved.

(Pause)

The question is:

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1993 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Chairman:- The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 8.27 P.M.) to meet again at 8.30 A.M. on Wednesday, the 29th December, 1993.)